# ధర్మల్ పవర్ ప్లాంట్స్ పై సమగ్ర సమాచారం తో హాండ్ బుక్

- ధర్మల్ వాచ్ ముందడుగు

సిటిజెన్ కన్స్యూమర్ మరియు సివిక్ యాక్షన్ గ్రూప్ (సి.యే.జి.)
9/5, 2 Street, పద్మనాభ నగర్, అడయార్ చెన్నై - 600 020
డబ్ల్యూ.డబ్ల్యూ. డబ్ల్యూ.కాగ్.ఆర్గ్.ఇన్

దక్షిణ భారత దేశంలో ధర్మల్ పవర్ ప్లాంట్స్ స్థాపించడం వలన వాతావరణపై ప్రభావం, ఫలితాలు గురించి ఆయా ప్రాంతాల ప్రజలకు విశ్లేషించి , సరైన అవగహన కలిగించే ధర్మల్ వాచ్, సిటిజెన్ కన్సూమర్ మరియు సివిక్ యాక్షన్ గ్రూప్ వారి మానస పుత్రిక.

మరిన్ని వివరాల కోసం వెబ్సైటు www.thermalwatch.org.in చూడండి.

## విషయ సూచిక


| సంఖ్య | పేరు | |
|---|---|---|
| 1. | ధర్మల్ పవర్ ప్లాంట్స్ | |
| 1.1 | పరిచయం | |
| 1.2 | బొగ్గు మరియు బొగ్గు ఇంధనంగా పనిచేసే పవర్ ప్లాంట్స్ | |
| 1.3 | పర్యావరణ అనుమతులు పొందే విధానం | |
| 2. | పర్యావరణ ప్రభావ అంచనా విధానం గురించి ప్రజలను చైతన్య పరచడం | |
| 2.1 | ప్రజల భాగ స్వామ్యం | |
| 2.2 | సరైన సమయంలో జోక్యం | |
| 2.3 | జోక్యం వలన సత్ఫలితాలు | |
| 2.4 | తరచు అడిగే ప్రశ్నలు | |
| 2.5 | నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ వారి ముఖ్యమైన తీర్పులు | |
| 2.6 | పర్యావరణం,అడవులు మంత్రిత్వ శాఖ వారి ముఖ్యమైన సర్క్యులర్లు | |
| 2.7 | సమాచార హక్కు చట్టం ఉపయోగించుకోవడం | |
| 3. | నిరంతరం లభ్యమయ్యే ఇంధనాలకు (రెన్యువబుల్ ఎనర్జీ) మళ్ళింపు | |
| | అనుబంధం | |
| A | ఫారం 1. నమూనా | |
| B | విధివిధానాల పత్రం. ( టెర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్) | |
| C | పర్యావరణ ప్రభావం అంచనా పత్రం , దాని సగ్రహం | |

## అబ్రివియేషన్స్ (సంక్షేపణలు)


| | | |
|---|---|---|
| 1 | E.C. | పర్యావరణ అనుమతి (ఎన్విరాన్మెంటల్ క్లియరెన్స్) |
| 2 | EIA | పర్యావరణం ప్రభావ అంచనా (ఎన్విరాన్మెంటల్ ఇంపాక్ట్ అసస్మెంట్ ) |
| 3 | MoEF | పర్యావరణం మరియు అడవుల మంత్రిత్వ శాఖ (మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్మెంట్ అండ్ ఫారెస్ట్స్) |
| 4 | SEIAA | రాష్ట్ర పర్యావరణ ప్రభావ అంచనా కమిటి ( స్టేట్ ఎన్విరాన్మెంట్ ఇంపాక్ట్ అసెస్మెంట్ అథారిటి) |
| 5 | EA | ఎక్స్పర్ట్ అప్రైజల్ కమిటీ ( నిపుణుల అంచనాల కమిటీ) |
| 6 | SEAC | స్టేట్ ఎక్స్పర్ట్ అప్రైజల్ కమిటీ (రాష్ట్ర నిపుణుల అంచనాల కమిటీ) |
| 7 | NGT | జాతీయ హరిత ట్రిబ్యునల్ |
| 8 | ToR | విధివిధానాల పత్రం (టర్మ్స్ ఆఫ్ రెఫెరెన్స్) |
| 9 | SPCB | రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి (స్టేట్ పోల్యుషన్ కంట్రోల్ బోర్డ్ ) |
| 10 | FC | అడవుల మంత్రిత్వ శాఖ అనుమతి (ఫారెస్ట్ క్లియరెన్స్) |
| 11 | CRZ | తీర ప్రాంత నియమ నిబంధనల జోన్ ( కోస్టల్ రెగ్యులేటరి జోన్) |
| 12 | RTI | సమాచార హక్కు (రైట్ టు ఇన్ఫర్మేషన్) |
| 13 | PIO | సమాచార శాఖ అధికారి (పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్) |
| 14 | AA | అప్పలేట్ అథారిటి |
| 15 | CIC | కేంద్ర సమాచార కమిషన్ (సెంట్రల్ ఇన్ఫర్మేషన్ కమిషన్) |
| 16 | SIC | రాష్ట్ర సమాచార కమిషన్ (స్టేట్ ఇన్ఫర్మేషన్ కమిషన్) |
| 17 | RE | నిరంతరం లభ్యమయ్యే శక్తీ (రెన్యువబుల్ ఎనర్జీ) |

# ధర్మల్ పవర్

## 1.1 పరిచయం:


బొగ్గు, ఆయిల్, నీరు, న్యూక్లియర్,సూర్య రశ్మి, బయోమాస్ మొదలైన వివిధ శక్తుల(రిసోర్సెస్) నుంచి మనం విద్యుత్తు ఉత్పత్తి చేసుకుంటున్నాం. బొగ్గు, గ్యాస్,డీజెల్, మరియు నాఫ్తా - ఇవి ధర్మల్ రిసోర్సెస్ అనీ, వీటితో నడిచే.

పిద్‌యుత్ ఉత్‌పత్‌తిలో ఇంధన పినియోగ శాతం :
ధర్‌మల్ 68%, హైడ్‌రో 18%,
రెన్‌యువ్‌బుల్ ఎనెర్‌జీ 12% న్‌యూక్‌లియర్ 2%




యంత్రాగారాలను ధర్మల్ పవర్ ప్లాంట్స్ అంటారు. రాబోయే కాలంలో రెన్యువబుల్ ఎనర్జీ నుంచి ఉత్పత్తి పెరగ గలదు. ధర్మల్ శక్తి మూలకాలు, ముఖ్యంగా బొగ్గు యొక్క వాడకాన్ని తగ్గించాల్సిన అవసరం ఉంది. ఈ ధర్మల్ పవర్ ప్లాంట్స్ ఎలా స్థాపిస్తారో, అవి ఎలా పని చేస్తాయో అన్నదాని పైనే పర్యావరణ పరిస్థితి ఆధారపడి వుంటుంది.

2013 నాటికి భారత దేశంలో విద్యుత్తు ఉత్పత్తి 2,25,793.10 మెగా వాట్లు. ఈ మొత్తం లో ధర్మల్ పవర్ శాతమే ఎక్కువ. ధర్మల్ పవర్ ప్లాంట్స్ మొత్తం నెలకొల్పిన సామర్థ్యం 153847.99 మెగావాట్లు(68%). జల విద్యుత్తు కేంద్రాలు నెలకొల్పినసామద్ర్య మొత్తం సామర్థ్యం 39,623.40 మెగా వాట్లు (18%). అదే న్యూక్లియర్ పవర్ ప్లాంట్ల మొత్తం సామర్థ్యం 4,780.00 మెగావాట్లు(2%) . ఈ మొత్తంలో రెన్యువబుల్ ఎనర్జీ భాగం 27,541.71 మెగావాట్లు.[1]




భారత దేశంలో విద్యుత్తు ఉత్పాదనకు బొగ్గు వినియోగం ఎక్కువ. బొగ్గు గనుల తవ్వకం, బొగ్గు వాడకం రెండింటి వల్ల కూడా పర్యావరణం పై ఎక్కువ చెడు ప్రభావం ఉంటోంది. మానవ తప్పిదాల కారణంగా పెరుగుతున్న కార్బండైక్సైడ్, సల్ఫర్, మెర్క్యురి లాంటి ప్రమాదకరమైన విష వాయువులు ఈ బొగ్గు ఇంధనంతో నడిపే పవర్ ప్లాంట్స్ నుంచి అధికంగా వెలువడుతున్నాయి. సరైన జాగ్రతలు తీసుకోకపోతే, నీరు, గాలి, నేల అన్నీ విషపూరితమైపోతాయి. ఇలా బొగ్గుతో పనిచేసే పవర్ ప్లాంట్ల మూలంగా పర్యావరణం కాలుష్యమై ప్రజారోగ్య సమస్యలను తెచ్చిపెడుతోంది. దీని గురించి కన్జర్వేషన్ యాక్షన్ ట్రస్ట్, గ్రీన్ పిస్ ఇండియా,మరియు అర్బన్ ఎమిషన్స్ అధ్యయనం చేసి ఒక నివేదిక తయారు చేసాయి. వాటి నివేదిక ప్రకారం 2011-2012వ సంవత్సరంలో ఈ పవర్ ప్లాంట్స్ వెలువరించే విషవాయువుల మూలంగా 80,000 మంది నుంచి 1,15,000 మంది అకాల మృత్యువు పాలైతే, రెండు కోట్ల మంది పైగా ఆస్మా జబ్బు పాలైనారు. అందువల్ల ప్రభుత్వానికి, ప్రజలకు రు.16,000 నుంచి 23,000 కోట్ల రూపాయలు (3500 మిల్లియన్ డాల్లర్ల నుంచి 3833 మిల్లియన్ డాల్లర్ల వరకూ) నష్టం వాటిల్లింది.

అన్ని రకాల ఇంధనాలతో నడిచే పవర్ ప్లాంట్స్ కూ పర్యావరణ కాలుష్య ప్రభావం గురించి ఒక అంచనా తయారు చెయ్యడం అన్నది సాధారణ విషయమే. అయితే, బొగ్గు అన్నింటిలోకి పరమ చెత్త

1. http://powermin.nic.in/indian_electricity_scenario/introduction.html

ఇంధనం. అందువల్ల, బొగ్గు ఇంధనంగా నడిచే ప్లాంట్స్ విషయంలో ప్రజల భాగస్వామ్యం తీసుకునే అవసరం, పర్యావరణ కాలుష్యం నియంత్రించే చర్యల ఫలితాలు వీటిని గురించి ఈ చిన్న పుస్తకంలో చర్చించడం జరిగింది.

## 1.2 బొగ్గు, మరియు బొగ్గు ఇంధనం ఉపయోగించే పవర్ ప్లాంట్స్

1.2.1 బొగ్గు, దాని లక్షణాలు

1.2.2 బొగ్గు ఇంధనంగా వాడే ప్లాంట్స్ లో విద్యుత్తు ఉత్పత్తి

1.2.3 పర్యావరణం, ప్రజల ఆరోగ్యం పై ఈ బొగ్గు ఇంధనం ప్లాంట్ల ప్రభావం.

### 1.2.1 బొగ్గు, దాని లక్షణాలు

బొగ్గు లక్షణాలను బట్టి ఆన్త్రాసిట్, బిటుమినస్, లిగ్నైట్ అని ముఖ్యమైన మూడు రకాలుగా వర్గీకరించారు. ఎక్కువ కాలం భూమిలో ఉండిపోయిన మేలు రకం బొగ్గు ఆన్త్రాసిట్. ఆన్త్రాసిట్ కన్నా కొద్దిగా తక్కువ, లిగ్నైట్ కన్నా ఎక్కువ మేలురకం బిటుమినస్. ఇది కొద్దిగా మెత్తనిది. లిగ్నైట్ అతి తక్కువ వయసు ఉన్న బొగ్గు. ఆన్త్రాసిట్ బొగ్గు గట్టిగా వుండి, తేమ లేనిది. దీనిలో ఉండే కార్బన్ నుంచి మండే వాయువులు తక్కువగా వెలువడతాయి. లిగ్నైట్ లో కార్బన్ తక్కువ ఉన్నప్పటికీ, తేమ ఉండడం వల్ల ఈ వాయువులు ఎక్కువగా వెలువడతాయి.

### బొగ్గు లో మూలకాలు, వాటి అంతర్గత లక్షణాలు:

a) ఫిక్సెడ్ కార్బన్:

బొగ్గుని వేడి చేసి, దానిలోని వాయువులు ఆవిరైపోయాక మిగిలే బొగ్గుని ఫిక్సెడ్ కార్బన్ అంటారు. ఇది మండే స్వభావం వున్న బొగ్గే. ఒక నమూనా బొగ్గు తీసుకుని అందులో తేమ , వాయువు, బూడిదల శాతం మొత్తం లోంచి తీసేసి, దాన్ని బట్టి ఫిక్సెడ్ కార్బన్ పదార్థం ఎంత ఉన్నదో లెక్క కడతారు. ఆ విధంగా ఫిక్సెడ్ కార్బన్ అనేది బొగ్గులో వాయువులు మండి పోగా మిగిలిన దాని క్యాలరీ విలువను రమారమిగా వేసిన లెక్క.

b) ఆవిరయ్యే వాయువులు(వాలటైల్ మాటర్) :

బొగ్గులో మండే స్వభావం కల వాయువులు మిథేన్, హైడ్రో కార్బన్స్, హైడ్రోజెన్, కార్బన్ మోనాక్సైడ్ లాంటివే కాకుండా మండే స్వాభావం లేని కార్బన్ డై ఆక్సైడ్, నైట్రోజెన్ వీటన్నింటిని కలిపి వాలటైల్ మాటర్ అంటారు. బొగ్గులో ఎక్కువ వాలటైల్ మాటర్ వుంటే, తేలికగా మండే బొగ్గని అర్థం.

c) బూడిద :

బూడిద కాలదు. అంతే కాదు, మండే దాన్ని మండనీకుండా చేస్తుంది. బాయిలరుకు తగిలే మంటను తగ్గించి, దాని సమర్థతను తగ్గిస్తుంది. ఈ బూడిద పేరుకుపోయి, బొగ్గు వాడకాన్ని ఎక్కువ చేయడం వలన, ఆపరేషనల్ కర్చులు పెరుగుతాయి. అందువల్ల బొగ్గులో బూడిద ఎక్కువ శాతం ఉండడం మంచిది కాదు.

d) తేమ (మాయిస్చర్ కంటెంట్):

బొగ్గులో ఉన్న తేమ మంట వేడిమి తగ్గిస్తుంది. ఎందుకంటే, తేమ మండే పదార్థాన్ని మండనియదు. అందువల్ల, బొగ్గులో తేమ అవసరమైనంత వరకే వుండాలి.

e) సల్ఫర్:

బొగ్గులో వుండే సల్ఫర్  చిమ్నీలను, గాలి వేడి చేసే ఎయిర్ హిటర్స్, ఎకనామైజర్స్ వగైరా వాటిని కొద్ది కొద్దిగా కరిగించి వేస్తుంది.  అందువల్ల, ఈ పరికరాల జీవిత కాలం తగ్గిపోతుంది. కనుక, సల్ఫర్ బొగ్గులో ఎక్కువ ఉండడం అభిలష ణీయం కాదు.

## బొగ్గు నాణ్యత మరియు లభ్యత:

క్యాలరీ విలువను బట్టి బొగ్గును కుకింగ్ కోల్ (వంట బొగ్గు), నాన్ కుకింగ్ కోల్ ( వంటకు ఉపయోగించనిది) అనే రెండు రకాలుగా వర్గీకరించారు. ఈ కుకింగ్ కోల్ మెటలర్జికల్ పరిశ్రమలలోను, స్టీల్ పరిశ్రమలో, సిమెంట్ పరిశ్రమలో, స్పాంజ్ ఐరన్ పరిశ్రమలో ముఖ్యంగా వాడతారు. అయితే మన దేశంలో లభ్యమయ్యే బొగ్గు ఎక్కువగా నాన్ కుకింగ్ కోల్. బొగ్గు నాణ్యతను బట్టి "ఏ" నుంచి "జే" వరకూ ఏడు గ్రేడులుగా విభజించారు. ఏ, బి, సి గ్రేడులు మేలు రకం నాణ్యమైనబొగ్గు. ఇవి సిమెంట్,ఎరువులు, మరియు స్పాంజి ఐరన్ పరిశ్రమలలో  ఉపయోగిస్తారు. మన దేశంలో లభ్యమయ్యే బొగ్గు ఎక్కువగా డి, ఇ, ఎఫ్, జి గ్రేడు బొగ్గు. ఇది తక్కువ రకం నాణ్యత ఉన్న బొగ్గు. దీన్ని థర్మల్ పవర్ ప్లాంట్స్ లో ఉపయోగిస్తారు.

లిగ్నైట్, బిటుమినస్ బొగ్గు  ఎక్కువగా లభ్యమవుతుండడం వల్ల, మన దేశంలో థర్మల్ పవర్ ప్లాంట్స్ లో ఇవి ఎక్కువగా వాడతారు.[2] లిగ్నైటు బొగ్గులో యాష్ (బూడిద) తక్కువ వుండడం వల్ల, విద్యుతుత్పత్తికి లిగ్నైట్ బొగ్గు డతారు. మన దేశంలో  జతీయ సంపద అయిన బొగ్గు గనుల నుంచి పబ్లిక్ సెక్టార్ కంపెనీ కోల్ ఇండియా లిమిటెడ్, కాంట్రాక్ట్ ప్రకారం వివిధ థర్మల్ ప్లాంట్స్ కు అవసరమైన బొగ్గు సరఫరా చేస్తోంది.

భారత దేశంలో వాడే బొగ్గు గ్రేడులు, వాటి క్యాలోరిఫిక్ విలువలు ఈ క్రింది టేబుల్ లో ఇవ్వడమైనది.

| గ్రేడ్ | క్యాలోరిఫిక్ విలువ kCal/kg లలో . | బూడిద ఎంత వున్నది |
|---|---|---|
| A | 6200 | |
| B | 5600 నుండి 6200 వరకు | 19.50% to 24% |
| C | 4940-5600 | 24% to 28.70% |
| D | 4200-4940 | 28.70% to 34% |
| E | 3360-4200 | 34% పైన నుంచి 40% వరకూ |
| F | 2400-3360 | 40% పైన నుంచి 47% వరకూ |
| G | 1300-2400 | |

బొగ్గు లో డి., ఇ., ఎఫ్. గ్రేడులు మన థర్మల్ పవర్ ప్లాంట్లకు  కోల్ ఇండియా ద్వారా సరఫరా అవుతాయి.

భారత దేశంలో లభ్యమయ్యే బొగ్గు  తక్కువ క్యాలోరిఫిక్ వాల్యు ఉండడమే కాకుండా బూడిద (యాష్) ఎక్కువ ఉండే  రకం బొగ్గు.

- ఇందులో  యాష్ (బూడిద) 40 నుంచి  50 శాతం వుంటుంది.
- తేమ శాతం 4 నుంచి  20%

2 http://www.productivity.in/knowledgebase/Energy%20Management/c.%20Thermal%20Energy%20systems/4.1%20Fuels%20and%20Combustion/4.1.3%20Properties%20of%20Coals.pdf

- సల్ఫర్ శాతం 0.2 –0.7%
- గరిష్ట క్యాలోరిఫిక్ విలువ 2500 to 5000 KCal/kg
- మండే స్వభావం ఉన్న వాయువులు 18—25%

పై వివరాల వల్ల మనకు తెలిసేది ఏమిటంటే, భారత దేశంలో లభ్యమయ్యే బొగ్గు నాసిరకం బొగ్గు. ఒక మెగా వాట్ విద్యుత్ ప్రమాణంగా తీసుకున్నట్లయితే, దాని వుత్పత్తికి ఆస్ట్రేలియా, అమెరికా దేశాలలో వాడే బొగ్గు కన్నా మన దేశంలో పవర్ ప్లాంట్స్ కు బొగ్గు వాడకం ఎక్కువ. మన బొగ్గు తక్కువ రకం కావడమే దీనికి కారణం.[3]

## 1.2.2 బొగ్గు ఇంధనంగా వాడే ప్లాంట్స్ లో విద్యుత్ వుత్పత్తి:

**బొగ్గును విద్యుత్తుగా వుత్పత్తి చేయడం మూడు అంచెలుగా సాగుతుంది.**

**బాయిలర్ ఫర్నేస్:** బొగ్గును బాయిలార్ లో మండించి వేడి పెంచుతారు. బొగ్గులో వున్న కార్బన్,గాలిలో వున్న ఆక్సిజన్ కలిసి కార్బన్డయాక్సైడ్ $CO_2$ విడుదల అవుతుంది.

**బాయిలర్** : బాయిలర్ లో ఉన్న నీళ్ళు, బాగా వేడెక్కి, ఆవిరై పోతాయి. ఇది ఎక్కువ ప్రషర్, వేడిమి ఎక్కువగా వున్నప్పుడు సంభవిస్తుంది. బాయిలర్ మూసివుంటుంది కనుక, నీళ్ళను స్టీమ్ గా మార్చే వేడిమి మరింత ప్రెషర్ పెంచుతుంది.


**టర్బైన్ మరియు జెనరేటర్** : ఈ స్టీమును టర్బైన్ లోకి పంపి దాని బ్లేడ్స్ తిరిగేటట్లు చేస్తారు. ఆ విధంగా యాంత్రిక శక్తి ఉత్పత్తి అవుతుంది. స్టీమును మళ్ళీ చల్లార్చి, వెనక్కి బాయిలర్లోకి పంపుతారు. అక్కడి నుంచి మళ్ళీ స్టీమ్ టర్బైన్ లోకి వస్తుంది. ఇలా ఈ సైకిల్ జరుగుతుంటుంది. టర్బైన్ తిరగడం వల్ల జెనరేటర్ రోటార్ తిరుగుతూ, విద్యుత్తు ఉత్పత్తి అవుతుంది.

## బొగ్గునుపయోగించే ధర్మల్ ప్లాంట్స్ లో విభాగాలు:

## సంక్షిప్తంగా బొగ్గునుపయోగించి విద్యుత్తు ఉత్పత్తి చేసే విధానం :

పవర్ ప్లాంట్ బాయిలర్లో బొగ్గును మండించి, ఆ వేడిమితో బాయిలర్లో నీటిని ఆవిరి అయ్యేలా చేస్తారు. ఈ ఆవిరి టర్బైన్ మోటార్ ను తిప్పుతుంది. దాని వలన జెనరేటర్ రోటార్ తిరిగి, విద్యుత్తు ఉత్పత్తి అవుతుంది.

ఈ విధానంలో బొగ్గును తయారు చేసుకోవడం, బొగ్గు మండేందుకు తగినంత గాలి అందేలా ఏర్పాటు చేసుకోవడం, స్టీమ్ ఉత్పత్తి, మళ్ళీ దాన్ని చల్లార్చి వెనక్కి బాయిలర్లోకి పంపి స్టీమ్ ఉత్పత్తి చేయడం, ఈ పనిలో ఏర్పడిన బూడిద, మరికొన్ని వాయువులను బయటకు పంపివేయడం –ఇవన్నీ వుంటాయి.




3 IL & FS manual on TPPs

## బొగ్గును తయారు చేసుకోవడం :

బొగ్గు యార్డు →బొగ్గు స్టోరేజ్ → పల్వరైజర్

బొగ్గును యార్డు నుంచి బొగ్గు స్టోరేజ్ ప్రాంతానికి చేరవేస్తారు. అక్కడి నుంచి పల్వరైజర్ కు చేరుస్తారు.

తేలికగా, చక్కగా మండడానికి పల్వరైజర్ లో బొగ్గును మెత్తటి పొడిగా చేస్తారు. బొగ్గులోని తేమను తీసి వేయడానికి పల్వరైజర్ లోని ఫాన్లు వేడి గాలి పంపుతాయి. అంతే కాదు, ఈ వేడి గాలి తేమ పూర్తిగా పోయిన బొగ్గు పొడిని బాయిలర్ ఫర్నేస్ లోకి పంపుతుంది. అక్కడ ఈ బొగ్గు పొడిని మండిస్తారు.

## బాయిలర్ లోపల:

బొగ్గును వాడే పవర్ ప్లాంట్స్ అన్నింట్లోనూ బాయిలర్ చాలా ముఖ్యమైంది. బొగ్గు మండడానికి , తద్వారా బాయిలర్లో ఉన్న నీరు మరిగి ఆవిరి తయారవడానికి బాయిలర్ ఉపయోగపడుతుంది.

*మొదటి ప్రక్రియ దహనం ( కంబషన్) :*

బాయిలర్లోకి గాలిని పంపి, బొగ్గు మండేలా చేస్తారు. ఒక ఫోర్స్డ్ డ్రాఫ్ట్ ఫాన్ బయటి వాతావరణం లోని గాలిని లాగి, బాయిలర్లోకి పంపుతుంది. హీటర్స్ గాలిని వేడిచేసి ఫర్నేస్ లోకి పంపుతాయి. అందువల్ల, బొగ్గు మండడం మరింత సులువు అవుతుంది.

వేడి (హీట్ ), బూడిద (యాష్), ఫ్లూ గ్యాస్ ఈ విధానంలో వెలువడతాయి. వేడిమి నీటిని వేడి చేసి ఆవిరి అయ్యేలా చేస్తుంది. ఆవిరి టర్బైన్లను తిప్పుతాయి. ఫ్లూ గ్యాస్ చివరకు మిగిలే పనికి రానిది . దీన్ని విడిగా అమర్చబడిన ఫాన్ల ద్వారా ఎలెక్ట్రో స్టాటిక్ ప్రెసిపిటేటర్స్ కు పంపుతారు. ఎలెక్ట్రో స్టాటిక్ ప్రెసిపిటేటర్లు ఫ్లై యాష్ ను పట్టి ఆపేస్తాయి. యాష్ లేనటువంటి ఫ్లూ గ్యాస్ ను బయటికి చిమ్నీల లేక స్టాక్ ద్వారా పంపుతారు. ఈ స్టాక్ లనేవి చాలా ఎత్తులో ఉండి, సామాన్యుల జీవన శైలికి ఆటకం కలిగించకుండా ఉంటాయి. పెద్ద పెద్ద పవర్ ప్లాంట్స్ లో ఈ స్టాక్ ఎత్తు 250 నుంచి 280 మీటర్లకు వుంటుంది. బొగ్గులో ఉండే పనికి రాని పదార్థం బూడిదగా మారుతుంది. ఫర్నే స్ అడుగున 15% బూడిద మిగులుతుంది. మిగిలినది ఎలెక్ట్రో స్టాటిక్ ప్రెసిపిటేటర్ దగ్గర మిగులుతుంది. మొదటి దాన్ని బాటం యాష్ అంటే, రెండో దాన్ని ఫ్లై యాష్ అంటారు.

*రెండవ ప్రక్రియ - స్టీమ్ ఉత్పత్తి :*

ఎక్కువ ప్రెషర్ తో ఫీడ్ పంప్ ద్వారా బాయిలర్లోకి నీటిని అంతరాయం లేకుండా పంపిస్తుంటారు. ఇలా వేడెక్కిన నీటినే మళ్ళీ ఉపయోగిస్తారు. ఇందువల్ల వేడిమి ఎక్కువగా కావాల్సిన అవసరం ఉండదు. తొందరగా నీరు ఆవిరి అవుతుంది. బొగ్గు ఆదా అవుతుంది. ఎకనమైజర్ అనేది పంప్ చేసిన నీటిని ముందుగా వేడి చేసేందుకు ఉపయోగించే పరికరం. అందువల్ల బాయిలర్లోంచి వెలుపలికి పంపిన గ్యాస్ లను ఎకనమైజర్ ద్వారా గ్రహించి వాటిని నీరు వేడి చేసేందుకు వాడతారు. ఈ వేడి నీటిని ఫర్నేస్ లోని వాటర్ వాల్స్ (నీటి పైపులు) లోకి పంపి మరింత వేడి చేసి స్టీమ్ తయారు చేస్తారు.

ఈ స్టీము ను ఒక డ్రమ్ లోకి పట్టి, ఆ తర్వాత సూపర్ హీటర్ కాయిల్స్ ద్వారా పంపుతారు. స్టీమ్ వేడి, ప్రషర్ ఇక్కడ మరింత పెంచుతారు. ఈ సూపర్ హీటేడ్ స్టీమే చివరకు టర్బైన్లలోకి వెడుతుంది.

### 1.2.3 బొగ్గును ఉపయోగించే పవర్ ప్లాంట్స్ వల్ల పర్యావరణ, మరియు ఆరోగ్య దుష్ఫలితాలు

జీవకోటి శ్వాసావయవాలపై చెడు ప్రభావం ఉన్నట్లు తేలింది.

#### గాలి

* చెట్లు,మొక్కల పెరుగుదల ఉండాల్సిన రీతిలో ఉండదు.
* చారిత్రక కట్టడాల జీవిత కాలం పై చెడు ప్రభావం ఉంటుంది.
  వాతావరణం లో పెను మార్పులు సంభవించ వచ్చు.

#### నీరు

* నీటి నాణ్యత తగ్గి, మంచి నీటి లభ్యత తగ్గి పోతుంది.
* వ్యవసాయ అవసరాలకు తగినంత నీరు లభించక, పంటలు తగ్గిపోతాయి.
* వేడి నీరు సముద్రంలోకి వదలడం వల్ల, మత్స్య సంపద మనుగడకు ప్రమాదం ఏర్పడుతుంది. అవి చనిపోవడమో, లేక మరొక ప్రాంతానికి వలస పోవడమో జరుగుతుంది.

#### భూసారం తగ్గిపోవడం

* మట్టిలో క్షార గుణాలు పెరగడం వల్ల, వ్యవసాయ పంటలు తగ్గుతాయి.
* నివాసిత జనావాసాలు ఖాళీ చేయించడం, వారికి వేరే ఆవాసాలు చూపించడం తప్పనిసరి అవుతుంది.

#### ఆర్ధిక, సామజిక మార్పులు

* సామాజిక అవసరాలయిన స్కూళ్ళు, బావులు లాంటి వాటి మనుగడకు ముప్పు ఏర్పడుతుంది.
* రైతులు, మత్స్యకారుల జీవనానికి లోటు ఏర్పడుతుంది.
* ప్రమాద భూయిష్టమైన పని కావడం వల్ల యాక్సిడెంట్లు జరిగే అవకాశం వుంది.

బొగ్గును కడిగేందుకు వాడిన నీరు, తిరిగి మామూలు అవసరాలకు ఉపయోగించే నీటిలో కలిపి నట్లయితే, మంచి నీరు కూడా కలుషితమై పోతుంది. ప్లాంటు నుంచి వచ్చే "ఫ్లై యాష్" నేలపై పేరుకుని, మట్టి సారాన్ని తగ్గిస్తుంది. ప్లాంటు నుంచి వెలువడే సల్ఫర్ డై ఆక్సైడ్, నైట్రోజెన్ ఆక్సైడ్, బొగ్గు నుసి, కార్బన్ మోనాక్సైడ్, ఆవిరి అయిన ఆర్గానిక్ కాంపౌండ్స్, మెర్క్యురి లాంటి మరికొన్ని లోహకాలు –ఇవన్నీ ప్రజల ఆరోగ్యానికి చెరుపు చేసేవే.[4]

పర్యావరణం పై ఈ ప్రభావం వాటి నైసర్గిక లక్షణాలను బట్టి నాలుగు రకాలుగా విభజించడం జరిగింది.

**సరాసరి ప్రభావం( డైరెక్ట్ ఇంపాక్ట్)** – ఉదాహరణకు పవర్ ప్లాంటు నుంచి వెలువడిన కలుషిత నీరు సరాసరి కాలువల్లోకి గానీ, నదుల లోకి గానీ పంపడం జరిగినప్పుడు, దైనందిన అవసరాలకు వాడే నీరు కలుషితమై పోతుంది.

4. Performance Review of Thermal Power Stations 2004-05 Section 14 Page no. 14.1 , section-14, Environmental aspects in power sector

**మరో రూపం లో కనబడే ప్రభావం (ఇన్ డైరెక్ట్ ఇంపాక్ట్)** – ఉదాహరణ: పవర్ ప్లాంటు నుంచి వెలువడిన ఎస్.ఓ.టు.($SO_2$) నేలలో ($SO_4$) గా డిపాజిట్ అయినప్పుడు వ్యవసాయానికి ముప్పు కలుగుతుంది.

మొత్తంగా కనబడే మార్పు (క్యుములేటివ్ ఇంపాక్ట్) : ఉదాహరణ: ఒక ప్రాంతంలో పెట్టబోయే ప్రాజెక్టులు, ఉన్నటువంటి ప్రాజెక్టులు -వీటన్నింటి నుంచి విడుదల అయ్యే వ్యర్థ పదార్థాలు, వాయువులు మొదలైనవి పర్యావరణాన్ని మార్పు చేసే ప్రభావం వున్నది .

కొత్తగా ప్రవేశించిన మార్పు (ఇండ్యుసిడ్ ఇంపాక్ట్) ; సహజ వనరులైన నీరు, గాలి వాడుకునే ఈ ప్లాంట్స్ వలన వ్యవసాయం లోను, నివాసితుల జీవిన విధానాలలోనూ మార్పులు చోటు చేసుకుంటాయి.

## పర్యావరణ మార్పులు :

1. కలుషితమైన గాలి:

బొగ్గు నుపయోగించే పవర్ ప్లాంట్స్ అనేక కాలుష్య కారకాలయిన వాయువులు మొదలైనవి గాలిలోకి విడుదల చేస్తాయి. వాటిలో సల్ఫర్ డైఆక్సయిడ్ (SO2),కార్బన్ మోనాక్సైడ్ (CO), ఆక్సైడ్స్ ఆఫ్ నైట్రోజెన (NOX), ఓజోన్ (O3), గాలిలో కలిసిన బొగ్గు నుసి, దుమ్ము (SPM), లెడ్, నాన్ మీతేన్ హైడ్రో కార్బన్స్ లాంటివి వుంటాయి.

ఏ రకమైన దహన క్రియ(కంబషన్)లో నైనా సాధారణంగా ఆక్సైడ్స్ ఆఫ్ నైట్రోజెన్ ( NOX) ఉత్పత్తి అవుతాయి. దహన క్రియ లో ఇంధనం లోని నైట్రోజెన్తో, గాలిలోని ఆక్సిజెన్ కలిసి మండి నప్పుడు, ఈ నైట్రోజెన్ ఆక్సైడ్స్ ఉత్పత్తి అవుతాయి. దహన క్రియలో వేడిమి ఎక్కువైనకొద్దీ, ఆక్సైడ్స్ ఆఫ్ నైట్రోజెన్ (NOX) ఉత్పత్తి ఎక్కువ అవుతుంది.

అంతే కాదు, గ్రీన్ హౌస్ గ్యాసెస్ (వాతావరణంలోని వాయువులు- నీటి ఆవిరి, కార్బన్ డై ఆక్సైడ్, మిథేన్, నైట్రస్ ఆక్సైడ్, ఓజోన్ ) కూడా ఉత్పత్తి అవుతాయి. వాతావరణంలోని ఆక్సిజెన్తో, కార్బన్ మోనాక్సైడ్ (CO) కలిసి కార్బన్డ యాక్సైడ్, ఆక్సైడ్స్ ఆఫ్ నైట్రోజెన్ కలిసి నైట్రస్ ఆక్సైడ్ N2O ఉత్పత్తి అవుతుంది. అదే విధంగా, ఇంధనంలోని సల్ఫర్తో వాతావరణం లోని ఆక్సిజెన్ కలిసి, ఆక్సైడ్స్ ఆఫ్ సల్ఫర్ ఉత్పత్తి అవుతాయి. ఈ ఆక్సైడ్స్ అఫ్ సల్ఫర్ లో సల్ఫర్ డై ఆక్సైడ్ (SO2) బొగ్గుతో నడిచే పవర్ ప్లాంట్స్ లో ఎక్కువగా ఉత్పత్తి అవుతుంది. ఒకో సారి, ఆక్సిజెన్ ఎక్కువగా వున్నప్పుడు SO3 కూడా ఉత్పత్తి అయ్యే అవకాశం ఉంది. ఇది వాతావరణం లోని నీటితో కలిసి ఆమ్ల వర్షం కురుస్తుంది.

బొగ్గు నుపయోగించే పవర్ ప్లాంట్స్ లో వెలువడే బొగ్గు నుసి, దుమ్ము,పొగ—వీటిని సస్పెండెడ్ పార్టిక్యులేట్ మాటర్ అంటారు. ఇవి పీల్చిన వారికి ఆస్తమా, మరికొన్ని శ్వాసకోశ సంబంధ వ్యాధులు వస్తాయి.

2. నీటి కాలుష్యం:

బొగ్గునుపయోగించే పవర్ ప్లాంట్స్ లో నీటిని బొగ్గును కడగడానికి, బాయిలర్లో స్టీమ్ ఉత్పత్తి చెయ్యడానికి, పరికరాలు చల్లబరిచేందుకు వాడతారు. ఇలా బొగ్గును కడిగిన నీటిని వదిలినందువల్ల, భూగర్భ జలాలు కలుషితం అవుతాయి. వేడి నీటిని వదిలినందువల్ల కాలువలలోని, నదులలోని జీవ రాసి మనుగడకు ముప్పు వస్తున్నది.

3. భూసారం లో తగ్గుదల:

కాలుష్య శుద్ధి చెయ్యని గాలి, నీరు వల్ల ఈ పవర్ ప్లాంట్స్ చుట్టుపక్కల గల ప్రాంతాలన్నీ పూర్తిగా కాలుష్య కోరల్లో చిక్కి, జీవకోటి మనుగడకు ప్రమాదంగా తయారవుతున్నాయి.

## ఆరోగ్య సమస్యలు :[5]

| రసాయనిక కాలుష్య కారకం | ఆరోగ్యంపై దాని ప్రభావం |
|---|---|
| 1.సల్ఫర్ డై ఆక్సైడ్ | * శ్వాసావయవాలకు , వూపిరితిత్తులకు ప్రమాదకరం<br>* ఆస్తమా, తీవ్రమైన బ్రోం కైటిస్ వ్యాధుల కారకం.<br>* కళ్ళకు ఇబ్బంది కలిగిస్తుంది.<br>* గుండె జబ్బులకు కారణం అవుతుంది. |
| 2.నైట్రస్ ఆక్సైడ్స్ | * ఆస్తమాకు కారణమవుతుంది.<br>* క్రానిక్ అబ్ స్ట్రక్టివ్ పల్మోనరి డిసీజ్ ( శ్వాస కోసం సన్న బడడం వల్ల వూపిరి తీసుకునేందుకు కష్టం)<br>* పిల్లల్లో వూపిరితిత్తుల ఎదుగుదల తగ్గుతుంది.<br>* గుండె జబ్బులకు కారణం |
| 3.పార్టిక్యులేట్ మాటర్ PM<br>కోర్స్ పార్టిక్యులేట్స్ PM 10<br>ఫైన్ పార్టిక్యులేట్స్ PM2.5 | * ఆస్తమాకు కారణం<br>* క్రానిక్ అబ్ స్ట్రక్టివ్ పల్మోనరి డిసీజ్ ( శ్వాస కోసం సన్న బడడం వల్ల వూపిరి తీసుకునేందుకు కష్టం)<br>* పిల్లల్లో వూపిరితిత్తుల ఎదుగుదల తగ్గుతుంది.<br>* లంగ్ కాన్సర్ కు కారణం<br>* గుండె జబ్బులకు కారణం<br>* కంజస్టివ్ హార్ట్ ఫైల్యూర్ కు కారణం అవుతుంది |
| 4.అమోనియా | * శ్వాసకు సంబంధించిన ఇబ్బందులు వస్తాయి<br>* చర్మం పైన, కళ్ళలో మంటలు పుడతాయి. |
| 5.హైడ్రోజెన్ క్లోరైడ్,ఫ్లోరైడ్ | *చర్మం పై దురదలు,కళ్ళలో ,ముక్కులో ,గొంతులో,శ్వాసకు ఇబ్బంది కలిగిస్తుంది. |
| 6.డై ఆక్సిన్స్,ఫురాన్ | *స్టమక్ కాన్సర్ కు ఇవి కారకాలు కావచ్చు.<br>*పునరుత్పత్తి, ఎండోక్రైన్,రోగనిరోధక శక్తులను దెబ్బతీస్తుంది |
| 7.పాలి సైక్లిక్ ఆరోమాటిక్ హైడ్రో కార్బన్స్ | *కార్సినోజేన్స్(కాన్సర్ కారకాలు)తయారు అవవచ్చు<br>*లివర్,కిడ్నీలు,వృషణాలపై చెడు ప్రభావం<br>*వీర్య కణాలు నిర్వీర్యమై పునరుత్పత్తి పడిపోతుంది.<br>*బొగ్గు నుసి,దుమ్ముతో కలిసి వూపిరితిత్తులలో చేర వచ్చు. |
| 8.మెర్క్యూరీ | * మెదడుకు,నరాలకు,కిడ్నీలకు,లివర్కు అపకారం చేస్తుంది.<br>*నరాల సమస్యలకు కారణమై, పుట్టే బిడ్డలలో లోపం ఏర్పడవచ్చు. |

5 http://www.env-health.org/IMG/pdf/heal_report_the_unpaid_health_bill_how_coal_power_plants_make_us_sick_final.pdf

| రసాయనిక కాలుష్య కారకం | ఆరోగ్యంపై దాని ప్రభావం |
|---|---|
| 9.లెడ్ | * పిల్లల నరాల జబ్బులకు కారణం అవుతుంది<br>*పిల్లల చదువులో, జ్ఞాపక శక్తిలో చివరికి వారి ప్రవర్తనలో లోపం ఏర్పడుతుంది.<br>*కిడ్నీలకు అపకారం చేస్తుంది.<br>*కార్డియో వాస్క్యులర్ డిసీజెస్ కు కారణం అవుతుంది.<br>* రక్త హీనత ఏర్పడుతుంది. |
| 10.యాన్టిమోని,ఆర్సెనిక్,బెరిలియం,కాడ్మియం, క్రోమియం,నికెల్,సెలీనియం, మాంగనీస్ | *కార్సినోజేన్స్(లంగ్,బ్లాడర్ ,కిడ్నీ,స్కిన్ కాన్సర్ కారకాలు)తయారు అవవచ్చు<br>*నరాల పైన, గుండె జబ్బులకు సంబంధించి,చర్మ వ్యాధులకు,శ్వాసకోస వ్యాధులకు కారణం అవుతుంది. రోగ నిరోధక శక్తి తగ్గుతుంది. |
| 11.రేడియం | * కార్సినోజేన్స్(లంగ్, బోన్ కాన్సర్ కారకాలు) తయారు అవుతాయి<br>* రక్త హీనత ఏర్పడుతుంది<br>*మెదడు వాపు రావచ్చు. |
| 12.యురేనియం | * కార్సినోజేన్స్(లంగ్, లిమ్ఫటిక్ కాన్సర్ కారకాలు) తయారుఅవుతాయి<br>*కిడ్నీ జబ్బులకు కారణం అవుతుంది |

శబ్ద కాలుష్యం:

ఈ పవర్ ప్లాంట్స్ లోని బాయిలర్లు , టర్బైన్లు, క్రషర్లు చేసే శబ్దాలు ఎక్కువగా వినడం వల్ల, అక్కడ పని చేసే వారికి వినికిడి సమస్యలు వచ్చే అవకాశం ఎక్కువ.

## 1.3 పర్యావరణ శాఖ అనుమతి పొందే విధానం

1.3.1 2006 వ సంవత్సరంలో ఇ.ఐ.ఏ. చేసిన ప్రకటన ప్రస్తావన

1.3.2 ఫ్లో చార్ట్- ధర్మల్ పవర్ ప్లాంట్స్ కు ఇ.ఐ.ఏ. క్రమం

1.3.3 కొత్తగా మొదలుపెట్టే ప్లాంట్స్ కు పర్యావరణ శాఖ అనుమతి పొందడం

1.3.4 ఉన్నటువంటి ప్లాంట్స్ విస్తరణకు లేదా,ఆధునిక పరచుటకు, ప్రొడక్ట్ మిక్స్ మార్చుటకు అనుమతి పొందే విధానం,

1.3.5 ధర్మల్ పవర్ ప్లాంట్స్ పై పర్యవేక్షణ ( పర్యావరణ అనుమతి వచ్చాక)

1.3.6 పర్యావరణ అనుమతి మార్పిడి

### 1.3.1 2006 వ సంవత్సరంలో ఇ.ఐ.ఏ. చేసిన ప్రకటన ప్రస్తావన:

**భారత దేశంలోపర్యావరణం, అడవుల పై ప్రభుత్వ విధానాలు** : ప్రణాళికలు చెయ్యడం, ప్రోత్సాహించడం, సమన్వయపరచడం, వాటిని అమలు చెయ్యడం లాంటి వన్నీ పర్యావరణం, అడవుల మంత్రిత్వ శాఖ (మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్మెంట్ అండ్ ఫారెస్ట్స్) ఆద్వర్యంలో అమలు అవుతాయి.

**పర్యావరణ పరిరక్షణ చట్టం,1986 (ఇ.పి.ఏ.)** : ఏదైనా పరిశ్రమను స్థాపించడం, నడపడం, లేదా స్థాపించే విధానం కొన్ని ప్రాంతాలలో నిషేధించడం, లేదా కొన్ని పరిమితులకు లోబడి అనుమతించడం లాంటి వాటికి ప్రభుత్వానికి ఈ చట్టం ప్రకారం అధికారం వున్నది. (క్లాజు5,సబ్

సెక్షన్(2), సెక్షన్3 ఆఫ్ ఇ.పి.ఏ.)

**ఇ.ఐ.ఏ. ప్రకటన 2006** : ఈ ప్రకటన పర్యావరణ పరిరక్షణ చట్టం కింద విడుదల చెయ్యడమైంది.

పర్యావరణ ప్రభావ అంచనా (ఇ.ఐ.ఏ.) : పర్యావరణ పరిరక్షణ చట్టం కింద, యాభై కోట్లు అంతకు మించిన పెట్టుబడితో చేసే ముప్పై తొమ్మిది రకాల అభివృద్ధి పనులకు, ఇప్పుడు ఇ.ఐ.ఏ. పర్యావరణ ప్రభావ అంచనా తప్పనిసరి.

### ఈ క్రింది వాటిలో ముందుగా పర్యావరణ శాఖ అనుమతి తీసుకోవాలని ఇ.ఐ.ఏ. నిర్దేసిస్తోంది.

- కొత్తగా మొదలెట్టే అన్నీ ప్రాజెక్టులకు, పనులకు
- ఇప్పటికే ఉన్న ప్రాజెక్టుల విస్తరణ పనులకు, అధునాతన పరిచేందుకు
- ప్రకటన(నోటిఫికేషన్) లో ఇచ్చిన ఇతర పనులకు

ఈ ప్రకటన(నోటిఫికేషన్) లోని పట్టికలో 1(డి) కింద ధర్మల్ పవర్ ప్రాజెక్టులు ఇవ్వబడినవి.

- ధర్మల్ పవర్ ప్లాంట్లు పర్యావరణ అనుమతి ఎప్పుడు తీసుకోవాలి?

1. ఒక కొత్త ప్లాంటు మొదలు పెట్టే ముందు.
2. వున్నటువంటి ప్లాంటు అభివృద్ధి పనులకు, లేదా, అధునాతన పరిచేందుకు
3. నడుస్తున్న ప్లాంటులో ప్రొడక్ట్ మిక్స్ మార్చేందుకు

- పర్యావరణ అనుమతి ఎవరిస్తారు?

1. పర్యావరణం, అడవుల మంత్రిత్వ శాఖ(ఎమ్.ఒ.ఇ.ఎఫ్.)
2. రాష్ట్ర పర్యావరణ ప్రభావ అంచనాల శాఖ (ఎస్.ఇ.ఐ.ఏ.ఏ.)

ఇ.ఐ.ఏ. నోటిఫికేషన్(ప్రకటన) ప్రకారము పై రెండింటికి మాత్రమే పర్యావరణ అనుమతులు ఇచ్చే అధికారం ఉన్నది. పట్టికలో A క్యాటగిరి కిందకు వచ్చే పెద్ద ప్రాజెక్ట్స్ అన్నిటికి మంత్రిత్వ శాఖ మాత్రమే అనుమతి ఇస్తుంది. చిన్న ప్రాజెక్టులకు ఎస్.ఇ.ఐ.ఎ.ఎ. – వివిధ రాష్ట్రాలలో వున్న భారత ప్రభుత్వ సంస్థ అనుమతి ఇస్తుంది.

### ఎస్.ఇ.ఐ.ఎ.ఎ.:

భారత ప్రభుత్వ పర్యావరణం, అడవుల శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం నియమించే సంస్థ ఎస్.ఇ.ఐ.ఎ.ఎ.

### దీనిలో ముగ్గురూ సభ్యులు వుంటారు.

1. మెంబర్ సెక్రెటరి__ పర్యావరణ చట్టం తెలిసిన, ఆయా రాష్ట్ర ప్రభుత్వాని చెందిన లేదా, కేంద్ర పాలిత ప్రాంత ప్రభుత్వానికి చెందిన ఇంకా సర్వీస్ లో ఉన్న అధికారిని నియమిస్తారు.
2. అద్యక్షుడు (ఛైర్ పర్సన్): పర్యావరణ ప్రభావ అంచానా విషయాలలో నిష్ణాతుడు అయిన వ్యక్తిని ఛైర్పర్సన్ గా మూడు సంవత్సరాల పాటు నియమిస్తారు.
3. నాన్ అఫీ షియో సభ్యుడు: పర్యావరణ ప్రభావ అంచానా విషయాలలో నిష్ణాతుడు అయిన వ్యక్తిని నాన్ అఫిషియో సభ్యుడిగా మూడు సంవత్సరాలు నియమిస్తారు.

ఏ రాష్ట్రంలో నైనా రాష్ట్ర పర్యావరణ ప్రభావ అంచనా సంస్థ ఏర్పాటు కాకపోయి వుంటే, అనుమతి పొందాల్సిన అన్ని ప్రాజెక్టులకు పర్యావరణ,అడవులు మంత్రిత్వ శాఖే అనుమతులు ఇవ్వాలి.

ఎస్.ఇ.ఐ.ఏ.ఏ. సమావేశంలో చేసే నిర్ణయాలు అన్నీ ఏకగ్రీవంగా ఆమోదం పొందాలి. అధిక సభ్యుల ఆమోదం పొందిన నిర్ణయమైతే, ఆ నిర్ణయాలను సమర్థించిన వాదనలు, కాదన్న వాదనలు రెండు కూడా రికార్డు చెయ్యాలి. అలా రికార్డు చేసిన మినిట్స్ పర్యావరణ మంత్రిత్వ శాఖకు పంపాలి.

| పర్యావరణ అనుమతి ఇచ్చేదెవరు → / ↓ కార్యకలాపాలు | పర్యావరణ, అడవుల మంత్రిత్వ శాఖ (MoEF) కేటగిరి A | రాష్ట్ర పర్యావరణ ప్రభావ అంచనా సంస్థ SEIAA కేటగిరి B |
|---|---|---|
| బొగ్గు,లిగ్నైట్,నాఫ్తా, గ్యాస్ వీటి ఆధారంతో నడిచే పవర్ ప్లాంట్స్ | ≥ 500MW | <500 MW |
| ఆయిల్ రిఫైనరీ లో వచ్చే పెట్కోక్, డిజెల్, రిఫైనరీలో చివర మిగిలే ఆయిల్ వేస్ట్,తదితర ఇంధనాలు (బయోమాస్ కాకుండా) | ≥ 50 MW | 5 MW – 49MW |
| బయోమాస్ లేక, తదితర హానికరంకాని చెత్త లాంటి వాటి ని ఉపయోగించే ప్లాంట్స్ | ≥ 20MW | 16 MW__19 MW |

- ఇ.సి. ఫోరా ప్రాజెక్టు ఇవ్వడానికి ఎవరు సిఫార్సు చేయగలరు?

1. ఎక్స్పర్ట్ అప్రైజల్ కమిటీ (EAC)
2. రాష్ట్ర ఎక్స్పర్ట్ అప్రైజల్ కమిటీ (SEAC)

ఎక్స్పర్ట్ అప్రైజల్ కమిటీ సిఫార్సులననుసరించి మంత్రిత్వ శాఖ పర్యావరణ అనుమతి విడుదల చేస్తుంది. అలాగే రాష్ట్ర ఎక్స్పర్ట్ అప్రైజల్ కమిటీ సిఫార్సుల ననుసరించి రాష్ట్ర పర్యావరణ ప్రభావ అంచనాల కమిటీ విడుదల చేస్తుంది.

## రాష్ట్ర నిపుణుల అప్రైజల్ కమిటీ( ఎస్.ఇ.ఎ.సి.):

రాష్ట్ర ప్రభుత్వం తో సంప్రదించి కేంద్ర ప్రభుత్వం ఈ కమిటిని నియమిస్తుంది. ఈ కమిటీ నియమాకం కాక పోయినట్లయితే, అప్పుడు B కేటగిరి ప్రాజెక్టులకు కూడా పర్యావరణ అనుమతులు మంత్రిత్వ శాఖే జారి చేస్తుంది.

ఎక్స్పర్ట్ అప్రైజల్ కమిటీ, రాష్ట్ర కమిటీ నియామకం మరియు పని విధివిధానాలు :

- పర్యావరణం పరిస్థితుల గురించి పూర్తి అవగాహనా,
- ప్రాజెక్టు మేనేజ్మెంట్లో వివిధ విభాగాల్లో అనుభవం,
- పర్యావరణ ప్రభావ అంచనా విధానంలో ,
- రిస్క్ మేనేజ్మెంట్ గురించీ అవగాహనా
- వివధ వృక్ష జాతులు,పక్షులు ,జంతువులకు సంబంధించిన లైఫ్ సైన్స్ నిపుణులు, అడవులు, వన్య ప్రాణుల గురించి ,

పర్యావరణ ఆర్థిక శాఖ


- ఈ రంగాలలో అనుభవం వున్న నిపుణులను,అనుభవజ్ఞులను 15 మందితో ఈ కమిటీలు నియమిస్తారు.
- పర్యావరణ విదివిదానాలలో మంచి అనుభవం, యాజమాన్య పద్ధతులలో (మేనేజ్మెంట్ శాఖలో) గాని,పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ లో గాని అపార అనుభవం వ్యక్తినే ఈ కమిటిలకు చైర్పర్సన్ గా నియమిస్తారు.
- అనుభవజ్ఞులైన వృత్తి నిపుణులు (ఎక్స్పీరియన్స్డ్ ప్రొఫెషనల్స్) ఉండాల్సిన అర్హతలు:
- ఆయా శాఖలలో 5 సంవత్సరాల కు తగ్గకుండా యునివర్సిటి లో ఎం.ఎ. ,ఎం.ఎస్. డిగ్రీల కొరకు ట్రెనింగ్ పొంది వుండాలి.
- ఇంజనీరింగ్ , టెక్నాలజీ, ఆర్కిటెక్చర్ విభాగాలలో 4 సంవత్సారాలకు తగ్గకుండా బి.యి.,బి.టెక్., బి.ఆర్క్. డిగ్రీల కోసం ప్రాక్టికల్ మరియు ప్రొఫెషనల్ చదువు చదివి ఉండాలి.
- లా కాని, మరే ఇతర డిగ్రీ చదువులయితే, యునివర్సిటి లోను, నిర్దేశించిన విషయంలో మొత్తం 5 సంవత్సరాలు తగ్గకుండా ట్రెనింగ్ పొంది వుండాలి.
- చార్టర్డ్ అక్కౌంటెన్ట్స్ లాంటి వారి విషయంలో సంబంధిత ప్రొఫెషనల్ సంస్థ నిర్దేశించిన అప్రెంటిస్ షిప్ గాని, ఆర్టికల్స్ గాని పూర్తి చేసి, వారి పరీక్షలను పాసయి వుండాలి.
- ఎం.బి.ఏ, ఐ.ఎ.ఎస్.లేదా, ఐ.ఎఫ్.ఎస్. ,ఏదైనా యునివర్సిటి డిగ్రీ తో పాటు యూనివర్సిటిలో గాని, సర్వీస్ అకాడెమీ లో గాని రెండేళ్ళ పాటు ఫార్మల్ ట్రెనింగ్ అయివుండాలి.
- నిపుణులు, ప్రొఫెషనల్స్ ను ఎంపిక చెయ్యడంలో వాళ్ళ వాళ్ళ సంబంధిత రంగంలో వున్న అనుభవాన్ని పరిగణలోకి తీసుకుంటారు.

అనుభవజ్ఞులకు (ఎక్స్పర్ట్స్) కావాల్సిన అర్హతలు:

పైన పేర్కొన్న వాటితో పాటు అనుభవజ్ఞులకు ఈ క్రింది అర్హతలు కూడా నిర్దేశించ బడ్డాయి.

- సంబంధిత రంగంలో పదిహేను సంవత్సరాల అనుభవం,
- సంబంధిత రంగంలో పి.హెచ్.డి. లాంటి అత్యధిక అర్హత, పది సంవత్సరాల కనీస అనుభవం ఉండాలి.
- ఈ అనుభవజ్ఞుల వయసు పరిమితి 70సంవత్సరాలు. అయితే, సంబంధిత రంగంలో తగిన అనుభవజ్ఞులు లభించనప్పుడు, నిపుణుల కమిటీ సభ్యుల వయసు 75సంవత్సరాల వరకూ సడలింప వచ్చు.
- చైర్పర్సన్ తో సహా సభ్యులు రెండు దఫాలు వరకూ పని చెయ్య వచ్చు. ఒక్కో టర్మ్ కాల పరిమితి మూడు సంవత్సరాలు.
- ప్రతి నెలా సమావేశం నిర్వహించాలి.
- సమావేశ అజెండా, మినిట్స్ లిఖించాల్సి వుంటుంది.
- సమావేశంలోని మినిట్స్ అయిదు రోజులలో నిర్ధారించి పర్యావరణ మంత్రిత్వ శాఖ వారి వెబ్ సైట్ లో ఉంచాలి.

### 1.3.2 థర్మల్ పవర్ ప్లాంట్స్ పర్యావరణ అనుమతి విధానం - ఫ్లో చార్ట్ (కెపాసిటి>=500 MW)




తక్కువ కెపాసిటి గల ధర్మల్ ప్లాంట్స్ కు ఎక్స్పర్ట్ అప్రైజల్ కమిటీ బదులుగా రాష్ట్ర కమిటీ, అలాగే మంత్రిత్వ శాఖ బదులు రాష్ట్ర పర్యావరణ ప్రభావ కమిటీ లు ఆయా బాధ్యతలు నెరవేరుస్తాయి.

### 1.3.3 కొత్త థర్మల్ ప్రాజెక్ట్స్ పర్యావరణ అనుమతి పొందే విధానం:

I. ప్రాజెక్ట్ దరఖాస్తుదారుడు మంత్రిత్వ శాఖకు లేదా, రాష్ట్ర పర్యావరణ ప్రభావ అంచనా కమిటికి గాని ప్రాజెక్టు దరఖాస్తును సమర్పించుట.

II. సదరు మంత్రిత్వ శాఖ లేదా, కమిటీ విధివిధానాలు (టర్మ్స్ ఆఫ్ రెఫెరెన్స్) జారి చేయుట

III. అభ్యర్థి పర్యావరణ ప్రభావ అంచనా (ఇ.ఐ.ఏ.)ను సమర్పించుట, దానిపై రాష్ట్ర కాలుష్య నియంత్రణ సంస్థ(ఎస్.పి.సి.బి.) పబ్లిక్ హియరింగ్ నిర్వహించుట

IV. మంత్రిత్వ శాఖ లేదా,రాష్ట్ర పర్యావరణ ప్రభావ అంచనా కమిటీ పర్యావరణ అనుమతి ఇచ్చుట లేదా అనుమతి నిరాకరించుట.

### I. అభ్యర్థి తన దరఖాస్తు సమర్పించుట :

ఏ) అభ్యర్థి ప్లాంటు స్థాపించబోయే ప్రాంతాన్ని నిర్ధారించాక మాత్రమె పర్యావరణ అనుమతికి దరఖాస్తు చేసుకోవాలి. ఈ దరఖాస్తు అనుబంధంలో ఇచ్చిన ఫారం 1 లో ఇవ్వాల్సి వుంటుంది. దానితో పాటు ప్లాంటు స్థాపనకు అనుకూల పరిస్థితులు ( ప్రీ ఫిజిబిలిటి రిపోర్టు) వివరిస్తూ రిపోర్టు జత చెయ్యాలి. ప్లాంటు కేపాసిటిని బట్టి ఈ దరఖాస్తు పర్యావరణ మంత్రిత్వ శాఖకు లేదా, రాష్ట్ర పర్యావరణ ప్రభావ అంచనా కమిటికి గాని సమర్పించాలి. ఈ దరఖాస్తులో (ఫారం 1 ) అభ్యర్థి రాసిచ్చే విధివిధానాలు ( టర్మ్స్ ఆఫ్ రెఫెరెన్స్) కూడా పూర్తి చెయ్యాలి.

బి) పర్యావరణ అనుమతి వచ్చేదాకా అభ్యర్థి స్థలం చుట్టూ ఫెన్సింగ్, క్లీనింగ్, పని వాళ్ళకోసం తాత్కాలికంగా షెడ్లు వెయ్యడం లాంటివి తప్ప, ప్లాంటుకు సంబంధించి ఎటువంటి పనులు మొదలు పెట్ట కూడదు.

సి) రాష్ట్ర పర్యావరణ ప్రభావ అంచనా కమిటికి (ఎస్.ఇ.ఐ.ఎ.ఎ.) ఇచ్చిన అభ్యర్థి దరఖాస్తును కేటగిరి B1, లేక B2 కింద వర్గీకరిస్తారు.* ఈ విధానాన్ని స్క్రీనింగ్ అంటారు.

డి) B2 కింద వర్గికరించబడ్డ ప్రాజెక్టుకు పర్యావరణ ప్రభావం అంచనా అవసరం ఉండదు.

*పర్యావరణ మంత్రిత్వ శాఖ ఏ,ఏ ప్రాజెక్టులు B1,B2 కింద వస్తాయో ఆయా సందర్భాలలో తెలియజేస్తుంది. ప్రస్తుతం బొగ్గు, లిగ్నైట్,నాఫ్తా,మరియు గ్యాస్ తో నడపబడే థర్మల్ పవర్ స్టేషన్లు 5MW పైగా కెపాసిటి ఉన్నవన్ని B1 కేటగిరి కింద వర్గికరిస్తున్నారు. వీటికి ఇ.ఐ.ఏ. కావాలి.

### II. ప ర్యావరణ మంత్రిత్వ శాఖ,లేదా ఎస్.ఇ.ఐ.ఎ.ఎ. టర్మ్స్ ఆఫ్ రెఫెరెంస్ జారి చేయుట, దీనికి నిర్ణీతమైన సమయం 60 రోజులు

ఏ) అభ్యర్థి దరఖాస్తు అందగానే, ఎస్.ఇ.ఐ.ఎ.ఎ. లేక, పర్యావరణ మంత్రిత్వ శాఖ అవసరమైన అన్ని పత్రాలు ఉన్నాయో లేదో పరిశిలిస్తారు.

బి) మరికొన్ని వివరాలు కావాల్సి ఉన్నట్లయితే, అభ్యర్థిని వెంటనే సమర్పించాల్సి ఉంటుంది.

సి) దరఖాస్తును ఆమోదించాక, మంత్రిత్వ శాఖ,లేదా ఎస్.ఇ.ఐ.ఎ.ఎ. అభ్యర్థికి ప్రాజెక్టు వివరాలు పరిశీలించే ఎక్స్పర్ట్ అప్రైజల్ కమిటీ, లేదా రాష్ట్ర కమిటీ వారితో సమావేశాన్ని ఏర్పాటు చేస్తుంది.

డి) అప్రైజల్ కమిటీ పరిశీలినకు నిర్ణయించిన అన్ని పర్యావరణ అంశాలు ఆ సమావేశంలో విధివిధానాలు (టర్మ్స్ ఆఫ్ రెఫెరెన్స్) లో చేర్చి,మంత్రిత్వ శాఖ లేదా, రాష్ట్ర కమిటీ జారి చేస్తాయి. దీన్ని స్కోపింగ్ అంటారు.

నోట్: దరఖాస్తు పరిశీలనలో ప్లాంటు కేంద్రాన్ని చూడాలన్న ప్రతిపాదన సభ్యుల దగ్గర నుంచి వచ్చినట్లయితే, ఆ ప్రాంతాన్ని చూసిన తర్వాతే ఇ.ఐ.ఎ./ ఎస్.ఇ.ఎ.సి. టర్మ్స్ ఆఫ్ రెఫెరెన్స్ విడుదల చేస్తాయి. ఆ ప్రాంత సందర్శనార్థం ఏర్పాట్లు చెయ్యడానికి వారం రోజులు ముందు మంత్రిత్వ శాఖ లేదా,ఎస్.ఇ.ఐ.ఏ.ఏ. అభ్యర్థికి నోటీస్ పంపుతాయి. ఇనస్పెక్షన్ కు అవసరమైన ఏర్పాట్లు అభ్యర్థి చెయ్యాల్సి వుంటుంది.

టర్మ్స్ ఆఫ్ రిఫెరెన్స్ ఈ క్రింది వాటిపై ఆధారపడివుంటుంది.

- ఫారం 1
- అభ్యర్థి సమర్పించిన దరఖాస్తులో వివరించిన విధానాలు
- ఇ.ఎ.సి.,లేదా, ఎస్.ఇ.ఎ.సి. నియమించిన సభ్యులు ప్లాంటు సందర్శన అనంతరం ఇచ్చే రిపోర్ట్
- ఇ.ఎ.సి., లేదా, ఎస్.ఇ.ఎ.సి వారి వద్ద గల మరేదైనా అదనపు సమాచారం

అభ్యర్థికి ఈ టర్మ్స్ ఆఫ్ రిఫెరెన్స్, ఇ.ఎ.సి. లేదా ఎస్.ఇ.ఎ.సి. వారికి ఫారం 1 అందిన 60 రోజులలోగా తెలియజేయాలి. అలా చెయ్యకపోతే, అభ్యర్థి సమర్పించిన టర్మ్స్ అఫ్ రెఫెరెన్స్ ఇ.ఐ.ఎ. (పర్యావరణ ప్రభావ అంచనా) నిమిత్తం అంగీకార యోగ్యమైనదిగా తీసుకోబడును.

ఇలా అంగీకరించిన టర్మ్స్ ఆఫ్ రిఫెరెన్స్ మంత్రిత్వ శాఖ వెబ్ సైట్ లోను, సంబంధిత ఎస్.ఇ.ఐ.ఎ.ఎ. వెబ్ సైట్ లోను పెట్టాలి. తీర ప్రాంతాలలో పెట్టబోయే ప్లాంట్స్ విషయంలో టర్మ్స్ ఆఫ్ రిఫెరెంస్ లో మరిన్ని వివరాలకోసం సమాచారం కోరడం వుంటుంది.

ఇ.ఎ.సి.లేదా,ఎస్.ఇ.ఎ.సి. చేసే సిఫార్సులను బట్టి ఈ స్థాయిలో దరఖాస్తు తిప్పివేయ వచ్చు. అలా చేసినప్పుడు, తిప్పి వేయడానికి గల కారణాలు వివరిస్తూ, 60 రోజులలోగా అభ్యర్థికి తెలియజేయాలి.

**అభ్యర్థి ఇచ్చిన టర్మ్స్ ఆఫ్ రిఫెరెంస్, ఫారం 1 మంత్రిత్వ శాఖ వారి వెబ్ సైట్ లోగాని, ఎస్.ఇ.ఐ.ఎ.ఎ. వారి వెబ్**

**సైట్ లో గాని ఈ సంస్థలు తమ టర్మ్స్ ఆఫ్ రిఫెరెంస్ జారి చేసే లోగా పెట్టాల్సి వుంటుంది.**

## III. అభ్యర్థి పర్యావరణ ప్రభావ అంచనాలను సమర్పించుట,రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి పబ్లిక్ హియరింగ్ ఏర్పాటు చేయుట –దీనికి నిర్ణయింపబడిన సమయం 45 రోజులు

ఎ) అభ్యర్థి టర్మ్స్ ఆఫ్ రిఫెరెంస్ అందుకున్న తర్వాత, గుర్తించబడిన నిపుణుని చేత పర్యావరణ ప్రభావ అంచనాలను పరిశీలించి, డ్రాఫ్టు అంచనా రిపోర్టు తయారు చేయిస్తాడు.(ఈ డ్రాఫ్టు అంచనా రిపోర్టు తయారు చెయ్యడానికి కనీసం 3 నెలల సమయం పడుతుంది. ఎందుకంటే, టర్మ్స్ ఆఫ్ రిఫెరెంస్ లో ఎన్ని సిజన్లు నిర్దేశించి బడినవో, అన్నీరుతువులు వరకు అంచనా రిపోర్టులో విషయ పరిశీలన చూపించాలి.

బి) ఈ డ్రాఫ్టు రిపోర్టు అభ్యర్థి మంత్రిత్వ శాఖకు గాని,రాష్ట్ర కమిటికి గాని సమర్పించాలి. అదే సమయంలో రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి వారిని ప్రాజభిప్రాయ సేకరణ (పబ్లిక్ కన్సల్టేషన్) ఏర్పాటు చేయ వలసినదిగా రాత పూర్వకంగా కోరడం జరుగుతుంది.

సి) ఈ పబ్లిక్ కన్సల్టేషన్ రెండు భాగాలుగా వుంటుంది.

1 ) ప్రాతీయ నివాసుల తో ఒక సమావేశం ఏర్పాటుచేసి, అక్కడ ప్లాంటు స్థాపనకు వారి అభ్యంతరాలు ఏవైనా వుంటే అవి రికార్డు చేస్తారు.

2) రాత పూర్వక జవాబులు: ప్రాజెక్టు యొక్క సామాజిక, పర్యావరణ విషయాలలో చొరవ చూపించే వారి నుండి రాత పూర్వకంగా వారి అభ్యంతరాలను తీసుకుంటారు. పర్యావరణ మంత్రిత్వ శాఖ,ఎస్.ఇ.ఐ.ఎ.ఎ.మరియు కాలుష్య నియంత్రణ మండలి ప్రాజెక్టు స్థాపించడం పై ప్రజల అభిప్రాయాలను కోరుతారు. ప్రజాభిప్రాయ సేకరణ ఏర్పాటు చేసి, ఆ సమావేశ విషయాలతో సమగ్రంగా తయారు చేసిన రిపోర్టు, కాలుష్య నియంత్రణ మండలి పర్యావరణ మంత్రిత్వ శాఖకు లేదా, రాష్ట్ర కమిటికి అందజేయాలి. అది అభ్యర్ధి నుండి దరఖాస్తు అందిన 45 రోజులలోగా సమర్పించాలి. ఈ రిపోర్టులో ప్రజలు లేవనెత్తిన సమస్యలు, దానికి దరఖాస్తుదారుడు ఇచ్చిన సమాధానం, సమావేశం వీడియో రికార్డింగ్ , రాత పూర్వకంగా అందిన ప్రశ్నలు, జవాబులు అన్ని వుంటాయి.

మరిన్ని వివరాలకోసం ప్రజాభిప్రాయ సేకరణ విధానం అనే చాప్టర్ లో చుడండి.

పబ్లిక్ హియరింగ్ రిపోర్టు కాలుష్య నియంత్రణ మండలి ఆఫీసులోనే కాకుండా పంచాయతి ఆఫీసులోను ,జిల్లా పరిషత్ ఆఫీసులోను,జిల్లా న్యాయాధికారి గారి ఆఫీసులోను కూడా ప్రదర్శించాలి. కాలుష్య నియంత్రణ మండలి తమ వెబ్ సైట్ లో కూడా ఈ రిపోర్టు ప్రదర్శించాలి. పర్యావరణ మంత్రిత్వ శాఖ లేదా ఎస్.ఇ.ఐ.ఎ.ఎ. ఈ పబ్లిక్ కన్సల్టేషన్ ప్రాసెస్ లో ప్రజల స్పందన అభ్యర్ధికి తెలిజేయాలి.

డ్రాఫ్టు ఇ.ఐ.ఏ.రిపోర్టులో ఈ కింది అంశాలు వుంటాయి

- ప్రాజెక్టు వర్ణన
- పర్యావరణం సాధారణంగా అక్కడ ఎలా వుంటుంది,ప్లాంటు స్థాపించే స్థల వివరాలు, ఏ ప్రాంతం,ఎక్కడ వున్నది, నేల వివరాలు,హరిత వాతావరణ మార్పులు
- ప్లాంటు స్థాపన వల్ల అక్కడ రాబోయే పర్యావరణ మార్పులు,సామాజిక మార్పులు
- ఇతర వనరుల,టెక్నాలజీ లభ్యత
- పర్యావరణ పర్యవేక్షణ ప్రణాళిక
- ఇతర పరిశీలనలు : ప్రాజెక్టు వల్ల నష్టపోయిన కుటుంబాలకు పరిహారం, ఆ ప్రాంతంలో సామాజిక ఆర్ధిక అభివృద్ధి కార్యక్రమాలు, ప్రాజెక్టు రిస్క్ అంచనా, దానికి చేపట్టే రక్షణ చర్యలు
- పర్యావరణ మేనేజ్మెంట్ ప్రణాళిక- చేపట్టబోయే నష్టం పూరించే చర్యలు,వాటిని పూర్తి చేసేందుకు అయ్యే ఖర్చు, ప్రాజెక్టులో పనిచేసే వారికీ, దానికి సంబంధించి ప్రాజెక్టు అవతల పనిచేసే వారికి ప్రమాద నివారణ రచన ప్రణాళిక

## IV. పర్యావరణ అనుమతి జారి చేయడం లేదా, నిరాకరించడం –నిర్ణీత సమయం 135 రోజులు

1. ప్రజాభిప్రాయ సేకరణలోలేవనెత్తిన సామాజిక పర్యావరణ సమస్యల గురించి అభ్యర్ధి చెప్పాలి. అవసరమైన మార్పులు తన డ్రాఫ్టు ఇ ఐ ఏ రిపోర్టులో చెయ్యాలి. అలా సరిచేసిన ఈ రిపోర్టును ఫైనల్ ఇ ఐ ఏ రిపోర్టు అంటారు.

2. అభ్యర్థి ఈ ఫైనల్ ఇ. ఐ. ఏ. రిపోర్టు పర్యావరణ మంత్రిత్వ శాఖకు లేదా, ఎస్.ఇ.ఐ. ఏ. ఏ. కు గాని పరిశీలనకు సమర్పించాలి. (అభ్యర్థి ప్రజాభిప్రాయ సేకరణలో లేవనెత్తిన ముఖ్య అంశాలు చర్చిస్తూ ఒక సప్లిమెంటరి రిపోర్టు తన మొదటి డ్రాఫ్టు రిపోర్టు తో కలిపి సమర్పించవచ్చు. అప్పుడు రెండూ కలిపి ఫైనల్ ఇ.ఐ.ఏ.రిపోర్టు అవుతాయి.)

- ప్రాజెక్టు ప్రపోజల్ అభ్యర్థి మంత్రిత్వ శాఖకు లేదా ఎస్.ఇ.ఐ.ఏ.ఏ.కు
- ఫైనల్ ఇ.ఐ.ఏ.రిపోర్టు (20 హార్డు కాపీలు,ఒక సాఫ్టు కాపీ)
- 20 ఫైనల్ లే అవుట్ ప్లాను కాపీలు
- ప్రాజెక్టు ఫిజిబిలిటి రిపోర్టు ఒక కాపీ పంపాలి.

అభ్యర్థి పబ్లిక్ హియరింగ్ వివరాల వీడియో టేపు గాని,సిడి గాని ఒక కాపీ కూడా పంపవచ్చు.

3. ఈ పత్రాలు అందిన ముప్పై రోజుల లోగా పర్యావరణ మంత్రిత్వ శాఖ విధివిధానాల ప్రకారం ఉన్నదో లేదో పరిశీలించి ఆ పత్రాలతో తమ పరిశీలన జత చేసి, ఆన్ లైన్ ద్వారా గాని, లేక మరో విధంగా గాని,ఇ.ఏ.సి. లేదా,ఎస్.ఇ.ఏ.సి. పంపాలి. ఏవైనా పూర్తి చెయ్యాల్సినవి, లేని పత్రాలు వుంటే అవి కుడా తమ పరిశీలనలో రాయాలి. ఈ పరిశీలన పత్రంతో పాటు,ఫైనల్ ఇ.ఐ.ఏ. రిపోర్టు,ప్రజాభిప్రాయ సేకరణ రిపోర్టు,ఫారం 1 జత చెయ్యాలి. ఇ.ఏ.సి./ఎస్.ఇ.ఏ.సి. దరఖాస్తు పరిశీలనకు తేది నిర్ణయించి తెలియజేయాలి.

4. అభ్యర్థి స్వయంగాకాని, అనుమతించిన ప్రతినిధి ద్వారా కాని సమావేశానికి హాజరు అవ్వాలని పర్యావరణ మంత్రిత్వ శాఖ లేదా ఎస్.ఇ.ఐ.ఏ.ఏ. పదిహేను రోజుల ముందుగా ఉత్తరం రాసి సమావేశం తేదిని అభ్యర్థికి తెలియ పరచాలి. ప్రాజెక్టు గురించి అవసరమైన వివరాలు అభ్యర్థి ఆ సమావేశంలో తెలియజేయాలి.

5. ఇ.ఏ.సి./ఎస్.ఇ.ఏ.సి. దరఖాస్తు అందిన 60 రోజులలోగా పరిశీలన పూర్తిచేయాలి. పర్యావరణ అనుమతికి వారు సిఫార్సు చేసే పద్ధతిలో, పర్యావరణ పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలు,షరతులు కుడా వారి సిఫారసులో రాయాలి. అనుమతి నిరాకరించేటప్పుడు, దానికి కారణాలు తెలపాల్సి వుంటుంది.

6. ఇ.ఏ.సి./ఎస్.ఇ.ఏ.సి. మినిట్స్, 5 పని రోజులలో పూర్తిచేసి, పర్యావరణ మంత్రిత్వ శాఖ లేదా ఎస్.ఇ.ఐ.ఏ.ఏ. వెబ్ సైట్ లో వుంచాలి.

7. ఇ.ఏ.సి./ఎస్.ఇ.ఏ.సి. నుంచి వివరం అందిన 45 రోజులలోగా పర్యావరణ మంత్రిత్వ శాఖ లేదా ఎస్.ఇ.ఐ.ఏ.ఏ. పర్యావరణ అనుమతి ఇవ్వడమో ,నిరాకరించడమో అభ్యర్థికి తెలియజేయాలి.

   అనుమతి ఇవ్వడానికి లేదా నిరాకరించడానికి ఇ.ఏ.సి./ఎస్.ఇ.ఏ.సి. సిఫార్సులు, 45 రోజుల తర్వాత , పబ్లిక్ డాక్యుమెంట్లు అవుతాయి. ఆ విధంగా మంత్రిత్వ శాఖ లేదా ఎస్.ఇ.ఐ.ఏ.ఏ. ఈ 45 రోజులలోగా అభ్యర్థికి పర్యావరణ అనుమతి ఇచ్చినట్లో,నిరాకరించినట్లో తెలియజేయకపోతే ఫైనల్ ఇ.ఏ.సి./ఎస్.ఇ.ఏ.సి. సిఫార్సులు అనుసరించి అనుమతి లభించినట్లు గాని,లేదా నిరాకరించినట్లు గాని నిర్ధారించవచ్చు.

పర్యావరణ అనుమతి ఇంగ్లీష్ వార్తా పత్రిక లోను, ప్రాంతీయ భాషలో ప్రచురించే వార్తా పత్రికలోను, ప్రచురించడమే కాకుండా ఒక వారం రోజులలోగా మంత్రిత్వ శాఖ లేదా ఎస్.ఇ.ఐ.ఏ.ఏ. వెబ్ సైట్లో కూడా ఉంచాలి. అనుమతి పత్రం మంత్రిత్వ శాఖ నోటిస్ బోర్డు లోను, దాని ప్రాంతీయ

**శాఖల ఆఫీసులలో 30 రోజుల వరకు ప్రదర్శించాలి. ప్రాజెక్టు అభ్యర్ధి తన వెబ్ సైట్ లో ఎప్పటికీ కనబడేలా అనుమతి పత్రం ఉంచాలి.**

*పర్యావరణ అనుమతి పై పునరాలోచన : 1 3 5 రోజులు*

మంత్రిత్వ శాఖ లేదా ఎస్.ఇ.ఐ.ఏ.ఏ. సాధారణంగా ఇ.ఏ.సి./ఎస్.ఇ.ఏ.సి. సిఫార్సులను అంగీకరిస్తుంది. ఒక వేళ అలా జరగక పోతే, మంత్రిత్వ శాఖ లేదా ఎస్.ఇ.ఐ.ఏ.ఏ. సిఫారసులు అందిన 45 రోజులలోగా తమ అభ్యంతరాలు/కారణాలు తెలుపుతూ ఇ.ఏ.సి./ఎస్.ఇ.ఏ.సి. వారి సిఫారసు మరొక మారు సరి చూడమని కోరుతూ జవాబు పంపించాలి.

*అదే సమయంలో తమ నిర్ణయం అభ్యర్ధికి కూడా తెలియజేయాలి.*

ఇ.ఏ.సి./ఎస్.ఇ.ఎ.సి. మంత్రిత్వ శాఖ లేదా ఎస్.ఇ.ఐ.ఏ.ఏ. వారి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని ,తిరిగి తమ సిఫారసు లను 60 రోజులలోగా పంపాలి.

మంత్రిత్వ శాఖ లేదా ఎస్.ఇ.ఐ.ఏ.ఏ. అలా అందిన సిఫార్సులను పరిశీలించి పర్యావరణ అనుమతి పై నిర్ణయం తీసుకోవాలి. మంత్రిత్వ శాఖ లేదా ఎస్.ఇ.ఐ.ఏ.ఏ. తీసుకున్న నిర్ణయం ఫైనల్ అవుతుంది. ఆ నిర్ణయం ప్రాజెక్టు అభ్యర్ధికి 30 రోజులలోగా తెలియజేయాలి.

*పర్యావరణ అనుమతి ఎంత కాలం వరకు చెల్లుతుంది*

అనుమతి ఇచ్చిన తేది నుండి ప్రొడక్షన్ ఆపరేషన్ మొదలయ్యే వరకు పర్యావరణ అనుమతి 5 సంవత్సరాలు చెల్లుతుంది.

అనుమతి రెన్యూ చేసుకోవాలంటే, మంత్రిత్వ శాఖ లేదా ఎస్.ఇ.ఐ.ఏ.ఏ. వారికి అనుమతి సమయం పూర్తి అయ్యేలోగా ,ఒక దరఖాస్తు పెట్టుకోవాలి. దానితో పాటు సరి కొత్త ఫారం 1 కుడా ఇవ్వాలి. మంత్రిత్వ శాఖ లేదా ఎస్.ఇ.ఐ.ఏ.ఏ. అవసరం అయితే ఇ.ఏ.సి./ఎస్.ఇ.ఏ.సి ని సంప్రదించ వచ్చు.

*అనుమతి రద్దు చెయ్యడం:*

అభ్యర్ధి ప్రయత్నపూర్వకంగా సమాచారాన్ని దాచి పెట్టి ,లేదా తప్పడు సమాచారం ఇచ్చి, అనుమతి పొంది ఉండవచ్చు. దాని వల్ల పర్యావరణానికి ముప్పు, సామాజిక ఆర్థిక నష్టాలు కలగ వచ్చు. అలాంటి సమయంలో,అనుమతి రద్దు చేయ వచ్చు. ప్రాజెక్టు అభ్యర్ధి వివరణ విన్నాక, న్యాయమైన పద్ధతి అనుసరించి మంత్రిత్వ శాఖ లేదా ఎస్.ఇ.ఐ.ఏ.ఏ. నిర్ణయం తీసుకోవచ్చు.

## 1.3.4.ఇప్పటికే నడుస్తున్న ప్లాంట్స్ యొక్క విస్తరణ/ ఆధునికీకరణ/ ప్రాడక్ట్ మిక్స్ మార్చేందుకు

1. ప్లాంటు విస్తరణ కొరకు,లేదా

   ఇ .ఐ.ఏ నోటిఫికేషన్ అనుబంధంలో తెలిపిన ప్రొడక్షన్ సామర్ధ్యం కన్నా ఎక్కువ సామర్ధ్యం కోసం ఆధునికీకరణ తలపెట్టినప్పుడు,

   ప్రాడక్ట్ మిక్స్ లో మార్పు చేయ తలపెట్టినప్పడు

   ముందుగా పర్యావరణ అనుమతి పొందటానికి దరఖాస్తుదారుడు సరికొత్త ఫార్మ్ 1 తో దరఖాస్తు చేసుకోవాలి.

   విస్తరణ సామర్ధ్యాన్ని బట్టి ,అభ్యర్ధి మంత్రిత్వ శాఖకు లేదా ఎస్.ఇ.ఐ.ఏ.ఏ.కు తన దరఖాస్తు పంపాలి.

2. దరఖాస్తులు అందిన 60 రోజుల లోగా ఇ.ఏ.సి./ఎస్.ఇ.ఏ.సి. నిర్ణయం తీసుకోవాలి.

3. ఇ.ఏ.సి./ఎస్.ఇ.ఏ.సి. జాగ్రత్తగా పరిశీలించి, ఇ.ఐ.ఏ. తయారు చెయ్యడం పైనా, ప్రజాభిప్రాయసేకరణ పైనా దృష్టి పెట్టాలి. దరఖాస్తు పద్ధతి ప్రకారం పర్యావరణ అనుమతి ఇవ్వడం కోసం పరిశీలిస్తారు.

ధర్మల్ పవర్ ప్లాంట్స్ కు 500MW సామర్ధ్యం ఒక గుమ్మం లాంటిది. ఇక్కడ వరకే ఎస్.ఇ.ఐ.ఏ.ఏ. అనుమతి ఇవ్వగలదు. ఒక 300 MW సామర్ధ్యం కల ప్లాంటు ,ఆధునికీకరణ వల్ల 500MW పైన సామర్ధ్యం పొందితే, ఆ ప్లాంటు విస్తరణ పర్యావరణ అనుమతి ఇ.ఐ.ఏ. దగ్గరనుంచి మొదలుపెట్టి అన్ని విధానాలు పాటిస్తూ మంత్రిత్వ శాఖ నుండి పొందాల్సి వుంటుంది.

### 1.3.5. పర్యావరణ అనుమతి వచ్చాక పర్యవేక్షణ

ప్రాజెక్టు అభ్యర్ధి ప్రతి సంవత్సరం జూన్ నెల 1 వ తారీకు, డిసెంబర్ నెల 1 వ తారీకు రోజులలో మంత్రిత్వ శాఖకు గానీ, ఎస్.ఇ.ఐ.ఏ.ఏ. గానీ పర్యావరణ అనుమతి పత్రంలో నిబంధనలు పాటిస్తున్నట్లు హామీ పత్రం (కంప్లయన్స్ రిపోర్టు) ఒక హార్డు కాపీ, ఒక సాఫ్టు కాపీ రూపంలో పంపాలి. ఈ పత్రాలు పబ్లిక్ డాక్యుమెంట్లు అవుతాయి కనుక మంత్రిత్వ శాఖకు గానీ, ఎస్.ఇ.ఐ.ఏ.ఏ. గానీ రాసి తెప్పించుకోవచ్చు.

మంత్రిత్వ శాఖ లేదా , ఎస్.ఇ.ఐ.ఏ.ఏ. తాజా రిపోర్టును తమ వెబ్ సైట్ లో ప్రదర్శించాలి.

### 1.3.6. పర్యావరణ అనుమతి బదిలీ

ఒక ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతి జారి చేశాక, దాని చెల్లుబాటుకిచ్చిన కాల పరిమితి లోగా మరొక వ్యక్తికి బదిలీ చెయ్యవచ్చు. ఆ వ్యక్తి ఆ ప్రాజెక్టు చేయగలవాడై వుండాలి. ఈ బదిలీ కొరకు, బదిలీ చేసే అభ్యర్ధి ఒక దరఖాస్తు చేసుకోవాలి. లేదా, తీసుకునే అభ్యర్ధి దరఖాస్తు చేసుకునేటట్లయితే, బదిలీ చేసే అతను, తనకు ఏమి అభ్యంతరంలేదు అని రాసివ్వాలి.

పర్యావరణ అనుమతి లో మొదట ఇచ్చిన నిబంధనలు, షరతులు ,దాని చెల్లుబాటు సమయం, అనుమతిలో ఇచ్చిన విధంగానే వుంటాయి. వీటికి మళ్ళీ ఇ.ఏ.సి./ఎస్.ఇ.ఏ.సి వారి అనుమతి అక్కరలేదు.

## 2.1 ప్రజాభిప్రాయసేకరణలో అందరి భాగస్వామ్యం


2.1.1 బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ- సంగ్రహంగా

2.1.2 ప్రజాభిప్రాయ సేకరణ తీరుతెన్నులు

2.1.3 ప్రజాభిప్రాయ సేకరణలో కాల వ్యవధి

2.1.4 ప్రజాభిప్రాయ సేకరణ విధానం- ఫ్లో చార్ట్

2.1.5 తరచూ అడిగే ప్రశ్నలు

2.1.6 బహిరంగ సమావేశాలలో తమ హక్కులు గుర్తించడం


### 2.1.1 బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ– సంగ్రహాగా

ఒక ప్రాంతంలో ధర్మల్ పవర్ ప్రాజెక్టు స్థాపిస్తున్నప్పుడు, ఆ ప్రాతంలో నివసిస్తూ, పర్యావరణం గురించి శ్రద్ధ చూపిస్తున్న వారు మాట్లాడటానికి జనాభిప్రాయ సేకరణ సమావేశాలు అనువైన సమయాలు. వారు తమకు కలిగే అనుమానాలు తీర్చుకోవడాని ప్రశ్నించడం, తమ హక్కులకు భంగం ఏర్పడేటప్పుడు ఆందోళన వెలిబుచ్చడం, తమ అయిష్టాన్ని రాత పూర్వకంగా తెలియ జేయడం లాంటివి చేయవచ్చు. ఈ సమావేశం ఉపయోగం అందులో పాల్గొనే వారి సంఖ్య, వారు సమావేశంలో లేవనెత్తే సమస్యలు, వాటికి రాబట్టే సమాధానాలు వీటన్నిటి పైనా ఆధారపడి వుంటుంది. ప్రజలు లేవనెత్తే సమస్యలు, అడిగే ప్రశ్నలు, తెలిపే అయిష్టతలు ఇవన్నీ సమావేశంలో రికార్డు చెయ్యాలి. అవి సరైన సమస్యలు అయినప్పుడు ఆ సమస్యల మూలంగా అభ్యర్ధి దరఖాస్తు నిరాకరించవచ్చు.

అభ్యర్ధి మంత్రిత్వ శాఖకు గానీ లేదా, ఎస్.ఇ.ఐ.ఏ.ఏ.కు గానీ డ్రాఫ్టు ఇ.ఐ.ఏ. సమర్పిస్తూ, అదే సమయంలో కాలుష్య నియంత్రణ మండలికి (ఎస్. పి. సి .బీ) ప్రజాభిప్రాయ సేకరణకై బహిరంగ సమావేశం ఏర్పాటు చెయ్యాల్సిందిగా లిఖితపూర్వకంగా కోరిన తర్వాతనే, ఈ సమావేశం నిర్వహించాలి.

ఇలా రాత పూర్వకంగా అభ్యర్ధి కోరిన 45 రోజులలోగా కాలుష్య మండలి ఈ సమావేశం నిర్వహించి రిపోర్టు మంత్రిత్వ శాఖకు గానీ,ఎస్.ఇ.ఐ.ఏ.ఏ.కు గానీ తెలియజేయాలి. అలా చెయ్యని పక్షంలో మంత్రిత్వ శాఖ లేదా, ఎస్.ఇ.ఐ.ఏ .ఏ.గానీ, మరొక ఏజెన్సీని దాని కొరకు నియమించవచ్చు.

అభ్యర్ధి సమావేశ అభిప్రాయాలను పరిగణన లోకి తీసుకుని, పర్యావరణ ప్రభావ అంచనాలను సరిచేసుకోవాలి. అలా సరిచేసిన అంచనా రిపోర్టు ను బట్టి అభ్యర్ధి దరఖాస్తు అనుమతించడం కానీ, నిరాకరించడం కానీ జరుగుతుంది.

ఈ ప్రజాభిప్రాయ సేకరణ రెండు విధాలుగా వుండవచ్చు:

అ) పబ్లిక్ హియరింగ్ : ప్లాంటు యొక్క కెపాసిటితో గానీ, అది స్థాపించే స్థలంతో గానీ నిమిత్తం లేకుండా ప్రభుత్వ అధికారులు బహిరంగ సమావేశం నిర్వహించాలి. అభ్యర్ధి తన ప్రాజెక్టు వివరాలను సమావేశమైన ప్రజలకు వివరించాలి. ప్రజలు తమ అభిప్రాయాలను, అనుమానాలను, భయాలను విడివిడిగా లేదా కొంతమంది కలిసి, వెల్లడి చేస్తారు. ఈ సమావేశ వివరాలను నమోదు చెయ్యాలి.

ఆ) రాత పూర్వక జవాబు ; ప్రజలు తమ అభిప్రాయాలను, ప్రశ్నలను ఎస్.పి.సి.బీ కి నేరుగా పంప వచ్చు.

## 2.1.2. ప్రజాభిప్రాయ సేకరణ తీరుతెన్నులు:

*ప్రచారం:*

ప్రజాభిప్రాయ సేకరణ గురించి ప్రకటనలు తగిన విధంగా, స్పష్టంగా వుండాలి.

ఆ జిల్లాలో వెలువడే ఒక ఇంగ్లీష్ దిన పత్రికలోను, ప్రాంతీయ భాష లో వెలువడే మరో పత్రికలోను ప్రకటన వెలువడేలా చూడాలి.

### బహిరంగ సమావేశం :

ఎస్ పి సి బీ ఒక నెల రోజుల ముందుగానే బహిరంగ సమావేశం గురించి ప్రకటన చెయ్యాలి.

*సమావేశ స్థలం:*

అ) సమావేశ స్థలం ఎప్పుడూ కూడా ప్రాజెక్టుకు దగ్గరలో వుండాలి. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ వారి తీర్పు ప్రకారం సమావేశ స్థలం ప్రాజెక్టు స్థాపించే ప్రాంతానికి ఒక కిలోమీటర్ దూరం లోపల వుండాలి. (కృషి విగాన్ ఆరోగ్య సంస్థ, మరియు ఏఎన్ ఆర్ వర్సెస్ ఎం.ఓ.ఇ.ఎఫ్.&ఆదర్స్)

ఆ) సమావేశ ప్రాంతం ప్రాజెక్టు స్థలానికి అతి దగ్గరలో[7] వుండాలి*. ఉదాహరణకు రెండు కిలో మీటర్ల దూరంలో సరైన స్థలం ఉన్నప్పుడు, అంతకంటే ఎక్కువ దూరంలో మరొక దాన్ని కాలుష్య నియంత్రణ మండలి ఎన్నుకోరాదు.

ఇ) సమావేశ స్థలానికి దగ్గరలో లేకపోతే, ప్రాజెక్టు చూడడానికి ప్రజలకు వాహన సౌకర్యం ఏర్పాటు అభ్యర్థి చెయ్యాలి. అయితే, వాహన సౌకర్యం వున్నంత మాత్రాన, సమావేశం దూరంగా ఏర్పాటు చెయ్య రాదు.[8]

*ప్రభుత్వ అధికారుల హాజరు తప్పనిసరి:*

ఈ) జిల్లా మాజిస్ట్రేటు లేదా జిల్లా కలెక్టర్ లేదా డిప్యుటి కమిషనర్ లేదా వారికి బదులుగా అడిషనల్ జిల్లా మాజిస్ట్రేటు స్థాయికి తగ్గని ఏ అధికారి అయినా హాజరు కావాలి.

ఉ) రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి (ఎస్ పి సి బీ ) ప్రతినిధులు హాజరు కావాలి.

*ప్రజల భాగస్వామ్యం:*

అ) సమావేశంలో పాల్గొనేందుకు ఉత్సాహం చూపించే ఆ ప్రాంత ప్రజా సంఘాలు, ప్రజలు

ఆ) సమావేశానికి కోరం (తప్పనిసరిగా వుండాల్సిన సభ్యుల సంఖ్య) అంటూ ఏది లేదు.

ఇ) ప్రజల హాజరు నమోదు చెయ్యాలి.

ఈ) ప్రజలందరికి తమ అభిప్రాయాలు చెప్పే వీలుగా అధికారులు కూర్చునే వేదిక అందుబాటులో ఉండాలి.

(వేదిక చుట్టూ రక్షక భటులు లాంటి వారు ఉండరాదు)

సమావేశ అంశాలు నమోదు చేయుట:

రాష్ట్ర కాలుష్య నియంత్రణ సమావేశం అంతా వీడియో

7 Jeet Singh Kanwar & Anr. v. Union of India and Ors.(10-2011 (T) )

8 Krishi Vigyan Arogya Sanstha & Ors. v.MOEF & Ors.(7-2011 (T) ) + Ossie Fernandes & Ors. v. MOEF & Ors. [12-2011 (Ap) ]

తీయించాలి. వారు సమావేశ విషయాలను,మినిట్స్
రూపంలో నమోదు చెయ్యాలి.

*పిర్యాదులు:*

ప్రాజెక్టు గురించిన తేడా గానీ, మార్పు చేసిన విషయం గానీ లేక, ఆ తేడా తో సమావేశానికి ముందు సమర్పించిన పత్రాలలో మార్పు వల్ల గానీ, నమోదు కాబడిన మినిట్స్ లో తేడా గురించి గానీ, సమావేశం లోనే ప్రజలు అధికారుల దృష్టికి తీసుకురావచ్చు. సమావేశం నిర్వహించడంలో సక్రమ విధానాలు పాటించనప్పుడు, ఆ విషయం మంత్రిత్వ శాఖకు గానీ, ఎస్.ఇ.ఐ.ఏ.ఏ. గానీ తెలియజేస్తూ, మళ్ళీ సమావేశం నిర్వహించమని కోరవచ్చు.

*లిఖిత జవాబులు:*

పబ్లిక్ హియరింగ్ కొరకు ఇచ్చే ఒక నెల నోటిసు సమయంలో ప్రజల నుంచి వచ్చే సలహాలు, పిర్యాదులు వగైరా రాష్ట్ర కాలుష్య నివారణ మండలి స్వీకరిస్తుంది.

రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి బహిరంగ సమావేశం గురించి చేసే ప్రకటనలో మండలి వారి ఇ మెయిల్, పోస్టల్ అడ్రస్ ఇవ్వాలి. అందువల్ల ప్రజలు లిఖిత జవాబులు పంపేందుకు వీలవుతుంది. ఈ జవాబులు మండలి బహిరంగ ప్రజాభిప్రాయ రిపోర్టులో పొందుపరిచి పర్యావరణ మంత్రిత్వ శాఖకు లేదా,ఎస్.ఇ.ఐ.ఏ.ఏ.కు పంపాలి.

మంత్రిత్వ శాఖ లేదా, ఎస్.ఇ.ఐ.ఏ.ఏ. వెంటనే ఈ జవాబులను అభ్యర్ధికి పంపుతుంది. ఇలా లిఖిత జవాబులు కూడా బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణలోకే వస్తాయి. అందువల్ల వీటిని

ఎస్ పి సి బీ వెబ్ సైట్ లోనే కాకుండా, పంచాయతి, జిల్లా పరిషత్,జిల్లా మాజిస్ట్రేట్, ఎస్.పి.సి.బీ. ఆఫీసులలో కూడా ప్రదర్శించాలి.

## 2.1.3 ప్రజాభిప్రాయ సేకరణలో సమయ పాలన

### మొదటి మెట్టు 1

**మొదటి రోజు : అభ్యర్థి కాలుష్య మండలిని ప్రజాభిప్రాయ సేకరణ సమావేశం నిర్వహించమని కోరాలి.**

అదే సమయంలో డ్రాఫ్టు పర్యావరణ ప్రభావ అంచనా (ఇ.ఐ.ఏ.),దాని ఎగ్జిక్యూటివ్

మొదటి మెట్టు సంగ్రహ సమాచారం ఇంగ్లిష్ లో, ప్రాంతీయ భాషలో ఈ క్రింది అధికారులకు పంపుతారు.

- పర్యావరణ మంత్రిత్వ శాఖ, వారి ప్రాంతీయ ఆఫీసు స్
- రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి
- జిల్లా మాజిస్ట్రేటు /జిల్లా కలెక్టర్/డిప్యుటి కమీషనర్
- జిల్లా పరిషత్/మునిసిపల్ కార్పోరేషన్/పంచాయత్ యూనియన్
- జిల్లా పరిశ్రమల ఆఫీసు
- అర్బన్ లోకల్ బాడి/పంచాయతి/డెవలప్మెంట్ అథారిటి

### రెండవ మెట్టు 2

**ఏడవ రోజుకు ముందు : కాలుష్య మండలి ప్రజాభిప్రాయ సేకరణ వివరాలను వెల్లడి చేస్తుంది.**

1. పబ్లిక్ హియరింగ్
2. లిఖిత పూర్వక జవాబులు

రెండవ మెట్టు 1.పబ్లిక్ హియరింగ్:

- పబ్లిక్ హియరింగ్ ఏర్పాటు వివరాలు ఒక ఇంగ్లీష్ పత్రికలో, ప్రాంతీయ భాషా పత్రికలో ప్రకటిం చాలి.
- వార్తా పత్రికలూ చేరని ప్రాంతాలకు రేడియో, టి.వి.లలో ప్రకటించి లేదా, చాటింపు చేసి అందరికి తెలియపరచాలి.
- డ్రాఫ్టు ఇ.ఐ.ఏ. సంగ్రహం గా ఎస్ పి సి బీ వెబ్ సైట్ లో, మంత్రిత్వ శాఖ వెబ్ సైట్ లో ఉంచాలి
- పైన చెప్పిన రెండు ఆఫీసుల్లోను, వార్తా పత్రికలతో, ప్రకటనలతో తెలిపిన ప్రాంతాలలో
- డ్రాఫ్టు ఇ.ఐ.ఏ., దాని ఎగ్జిక్యూటివ్ సమ్మరీ -- ఈ రెండు హార్డు కాపీగాను, సాఫ్టు కాపీగాను అందుబాటులో వుంచాలి.

2. లిఖిత పూర్వక జవాబులు:

- పబ్లిక్ హియరింగ్ గురించి ఇచ్చే వార్తపత్రికలు , లేదా రేడియో,టివి ప్రకటనలలో అడ్రస్,
- ఇ మెయిల్ పొందుపరచాలి.
- లిఖిత జవాబులు ఒక నెల రోజుల వరకూ, పబ్లిక్ హియరింగ్ జరగబోయే రోజు వరకూ స్వీకరించాబడతాయి.
- పైన పేర్కొన్న అన్నీ ఆఫీసుల వారు లిఖిత జావాబులను ఆహ్వానిం చాలి.

మూడవ
మెట్టు
3

**45 వ రోజుకు ముందు : రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ( ఎస్పిసిబి) జనాభిప్రాయ సేకరణ పూర్తి చేసి మంత్రిత్వ శాఖకు/ ఎస్ ఇ ఐఏ ఏ కు రిపోర్టు సమర్పించాలి**

I.పబ్లిక్ హియరింగ్ విధానం:

1. జిల్లా మాజిస్ట్రేటు/డిప్యుటి కమీషనర్ /జిల్లా కలెక్టర్ సమావేశానికి హాజరు కావాలి.
2. కాలుష్య నియంత్రణ మండలి హాజరైన వారందరి పేర్లు మినిట్స్ లో నమోదు చేసి ప్రోసీడింగ్స్ రికార్డు చేసుకోవాలి .అందరికి పాల్గొనే అవకాశం ఇవ్వాలి.
3. అభ్యర్ధి తాను తలపెట్టిన ప్రాజెక్టు ముఖ్య విషయాలను (ముఖ్యంగా సామాజిక, పర్యావరణ సంబంధమైనవి) మరియు పర్యావరణ ప్రభావ అంచనా అందరికి వివరించాలి.

మూడవ మెట్టు

4. పాల్గొన్న ప్రజలు తమ ప్రాంత ప్రాజెక్టు కు సంబంధించిన అనుమానాలు ప్రశ్నించి, నివృత్తి చేసుకోవచ్చు.
5. అభ్యర్ధి వారి అనుమానాలను నివృత్తి చేస్తూ,తీసుకునే తగిన చర్యలు వివరించాలి.
6. ఎస్పి సి బీ వారు ప్రాంతీయ బాషలో రికార్డు చేసిన మినిట్స్ చదివి వినిపించి, ఏవైనా మార్పులు చేర్పులు చెయ్యాల్సినవి ఉంటే,అందరి ఆమోదంతో వాటిని నమోదు చెయ్యాలి.
7. జిల్లా మాజిస్ట్రేటు/డిప్యుటి కమీషనర్/జిల్లా కలెక్టర్ సమావేశంలో మినిట్స్ పై సంతకం చెయ్యాలి.
8. ఎస్ పి సి బీ ఈ పబ్లిక్ హియరింగ్ రిపోర్టు మంత్రిత్వ శాఖకు/ఎస్ ఇ ఐ ఏ ఏ.

**II కు పంపించాలి.**

2.పబ్లిక్ హియరింగ్ రిపోర్టులో ఈ క్రింది విషయాలు పొందుపరుస్తారు:

1. పబ్లిక్ హియరింగ్ సంగ్రహం
2. పాల్గొన్న వారి ప్రశ్నలు, జవాబులు పట్టిక రూపంలో వుండాలి.
3. పబ్లిక్ హియరింగ్ వీడియో కాపీ
4. ప్రాజెక్టు గురించి వచ్చిన లిఖిత జవాబులు
5. పబ్లిక్ హియరింగ్ ప్రకట చేస్తూ, అందరికి తెలిసేలా ఎస్ పిసి బీ తీసుకున్న తగు చర్యల గురించి సర్టిఫికేట్

3.పబ్లిక్ హియరింగ్ రిపోర్టు అందరికి అందుబాటులో వుండాలి ఈ రిపోర్టు ఇంగ్లీష్ లో,ప్రాంతీయ భాషలో అందరికి అందుబాటులో ఉండేలా

- పంచాయతి ఆఫీసులో
- జిల్లా పరిషత్ ఆఫీసులో
- జిల్లా మాజిస్త్రేటు ఆఫీసులో
- రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఆఫీసులో
- రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి వెబ్ సైట్ లో ఉంచాలి.

# పవర్ ప్లాంట్ లలో ప్రజాభిప్రాయ సేకరణ విధానం

**మొదటి రోజు**

**1.** డ్రాఫ్టు పర్యావరణ పర్యవేక్షణ ప్లాను, ఎగ్జిక్యూటివ్ సమ్మరి తో పాటు డ్రాఫ్టు ఇ.ఐ.ఏ.రిపోర్టు ఇంగ్లీషు,ప్రాంతీయ భాషలలో ఉన్న పది హార్డ్ కాపీస్, పది సిడిలు మెంబర్ సెక్రెటరి, రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి వారికి సమర్పిస్తూ, దానితో పాటు పబ్లిక్ హియరింగ్ ఏర్పాటు చెయ్యాల్సిందిగా కోరుతూ ఒక ఉత్తరం కూడా జత చేయాలి.

**2.** అదే సమయంలో అభ్యర్థి, పైన , చెప్పిన వాటి ఒక హార్డు కాపీ, ఒక సాఫ్టు కాపీ జిల్లా మాజిస్త్రేట్ ఆఫీసుకు, మునిసిపల్ కార్పోరేషన్ ఆఫీసుకు,జిల్లా పరిషత్ ఆఫీసుకు,జిల్లా పరిశ్రమల శాఖకు, పర్యావరణం,అడమల మంత్రిత్వ శాఖకు, వారి రీజనల్ ఆఫీసుకు పంపాలి.

**Day 7**

**3.** ఎస్ పి సి బీ పబ్లిక్ హియరింగ్ తేదిని డ్రాఫ్టు ఇఐఏ రిపోర్టు అందుబాటులో ప్రకటనలోనే లిఖితజవాబులు పత్రికలో, మరొక ప్రాంతీయ భాషా పత్రికలో ఈ వివరాలు వీరి వెబ్సైట్ . కూడా పబ్లిక్ హియరింగ్ గురించి ప్రకటిస్తూ కూడా పొందుపరచాలి. ఎస్ పి సి బీ లిఖిత జవాబులు ప్రజలనుంచి కోరాలి పర్యావరణ మంత్రిత్వ శాఖ తమ వెబ్ సైట్ల లో డ్రాఫ్టు ఇ ఐ ఏ ఎగ్జిక్యూటివ్ సమ్మరి, అభ్యర్థి ఫారం 1 దరఖాస్తు ఉంచాలి.

8 వ రోజు నుండి -44 వ రోజు వరకూ ఏడవ రోజుకు ముందు

**4.** ఎస్పిసిబి వార్తా పత్రికలూ ని చోట్ల రేడియోలో,ప్రకటిస్తుంది. టివిలో ప్రకటనలు, చాటింపు వేయించి సమావేశవిషయాన్ని ప్రజల నుంచి కోరుతూ,ఒక ఇంగ్లీష్ వార్తా తెలియజేస్తారు. డి ఎం ఆఫీసు, ఎంపి/జిల్లా పరిషత్ ఆఫీసు,జిల్లా పరిశ్రమల ఆఫీసులు ప్రకటన ఇవ్వాలి.

**5.** పైన తెలిపిన ఆఫీసుల నుండి గానీ, లేదా మంత్రిత్వ శాఖ ఢిల్లీ ఆఫీసు నుండి గానీ, ఎస్ పి సి బీ ప్రకటనలో తెలిపినఆఫీసులనుడి గానీ ప్రాంతీయ సంఘాలు డ్రాఫ్టు ఇఐఏ రిపోర్టు (సిడి/హార్డు కాపీ)చూడ వచ్చు. తర్మ్స్ ఆఫ్ రిఫోర్టు డ్రాఫ్టు ఇఐఏ రిపోర్టులో లేనిచో ప్రాంతీయ సంఘాలు మంత్రిత్వ శాఖ లేదా ఎస్ ఇ ఐ ఏ ఏ వెబ్ సైట్,లేదా ఆఫీసుల నుండి పొంద వచ్చు.

**6.** ప్రాంతీయ సంఘాలు డ్రాఫ్టు ఇఐఏ రిపోర్టు తర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్ పకారం ఉన్నదో లేదో పరిక్షించ వచ్చు. ఆ ప్రాంత పర్యావరణ పరిస్థితి సరిగా వర్ణింపబడినది లేనిది –ఇలాంటి వన్నీ చూడవచ్చు.

**7.** ప్రాంతీయ సంఘాలు/ప్రజలు ప్రాజెక్టు వలన పర్యావరణానికి కలగబోయే ముప్పును, తీసుకోవాల్సిన తగు నివారణ చర్యల గురించి పర్యావరణ ఎక్స్పర్టును సంప్రదించ వచ్చు.

**8.** ప్రాంతీయ సంఘాలు/ప్రజలు జరగబోయే పబ్లిక్ హియరింగ్లో లోపాలు వెలెత్తి చూపుతూ తీసుకోవాల్సిన చర్యలు సూచిస్తూ కలెక్టర్ కు / మాజిస్త్రేటుకు, మంత్రిత్వ శాఖకు,ఎస్. పి.సి బీ వారికి తెలియజేస్తూ, మంత్రిత్వ శాఖ పద్ధతి ప్రకారం పబ్లిక్ హియరింగ్ నడపమని కోర వచ్చు.

**9.** ప్రాంతీయ ఘాలు/ ప్రజలులిఖితపూర్వకంగాఎస్పి సి బీ వారు ఇచ్చిన అడ్రస్సుకు కూడా తెలియజేయాలి.

**10.** ఎస్ పి సి బీ పబ్లిక్ హియరింగ్ ఏర్పాటు చేసి ఆ తేది వరకూ లిఖిత జవాబులు తీసుకోవాలి.

**11.** ప్రాంతీయ సంఘాలు/ప్రజలు పబ్లిక్ హియరింగ్లో లోపాలు వెలెత్తి చూపుతూ మంత్రిత్వ శాఖకు,ఎస్ ఇఐఏ ఏ & ఎస్ పి సి బీ కి తెలియజేయాలి.

వ రోజు నుండి -45 వ రోజు వరకూ ఏడవ రోజుకు ముందు

**12.** ఎస్ పి సి బీ (సమావేశ వివరాలు సంగ్రహంగా, లేవనెత్తిన అభ్యంతరాలు, తీసిన వీడియో రిపోర్టు రికార్డింగ్ కాపీ, అందిన లిఖిత జవాబులు) మంత్రిత్వ శాఖకు, ఎస్ ఇఐఏ ఏ కు పంపాలి.

**13.** మంత్రిత్వ శాఖ/ఎస్ ఇఐఏ ఏ &ఎస్ పి సి బీ పబ్లిక్ హియరింగ్ లిఖిత జవాబులు అభ్యర్థితో వెంటనే చర్చించాలి.

**14.** అభ్యర్థి డ్రాఫ్టు ఇఐఏ రిపోర్టు లో ప్రజల కోరిక ప్రకారం అవసరమైన మార్పులు చేసి, ఫైనల్ ఇఐఏ రిపోర్టు (సవరించిన ఇఎం పి తో ),ప్రాజెక్టు ఫిజిబిలిటి రిపోర్టు, ఫైనల్ లే అవుట్ ప్లాను, ఆమోదింపబడిన పబ్లిక్ హియరింగ్ ప్రోసీడింగ్స్ మంత్రిత్వ శాఖకు,లేదా ఎస్ ఇ ఐ ఏ ఏ కు పంపాలి.

### 2.1.5 తరచూ అడిగే ప్రశ్నలు

1. నేను పబ్లిక్ హియరింగ్ కి హాజరు అయినా,లిఖిత జవాబు పంప వచ్చా?

   అవును,మీరు పంపవచ్చు.

2. నేను ప్రాజెక్టు స్థాపించే ప్రాంతంలో ఉండడం లేదు. అయినా పబ్లిక్ హియరింగ్ కు హాజరై సాంఘిక పర్యావరణ సమస్యలు లేవనెత్తవచ్చా?

   మీరు సరైన సాంఘిక, పర్యావరణ సమస్యలు చూపించ గలిగితే, అలా చెయ్యడానికి అభ్యంతరం లేదు.

3. పబ్లిక్ హియరింగ్ లో నేను అడిగేందుకు పర్యావరణానికి సంబంధించిన ప్రశ్నల్లేవు. కానీ, నేను ముందు రాబోయే సామాజిక సమస్యలు, ఉపాధి అవకాశాలు గురించి ప్రశ్నించ వచ్చా?

   పబ్లిక్ హియరింగ్ ఒక ప్రాజెక్టు మొదలు పెట్టే ముందు పర్యావరణ ఫలితాలు గురించి నిర్వహించే సమావేశం. ఎన్విరాన్మెంట్ (పర్యావరణం) అనే మాట విశాలమైన అర్ధంలో తీసుకున్నప్పుడు సామాజిక సమస్యలు, ఉపాధి అవకాశాలు కూడా ఇ.ఐ.ఏ. సమగ్ర పరిశీలన పరిధి లోకి వస్తాయి. అందువల్ల ఈ సమస్యలను పబ్లిక్ హియరింగ్ లో లేవనెత్త వచ్చు. ప్లాంటు స్థాపన వల్ల అక్కడి సమాజంలో చోటు చేసుకునే మార్పులు, ఖాళీ చేయించాల్సిన జన ఆవాసాలు, వాళ్ళకు చూపించాల్సిన నివాస వసతులు ఇవన్నీ ఇ. ఐ. ఏ. సమగ్ర పరిశీలన పరిధి లోకి వస్తాయి. కనుక ఈ సమస్యలను పబ్లిక్ హియరింగు పశ్నించవచ్చు.

> ఎన్విరాన్మెంట్ అనే మాట విశాల పరిధిలో తీసుకోవాలి. సామాజిక సమస్యలు, ఆర్థిక స్థితిలో మార్పులు మరియు ఉపాధి అవకాశాలు లాంటివి పబ్లిక్ హియరింగ్ లో లేవనెత్త వచ్చు.

4. రాత పూర్వక (రిటెన్ రెస్పాన్స్) జవాబులను ఎవరు పంప వచ్చు?

   పర్యావరణ సామాజిక వేత్తలు, మీడియా వారు, ప్రాంతీయ సంఘాలు- ఇలా పర్యావరణానికి సంబంధించి ఆసక్తి, శ్రద్ధ ఉన్న వారు ఎవరైనా రాత పూర్వక జవాబులు పంప వచ్చు.

5. పబ్లిక్ హియరింగ్ జరగకుండానే, ఏదైనా ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతి ఇచ్చినట్లయితే ఏమి చెయ్యాలి?

   అలా అనుమతి ఇచ్చిన ముప్పై రోజుల లోగా నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ లో ఒక పిటిషన్ సమర్పించాలి. సరైన కారణం వున్నప్పుడు అలా సమర్పించడానికి సమయం తొంభై రోజుల వరకూ ఇవ్వవచ్చు.

6. ఒకే ప్రాంతంలో,ఒకే సమయంలో రెండు ప్రాజెక్టులకు పబ్లిక్ హియరింగ్ ఏర్పాటు చెయ్య వచ్చా?

   ఏప్రిల్ నెల ,2010వ సంవత్సరంలో పర్యావరణ మంత్రిత్వ శాఖ ఇచ్చిన మెమొరాండం ప్రకారం అలా చెయ్యడానికి విలు లేదు.[9]

7. పబ్లిక్ హియరింగ్ మరొక రోజుకు వాయిదా వెయ వచ్చా?

   అత్యవసర పరిస్థితులలో మాత్రమే అలా తేదిని, స్థలాన్ని, సమయాన్ని మార్పు చేయవచ్చు.

* పబ్లిక్ హియరింగ్ జిల్లా మాజిస్ట్రేట్ వారి,లేదా జిల్లా కలెక్టర్ గారి,లేదా డిప్యుటి కమీషనర్ గారి సిఫార్సులను అనుసరించి మాత్రమే మార్పు చేయవచ్చు.

  *అలా చేసిన మార్పును పూర్వం ఏ వార్తా పత్రికలలో పబ్లిక్ హియరింగ్ ప్రకటన ఇచ్చారో, అదే పత్రికలలో మళ్ళీ ప్రకటన ఇవ్వాలి. అంతేకాక, ఎస్పిసిబి గుర్తించిన ఆఫీసులలో కూడా ప్రకటన అందుబాటులో వుంచాలి.

* ఎస్. పి. సి. బీ. మెంబర్ సెక్రెటరి మార్చబోయే సమావేశ తేది, సమయం , ప్రదేశం ఇవన్నీ జిల్లా మాజిస్ట్రేటు లేదా, జిల్లా కలెక్టరు లేదా, డిప్యుటి కమీషనర్ వారితో సంప్రదించి మాత్రమేనిర్ణయించాలి.

9 http://envfor.nic.in/divisions/iass/Cir/pub_hear_EIA.pdf

* స్థానిక పరిస్థితుల వల్ల, పద్ధతి ప్రకారం పబ్లిక్ హియరింగ్ జరగకపోతే, ఎస్. పి. సి. బీ. ఆ విషయాన్ని పర్యావరణ మంత్రిత్వ శాఖ లేదా ఎస్. ఇ. ఐ. ఏ. ఏ. కు తెలియజేయాలి. వాళ్ళు అన్ని పరిస్థితులను పరిశీలించిన తర్వాత, ఈ ఒక్క విషయంలో ప్రజాభిప్రాయ సేకరణలో పబ్లిక్ హియరింగ్ అవసరం లేదని నిర్ణయించ వచ్చు.
* అయితే, ఆయా ప్రాంతాల ప్రజలు ఆందోళన బాట చేపట్టినపుడు, పబ్లిక్ హియరింగ్ వాయిదా వేసి , మరొక రోజు సమావేశ పరచాలని, ప్రజల పాల్గొనేలా చేయ్యాలని ఈ మధ్య నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆర్డర్ జారీ చేసింది.

8. ప్రజలు పబ్లిక్ హియరింగ్ వాయిదా కోరవచ్చునా?

పబ్లిక్ హియరింగ్ లో పొరపాట్లు జరిగినప్పుడు, ఉదాహరణకు, సమావేశ స్థలం దూరంగా పెట్టినప్పుడు, లేక డ్రాఫ్టు ఇ.ఐ.ఏ. గుర్తింపబడిన ప్రాంతాలలో లభించనప్పుడు, ప్రజలు పబ్లిక్ హియరింగ్ వాయిదా కోరవచ్చు. ప్రజలు జిల్లా మాజిస్ట్రేటు/కలెక్టర్ లేదా,డిప్యుటి కమీషనర్ కు ఉమ్మడిగా లిఖిత పత్రం రాసి ఇవ్వ వచ్చు.

9. పబ్లిక్ హియరింగ్ లో ఇంతమంది మాత్రమే మాట్లాడాలని రూలు ఉన్నదా?

అలాంటి రూలు ఏదీ లేదు. పాల్గొన్న ప్రజలందరికీ మాట్లాడటానికి సమాన అవకాశం ఇవ్వాలి.

10. పబ్లిక్ హియరింగ్ ఇంత సమయంలోగా పూర్తి చెయ్యాలని నియమం ఉన్నదా?

లేదు. ప్రజలనుండి ప్రశ్నలు వస్తున్నంతసేపు జవాబులు చెప్పాలి. హియరింగ్ నడుస్తూనే ఉండాలి.

11. కాలుష్యం ఎక్కువగా వున్న ఒక ప్రాంతంలో ఒక ప్రాజెక్టు స్థాపనకు దరఖాస్తు ఇవ్వడం జరిగింది. నేను ఆ ప్రాజెక్టు పబ్లిక్ హియరింగ్ లో ప్రాజెక్టుల మొత్తం ప్రభావం ప్రశ్నించ వచ్చా?

ప్రశ్నించ వచ్చు. ఇ. ఐ. ఏ. అధ్యయనం- అప్పటికే వున్న ప్రాజెక్టులు, పెట్టబోయే ప్రాజెక్టులు –వీటన్నిటి దుష్ఫలితాలు మొత్తం కలుపుకునే అంచనా జరుగుతుంది. మొత్తం అన్నీ ప్రాజెక్టుల ప్రభావాలకు సంబంధించిన సమస్యలు హియరింగ్ లో చర్చించ వచ్చు.

12. ప్రాజెక్టు స్థాపించే ప్రాంతం రెండు రాష్ట్రాల సరిహద్దులో ఉన్నట్లయితే పబ్లిక్ హియరింగ్ ఎక్కడ ఏర్పాటు చెయ్యాలి?

రెండు రాష్ట్రాల కాలుష్య నియంత్రణ మండలి అధికారులు కలిసి, ఉమ్మడిగా రెండు రాష్ట్రాలకు సంబంధించిన పబ్లిక్ హియరింగ్ ఏర్పాటు చెయ్యాలి.

13. పబ్లిక్ హియరింగ్ కు సంబంధించిన ప్రకటన ఎస్. పి. సి. బీ. ఎలా చేసిందో చూసే వీలున్నదా?

వీలున్నది. పబ్లిక్ హియరింగ్ రిపోర్టులో ఈ విషయం పొందుపరచి వుంటుంది. పర్యావరణ శాఖ 2010 ఏప్రిల్ నెలలో ఇచ్చిన ఆఫీసు మెమొరాండం ప్రకారం, పబ్లిక్ హియరింగ్ స్థలం, తేది వగైరా వివరాలు ప్రాంతీయ నివాసులందరికి తెలిసే విధంగా ఎస్ పి సి బీ తీసుకున్న అన్నీ చర్యలు వివరించాల్సి వుంటుంది. పబ్లిక్ హియరింగ్ కొరకు అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నట్లు ఎస్ పి సిబీ సర్టిఫై చెయ్యాల్సి వుంటుంది.[10]

10 http://envfor.nic.in/divisions/iass/Cir/pub_hear_EIA.pdf

### 2.1.6 పబ్లిక్ హియరింగ్ లో మీ హక్కులను తెలుసుకోండి

1. పబ్లిక్ హియరింగ్ ప్రకటన వెలువడగానే, డ్రాఫ్టు ఇ. ఐ. ఏ. మరియు డ్రాఫ్టు ఇ. ఐ. ఏ. సంగ్రహం

   రెండు చూడండి

2. పర్యావరణ మంత్రిత్వ శాఖ లేదా, ఎస్.ఇ.ఐ.ఏ.ఏ. విడుదల చేసిన విధివిధానాలు కూడా ఒక కాపీ తీసుకోండి.

3. డ్రాఫ్టు ఇ.ఐ.ఏ. పైన చెప్పిన విధివిధానాలకు అనుగుణంగా వున్నదా లేదా అన్నది చూడండి.

4. పబ్లిక్ హియరింగ్ లో అభ్యర్థి ప్రాంతీయ భాషలో మాట్లాడాలని, అలా అయితేనే అందరికి అర్థం అవుతుందని గట్టిగా చెప్పండి.

5. ప్రాజెక్టు ముఖ్యమైన వివరాలు అడగండి. దానివల్ల సామాజిక ఆర్థిక, పర్యావరణ ప్రభావాలు ఎలా వుంటాయో తెలుసుకోండి.

6. పబ్లిక్ హియరింగ్ ముగుస్తున్నప్పుడు, మీరు లేవనెత్తిన ప్రశ్నలు, సందేహాలు అన్నీ మినిట్స్ లో నమోదు అయ్యేలా చూడండి. అంతే కాదు, అవి ప్రాంతీయ భాషలో చదివి వినిపించేలా చూడండి.

7. పబ్లిక్ హియరింగ్ ప్రోసిడింగ్స్ కాపీ ఒకటి సంపాదించి, మీ ప్రశ్నలు, వాటికి సమాధానాలు అందులో వున్నది లేనిది నిర్ధారించుకోండి.

8. ఫైనల్ ఇఐఏ కాపీని సంపాదించి, అందులో మీ ప్రాంత ప్రజల ప్రశ్నలు, సందేహాలు వాటికి అభ్యర్థి జవాబులు - వగైరా అన్నీ నమోదు అయినాయో లేదో తెలుసుకోండి.

9. ఫైనల్ ఇ ఐఏ, సవరించిన ఫిజిబిలిటి రిపోర్టు లలో అభ్యర్థి చేసిన కొత్త హామీలు అన్నీ లిఖితపూర్వకంగా చేర్చబడ్డాయో లేదో గమనించండి. ఉదాహరణకు , ప్రాజెక్టు కాలుష్యం వల్ల ఆ ప్రాంత ప్రజలకు మంచి నీళ్ళు కాలుష్యం అవుతాయని ప్రజలు అడ్డం చెప్పారనుకోండి. అప్పుడు అభ్యర్థి ఆ ప్రాంత ప్రజలకు మంచి నీళ్ళు పైపుల ద్వారా అందజేస్తానని వాగ్దానం చేసినట్లయితే, దానికి ఖర్చుకు తగినంత బడ్జెట్టులో చేర్చాలి.

## 2.2. సరైన సమయంలో జోక్యం

I దరఖాస్తు సమర్పించక మునుపు
II ఫారం 1 ఇచ్చిన తర్వాత
III విధి విధానాలు (టర్మ్స్ ఆఫ్ రిఫెరెన్స్) విడుదల చేసాక
IV ప్రజాభిప్రాయ సేకరణ పూర్తి అయ్యాక మరియు ఫైనల్ ఇ.ఐ.ఏ సమర్పించాక
V పర్యావరణ అనుమతి ఇచ్చిన తర్వాత

### I. దరఖాస్తు సమర్పించక మునుపు :

# కొత్త ప్రాజెక్టుల గురించి లేదా వున్న దాని విస్తరణ గురించి తెలుసుకోవడం ఎలా?

ప్రాంతీయ వార్తా పత్రికలూ, బిజినెస్ పత్రికలూ అన్నీ పరిశీలిస్తుండాలి.

# ఎక్కువ విస్తీర్ణం వున్న స్థలాల విక్రయాలు కనిపెట్టి వుండాలి, వాటిని గురించి తెల్సుకోవాలి:

ముఖ్యంగా తీర ప్రాంతాలలో ఇలాంటి స్థల విక్రయాలు తెలుసుకోవడం అవసరం. అలా కొన్న వారెవరో తెలుసుకుని, దేని కోసం కొన్నారో వివరాలు అడగాలి.

# కొత్తగా ప్రాజెక్టు స్థాపన, లేదా, వున్న వాటి విస్తరణ గురించి ఇచ్చే ప్రకటనల కోసం బొగ్గు లేక, మరో ఇంధనం సరఫరా చేసే కంపెనీల వెబ్ సైట్స్ చూస్తుండాలి. అలాగే ఏ పవర్ కంపెనీకి ఇంధన సరఫరా జరుగుతున్నదో ఆ కంపెనీ వెబ్సైట్ కూడా గమనిస్తుండాలి.

# పబ్లిక్ సెక్టార్లో విద్యుత్తు ఉత్పత్తి చేసే ఎన్. టి. పి. సి. ( http://www.ntpc.co.in/) ఎన్. ఎల్. సి. (http://nlcindia.com/) లాంటి కంపెనీలు అనేక పవర్ ప్లాంట్స్ నడుపుతున్నాయి. ఏదైనా మరొక కొత్త ప్రాజెక్టు గానీ, వున్న వాటి విస్తరణ చేయడం లాంటి ప్రణాళికల కోసం ఆయా కంపెనీల సంవత్సరిక సర్వ సభ్య సమావేశాల వివరాలు, వాటి వెబ్ సైట్సు చూస్తుండాలి.

# రాష్ట్ర ఎనర్జీ డిపార్ట్మెంట్, మరియు ఎలెక్ట్రిసిటి బోర్డు వారి వెబ్ సైట్లలో వారి సావత్సరిక విధాన ప్రణాళికలు (యాన్యుల్ పాలసీ నోట్స్ ) చూస్తుండాలి. నూతనంగా ప్రారంభించే ప్లాంట్స్ గానీ, వున్న వాటి విస్తరణ ప్లాన్ గానీ, వాటిలో ప్రకటించారేమో గమనించాలి.

రిలయన్స్ (http://www.reliancepower.co.in/) అదాని (http://www.adanipower.com/), టాటా (http://www.tatapower.com/), లాంకో (http://lancogroup.com/)

# ధర్మల్ పవర్ ప్లాంట్స్ సంవత్సరిక సర్వ సభ్య సమావేశాలు, షేర్ హోల్డర్ల సమావేశాల రిపోర్టులు ఆయా కంపెనీల వెబ్ సైట్లలో పెట్టినప్పుడు కొత్త ప్రాజెక్టుల స్థాపన గురించి కానీ, లేదా వున్న ప్లాంట్స్ విస్తరణ గురించి గానీ, ప్రకటించారేమో చూడాలి.

కొత్త ప్లాంట్స్ విషయం లో మీరు ఏం చెయ్య గలరు ?

1. ప్లాంటు స్థాపన వల్ల దుష్ఫలితాలు వున్నాయనుకున్నప్పుడు, దాని స్థాపనకు లేదా, దాని వల్ల వచ్చే దుష్ప్రభావాలకు అడ్డు చెప్పడానికి, కొంత మందితో కలిసి, ఒక యూనియన్ గా కానీ, లేదా అసోషియేషన్ గా కానీ ఏర్పడి అడ్డు చెప్ప వచ్చు. అప్పటికే వున్న రైతు సంఘం, లేదా జాలర్ల సంఘం లేదా, ట్రేడ్ యూనియన్, ఎన్ జి వో లేదా ఉత్సాహంగా పని చేసే అచ్చటి వారి తో కలసి సంఘంగా ఏర్పడి, మీ సమస్యలను, సందేహాలను బయట పెట్టండి.

2. అప్పటికే వున్న ప్లాంటు విస్తరణ ప్రణాళిక విషయంలో , కాలుష్య లేదా మరికొన్ని సమస్యల గురించి పోరాడుతున్న సంఘం లేదా గ్రూపు వారితో కలిసి,పోరాడండి.
3. ప్లాంటు వల్ల ఆ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల లిస్టు తయారు చేయండి. ప్రాజెక్టు దరఖాస్తుదారుడు మంత్రిత్వ శాఖకు, ఎస్ పి సి బీ కి సూచించిన మార్పులు చేసినట్లు సమర్పించే ఫిర్యాదుల రిపోర్టు పరీక్షించి, పర్యావరణ అనుమతిలో పేర్కొన్న కండిషన్లు ఏవైనా వున్నాయేమో చూడండి.
4. మీ ప్రాంతాలలో ఇప్పటికే మరికొన్ని పరిశ్రమలు వున్నట్లయితే, అవన్నీ కలిపి వెలువరిస్తున్న కాలుష్యం పర్యావరణానికి ఎంత హాని కలిగిస్తుందో ప్రజలకు, ప్రభుత్వానికి తెలిజేయండి.
5. అందరితో కలిసి మీ పంచాయతి నాయకుడికి, పర్యావరణ మంత్రిత్వ శాఖకు ప్లాంటు గురించి, దానిపై మీ అభ్యంతరాలను తెలియజేయండి.
6. ప్లాంటు స్థాపనకు, అభ్యంతరం లేనట్లు ఎన్. ఒ. సి. ఇవ్వరాదని మీ పంచాయతి నాయకుడ్ని కోరండి. లేదా మీరు తెలియజేసిన షరతులు చేర్చి ఇవ్వమని చెప్పండి.
7. మీరు పంపే లేదా ఇచ్చే ప్రతి ఉత్తరానికి అందినట్లు రసీదు పుచ్చుకోండి.

## II. ఫారం 1 ఇచ్చిన తర్వాత

అన్ని పత్రాలు కోరి తీసుకోండి

1. ఫారం 1 లో ఈ కింది విషయాలు వుంటాయి .
   - ప్రస్తుతం ప్లాంటు స్థాపించ బోయే స్థలం అప్పటి వరకు ఏ విధంగా ఉపయోగించబడుతోంది
   - దాని సర్వే నంబర్లు
   - సహజ వనరులు అప్పటివరకు ఏ విధంగా వినియోగించబడుతున్నాయి
   - ప్లాంటు ఏవిధంగా పని చేస్తుంది

   పైన చెప్పిన విషయాల వల్ల ఎంత స్థలం కావాల్సి వస్తుంది, ఏ ఏ కాలుష్యాలు వెలువడనున్నాయి, ప్లాంటు స్థాపన ప్రభావం ఎలా వుండబోతోంది ఇవన్నీ తెలుసుకోనే అవకాశం వుంది..

2. అనుకుల అవకాశాల రిపోర్టు (ప్రీ ఫిజిబిలిటి రిపోర్టు) ఈ కింది విషయాలను కలిగి వుంటుంది:

- ప్రమాదకర కాలుష్యాలు
- ప్రాజెక్టు పరిమాణం
- స్థాపనకు అయ్యే ఖర్చు
- పర్యావరణ కాలుష్య నియంత్రణకు అయ్యే ఖర్చు
- కాలుష్యం వల్ల పర్యావరణానికి జరిగే నష్టాన్ని పూరించే చర్యలకయ్యే ఖర్చు
- అలాగే సాంఘిక,ఆర్థిక విషయాలలో నష్టాన్ని పూరించే చర్యలకయ్యే ఖర్చు

1. నూతన ధర్మల్ పవర్ ప్లాంట్స్ విషయంలో మీరేం చెయ్య వచ్చు?

ఫారం 1, ముందస్తు అనుకూల అవకాశాల రిపోర్టులలో పర్యావరణ, సామాజిక,ఆర్థిక ప్రభావాలు కలగజేసే అంశాల కోసం చదవండి.

2. ఫారం 1లో ఈ కింది విషయాలలో ఏవైనా పొరపాట్లు ఉన్నాయేమో పరిశీలించండి.

* ప్రాజెక్టు స్థాపించే స్థలం
* ఆ స్థలాన్ని ఏ విధంగా వర్గీకరించారు
* చెట్లు,చేమలు గురించి
* నీటి వనరులు,
* మిగిలిన ఇతర ముఖ్య అంశాలు

3. ప్రీ ఫ్రీజిబిలిటి రిపోర్టులో సామాజిక ఆర్థిక ప్రభావం,సామాజిక అవసరాలు, ఈ అంశాలలో జరిగే నష్టాలు పూడ్చేందుకు తగినంతగా చర్యలు తీసుకోవడం జరిగిందాన్న విషయం పరిశీలించండి.

4. ఇచ్చిన సమాచారం సరైనది కాకపోతే ప్రాజెక్టు స్థల ఏర్పాటులో మళ్ళీ పరిశీలన కోసం మంత్రిత్వ శాఖతో సంప్రదింపులు జరపండి.

5. పర్యావరణ మంత్రిత్వ శాఖ వెబ్ సైట్ లో రాష్ట్ర తీర ప్రాంత జోన్ అధారిటి నెలసరి సమావేశ మినిట్స్ పరిశీలించండి. తీర ప్రాంత నిబంధనల జోన్(కోస్టల్ రెగ్యులేటరీ జోన్-సి.ఆర్.జెడ్.) అనుమతి అవసరమేమో చూడండి. అలాంటప్పుడు,

* ప్లాంట్ గురించిన సరికొత్త విషయాలు,
* తీర ప్రాంత నిబంధనల జోన్ అనుమతి సిఫార్సు చెయ్యబడిందా
* ఒక వేళ అలా అనుమతి వచ్చినట్లయితే, అది ఆ జోన్ నియమాల ప్రకారం ఇచ్చారా

6. జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్ వారికి పిర్యాదు చెయ్యండి: తీర ప్రాంత నిబంధనల జోన్ వారి అనుమతి నిబంధనల ప్రకారం వుండకపోయినట్లయితే, జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్ వారికి పిర్యాదు చెయ్యండి.

ధర్మల్ పవర్ ప్లాంట్స్ విస్తరణ (ఎక్స్ పాంషన్) లలో మీరేం చెయ్య వచ్చు?

1. పర్యావరణ మంత్రిత్వ శాఖకు అభ్యర్ధి సమర్పించే కంప్లయన్స్ రిపోర్టు తీసుకోండి
2. నడుస్తున్న ప్లాంటుకు ఇదివరకు ఇచ్చిన పర్యావరణ అనుమతిలో సరిదిద్దాల్సిన అంశాలు, షరతులు ఏవైనా వున్నాయేమో పరిశీలించండి.
3. ఆ అనుమతిలో వున్న షరతులు పాటించకపోతే, పంచాయతి వారికి, పర్యావరణ మంత్రిత్వ శాఖ వారికి లిఖిత పూర్వకంగా తెలియజేయండి.

## III. విధివిధానాలు ( టర్మ్స్ ఆఫ్ రిఫెరెన్స్) జారీ చేసాక

అన్ని పత్రాలు సంపాదించండి

1. పర్యావరణ మంత్రిత్వ శాఖ లేక ఎస్ ఇ ఐ ఏ ఏ జారీ చేసిన విధివిధానాల వల్ల , ప్లాంటు స్థాపన వల్ల కలగబోయే ప్రభావం, అది ఎంతవరకు వుండవచ్చన్న విశ్లేషణ ఇవన్నీ కొంత వరకూ అర్థం కాగలవు.

   నోట్: ఈ విధివిధానాలు జారీ చేసేందుకు మంత్రిత్వ శాఖ లేక, ఎస్. ఇ. ఐ. ఏ. ఏ. కు అరవై రోజుల వ్యవధి ఇవ్వడం జరుగుతుంది. ఈ వ్యవధిలోగా అది జారీ కాకపోతే, అభ్యర్థి తను సమర్పించిన ప్రపోజ్డ్ విధివిధానాలు ఫారం 1 తో సరాసరి ఇ.ఐ.ఏ. విశ్లేషించడానికి పంపవచ్చు. విధివిధానాలు జారీ అయ్యాక ఇ.ఐ.ఏ. మూడు నెలల సమయం తీసుకుంటుంది.

2. ఎస్.ఇ.ఏ.సి./ఇ.ఏ.సి. సమావేశం అజెండా మరియు మినిట్స్ ప్రాజెక్టు పై నిపుణుల అభిప్రాయం ,తీసుకున్న నిర్ణయాలు, ప్రాజెక్టు విషయాలు తెలుస్తాయి.

3. ప్రాజెక్టు స్థల సందర్శన రిపోర్టు: ఇ.ఏ.సి/ఎస్.ఇ.ఏ.సి. సభ్యుల స్థల సందర్శనం వల్ల ప్లాంటు స్థాపనతో ఎటువంటి ప్రభావం వుండబోతోందో తెలుస్తుంది.

కొత్త థర్మల్ పవర్ ప్లాంట్స్ విషయంలో మీరు ఏమి చెయ్యవచ్చు?

1. ఇ.ఏ.సి.,లేక ఎస్.ఇ.ఏ.సి. నిర్ణీత సమయంలోగా విధివిధానాలు జారీ చెయ్యడానికి పర్యావరణ మంత్రిత్వ శాఖ,లేదా ఎస్.ఇ.ఏ.సి. పర్యవేక్షిస్తున్నది, లేనిదీ (ఇ.ఏ.సి./ఎస్.ఇ.ఏ.సి. సమావేశాలు గమనించి) తెలుసుకోండి.
2. జారీచేసిన విధివిధానాలు పరిశీలించండి. లభించకపోతే, మంత్రిత్వ శాఖ/ఎస్.ఇ.ఏ.ఏ. వెబ్ సైట్స్ లో వుంచమని కోరండి.
3. అభ్యర్థి ఇ.ఐ.ఏ. తయారు చేసే సమయాన్ని మీరు విధివిధానాల ప్రభావం అర్థంచేసుకుసేందుకు ఆ ప్రాంత ప్రజల సహకారం తో ప్లాంటు స్థాపన వల్ల వచ్చే దుష్ఫలితాలు ఎదిరించే ప్రయత్నం చెయ్యండి.
4. విధివిధానాలలో(టర్మ్స్ ఆఫ్ రిఫెరెన్స్) ఎక్కడెక్కడ పరిశోధన చేసినట్లు చెప్పబడిందో, అక్కడ అది జరిగిందో లేదో గమనించండి.
5. ప్రాజెక్టు అవసరాలు ఏమిటో గమనించేందుకు స్థల దర్శన రిపోర్టు చదవండి.
6. పై రిపోర్టు లోని ముఖ్య అంశాలు చేర్చారో, లేదో విధివిధానాల రిపోర్టు చూడండి.
7. స్థల దర్శన రిపోర్టు ముఖ్యాంశాలు చేర్చకపోయినట్లయితే, మార్చిన విధివిధానాల రిపోర్టు జారీ చెయ్యాలని గట్టిగా అడగండి.

1. థర్మల్ పవర్ ప్లాంట్స్ విస్తరణ విషయంలో మీరు ఏమి చెయ్యగలరు?
2. తీర ప్రాంతాల జోన్ అనుమతి గానీ, పర్యావరణ అనుమతి గానీ షరతులతో ఇచ్చి వుండవచ్చు. అట్టి షరతులను, ప్లాంటు సరిగా పాటిస్తున్నదో, లేదో పరిశీలించే అవకాశం విధివిధానాలలో (టర్మ్స్ ఆఫ్ రిఫెరెన్స్) లేనప్పుడు, పర్యావరణ మంత్రిత్వ శాఖకు ఫిర్యాదు చెయ్యండి.*

   పర్యావరణ అనుమతిలో ఇచ్చిన షరతులు ఖచ్చితంగా పాటిస్తున్నదీ, లేనిది పరిశీలించండి. **

* టెర్మ్స్ ఆఫ్ రిఫెరెన్స్ లో యాష్ పాండ్ గురించిన వివరాలు, యాష్ వెట్ డిస్పోజల్ లో వచ్చే మెటల్స్ వల్ల ఏర్పడే సమస్యల పరిశీలన గురించి వివరాలు కోరాలి.

** ఆర్ టి ఐ యాక్టు కింద రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి త్రై మాసిక ఫలితాల రిపోర్టు గానీ, పర్యావరణ మంత్రిత్వ శాఖ ప్రాంతీయ ఆఫీసుకు సమర్పించే అర్ధ సంవత్సర ఫలితాల రిపోర్టు గానీ, కాలుష్య నియంత్రణ మండలికి సమర్పించే యాన్యువల్ పర్యావరణ స్టేట్ మెంట్ గానీ, కంసెంట్ టు ఆపరేట్ రిపోర్ట్ -ఇవి లభించే వీలున్నది.

## IV. పబ్లిక్ హియరింగ్ ప్రకటించిన తర్వాత:

అన్ని పత్రాలు సంపాదించండి.

1. అభ్యర్థి సమర్పించిన డ్రాఫ్టు ఇ.ఐ.ఏ. రిపోర్టు, దాని ఎగ్జిక్యూటివ్ సమ్మరి (ఇంగ్లీష్ లో, ప్రాంతీయ భాషలో )

నోట్:

- రెండు డాక్యుమెంట్లు కూడా హార్డు కాపిలుగా, సాఫ్టు కాపిలుగా సమర్పించి వుండాలి. అందువల్ల అవి అలాగే లభించాలి.
- డ్రాఫ్టు ఇ.ఐ.ఏ. రిపోర్టులో ఈ కింది అంశాలు వివరించాలి: ప్లాంటు స్థాపనకు సేకరించిన వివరాలు, అవి సేకరించేందుకు అనుసరించిన విధానాలు, కార్పోరేట్ల సామాజిక బాధ్యతగా చేపట్టబోయే అంశాలు
- పర్యావరణ మేనేజ్మెంట్ ప్లానులో పర్యావరణ దుష్ఫలితాలకు నష్టపరిహారంగా తలపెట్టే పనుల గురించి, వాటి కయ్యే ఖర్చు గురించి డ్రాఫ్టు ఇ.ఐ.ఏ. రిపోర్టులో వుంటుంది.
- వైపరిత్యాల వల్ల వచ్చే నష్టాలు (డిసాస్టర్ మేనేజ్మెంట్ ప్లాన్) వివరణలో ప్లాంట్ పని విధానం, వాడే ప్రమాదకర రసాయనాలు, అత్యవసర సమయాల్లో ఎలాంటి రక్షణ వుంటుంది ఇలాంటివి అన్నీ పర్యావరణ మేనేజ్మెంట్ ప్లానులో భాగంగా పొందుపరుస్తారు.

2. విధివిధానాలు(టెర్మ్స్ ఆఫ్ రిఫెరెన్స్) (రెండవ స్టేజ్) : ఏ ఏ విషయాలలో పరిశీలన అవసరమో తెలియజేస్తుంది.

కొత్త ప్లాంట్స్ విషయంలో మీరు ఏమి చెయ్యగలరు?

1. పబ్లిక్ హియరింగ్ అనుకున్న ప్రకారం జరిగేందుకు అవసరమైన సరిచేయ్యాల్సిన అంశాలు ఉటంకిస్తూ జిల్లా కలెక్టర్ గారికి, జిల్లా మాజిస్ట్రేటు గారికి, డిప్యుటి కమీషనర్ గారికి అర్జీ పెట్టండి. పబ్లిక్ హియరింగులో పొరపాట్లు- ప్రకటనలు ఇవ్వడంలో లోపం గానీ, డ్రాఫ్టు ఇ.ఐ.ఏ. రిపోర్టు అందుబాటులో లేకపోవడం గానీ, సమావేశ స్థలం ప్రాజెక్టు ప్రాంతానికి బాగా దూరంగా వున్నా గానీ, పైన ఉదాహరించిన వారికి పిర్యాదు చేయ వచ్చు.

2. డ్రాఫ్టు ఇ.ఐ.ఏ. రిపోర్టు, విధివిధానాలు (టెర్మ్స్ ఆఫ్ రిఫెరెన్స్) పోల్చి చూసి, చెప్పబడిన విషయాలలో విధిగా పరిశీలన జరిగిందోలేదో గమనించండి.

3. 2006వ సంవత్సరంలో ఇచ్చిన ఇ.ఐ.ఏ. నోటిఫికేషన్ ప్రకారం ప్రతి విభాగం వరసలో ఉన్నదో లేదో డ్రాఫ్టు ఇ.ఐ.ఏ. సరి చూడండి.

4. ప్రతిపాదించిన పర్యావరణ నష్టం పూరించే ప్రతి చర్యలు తగినంతగా వున్నాయో లేదో పర్యావరణ నిపుణునితో చర్చించండి.

5. సరైన సామాజిక, ఆర్థిక సమీక్షల (సోషియో ఇకనామిక్ సర్వే) వివరాలు లేనప్పుడు పర్యావరణ మంత్రిత్వ శాఖకు గానీ ఎస్.ఇ.ఐ.ఏ.ఏ. వారికి గానీ పిర్యాదు చెయ్యండి.*

6. ప్రాంతీయ జిల్లా పర్యావరణ ఇంజినీర్ గారికి మీ ప్రాముఖ్యతలు, అభ్యంతరాలు తెలియజేయండి. **

7. పబ్లిక్ హియరింగ్ లో వినిపించాల్సిన మీ అభ్యంతరాలు ఒక క్రమంలో వుండేలా చూసుకోండి.

8. పబ్లిక్ హియరింగ్ లో ఎంత ఎక్కువమంది వీలైతే అంతమంది పాల్గొనేలా చూడండి.

9. ప్లాంటు స్థాపనకు అడ్డు చెప్పడంలో గానీ, అభ్యంతరాలు లేవనెత్తడంలో గానీ మీతో పాటు మీ పంచాయతి నాయకుడు కూడా పాల్గొనాలని కోరండి.

10. పబ్లిక్ హియరింగ్ లో విధింపబడిన పద్ధతి అనుసరించకపోతే, వెంటనే పర్యావరణ మంత్రిత్వ శాఖకు లేదా ఎస్.ఇ .ఐ.ఏ.ఏ. వారికి తెలియజేయండి. లేదా జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్ వారికి అర్జీ పెట్టండి.

* వినోద్ ఆర్.పటేల్ వర్సెస్ గుజరాత్ రాష్ట్ర ఇ.ఐ.ఏ.ఏ. కేసులో నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ వారు ఇచ్చిన తీర్పు ప్రకారం, ప్రాజెక్టు స్థాపించే అభ్యర్థి , ఇ.ఐ.ఏ. కన్సల్టెంట్ తప్పనిసరిగా సామాజిక,ఆర్థిక సర్వేలు నిర్వహించాలి.

** ఇది పబ్లిక్ హియరింగ్ తేదీ వరకూ చెయ్యవచ్చు. అందరితో కలిసి ఒక గ్రూపుగా అర్జీ పెట్టడం మరవకండి.

థర్మల్ పవర్ ప్లాంట్ విస్తరణలో మీరు ఏమి చెయ్యగలరు?

1. ప్లాంటు నడుస్తున్న విధానం డ్రాఫ్టు ఇ.ఐ.ఏ. రిపోర్టులో నిజమైన పద్ధతిలో తెలియజేయనప్పుడు వెంటనే మంత్రిత్వ శాఖకి, ఎస్.ఇ.ఐ.ఏ. వారికి రిపోర్టు చెయ్యండి.
2. ఆప్రాంత ప్రజలందరినీ పబ్లిక్ హియరింగ్ లో పాల్గొనేలా కోరండి.
3. ప్రజలు ఎదుర్కొనే సమస్యలను వివరించండి.
4. పబ్లిక్ హియరింగ్ లో ముఖ్యమైన అంశాలను మినిట్స్ లో నమోదు చేయించండి.

## V. పబ్లిక్ హియరింగ్ అయిపోయి ఫైనల్ ఇ.ఐ.ఏ. సమర్పించిన తర్వాత

అన్ని పత్రాలు సంపాదించండి.

1. కాలుష్య నియంత్రణ మండలి తయారు చేసిన పబ్లిక్ హియరింగ్ మినిట్స్
2. లిఖిత జావాబులు, వాటికి దరఖాస్తుదారుడు ఇచ్చిన సమాధానాలు వున్న ఫైనల్ ఇ.ఐ.ఏ.
3. అభ్యర్ధి సమర్పించిన ఫైనల్ ఇ.ఐ.ఏ., మరియు సవరించిన ప్రాజెక్టు ఫిజిబిలిటి రిపోర్టు (ప్రాజెక్టు స్థా పనావకాశాలు)*
4. విధి విధానాలు (టర్మ్స్ ఆఫ్ రిఫెరెన్స్) ఇ.ఐ.ఏ. పాటించే విషయంపై మంత్రిత్వ శాఖ/ ఎస్.ఇ.ఐ.ఏ. ఏ. వారి రిపోర్టు: మంత్రిత్వ శాఖ వారి రిపోర్టులో ఫైనల్ ఇ.ఐ.ఏ. లో పొరపాట్లు దొర్లినవి బయట పడతాయి. అభ్యర్థికి పర్యావరణ అనుమతి లభించినాక, ప్లాంటు ప్రాంత ప్రజలకు దీని సహాయంతో కోర్టులో కేసు వేయ వచ్చు.
5. ఇ.ఏ.సి./ఎస్ ఇ.ఏ.సి ప్రాజెక్టుకు సంబంధించిన మినిట్స్

* ప్రాజాభిప్రాయ సేకరణలో ప్రజల లేవనెత్తిన సమస్యలు గురించి, వాటికి సమాధానాలు ఫైనల్ ఇ.ఐ.ఏ.లో వివరంగా వుండాలి. సవరించిన ప్రాజెక్టు ఫిజిబిలిటి రిపోర్టు (అనులుఉల అవకాశాల రిపోర్టు) లో కొత్తగా ప్రారంభించే కార్యక్రమాల గురించి, పర్యావరణ నష్టాల సవరింపుకు తీసుకోబోయే చర్యల గురించి, దానికవసరమైన బడ్జెట్ ఏర్పాటు గురించి, వివరాలు వుండాలి. పబ్లిక్ హియరింగ్ లో లేవనెత్తిన అంశాలు కూడా ఇందులో చోటు చేసుకుంటాయి.

కొత్త ప్లాంట్స్ విషయంలో మీరు ఏమి చేయవచ్చు?

1. అన్ని విషయాలు రికార్డు అయ్యేలా చూడండి: ప్రజాభిప్రాయ సేకరణలో ప్రజల ఆందోళన, సమస్యలు పబ్లిక్ హియరింగ్ రిపోర్టులో సరిగా నమోదు అయ్యేలా చూడండి.
2. సమాధానాలు పోల్చి చూడండి: ప్రాజెక్టు అభ్యర్థి పబ్లిక్ హియరింగ్ మినిట్స్ లోను, ప్రజాభిప్రాయ సేకరణ రిపోర్టులోను ఇచ్చే సమాధానాల్ని పోల్చి చూడండి.
3. పబ్లిక్ హియరింగ్ మినిట్స్, లిఖిత జవాబులు రెండూ ఫైనల్ ఇ.ఐ.ఏ.తో పోల్చి చూడండి. ప్రజల సమస్యలు ఆందోళనకు ప్రాజెక్టు అభ్యర్థి సమాధానాలు ఉన్నాయో లేదో పరీక్షించండి.*
4. పబ్లిక్ హియరింగ్ రిపోర్టు, లిఖిత జవాబుల్లోను, నమోదు చేసిన సామాజిక, ఆర్థిక పర్యావరణ నష్టాలు పూరించే అవసరమైన చర్యలు, ఫీజిబిలిటి రిపోర్టులో చేర్చి వాటికి అవసరమైన ఫండ్స్ ఏర్పాటు చేయబడ్డాయోలేదో చూడండి.

5. డ్రాఫ్టు ఇ.ఐ.ఏ. రిపోర్టు, ఫైనల్ రిపోర్టు రెండు పోల్చి చూసి, ఏవైనా తేడాలున్నట్లయితే,మంత్రిత్వ శాఖకు, ఎస్.ఇ.ఐ.ఏ.ఏ. వారికి తెలియజేయండి.**

6. పబ్లిక్ హియరింగ్ రిపోర్టు పరిశీలించి, ప్రజల సమస్యలు ఏవైనా వదిలేయడం జరిగితే మంత్రిత్వ శాఖకు తెలియజేయండి.

7. ఇ.ఏ.సి./ఎస్.ఇ.ఏ.సి సమావేశాల మినిట్స్ పరిశీలించి కమిటీ లేవనెత్తిన అంశాలు, వాటికి ప్రాజెక్టు అభ్యర్థి ఇచ్చిన సమాధానాలు సరైనవో కాదో గమనించండి.***

8. పర్యావరణ దుష్ఫలితాల వల్ల నష్టాలు పూరించే చర్యలు, వాటికి సంబంధించిన ఖర్చులు ఎలెక్ట్రో మాగ్నెటిక్ పల్సేస్ (ఇ.ఎం.పి) చాప్టర్ 2 లో తెలిపినట్లు , డ్రాఫ్టు ఇ.ఐ.ఏ. రిపోర్టులో, ఫైనల్ ఇ.ఐ.ఏ. రిపోర్టులలో తగినంతగా ఏర్పాటు చెయ్యడం జరిగిందేమో చూడండి.****

9. కార్పోరేట్ సామాజిక బాధ్యతగా (కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటి) అంగీకరించిన విషయాలు , నెరవేర్చే చర్యలు త్వరగా చేపట్టమని డిమాండ్ చెయ్యండి. వాటి తాలూకు ఖర్చులు, నెరవేర్చే ప్రణాళికలు పరిశీ లించండి.

10. అత్యవసర పరిస్థితులు, వాటికి సిద్ధపడి వుండడం లాంటి విషయాలు అందరికి తెలిసేలా వుండాలని డిమాండ్ చెయ్యండి.

* ప్రజల ఆందోళనలు, అనుమానాలు తీర్చే విధంగా సామాజిక, ఆర్థిక, పర్యావరణ నష్టాలు పూరించే చర్యలతో సహా ఫైనల్ ఇ.ఐ.ఏ. రిపోర్టు వుండాలి.

** ఫైనల్ ఇ.ఐ.ఏ లో ప్రాధమిక సంచారం మారకూడదు. కొత్త లేక, అదనపు పరిశోధనలు ఏవీ కూడా చేర్చరాదు.

*** ఇ.ఏ.సి లేక ఎస్.ఇ.ఏ.సి.లను గమనించినప్పుడు, అభ్యర్థికి అనుకూలంగా, నిబంధనలకు వ్యతిరేకంగా వుంటే ఆ ప్రాంతవాసులు ఇది కారణంగా ప్రాజెక్టు స్థాపనకు అడ్డు చెబుతూ మంత్రిత్వ శాఖకు రాయటం కానీ, లేక నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ లో పిర్యాదు చెయ్యడం గానీ చేయవచ్చు.

**** డ్రాఫ్టు ఇ.ఐ.ఏ.రిపోర్టులో కన్నా, ఫైనల్ ఇ.ఐ.ఏ.రిపోర్టులో నష్టాలను పూరించే చర్యలు, వాటి ఖర్చులు ఎక్కువగా వుండాలి.

## VI. పర్యావరణ అనుమతి ఇచ్చిన తర్వాత

ఈ కింది పత్రాలు సంపాదించండి

1. మంత్రిత్వ శాఖ, ఎస్.ఇ.ఐ.ఏ.ఏ. జారీ చేసిన పర్యావరణ అనుమతి
2. మంత్రిత్వ శాఖకు లేదా, ఎస్.ఇ.ఐ.ఏ.ఏ.కు సమర్పించిన హామీ పత్రం (కంప్లయన్స్ రిపోర్ట్)
3. కాలుష్య నియంత్రణ మండలి వారి తనిఖీ రిపోర్ట్
4. కేంద్ర విద్యుత్ అథారిటి వారికి, పర్యావరణ మంత్రిత్వ శాఖకు, కాలుష్య నియంత్రణ మండలి వారికి ప్రాజెక్టు అభ్యర్థి సమర్పించే సంవత్సరిక ఫ్లై యాష్ వినియోగ రిపోర్టు
5. కాలుష్య నియంత్రణ మండలి జారీ చేసిన స్థాపనకు అనుమతి పత్రం (కన్ సెంట్ టు ఎస్టాబ్లిష్),

ప్లాంటు నడుపుటకు అనుమతి పత్రం (కన్ సెంట్ టు ఆపరేట్)

1. కొత్త ప్లాంట్స్ విషయంలో మీరు ఏమి చేయ వచ్చు?
2. ఆ ప్రాంత ప్రజా సంఘాలు పర్యావరణ అనుమతి ఇవ్వకూడదని నమ్మినట్లయితే, నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ వారి దగ్గర పెటిషన్ దాఖలు చెయ్యండి. *
3. తనిఖీలో (ఇన్స్పెక్షన్లో) , కంప్లయన్స్ రిపోర్టులో పర్యావరణ అనుమతిలోని షరతులు పాటించలేదని గుర్తిస్తే, పర్యావరణ మంత్రిత్వ శాఖకు, అవసరమైతే నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ వారి దగ్గర పెటిషన్ వెయ్యండి.
4. కాలుష్య నియంత్రణ మండలి జారీ చేసిన స్థాపనకు అనుమతి పత్రం (కన్ సెంట్ టు ఎస్టాబ్లిష్) లోని షరతులు పాటించకపోతే, లేదా పర్యావరణ అనుమతి లో షరతులు పాటించకపోయినా , పర్యావరణ మంత్రిత్వ శాఖకు, దాని ప్రాంతీయ ఆఫీసుకు, కాలుష్య నియంత్రణ మండలికి పిర్యాదు చెయ్యండి.

* ముందు జరిగిపోయిన అనుమతులు వగైరాలలో పద్ధతులు, నిబంధనలు పాటించకపోతే పిటిషన్ వెయ్యవచ్చు.

## 2.3 ధర్మల్ పవర్ ప్లాంట్స్ స్థాపనకు వ్యతిరేకించి విజయం పొందిన ఉదాహరణలు

### 2.3.1. సోంపేట ధర్మల్ పవర్ ప్లాంటు

| నిర్ణయాత్మకమైనవి | పవర్ ప్లాంట్స్ వివరాలు |
|---|---|
| పవర్ ప్లాంట్ పేరు | సోంపేట ధర్మల్ పవర్ ప్లాంట్ |
| స్థాపించే ప్రాంతం | సోంపేట, శ్రీకాకుళం, ఆంధ్రా ప్రదేశ్ |
| దరఖాస్తుదారుడు | నాగార్జున కనస్ట్రక్షన్ కంపెనీ |
| ప్లాంటు సామర్ధ్యం | 2640MW |
| వ్యతిరేకతకు కారణాలు | * ప్లాంటు నెలకొల్పే ప్రాంతం తడి భూములు.అనేక ప్రాంతాల నుండి పక్షులు వచ్చి అక్కడ నివాసం ఏర్పరుచుకుంటాయి.<br>* ఇ.ఐ.ఏ. నిజాలు దాచిపెట్టడం జరిగింది.<br>* పబ్లిక్ హియరింగ్ కు ముందుగా ఇ.ఐ.ఏ. రిపోర్టు చదివేందుకు అందుబాటులో వుంచలేదు. |
| ఫలితం | మే నెల,2012వ సంవత్సరంలో జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్ వారు పర్యావరణ అనుమతిని ఆపివేశారు. ప్లాంటు వేరొక చోట స్థాపించినట్లు తెలుస్తోంది. |

2008 వ సంవత్సరంలో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం సోంపేటలో 2640 MW ధర్మల్ పవర్ ప్లాంటు స్థాపించడానికి నాగార్జున కన్ స్ట్రక్షన్ కంపెనీకి అనుమతి ఇచ్చింది.

నిపుణుల అంచనా కమిటీ(ఇ.ఏ.సి.) మొదట విధివిధానాల పత్రం (టర్మ్స్ ఆఫ్ రిఫెరెన్స్) జారీ చెయ్యలేదు. ఎందుకంటే వారు ప్రాజెక్టు ప్రాంతం మాగాణి భూముల్లో వుందని, కనుక అభ్యర్ధి తీర ప్రాంత జోన్ నిబంధనలను (కోస్టల్ జోన్ రెగ్యులేషన్స్) అనుసరించి, ఆ ప్రాంతం వదిలి, వేరొక ప్రాంతంలో నెలకొల్ప వచ్చని తెలిపారు. అభ్యర్ధి తాను నెలకొల్పే ప్రాంతం మాగాణి నేలలు కావని, అది తీర ప్రాంత నిబంధనల జోన్ కాదని, కమిటీ వారి సమాచారం తప్పుగా వుందని తెలియజేసాడు. ఆ తరవాత ఇ.ఏ.సి. సబ్ కమిటీ వారిచ్చిన సందర్శన రిపోర్టులో అది మెట్ట భూములని చెప్పడం జరిగింది. ఆ రిపోర్టు మీద ఆధారపడి, విధివిధానాల పత్రం (టర్మ్స్ ఆఫ్ రిఫెరెన్స్) 2009 వ సంవత్సరం మే నెలలో జారీ చేయడం జరిగింది. అయితే, నిర్దేశించిన 400 ఎకరాల ప్రాంతాన్ని వదిలేసి నిర్మాణం చెయ్య వచ్చని అనుమతిలో తెలిపారు. ఆగస్టు నెలలో పబ్లిక్ హియరింగ్ సమావేశం జరపడం,ఆ తర్వాత మంత్రిత్వ శాఖ వారు డిసెంబర్ నెలలో పర్యావరణ అనుమతి ఇవ్వడం జరిగాయి. అయితే, 2010 వ సంవత్సరం మొదటి నెలల్లో, అనుమతి ఇవ్వడం తప్పు నిర్ణయమని జాతీయ పర్యావరణ అప్పలేట్ అథారిటీ (ఎన్.ఇ.ఏ.ఏ.) వారికి పెటిషన్ సమర్పించడం జరిగింది.

ప్రాజెక్టు కోసం చాలా పెద్ద మొత్తంలో భూముల కొనుగోలు జరగడంతో, నివాసితులందరికి ప్రాజెక్టు గురించి తెలిసింది. ప్రాంతీయ ఎన్.జి.ఓ. పర్యావరణ పరి రక్షణ సమితి (పి.పి.ఎస్.) ఆ ప్రాంత ప్రజల తరఫున రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలికి, మంత్రిత్వ శాఖకు, దాని ప్రాంతీయ ఆఫీసుకు, ముఖ్య

మంత్రికి పిర్యాదులు పంపడం జరిగింది. పబ్లిక్ హియరింగ్ లో పాల్గొన్న ప్రజలంతా ప్లాంటు స్థాపనను వ్యతిరేకిస్తున్నారని తెలియజేశారు. మాగాణి నేలలను, మెట్ట భూములుగా చూపించారన్నది ప్రజల ముఖ్యమైన పిర్యాదు.

రాష్ట్ర ప్రభుత్వం శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ నివేదిక ప్రకారం భూములను నాగార్జున కనస్ట్రక్షన్ కంపెనీకి కేటాయించింది. అయితే, దీనిలో 44.6 హెక్టార్ల భూమి వ్యవసాయ భూమి మరియు తీర ప్రాంత నిబంధనల జోన్ లో వున్నదని వదిలేసారు. అయితే 2009 లో మరొక ఆర్డర్ ద్వారా ఈ భూమిని కూడా కంపెనీకి కేటాయించారు. కలెక్టర్ రిపోర్టులో ఆ ప్రాంతంలో నడుస్తున్న మూడు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుల గురించి తెలపలేదు. అదీ గాక 2003వ సంవత్సరంలో జిల్లా కలెక్టర్లకు ఒక జీ.ఓ.పంపింది. చెరువులు, కాలవలు, నదులు దగ్గరలో వున్న భూములను గుర్తించి వాటిని ఆయా పల్లెల "ప్రోహిబిటరీ ఆర్డర్ పుస్తకాల్లో" చేర్చవలసిందిగా తెలపడం జరిగింది. అందువల్ల, ఇలాంటి భూములు వేరే విధంగా ఉపయోగించడం కుదరదు. జిల్లా కలెక్టర్ ఇచ్చిన రిపోర్టులో ఈ నిజాలన్నీ తొక్కిపట్టి, ఆ భూములను మెట్ట భూములుగా వర్ణించి అవి కంపెనీకి కేటాయించడానికి దోహద పడ్డాడు.

ప్రాజెక్టు స్థాపించ నిర్ణయించిన స్థలంలో నిజానికి ఆస్ట్రేలియా, సైబీరియ ప్రాంతాల నుంచి అనేక పక్షులు వలస వచ్చి ఆరు నెలలపాటు నివసిస్తాయి. అంతే కాదు, 1986 పర్యావరణ రక్షణ చట్టం (ఇ.పి.ఏ.)కింద మాగాణి తడి భూముల్లో పరిశ్రమలు నెలకొల్ప రాదు.

ఆ ప్రాజెక్టు నెలకొల్పి వున్నట్లయితే, రుషికొండ,గొల్లగూడ,బరువపేట,బెంకిలి అనే వూళ్ళలో వున్న రైతులకు, చేపలు పట్టే వారికి జీవనాధారం పోయేది.

నిజాలు దాచిపెట్టి అనుమతి ఇచ్చారని ఆ ప్రాంత ప్రాజలు ప్రాజెక్టు స్థాపనకు అడ్డు చెప్పారు. పర్యావరణ పరిరక్షణ సమితి పర్యావరణ అనుమతి ఇవ్వడంపై ఇ.ఐ.ఏ,లో తప్పుడు సమాచారం ఇచ్చి అనుమతి ఇచ్చారంటూ పిటిషన్ వేసింది.

ఇలా వుండగా, 2010 వ సంవత్సరం జూలై నెలలో ప్రాజెక్టు దరఖాస్తుదారులు భూమి స్వాధీనానికి పోలీసుల సహాయంతో ప్రయత్నాలు చెయ్యసాగారు. దీనివల్ల వాళ్ళకు, వెయ్యిమందికి పైగా పోగైన ప్రజలకు మధ్య ఘర్షణ జరిగింది. పోలీసులు రైతులపైన, జాలర్ల పైన కాల్పులు జరిపారు. ఫలితంగా ఇద్దరు జాలర్లు చనిపోయారు. 45 మంది పొలీసు వారితో సహా, 150 మందికి గాయాలు అయినాయి.

పోలీసు ఫైరింగ్ జరిగిన రెండు రోజుల తర్వాత జాతీయ పర్యావరణ అప్పలేట్ అథారిటి(ఎన్.ఇ.ఏ.ఏ.) వారు ఈ కింది కారణం తెలుపుతూ పర్యావరణ అనుమతి రద్దు చేశారు.

''తనిఖీ(ఇనస్పెక్షన్) అనంతరం, ఈ ప్రాంతం స్పష్టంగా మాగాణి నేలని, పర్యావరణ పరంగా ముఖ్యమైన ప్రాంతమని, అంతేగాక,ఇక్కడ ప్రభుత్వం వారు స్థాపించిన మూడు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు నీళ్ళు అందే వనరులున్న ప్రాంతమని తెలుతోంది. ఇ.ఏ.సి. సబ్ కమిటీ తో సహ అనేక కమిటీలు ఇచ్చిన రిపోర్టులు తప్పుదోవపట్టిస్తున్నాయి( ఆరవ పేరా). ఈ ప్రాంతం నిశ్చయంగా మాగాణి భూములని, పర్యావరణ ప్రాముఖ్యమైన ప్రాంత మని మాకు అర్ధమవుతోంది. అక్కడ పవర్ ప్లాంటు పెట్టకూడదని ఏ చట్టం ఇప్పటి వరకూ చెప్పనప్పటికీ ,అక్కడ ఈ పవర్ ప్లాంటు పెట్టడానికి అనుమతి నిరాకరిస్తున్నాము. ( తొమ్మిదవ పేరా)''

ఎన్.ఇ.ఏ.ఏ. ఇచ్చిన ఆర్డర్ పై అభ్యర్ధి ఆరు రివ్యూ పెటిషన్లు వేసారు. అవి జాతీయ గ్రీన్ ట్రిబ్యునలు కమిటీకి పంపడం జరిగింది. 2012 మే నెలలో జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్ పర్యావరణ అనుమతి ఆపు చేసింది.[11] ట్రిబ్యునల్ బెంచ్ ఈ కింది అంశాలు ఎత్తి చూపింది. విధివిధానాల పత్రం (టి.ఓ.ఆర్) జారీ కాకమునుపే, ప్రాధమిక సమాచారం సేకరించడం జరిగింది. ఇ.ఐ.ఏ. రిపోర్టులో ఎక్కడా ఈ సమాచార సేకరణకు తీసుకున్న సమయం గురించి చెప్పలేదు. ఇ.ఐ.ఏ. రిపోర్టు అందుబాటులో లేకపోవడంతో,

11 http://epaper.timesofindia.com/Default/Scripting/ArticleWin.asp?From=Archive&Source=Page&Skin=ETNEW&BaseHref=ETD/2012/05/24&PageLabel=17&EntityId=Ar01702&ViewMode=HTML

12 https://www.elaw.org/system/files/SompetaJudgment.pdf

13 http://www.infrawindow.com/news/national-green-tribunal-cancels-clearances-to-sompeta-power-project_3502/

పబ్లిక్ హియరింగ్ లో ప్రజలకు సరైన సమాచారం దొరకలేదు. అందువల్ల ట్రిబ్యునల్ అనుమతి తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు తీర్పు ఇచ్చింది.[12] ఈ లోగా అభ్యర్ధి ప్రాజెక్టు కృష్ణ పట్టణానికి మార్చుతున్నట్లు ప్రకటించారు.[13]

## 2.3.2 చెట్టినాడు పవర్ ప్లాంట్

| నిర్ణయాత్మకమైనవి | పవర్ ప్లాంటు వివరాలు |
|---|---|
| పవర్ ప్లాంట్ పేరు | చెట్టినాడు పవర్ ప్లాంటు |
| నెలకొల్పే ప్రాంతం | తరంగంబడి తాలూకా,నాగాపట్టినం జిల్లా,తమిళనాడు |
| ప్రాజెక్టు దరఖాస్తుదారుడు | చెన్నై పవర్ కార్పోరేషన్ ప్రైవేటు లిమిటెడ్ |
| ప్లాంటు సామర్ధ్యం | 1320MW (మొదట తలపెట్టిన సామర్ధ్యం 1200MW) |
| వ్యతిరేకతకు కారణాలు | * విధివిధానాలు (టి.ఓ.ఆర్.)లోని షరతులు డ్రాఫ్టు ఇ.ఐ.ఏ.లో పాటించకపోవడం<br>*టి.ఓ.ఆర్ జారీ కాకమునుపే,పబ్లిక్ హియరింగ్ ముగిసాక, ప్రాధమిక సమాచార సేకరణ<br>*డ్రాఫ్టు ఇ.ఐ.ఏ., ఫైనల్ ఇ.ఐ.ఏ.లలో తేడాలు |
| ఫలితం | ఎన్.జి.టి. అనుమతి తాత్కాలికంగా వాయిదా వే సింది. ఆ తర్వాత ఎన్.జి.టి. అనుమతి మంజూరు చేస్తూ కొన్ని షరతులు విధించింది. అలాగే, పబ్లిక్ హియరింగ్ నిర్వహించే సూచనలు కూడా చేసింది. |

ప్రాజెక్టు అభ్యర్ధి 2009 అక్టోబర్ నెలలో దరఖాస్తు చేయగా, ఇ.ఐ.ఏ. పరిశీలన కోసం విధివిధానాల పత్రం (తరం ఆఫ్ రిఫెరెన్) 2010వ సంవత్సరం జనవరి నెలలో జారీ చెయ్యడం జరిగింది. ఆ తర్వాత డ్రాఫ్టు ఇ.ఐ.ఏ. ఏప్రిల్2010వ సంవత్సరం 2010 వ సంవతరం సమర్పించారు. పబ్లిక్ హియరింగ్ మే నెలలో జరిగింది.

ప్రాజెక్టు నాగాపట్టినం లో నెలకొల్పాలని అభ్యర్ధి దరఖాస్తు పెట్టాడు. అయితే అప్పటికే అక్కడ చాలా ప్రాజెక్టులు అనుమతి కోసం నిరీక్షణలో వున్నాయి. కోస్టల్ యాక్షన్ నెట్ వర్క్ (సి. ఏ.ఎన్) అనే ఎన్. జి. ఓ., మద్రాసు హై కోర్టులో రిట్ పిటిషన్ వేసింది. ఎందుకంటే, పబ్లిక్ హియరింగ్ ఏర్పాటు చేసిన ప్రాంతం అభ్యర్ధి ప్లాంటు ఆవరణలోనే వున్నది. అక్కడ ఏర్పాటు చేస్తే, తమను బెదిరించి మాట్లాడనీయరని ఆ ఎన్.జి .ఓ. వాదన. అనుకున్న సమయంలో, ఆప్రాంతంలోనే పబ్లిక్ హియరింగ్ సమావేశం నడపడానికి కోర్టు డివిజన్ బెంచ్ అనుమతి ఇస్తూ, పాల్గొనే ప్రజలందరికి, వాహన సౌకర్యాలు ఏర్పాటు చెయ్యమని అభ్యర్ధిని ఆదేశించింది. అంతే కాదు, ఒక కమిటీని నియమించి, పబ్లిక్ హియరింగ్ మొత్తం పర్యవేక్షించి, తమకు రిపోర్టు ఇమ్మంది.

పబ్లిక్ హియరింగ్ అనుకున్న రోజున జరిగింది. ఇ.ఏ.సి. అప్రయిజల్ తర్వాత పర్యావరణ అనుమతి జనవరి 2011 వ సంవత్సరంలో జారీ చేశారు.

ఇ.ఐ.ఏ. విధానాలలో అభ్యర్ధి నిబంధనలకు విరుద్ధంగా చేసినట్లు కోస్టల్ యాక్షన్ నెట్ వర్క్ ఉదాహరణలతో సహా జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్, న్యూ ఢిల్లీ వారికి పిర్యాదు చేసింది. ఆ సంస్థ డ్రాఫ్టు ఇ.ఐ.ఏ.కు, ఫైనల్ ఇ.ఐ.ఏ.కు చాలా తేడాలున్నాయని, అనేక మార్పులు చేర్పులు ఫైనల్ ఇ.ఐ.ఏ.లో చోటు చేసుకున్నాయని పిర్యాదులో ఉదహరించింది. అంతేకాక, అభ్యర్ధి ప్రాజెక్టు ప్రాంతాన్ని వర్షాభావ ప్రాంతంగా చూపించారని పేర్కొన్నారు. ప్రభుత్వ రికార్డుల నుంచి ఆ ప్రాంతం మాగాణి తడి నేలలుగా నిరూపించారు. అందువల్ల, ఆ ప్లాంటు నెలకొల్పితే, అక్కడ వ్యవసాయం దెబ్బతింటుందని సంస్థ వాదించింది.

డ్రాఫ్టు ఇ.ఐ.ఏ.కు, ఫైనల్ ఇ.ఐ.ఏకు మధ్య వున్న తేడా పరిశీలించేందుకు గ్రీన్ ట్రిబ్యునల్ ప్రినిసిపల్ బెంచ్, మంత్రిత్వ శాఖను డ్రాఫ్టు ఇ.ఐ.ఏ పంపమని కోరింది. ప్రభుత్వం ఆ డ్రాఫ్టు ఇ.ఐ.ఏ తమ దగ్గర దొరకడం లేదని జవాబిచ్చింది. ట్రిబ్యునల్ లో కేసు ఫైల్ చేసిన వారు ఇచ్చిన డ్రాఫ్టు ఇ.ఐ.ఏ కాపీ తో పరిశీలించి, బెంచ్ ఈ కింది అంశాలలో ఫైనల్ ఇ.ఐ.ఏ.లో మార్పులున్నట్లు, కొన్ని కొంత వరకే చర్చించినట్లు అభిప్రాయ పడింది:

> **జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్ పబ్లిక్ హియరింగ్ గురించి**
>
> “మా దగ్గరకు వచ్చిన అనేక కేసులలో వీడియోలు, సిడిలు చూశాక, పబ్లిక్ హియరింగ్ అనేది ఒక నవ్వులాటగా మారిందనిపిస్తోంది. ప్లాంటు అభ్యర్ధికి సపోర్టు చేస్తామనో, అభ్యంతరం చెబుతున్నామనో, రెండే విషయాలే తప్ప, అది పూర్తిగా నిరుపయోగం అయిపోయింది.”

1. భూముల సేకరణ వివరాలు పూర్తిగా ఇవ్వలేదు. ఎకరానికి ఎంత నష్ట పరిహారం ఇవ్వబోతున్నారు/ ఇచ్చారని గానీ, అసలు భూములు ఎవరి దగ్గర కొన్నారని గానీ, ఆ కుటుంబాలు, వారి పేర్లు గానీ ఎక్కడా ఇవ్వలేదు.
2. కార్పోరేట్ సంస్థ సామాజిక బాధ్యత అనే సామాజిక అంశం, దానికి కేటాయించిన నిధులు ఎక్కడా చెప్పబడలేదు.
3. సముద్ర పర్యావరణం గురించి సమగ్ర పరిశీలన జరగలేదు. ఇ.ఐ.ఏ. రిపోర్టులు రెండు కూడా ఏక పక్షంగా ఒక జీవజాతి గురించి, అది కూడా ఏ విధమైన మేనేజ్ మెంట్ ప్రణాళిక గానీ, కేటాయింపులు గానీ లేకుండా వున్నాయి.
4. జీవ రాశి పిల్చుకునే గాలి యొక్క స్వచ్ఛత (యాంబియెంట్ ఎయిర్ క్వాలిటి): డ్రాఫ్టు ఇ.ఐ.ఏ.లో బొగ్గు మండించడం వల్ల గాలిలో కలిసే ఫైన్ పార్టికల్స్, మెర్క్యురీ లాంటి వాటి వల్ల ఏర్పడే కాలుష్యం గురించి చర్చించలేదు.
5. ఇంధన విశ్లేషణ : బొగ్గుతో నడిచే పవర్ ప్లాంట్స్ లో ఆర్సెనిక్ (As), కాడ్మియం(Cd), కాపర్(Cu), లెడ్(Pb) లాంటి హెవీ మెటల్స్ కూడా వుంటాయి కానీ, వాటికి సంబంధించిన వివరాలు ఎక్కడా చెప్పలేదు.

అయితే ట్రిబ్యునల్ బెంచ్ ఈ పొరపాట్లు పర్యావరణంపై ప్రభావం చూపించేంత పెద్ద పొరపాట్లు కావని, పద్ధతులు పాటించడంలో పొరపాట్లు జరిగినంత మాత్రాన అనుమతి నిరాకరించాల్సిన అవసరం లేదని అభిప్రాయ పడింది. మరికొన్ని ముఖ్య గమనికలు బెంచ్ ఈ విధంగా తెలిపింది.

- టర్మ్స్ ఆఫ్ రిఫెరెన్స్ జారీ అయ్యేలోపలె పర్యావరణానికి సంబంధించిన ప్రాధమిక సమాచారం సేకరించడం జరిగింది. ఇది విధి విధానాలకు (టర్మ్స్ ఆఫ్ రిఫెరెన్స్) అనుగుణంగా లేదు. ఇ.ఏ.సి. అప్రైజల్ కొరకు పంపిచే ముందు, సమాచారం సరిచేసి ఫైనల్ ఇ.ఐ.ఏ. రిపోర్టు పంపారు.
- టెర్మ్స్ ఆఫ్ రిఫెరెన్స్ లో సముద్ర పర్యావరణం మీద కూడా రిపోర్టు ఉండాలని వున్నప్పటికీ, మామూలు ఎగ్జిక్యూటివ్ సమ్మరి ఇ.ఐ.ఏ. రిపోర్టుతో పంపారు. ఇది సముద్ర పర్యావరణం గురించి ఏ వివరాలు లేనిదీ, సంబంధం లేనిది కూడా.

- రెండు ఇ.ఐ.ఏ. రిపోర్టులలోను ప్రాధమికంగా కానీ, సమగ్రంగా కానీ ఆలివ్ రిడిల్స్ తాబేళ్ళ గురించి రాయలేదు. తమిళనాడు ఫిషరీస్ శాఖ వారు ఆ ప్రాంతాన్ని తాబేళ్ల నివాస స్థలంగా గుర్తించడం జరిగింది.
- ప్రాజెక్టు అభ్యర్థి స్వదేశీ బొగ్గు, దిగుమతి చేసుకున్న బొగ్గు రెండు కలిపి వాడడం జరుగుతుందని ఇ.ఐ.ఏ. రిపోర్టుల్లో తెలిపారు కానీ, ఇ.ఏ.సి.కి ప్రాజెక్టు పంపేటప్పుడు దిగుమతి చేసుకున్న బొగ్గు మాత్రమే వాడడం జరుగుతుందని తెలిపారు. పర్యావరణ అనుమతిలో యాష్ వాల్యు 34% వరకూ వున్న బొగ్గు వాడవచ్చని వుంది. స్వదేశీ బొగ్గు వాడకంలో కూడా ఇంతకంటే ఎక్కువ యాష్ వాల్యు రాదు( 30% మాత్రమే).అయితే దిగుమతి చేసుకున్న బొగ్గుతో తక్కువ కాలుష్యం వుంటుంది.
- ప్లాంటు కట్టుబడిలో నీళ్ళు ఎక్కడి నుంచి తెస్తారనేది ఇ.ఐ.ఏ. రిపోర్టులో లేదు.

పై కారణాల వల్ల భౌగోళిక సముద్ర పర్యావరణాల గురించి సరైన వివరాలతో ఫైనల్ ఇ.ఐ.ఏ.రిపోర్టు పంపే దాకా, బెంచ్ పర్యావరణ అనుమతి తాత్కాలికంగా నిలుపుదల చేసింది. అలా సరి చేసిన ఇ.ఐ.ఏ., మంత్రిత్వ శాఖ వెబ్ సైట్ లో వుంచాలని, ప్రజల నుంచి అభ్యంతరాలు, సలహాలు కోరాలని ట్రిబ్యునల్ ఆర్డర్ వేసింది. ఇ.ఏ.సి. ప్రాజెక్టు మంచి చెడులు పరిశీలించి, ప్రజాభిప్రాయంతో, అనుమతి గురించి తమ సిఫారులతో సహా మంత్రిత్వ శాఖ వెబ్ సైట్ లో పెట్టాలి.[14]

ప్రాజెక్టు అభ్యర్థి సరిచేసిన ఇ.ఐ.ఏ. రిపోర్టు సమర్పించాక,ఇ.ఏ.సి. అది గ్రీన్ ట్రిబ్యునల్ వారు పెట్టిన నిబంధనలకు అనుగుణంగా లేదని తెలిపింది. ఆలివ్ రిడిల్ తాబేళ్లపై పర్యావరణ ప్రభావం గురించి సమగ్ర మైన సమాచారం ఇవ్వాలని, ఇంకా ఆ తాబేళ్ల పరిరక్షణకు దీర్ఘ కాల ప్రణాళిక కూడా సమర్పించాలని డిమాండ్ చేసింది. అలా సరి చేసిన ఇ.ఐ.ఏ.రిపోర్టు, ప్రాజెక్టు అభ్యర్థి సంస్థ తరఫున తగిన అధికారి ఒక అఫిడవిట్ పై జీవ రాశి పిల్చుకునే గాలి యొక్క స్వచ్ఛత సంతకం చేసి, నోటరీ చేయించాలని నిర్బంధించింది. అలా అఫిడవిట్ సమర్పించాక, పాతవి కాక కొత్తగా చేర్చిన పదమూడు షరతులతో అనుమతి జారీ చేశారు.

14 http://www.indiankanoon.org/doc/5723251/

## 2.4. తరచు అడిగే ప్రశ్నలు (ఫ్రిక్వెంట్లి ఆస్క్డ్ క్వశ్చెంస్)

2.4.1 సాధారణ ప్రశ్నలు

2.4.2. పర్యావరణ అనుమతి మరియు కొత్త ప్లాంటుకు ఇ.ఐ.ఏ.విధానాలు

2.4.3. ఇప్పటికే పనిచేస్తున్న ప్లాంట్స్

2.4.4 తదితర అనుమతులు

2.4.5 సరిచేయడం

### 2.4.1. సాధారణ ప్రశ్నలు

2.4.1.ఏ) పరిశ్రమ వర్గీకరించడం

ప్రశ్న: ధర్మల్ పవర్ ప్లాంట్స్ ఏ రకమైన పరిశ్రమగా వర్గీకరిస్తారు?

పర్యావరణం,అడవుల మంత్రిత్వ శాఖ (ఎం.ఒ.ఇ .ఎఫ్.) ధర్మల్ పవర్ ప్లాంట్లను 1 7 రెడ్ కేటగిరి పరిశ్రమలలో ఒకటిగా వర్గికరించింది. రెడ్ కేటగిరి అంటే, చాలా ఎక్కువ కాలుష్యం వెదజల్లే పరిశ్రమ అన్నమాట.

పర్యావరణ అనుమతి పొందడానికి

- ఏ కేటగిరి ప్రాజెక్టులు ఏవంటే

  ≥ 500 MW సామర్థ్యం కలిగి, బొగ్గు,లిగ్నైట్,నాప్తా మరియు గ్యాస్ ఇంధనంతో నడిచేవి

  ≥ 50 MW సామర్థ్యం కలిగి, పెట్రోల్ ,డిజిల్,ఆయిల్ రిఫైనరీలలో చివరికి మిగిలే ఆయిల్ వేస్ట్, (బయో మాస్ వదిలేసి)లాంటి ఇతర ఇంధనాలు వాడే ప్లాంట్ లు

  ≥ 20 MW సామర్థ్యం కలిగి జీవరాసుల సంబంధించి,లేదా ప్రమాదకరం కాని మునిసిపాలిటి ఘున పదార్థల వెస్ట్ ఇంధనంగా ఉపయిగించే ప్లాంట్స్

- కేటగిరి B ప్రాజెక్టులు ఏవంటే:

  < 500 MW సామర్థ్యం కలిగి, బొగ్గు,లిగ్నైట్,నాప్తా మరియు గ్యాస్ ఇంధనంతో నడిచేవి

  < 50 MW లేదా, <=3 MW సామర్థ్యం కలిగి, పెట్రోల్ ,డిజిల్,ఆయిల్ రిఫైనరిలలో చివరికి మిగిలే ఆయిల్ వేస్ట్ (బయో మాస్ వదిలేసి)లాంటి ఇతర ఇంధనాలు వాడే ప్లాంట్ లు

  < 20 MW లేదా, 15సామర్థ్యం కలిగి జీవరాసుల సంబంధించి,లేదా ప్రమాదకరం కాని మునిసిపాలిటి చెత్త (ఘున పదార్థల చెత్త ) ఇంధనంగా ఉపయిగించే ప్లాంట్స్

2.4.1 బి) ప్లాంట్స్ నెలకొల్పే స్థలం

ప్ర) తీర ప్రాంతాలలోనే ధర్మల్ పవర్ ప్లాంట్స్ పెట్టాలన్న ఆశ ఎందువల్ల?

జ) తీర ప్రాంతాలలో నెలకొల్పడంవల్ల ప్రాజెక్టు అభ్యర్థికి ముఖ్యమైన రెండు లాభాలు ఒనగూడుతాయి.

1. బొగ్గు రవాణా తేలిక. సముద్రం దగ్గరగా వుండడం, కంపెనీలు పోర్టులలో కట్టుకునే జేట్టిల వల్ల ఎగుమతులు,దిగుమతులు తేలిక అవుతాయి.

2. సముద్రపు నీరు కావాల్సినంత లభ్యమౌతుంది. అంతేకాదు, సముద్రపు నీటిలో ఉప్పు తొలగించి మంచి నీటిని కూలింగ్ కోసం, బాయిలర్స్ నింపేందుకు రెండు అవసరాలకూ లభ్యమౌతుంది. ధర్మల్ ప్లాంటు నడపటానికి మంచి నీరు అవసరం ఈ విధంగా తీరుతుంది.

ప్ర) ధర్మల్ పవర్ ప్లాంట్స్ ఎక్కడ స్థాపించవచ్చో చెప్పే రూల్స్ ఉన్నాయా?

జ) ధర్మల్ ప్లాంట్స్ ఎక్కడ పెట్ట వచ్చో తెలిపే మూడు గీటురాళ్ళు ఉన్నాయి. అవి:

1. ఇ.ఐ.ఏ. 2006లో ఇచ్చిన ప్రకటనలో ఇచ్చిన అర్హతల ప్రకారం
2. జాతీయ పర్యావరణ నియంత్రణ మండలి పరిశ్రమల స్థాపనకు ఇచ్చిన గైడ్ లైన్లు
3. రాష్ట్ర పర్యావరణ నియంత్రణ మండలి పెట్టిన నిబంధనలు

2006లో ఇ.ఐ.ఏ.ప్రకటన ప్రకారం, 500MW కంటే తక్కువ సామర్ధ్యం వున్న ప్లాంట్స్ ఎస్.ఇ.ఐ.ఏ.ఏ. పర్యావరణ అనుమతి ఇచ్చినప్పటికి కూడా

* వన్యప్రాణి సంరక్షణ చట్టం,1972 ప్రకారం, రక్షిత ప్రాంతానికి 10కిలోమీటర్ల దూరం లోపల ప్లాంటు స్థలం ఉన్నట్లయితే,
* అత్యధిక కాలుష్య ప్రాంతంగా కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి గుర్తించిన ప్రాంతానికి 10 కిలోమీటర్ల దూరంలోపల ఉన్నట్లయితే,
* పర్యావరణ పరిరక్షిత ప్రాంతానికి 10 కిలోమీటర్ల దూరం లోపల ఉన్నట్లయితే,
* అంతర్ రాష్ట్ర సరిహద్దులకు గాని, అంతర్జాతీయ సరిహద్దులకు గాని 10 కిలోమీటర్ల లోపల ఉన్నట్లయితే

పై అన్నిటిలోనూ కేంద్ర పర్యావరణం,అడవుల మంత్రిత్వ శాఖ నుంచి అనుమతి పొందాలి.

కేంద్ర పర్యావరణ నియంత్రణ మండలి అక్టోబర్ 2013 వరకు ఈ క్రింది ప్రాంతాలను అత్యధిక కాలుష్య ప్రాంతాలుగా గుర్తించింది.

* అంకలేశ్వర్ (గుజరాత్ రాష్ట్రం)
* చంద్రాపూర్ (మహారాష్ట్ర )
* పాలి (రాజస్థాన్)
* వటవా (గుజరాత్)
* వెల్లూరు (తమిళనాడు)
* నజఫ్గర్ డ్రైన్ బేసిన్ (ఢిల్లీ)
* జోధ్పూర్ (రాజస్థాన్)

ధర్మల్ పవర్ ప్లాంట్స్ ఈ ప్రాంతాలలో ఉండరాదు.

ఇవే కాకా, రాష్ట్రాలు కూడా కొన్ని ప్రాంతాలను రక్షిత ప్రాంతాలుగా గుర్తించాయి.

తమిళనాడు రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి అధిక కాలుష్యాన్ని వెదజల్లే పరిశ్రమలు (వాటిలో ధర్మల్ పవర్ ప్లాంట్స్ కూడా వున్నాయి) ఈ క్రింద ఇచ్చిన లింకు లో చూపిన నదుల పరివాహక ప్రాంతాలకు ఒక కిలోమీటరు దూరం లోపల ఉండరాదని, అలాగే కావేరి నది, దాని ఉప నదులైన పెన్నియార్,పాలార్,వైగై, మరియు తామ్రపర్ణి నదుల పరివాహక ప్రాంతాలకు 5 కిలోమీటర్ల దూరంలో ఏ పరిశ్రమలు పెట్టరాదని ఆదేశించింది.
(http://www.tnpcb.gov.in/GO1.html
http://www.pcboac.tn.nic.in/Docu/GOs.pdf)

జాతీయ రహదారులకు 100మీటర్ల అవతల, రాష్ట్ర రహదారులకు 50 మీటర్ల అవతల,పల్లె రహదారులకు 25 మీటర్ల అవతల మాత్రమే ఏ పరిశ్రమ సరిహద్దులైనా ఉండవచ్చని ఆంధ్ర ప్రదేశ్ కాలుష్య రాష్ట్ర నియంత్రణ మండలి ఆదేశించింది. అయితే, పారిశ్రామిక వాడలకు ఈ నిబంధనలు వర్తించవు.[15]

15 http://www.appcb.ap.nic.in/cm/siting.htm

కర్ణాటక రాష్ట్రంలో ఈ క్రింది ప్రాంతాలకు 1.5 కిలోమీటర్ల దూరంలో ఎటువంటి కొత్త పరిశ్రమలు పెట్టరాదని నిబంధనలు ఉన్నాయి.

- కావేరి,కబిని,అర్కవతి,శింశ,పెన్నార్,హేమవతి,లక్ష్మణ్ తీర్థ,గుండాల్ నది,లోకపావని,పాలార్,తుంగభద్ర,కృష్ణ,భీమా,వరద,ఘటప్రభ,మాలప్రభ,వేదవతి,కారంజ,హగరి,
- పడమటి దిక్కుగా ప్రవహించే అన్ని నదులు,
- వర్షా కాలలో మాత్రం గానీ ,లేక సంవత్సరం పొడుగూతా కానీ పారే నదులు,ప్రవాహాలు
- అన్ని ముఖ్య డాములు,
- తాగు నీరు లభించే చెరువులు లాంటివి
- అన్ని ముఖ్య నీటి పారుదల కాలువలు
- తాగు నీటి వనరులున్న ప్రాంతమైతే, అవి కాలుష్యం కాకుండా ఉండడానికి ఎంత దూరంలో ప్లాంటు ఉండవచ్చో నిర్ణయించడం చేస్తారు.
- ధర్మల్ పవర్ ప్లాంట్స్ మునిసిపల్ లేదా సిటీ హద్దులలో, నివాసిత ప్రాంతాలలో ఉండరాదు.[16]
- మరిన్ని వివరాల కోసం ఆయా రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండళ్ళను సంప్రదించండి.

ప్ర. సమగ్ర పర్యావరణ కాలుష్య సూచిక (CEPI --కాం ప్రహేన్సివ్ ఎంవిరాన్మెంటల్ పొల్యూషన్ ఇండెక్స్) అంటే ఏమిటి? ధర్మల్ పవర్ ప్లాంట్స్ ఏ ప్రాంతంలో ఉండాలో అదెలా నిర్ణయిస్తుంది?

ఒక ఎన్నుకున్న ప్రాంతంలో పర్యావరణ స్వచ్చత ఎంతవరకు ఉన్నదో లెక్క వేసే అంకె ఈ సూచిక. కాలుష్య నియంత్రణ మండలి నిర్ణీత సమయాలలో ఆయా ప్రాంతాలలో గాలి, నీరు,నేల -ఈ మూడింటిని పరీక్షించి ఈ సూచిక లెక్కించి, అధిక కాలుష్యం బారిన పడిన ప్రాంతాలు, పారిశ్రామిక వాడలు గుర్తించడం జరుగుతుంది.

ఈ సూచిక పారిశ్రామిక వాడలలో ముఖ్యంగా ఉపయోగించి, కాలుష్యం ఎంత పెరిగిందో లెక్కగట్టి పరిశ్రమల విస్తరణ గాని ,లేక కొత్తవాటిని అనుమతించడం గాని ఆపేస్తారు.

2010 వ సంవత్సరంలో పర్యావరణ మంత్రిత్వ శాఖ 43 ప్రమాదకరమైన కాలుష్య ప్రాంతాలను గుర్తించి, ఆ ప్రాంతాలలో కొత్త ప్రాజెక్టులకు పర్యావరణ అనుమతి ఇవ్వడంపై తాత్కాలికంగా నిషేధం విధించింది. ఇవి సెప్టెంబర్ 2013 నాటికి ఏడు పారిశ్రామిక వాడలుగా తగ్గాయి. ధర్మల్ పవర్ ప్లాంట్స్ ఇలాంటి ప్రాంతాలలో నెలకొల్ప రాదు.

2.4.1.(సి) బొగ్గు రవాణా

ప్ర) నౌకాశ్రయం నుంచి సాధారణంగా బొగ్గు ఎలా రవాణా చేస్తారు?

రోడ్డు ద్వారా గాని లేక రైలు మార్గం ద్వారా గాని మూసేసిన కన్వేయర్ బెల్ట్ ల నుపయోగించి రవాణా చేస్తారు. దూర ప్రాంతానికి బొగ్గు చేర వేయాల్సినప్పుడు, ప్రాజెక్టు అభ్యర్ధి రైలు ఆ ప్రాంతం వరకు వచ్చే అవకాశం ఏర్పాటు చేసుకోవాలి. రైలు వాగన్లోకి బొగ్గు చేరవేయడం కన్వేయర్ బెల్ట్ ద్వారా బొగ్గు నిలవ చేసే భూమిలోపల గదులలో (పిట్)నింపాలి.

16 http://kspcb.gov.in/sitingguidelines.html

### 2.4.2 కొత్త ప్లాంటు లకు పర్యావరణ అనుమతి,ఇ.ఐ.ఏ. విధానం

2.4.2.(ఏ) ప్రజాభిప్రాయ సేకరణ విధానం :

దీనిపై విడిగా వున్న చాప్టర్ చూడండి.

2.4.2.(బి) పర్యావరణ అనుమతి రాక మునుపు:

ప్ర: అనుమతి రాక పూర్వం ప్రాజెక్టు స్థలంలో అభ్యర్థి ఏ ఏ పనులు చేయ వచ్చు?

జ) పర్యావరణ మంత్రిత్వ శాఖ ఇచ్చిన ఆదేశాల ప్రకారం అనుమతి రాక పూర్వం అభ్యర్థి ఈ కింది పనులు ప్రాజెక్టు స్థలంలో మొదలుపెట్ట వచ్చు.[17]

- స్థల ప్రాంతం చుట్టూ అన్యాక్రాంతం కాకుండా కంచె కట్టించడం
- కాపలాదారులకు నివాసం ఉండడానికి షెడ్డులు వేయించడం

ప్ర: ప్లాంటు స్థాపనకు సుమారు ఎంత కాలం పడుతుంది?

జ) అది ప్లాంటు సామర్థ్యాన్ని బట్టి వుంటుంది. అభ్యర్థి దరఖాస్తు ఇచ్చాక సుమారు ఒక సంవత్సర కాలం నుండి ఒకటిన్నర సంవత్సరాల సమయం పట్టవచ్చు. ఇ.ఐ.ఏ. వారు ఇచ్చిన ప్రకటన ప్రకారం ఆయా పనుల పూర్తి అయ్యేందుకు ఈ కింది నిర్ణీత సమయాలు నిర్ణయించడం జరిగింది.

* విధివిధానాల పత్రం (టి.ఒ.ఆర్.) జారి చెయ్యడం: ప్రాజెక్టు అభ్యర్థి దరఖాస్తు ఇచ్చిన 60 రోజులలోగా విధివిధానాల పత్రం జారి చెయ్యాలి.
* పబ్లిక్ హియరింగ్ ఏర్పాటు చెయ్యడం: ప్రాజెక్టు అభ్యర్థి పబ్లిక్ హియరింగ్ కోరిన 45 రోజులలో రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సమావేశం రిపోర్టు మంత్రిత్వ శాఖకు లేదా ఎస్.ఇ.ఐ.ఏ.ఏ.కు పంపాలి.

  పర్యావరణ అనుమతి : అభ్యర్థి ఫైనల్ ఇ.ఐ.ఏ. సమర్పించిన 105రోజులలోగా పర్యావరణ అనుమతి జారి చెయ్యాలి.

2.4.2.(సి)బొగ్గు మిక్స్

ప్ర) పర్యావరణ అనుమతి నిర్ణయించిన బొగ్గు మిక్స్ మార్చదలచినప్పుడు ప్రాజెక్టు అభ్యర్థి ఏంచెయ్యాలి?

జ) ప్రాజెక్టు అభ్యర్థి సరికొత్త అనుమతి కోసం దరఖాస్తు చేసుకోవాలి (ఇ.ఐ.ఏ.నోటిఫికేషన్ 2 (111) ప్రకారం అలా విధించబడింది.)

ప్ర) పర్యావరణ అనుమతి పొందేలోగా,అభ్యర్థి బొగ్గు సరఫరాకు ఏర్పాటు చేసుకోవచ్చా?

జ) చెయ్యవచ్చు. నిజానికి అనుమతి ఇవ్వడానికి ఇది ఒక షరతు. బొగ్గు వనరులు, సరఫరా సంబంధించి బొగ్గు గనితో లేదా కోల్ బ్లాక్స్ ఏదైనా ఏర్పాటు ఉన్నదేమో అనే వివరం ఇ.ఐ.ఏ.లో తెలియజేయాలి. బొగ్గు దిగుమతి చేసునేట్లయితే, బొగ్గు సరఫరా చేసే కంపెనీకి, ప్రాజెక్టు అభ్యర్థికి మధ్య రాసుకున్న అంగీకార పత్రం ఇ.ఐ.ఏ.లో జత చెయ్యాలి.[18]

ఈ ఏర్పాటు ఒక బొగ్గు గనితో గాని, లేదా కొన్ని బొగ్గు గనులు కలిపి గాని,కోల్ బ్లాక్ గాని ( బొగ్గు మంత్రిత్వ శాఖ వారి స్టాండింగ్ కమిటీ కేటాయించినది) లేదా బొగ్గు సరఫరా అగ్రిమెంట్ అయివుండవచ్చు.

17 http://envfor.nic.in/downloads/public-information/Act-prior-EC.pdf

18 http://moef.nic.in/downloads/public-information/Coal-blocks.pdf

ప్ర): పర్యావరణ అనుమతి ఇచ్చిన బొగ్గు కాక, బొగ్గు నాణ్యత వేరేరకం కావాల్సి వచ్చినప్పుడు ప్రాజెక్టు అభ్యర్థి ఏం చెయ్యాలి?

జ): అనుమతిలో పేర్కొన్న బొగ్గు కాకుండా వేరే రకం కావాల్సి వచ్చినప్పుడు, మంత్రిత్వ శాఖకు తెలియపరచాలి. మంత్రిత్వ శాఖ దాన్ని పరిశీలించి అవసరమైన మరికొన్ని షరతులు విధిస్తుంది.

2.4.2 (డి) ఇ.ఐ.ఏ. విధానాలలో ప్రమేయమున్న ప్రభుత్వ రంగ సంస్థలు, అధికారులు

ప్ర): పర్యావరణ అనుమతి జారీ చెయ్యడంలో ఏ ఏ ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రభుత్వ అధికారుల ప్రమేయం వుంటుంది?

జ): కేటగిరి A కింద వర్గీకరించబడ్డ ప్రాజెక్టులకు పర్యావరణ, అడవుల మంత్రిత్వ శాఖ వారు పర్యావరణ అనుమతి ఇస్తారు. కేటగిరి B కింద వర్గీకరించబడ్డ ప్రాజెక్టులకు ఎస్.ఇ.ఐ.ఏ.ఏ. అనుమతి ఇస్తుంది. కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ, రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలికి ప్రజాభిప్రాయ సేకరణ రిపోర్టు తయారు చేసి పంపే పని అప్పగించింది.

ప్ర): ఎస్.ఇ.ఐ.ఏ.ఏ. రాష్ట్ర ప్రభుత్వ శాఖా లేక, కేంద్ర ప్రభుత్వ సంస్థా?

జ): అది కేంద్ర ప్రభుత్వ సంస్థ. అయితే, దానికి ఒకతను సభ్యుడు,సెక్రెటరీ అయిన వ్యక్తి, చైర్మను ఇద్దర్నీ ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు నియమిస్తాయి. సభ్యుడు,సెక్రెటరీ అయిన వ్యక్తి రాష్ట్ర ప్రభుత్వం సర్వీసులో పనిచేస్తున్న వాడై వుండాలి.

2.4.2.(ఇ) ప్రాంతీయ భాషలో అన్ని పత్రాలు లభ్యం కావాలి.

ప్ర): ఇ.ఐ.ఏ. విధానంలో ఏ ఏ పత్రాలు ఒక్క ఇంగ్లీషులోనే కాకుండా ప్రాంతీయ భాషలో కూడా లభ్యం కావాల్సి వుంది?

జ): ఈ కింది పత్రాలు

1. డ్రాఫ్టు ఇ.ఐ.ఏ. ఎగ్జిక్యూటివ్ సమ్మరి పబ్లిక్ హియరింగ్ కంటే ముందుగా అందుబాటులో వుంచాలి.
2. పబ్లిక్ హియరింగులో ప్రజలు లేవనెత్తిన సమస్యలు, వాటికి ప్రాజెక్టు అభ్యర్థి ఇచ్చిన జవాబులు ఒక స్టేట్ మెంట్లో రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి తాయారు చేస్తుంది.

2 .4.2 (ఎఫ్) ప్రాజెక్టు స్థల సందర్శనం:

ప్ర): పరిశీలనార్థం కాని, సమీక్షించడం కోసం గాని, గుర్తింపు పొందిన ఇ.ఐ.ఏ. కన్సల్టెంట్లు ప్రాజెక్టు స్థలాన్ని,ఆ చుట్టుపక్కల ప్రాంతాల్ని చూడవచ్చు. జాతీయ గ్రీను ట్రిబ్యునల్ వారి ఆర్డర్ ప్రకారం*,కన్సల్టెంట్లు అక్కడి ప్రజల ప్రాధమిక అవసరాలను తెలుసుకునేందుకు ఆ ప్రాంతాలలో సామాజిక,ఆర్థిక పరిస్థితులు గురించి ప్రాధమిక సమాచారంసేకరించాలి. అలా సేకరించిన సమాచారంతో పర్యావరణ మేనేజ్మెంట్ ప్రణాళిక తయారు చెయ్యాల్సి వుంటుంది.[19]

టర్మ్స్ అఫ్ రిఫెరెన్స్(విధి విధానాల పత్రం) ప్రాజెక్టు ప్రాంతానికి ఎంత దూరం వరకు ఈ సమాచార సేకరణ జరపాలో నిర్ణయిస్తుంది.

ప్ర): ఇ.ఏ.సి.లేదా,ఎస్.ఇ.ఏ.సి సభ్యులు ఎప్పుడు ప్రాజెక్టు ప్రాంతాన్ని సందర్శించ వచ్చు?

19 http://www.indiankanoon.org/doc/161693875/

జ): ఇ.ఏ.సి.లేదా,ఎస్.ఇ.ఏ.సి సభ్యుల సబ్ కమిటీ పర్యావరణ అనుమతి ప్రాసెస్ జరిగే లోపల ఎప్పుడైనా సందర్శించవచ్చు. సాధారణంగా డ్రాఫ్టు ఇ.ఐ.ఏ. సమర్పించిన తర్వాత, టర్మ్స్ ఆఫ్ రిఫెరెన్స్ జారి కాక పూర్వం, ప్రాజెక్టు స్థలాన్ని చూడడం జరుగుతుంది.

2.4.2.(జి) విధి విధానాలు ( టర్మ్స్ ఆఫ్ రిఫెరెన్స్) :

ప్ర): విధి విధానాలు, మరియు పర్యావరణ ప్రభావ అంచనా (ఇ.ఐ.ఏ.) ఎవరు తయారు చేస్తారు?

జ): ఇ.ఏ.సి లేదా ఎస్.ఇ.ఏ.సి.

ఇ.ఏ.సి లేదా ఎస్.ఇ.ఏ.సి. జారి చేసే టర్మ్స్ ఆఫ్ రిఫెరెన్స్ లో పర్యావరణ ప్రభావ అంచనా (ఇ.ఐ.ఏ.) ప్రమాణాలు నిర్దేశిస్తుంది. ఉదాహరణకు,ఎన్నా ళ్ళు, అంటే ఎన్ని రుతువులు, ఈ ప్రాజెక్టు గురించి పరిశోధన చెయ్యాల్సి వుంటుందీ, ఆ ప్రాంతంలో ఎన్ని కిలోమీటర్ల వరకు పరిశోధన కొనసాగించాల్సి వుంటుంది అన్నది స్పష్టం చేస్తుంది.

2.4.2 (హెచ్) ఫైనల్ ఇ.ఐ.ఏ.

ప్ర): డ్రాఫ్టు ఇ.ఐ.ఏ.కు, ఫైనల్ ఇ.ఐ.ఏ.కు ఏ మేర వరకు తేడాలు అంగీకరించ బడతాయి?

జ): ఫైనల్ ఇ.ఐ.ఏ.లో ఎక్కువ తేడాలు ఉండరాదు. ప్రజాభిప్రాయ సేకరణలో తీసుకున్న నిర్ణయానుసారం మార్పులు చెయ్యాల్సి వచ్చిన మేరకు మాత్రమే చేయ వచ్చు.

పబ్లిక్ హియరింగ్ కు ముందు తయారు చేసి సమావేశంలో అందుబాటులో ఉంచే ఇ.ఐ.ఏ.ను డ్రాఫ్టు ఇ.ఐ.ఏ. అంటారు. ప్రాజెక్టు నెలకొల్పడానికి సంబంధించిన ప్రాధమిక సమాచారం అంతా ఇందులో వుండాలి. ప్రాజెక్టు వల్ల పర్యావరణ, సామాజిక, ఆర్ధిక రంగాలలో జరగబోయే నష్టం పూరించే చర్యల గురించి వివరించాలి.టర్మ్స్ ఆఫ్ రిఫెరెన్స్ లో ఇచ్చిన ఇంకా ఏదైనా విషయం గురించి పరిశోధన వివరాలు ఉండాలి.

ప్రజాభిప్రాయ సేకరణ విధానం పూర్తయ్యాక, ప్రజల సలహాలు, సమస్యలను స్వీకరించి, అవసరమైన మార్పులు చేర్పులతో సరిచేసిన ఇ.ఐ.ఏ., ఫైనల్ ఇ.ఐ.ఏ. అవుతుంది. ప్రజాభిప్రాయ సేకరణ తర్వాత, ప్రాధమిక సమాచారంలో మార్పులు చేర్పులు కాని, టర్మ్స్ ఆఫ్ రిఫెరెన్స్ లో సూచించిన ప్రత్యేక విషయ సమాచారం చేర్చడం లాంటివి గాని ఉండరాదు.

ప్ర): ప్రాజెక్టు నెలకొల్పే ప్రాంత పర్యావరణ పరిస్థితి పరిశోధించడం ఉంటుందా?

జ): అవును. ప్రాజెక్టు ప్రాంతం, దాని చుట్టూ పక్కల ప్రాంతాల పర్యావరణ స్థితిని గుర్తిపు పొందిన ఇ.ఐ.ఏ. కన్సల్టెంటు ప్రాధమిక సమాచార సేకరణ చేస్తారు. మంత్రిత్వ శాఖ లేదా ఎస్.ఇ.ఐ.ఏ.ఏ. వారు ఇ.ఐ.ఏ. పరిశీలనకు ఎంత ప్రాంతాన్ని పరిశో ధించాల్సినదీ టర్మ్స్ ఆఫ్ రిఫెరెన్సులో ఆదేశిస్తారు. ఇ.ఐ.ఏ.లో జీవ జాతులు శ్వాసించే గాలి, ధ్వని,భూగర్భ జలాలు, జీవరాశి, సామాజిక ఆర్ధిక అంశాలు లాంటి పర్యావరణానికి సంబంధించి 12 నిర్దిష్ట విషయాలలో అంచనాలు వుండాలి.

ప్ర): ఇ.ఐ.ఏ. నిశిత పరిశీలన పూర్తిచెయ్యడానికి ఎన్ని రోజులు కావాలి?

జ): అది టర్మ్స్ ఆఫ్ రిఫెరెన్స్ లో ఇచ్చిన దాన్ని బట్టి వుంటుంది. కనీసం మూడు నెలల (అంటే ఒక రుతువు) నుంచి ఒక సంవత్సరం దాకా పట్ట వచ్చు.

ప్ర): ఫైనల్ ఇ.ఐ.ఏ. ప్రజల పరిశీలనకు అందుబాటులో ఉంటుందా?

జ): పర్యావరణ,అడవుల మంత్రిత్వ శాఖ 2013 వ సంవత్సరంలో సర్క్యులర్ జారి చేసింది. దాని ప్రకారం పర్యావరణ అనుమతి జారి చేసే లోగా మంత్రిత్వ శాఖ ఫైనల్ ఇ.ఐ.ఏ. తమ వెబ్ సైట్ లో పెట్టాలి. ఫైనల్ ఇ.ఐ.ఏ. లో ఏదైనా అభ్యంతరకరమైన అంశం వుంటే, ప్రజలు దానిని మంత్రిత్వ శాఖకు తెలిజేయ వచ్చు. లేదా గ్రీను ట్రిబ్యునల్ లో పిటిషను వెయ్యి వచ్చు.

2.4.2 (ఐ) ఇ.ఐ.ఏ. కన్సల్టెంట్:

ప్ర ): ఇ.ఐ.ఏ. కన్సల్టెంట్ ను నియమించాల్సిన అవసరం ఏమిటి? అతని బాధ్యతలు ఏమిటి?

జ): తలపెట్టిన ప్రాజెక్టు వలన ఏర్పడే పర్యావరణ దుష్ఫలితాలు అంచనా వెయ్యడానికి, జాతీయ ఎక్రెడిషన్ బోర్డు ఆఫ్ ఎడ్యుకేషన్ మరియు ట్రైనింగ్/ క్వాలిటి కౌన్సిల్ ఆఫ్ ఇండియా వారిచే గుర్తింపబడిన కన్సల్టెంటును, ప్రాజెక్టు అభ్యర్ధి నియమించాల్సి వుంది.

ప్రాజెక్టు వలన ఏర్పడే పర్యావరణ దుష్ఫలితాల అంచనా, గుర్తింపబడిన కన్సల్టెంటుతో వేయించకపోతే, పర్యావరణ అనుమతి లభించదు. ధర్మల్ పవర్ ప్లాంటు వలన ఏర్పడే పర్యావరణ దుష్ఫలితాలు అంచనా వెయ్యడానికి నియమించబడిన కన్సల్టెంటు ఆ రంగంలో ఎక్రెడిషను (గుర్తింపు ) పొంది వుండాలి. అలా గుర్తింపబడిన కన్సల్టెంట్ల వివరాలు ఈ కింది వెబ్ సైట్ లో దొరుకుతాయి.

ప్ర): ఇ.ఐ.ఏ. కన్సల్టెంట్ టీం లో ఎంతమంది వుంటారు? వాళ్ళు ఎవరేం చేస్తారు?

జ): ఇ.ఐ.ఏ. కన్సల్టెంట్ టీంకు ఒక కోఆర్డినేటర్ అధ్యక్షుడిగా వుంటారు. ఇ.ఐ.ఏ.విధానాలు, నిబంధనలు, చట్టాలు, ఆయా రంగాల్లో అనుభవం, ఆ రంగాల్లో పర్యావరణ ప్రభావం గురించి అవగాహన, అంచనా తయారు చేసేందుకు అవసరమైన ప్రణాళిక రచించి, టీంను ముందుండి నడిపించే సామర్ధ్యం ఉన్నవాడై వుండాలి.

ఈ కో ఆర్డినేటర్ కాకుండా పర్యావరణ ప్రభావం వుండే 12 నిర్దిష్ట రంగాలలో నిపుణులు సభ్యులుగా వుంటారు. ఆ రంగాలు ఇవి:

1. భూములు, వాటిలో రకాలు,ఏవి ఎలా ఉపయోగించవచ్చో తెలిసిన నిపుణుడు
2. గాలిలో కాలుష్యం గురించి,దాని పర్యవేక్షణ, నియంత్రణ ముందుగా సూచించ గల నిపుణుడు
3. భూ వాతావరణ శాస్త్రం, జీవ జాతులు పిల్చే గాలిలో కాలుష్యాన్ని చెదరగొట్టే ఎయిర్ క్వాలిటి మోడలింగ్ ముందు సూచించే నిపుణులు
4. నీటి కాలుష్యం నియంత్రణ పర్యవేక్షించే నిపుణుడు
5. జీవులకు పర్యావరణంతో సంబంధం, ఒక ప్రాంతంలో వివిధ జీవ జాలం నివసించే విధానం
6. ధ్వని కాలుష్యం, ధ్వని తరంగాల సామర్ధ్యం
7. సామాజిక,ఆర్థిక అంశాలు
8. జల అధ్యయన శాస్త్రం, భూగర్బ జలాలు, నీటి పొదుపు,
9. భూగర్బ శాస్త్రం
10. నేల సారాన్ని కాపాడుకోవడం
11. ప్రమాదాలు, వాటిని అధిగమించే మేనేజ్మెంట్
13. ప్రమాద కారకమైన, పనికిరానిపైన చెత్త మేనేజ్మెంట్ ( మునిసిపాలిటి వారి సాలిడ్ చెత్తతో సహా )

నిపుణుల కవసరమైన అర్హతలు ఈ కింది వెబ్ సైట్ లో ఇచ్చారు:

అవసరమైన అర్హతలు వున్న ఒక టీం సభ్యుడు ఇ.ఐ.ఏ. కో ఆర్డినేటరు గాను, పర్యావరణ రంగ పని నిపుణుడుగాను కూడా వుండ వచ్చు. పర్యావరణ రంగ పని నిపుణుడుగా అయితే 4 రంగాలలో పని చెయ్యవచ్చు. కో ఆర్డినేటరుగా 5 రంగాలలో పని చేయవచ్చు.

2.4.2 (జే) పర్యావరణ అనుమతి జారి అయ్యాక

ప్ర): పర్యావరణ అనుమతి వచ్చాక ప్రాజెక్టు అభ్యర్థి ప్లాంటు కట్టుబడి పని మొదలు పెట్ట వచ్చా?

జ): అలా చెయ్యడానికి వీల్లేదు. ప్రాజెక్టు అభ్యర్థి ఆ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి కట్టుబడి మొదలుపెట్టేందుకు అనుమతి (కన్సెంట్ టు ఎస్టాబ్లిష్) కొరకు

దరఖాస్తు చేసుకోవాలి. అనుమతి లభించాక, కట్టుబడి పని మొదలు పెట్టాలి.

ప్లాంటు పని చెయ్యడం ప్రారంభించే ముందు, కన్సెంట్ టు ఆపరేట్ అనుమతి కుడా పొందాలి.

2.4.2(కే ) చిమ్నీ ఎత్తు :

ప్ర): చిమ్నీ ఎత్తు ఎంత ఉండాలో చెప్పే నిబంధనలు ఉన్నాయా?

జ): పర్యావరణ పరిరక్షణ చట్టం,1986 ఈ కింది కొలతలు నిర్దేశించింది.

| ప్లాంటు సామర్ధ్యం | చిమ్నీ ఎత్తు |
|---|---|
| > = 500 MW | 275 మీటర్లు |
| 210 MW-500 MW | 220 మీటర్లు |
| < 210 MW | H=14 Q 0.3 (Q= అనేది గంటకు ఎన్ని కిలోగ్రామ్స్ సల్ఫర్ డై ఆక్సైడ్ వెలువడు తుందో తెలిపే సంఖ్య. H మీటర్లలో ఎత్తు. |

2.4.2 (ఎల్) కాలుష్యం ఎంత వరకు వుండ వచ్చు?

జ): పర్యావరణ రక్షణ చట్టం 1986 కింద ఏరకమైన కాలుష్యం ఎంతవరకు ఉండవచ్చో ఆయా సమయాల్లో ప్రభుత్వం వారు ఇచ్చిన ప్రకటనలలో తెలియజేస్తుంటారు. థర్మల్ పవర్ ప్లాంట్స్ సంబంధించిన మాన్యువల్ వుంది. దాని అనుబంధంలో పర్యావరణ ప్రభావ అంచనాల సాంకేతిక గైడెన్స్ చూసినట్లయితే వివిధ కాలుష్యాలు ఎంత వరకు వుండవచ్చునో చూడవచ్చు. మాన్యువల్ ఈ కింది వెబ్ సైట్ లో చూడ వచ్చు:

2.4.2.(ఎం) భూమి కొనుగోలు

ప్ర): ప్రాజెక్టు అభ్యర్థి ఏ సమయంలో ప్రాజెక్టు స్థలం కొనుగోలు చెయ్యవచ్చు?

జ): పర్యావరణ అనుమతి కోసం దరఖాస్తు చెయ్యక మునుపే, స్థల కొనుగోలు చెయ్య వచ్చు. అయితే, ప్రాజెక్టుకు అవసరం అయ్యే మొత్తం భూమి అప్పుడే కొనాలని లేదు. ఎందుకంటే, ఆ ప్రాంతాన్ని గుర్తింపు పొందిన ఇ.ఐ.ఏ. కన్సల్టెంటు సంస్థ పరిశీలించి, ఏవైనా సామాజిక ఆర్థిక సమస్యలు, జనావాసాలను ఖాళీ చేయించడం, వాళ్లకు పునరావాసం కల్పించడం లాంటి ముఖ్య సమస్యలు

వస్తాయేమో చూడాల్సి వుంది.

ప్ర): ప్రాజెక్టు కోసం భూమి కొనుగోలు చేసేటప్పుడు, దాని విలువ ఎలా నిర్ణయించాలి?

జ): ఈ మధ్య కాలంలో చేసిన చట్టం, రైట్ టు ఫెయిర్ కాంపెన్సేషన్ అండ్ ట్రాన్స్పరెంసి ఇన్ లాండ్ ఎక్విజిషన్, రిహాబిలిటేషన్,రిసెటిల్మెంట్ యాక్టు 2013 ప్రకారం భూముల కొనుగోలులో నష్ట పరిహారం లెక్క వేసేందుకు ఒక సూత్రం(ఫార్ములా) ఇవ్వబడింది. జిల్లా కలెక్టరు మాత్రమే పద్ధతి ప్రకారం లెక్కేయడం నిర్ధారించాలి.

2.4.3 నడుస్తున్న ప్లాంట్లు :

ప్ర): గ్రీన్ ఫీల్డ్ ఇ.ఐ.ఏ. కు, బ్రౌన్ ఫీల్డ్ ఇ.ఐ.ఏ. కు తేడా ఏమిటి?

జ): ఒక ప్రాంతంలో నెలకొల్పబోయే ప్రాజెక్టు కొత్తగా మొదలుపెడుతున్నది అయితే, దాన్ని గ్రీను ఫీల్డ్ ప్రాజెక్టు అంటారు. అలాంటి ప్రాజెక్టు స్థల విషయంలో ప్రాధమిక పరిశోధన, ప్రాజెక్టు పనిచేయడం మొదలు పెట్టిన తర్వాత ఎటువంటి మార్పులు వస్తాయో అనే అంచనా, అందువల్ల ఏర్పడే పర్యావరణ, సామాజిక ఆర్థిక నష్టాలు పూరించే చర్యలు- ఇవన్నీ ఈ ప్రాజెక్టులకు అవసరం అవుతాయి.

బ్రౌను ఫీల్డ్ ప్రాజెక్టు ఇప్పటికే నడుస్తున్న ప్రాజెక్టు విస్తరణ. దీనికి కూడా ముందు తీసుకున్న నష్టాలు పూరించే చర్యలు తగినంత ఉన్నాయా లేదాని, పర్యావరణ అనుమతిలో పెట్టిన షరతులు పూర్తిగా అమలు చేసేరా లేదాని, ప్రాజెక్టు విస్తరణ వల్ల మార్పులు, మొత్తంగా వాటి ప్రభావ అంచనాలు, అవసరమైన నష్టాలు పూరించే చర్యలు-వీటిని సమగ్రంగా పరిశీలించాలి.

ప్ర ): స్థాపించిన ప్లాంట్లు ఎలా పర్యవేక్షిస్తారు?

జ): రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి నెలకో, మూడు నెలలకో నియమంగా పెట్టుకుని థర్మల్ పవర్ ప్లాంట్స్ తో సహా అన్ని పరిశ్రమలు ఇన్స్పెక్షన్ చేస్తుండాలి. అనుమతించబడినంత వరకు మాత్రమే కాలుష్యవాయువులు వెలువడుతున్నాయా, పర్యావరణ అనుమతిలో ఇచ్చిన ఇతర షరతులు పాటిస్తున్నారా అనేవి వారు పరిశీలించాల్సి వుంది.

ఇక ప్రాజెక్టు అభ్యర్థి ఈ కింది రిపోర్టులు సమర్పించాలి:

- త్రై మాసిక పర్యవేక్షణ రిపోర్టు – కాలుష్య నియంత్రణ మండలికి
- పర్యావరణ మంత్రిత్వ శాఖకు ఆరు నెలలకొకసారి నిబంధనలు, షరతులు పాటి స్తున్నట్లుగా హామీ రిపోర్టు (కంప్లయన్స్ రిపోర్టు)
- సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటి వారికి ప్రత్యేకంగా రూపొందించిన సంవత్సర రిపోర్టు (ఫ్లై యాష్ వినియోగ నిబంధనల ప్రకారం) పంపాలి. ఒక కాపీ కాలుష్య నియంత్రణ మండలికి కూడా పంపాలి.
- ప్రతి సంవత్సరం కాలుష్య నియంత్రణ మండలికి పర్యావరణ పరిస్థితి ఒక స్టేట్మెంటు లో పంపాలి.
- మరేపైనా కాలుష్య నియంత్రణ మండలి అడిగే రిపోర్టులు ( ప్రజల పిర్యాదులను బట్టి) కూడా పంపాలి.

ప్ర): కంప్లయన్స్ రిపోర్టులో ఏమి వుండాలి? ఎవరైనా దాన్ని చూడవచ్చా?

జ): ప్రతి ధర్మల్ పవర్ ప్లాంటుకు ఇచ్చే పర్యావరణ అనుమతిలో తప్పక పాటించాల్సిన నిబంధనలు, అవి పాటిస్తున్నట్లు హామీ ఇస్తూ పర్యావరణ మంత్రిత్వ శాఖకు రిపోర్టు పంపించాలని వుంటుంది. ఇవి మంత్రిత్వ శాఖ ప్రజా విభాగం లో లభ్యమౌతాయి. సరికొత్త రిపోర్టు మంత్రిత్వ శాఖ /ఎస్.ఇ.ఐ.ఏ.ఏ. వారి వెబ్ సైట్లో చూడవచ్చు.
అంతే కాదు, మంత్రిత్వ శాఖ /ఎస్.ఇ.ఐ.ఏ.ఏ ఎవరైనా కోరితే కంప్లయన్స్ రిపోర్టు అందజేస్తుంది.

ప్ర): ప్రజలకు అందుబాటులో వుండే ఇతర పత్రాలు ఏమిటి ?

జ): 1. కాలుష్య నియంత్రణ మండలికి పంపే త్రైమాసిక కంప్లయన్స్ రిపోర్టు

2. కాలుష్య నియంత్రణ మండలికి ప్రతి సంవత్సరం పంపే పర్యావరణ పరిస్థితి పై రిపోర్టు

3. కేంద్ర ఎలక్ట్రిసిటీ అథారిటి వారికి, వారితో పాటు పర్యావరణ మంత్రిత్వ శాఖకు, రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలికి పంపే ఫ్లై యాష్ వినియోగ రిపోర్టు

### 2.4.4 ఇతర అనుమతులు

2.4.4. (ఏ) తీర ప్రాంత నిబంధనల జోన్ (coastal regulation zone CRZ) అనుమతి :

ప్ర): సి ఆర్ జడ్ అనుమతి అంటే ఏమిటి? దానికీ, ఇ.ఇ.ఏ. విధానాలకు సంబంధం ఏమిటి?

జ): నది తీర ప్రాంతాలకు దగ్గరలో వున్న ప్లాంట్లకు కోస్తాల్ రెగ్యులేటరి జోను

అనుమతి అవసరం. 2011 వ సంవత్సరంలో సి.ఆర్.జెడ్. ఏ ఏ పరిశ్రమలకు తమ అనుమతి అవసరమో ప్రకటించింది. ఏదైనా కొత్తగా ప్రారంభించబోయే ధర్మల్ పవర్ ప్లాంటు స్థలం ఈ జోనులో వుంటే, రాష్ట్ర తీర ప్రాంత మేనేజ్మెంట్ అథారిటి వారు సి ఆర్ జెడ్ అనుమతికి సిఫారసు చెయ్యాలి. అందువల్ల, పర్యావరణ అనుమతి కూడా ఆ సిఫార్సులపైనే ఆధారపడి వుంటుంది. రాష్ట్ర తీర ప్రాంత మేనేజ్మెంట్ అథారిటి సమావేశపు మినిట్స్ వారి వెబ్ సైట్లో పెడతారు. అది చూసినట్లయితే, ఒక ప్రాజెక్టు సి.ఆర్.జెడ్ అనుమతికి సిఫారసు చేసారా, లేదా అన్నది తెలుస్తుంది.

2.4.4.(బి) అటవీ శాఖ అనుమతి:

ప్ర: అటవీశాఖ వారి అనుమతి ఎవరు ఇస్తారు?

జ): ఏదైనా ఒక ప్రాజెక్టు అటవీ ప్రాంతాన్ని ఉపయోగిస్తున్నట్లయితే, సెక్షన్ 2, ఫారెస్ట్ కన్జర్వేషన్ చట్టం,1980 ప్రకారం కేంద్ర ప్రభుత్వం అటవీ శాఖ వారి అనుమతి జారీ చేస్తుంది.

2.4.4.(సి) మరిన్ని అనుమతులు :

ప్ర): పర్యావరణ మంత్రిత్వ శాఖ వారిచ్చే పర్యావరణ అనుమతి కాక, ఇంకా ఇతర అనుమతులు ఏమి కావాలి?

జ): అలా కావాల్సిన ఇతర అనుమతులు కొన్ని దిగువ చూడండి:

1. ఏ పంచాయతి లో ఈ ప్లాంటు స్థాపిస్తున్నారో, ఆ పంచాయతి నుంచి ప్లాంటు పెట్టడానికి ఏ అభ్యంతరం లేదని - ఎన్.ఒ.సి. (నో అబ్జెక్షన్ సర్టిఫికేట్)

2. ఆ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి వారి నుంచి ప్లాంటు నిర్మించడానికి అనుమతి (కన్సెంట్ టు ఎస్టాబ్లిష్), పని ప్రారంభించడానికి అనుమతి (కన్సెంట్ టు ఆపరేట్) అనుమతులు

3. ప్లాంటు కోసం నది జలాలు వాడుతున్నట్లయితే, రాష్ట్ర నీటి పారుదల శాఖ వారి నుంచి అనుమతి

4. ఎయిర్ పోర్ట్ అథారిటి ఆఫ్ ఇండియా నుంచి చిమ్నీ ఎత్తు గురించి అనుమతి

5. ప్లాంటు స్థలం దాకా రైల్వే లైను వేయిచుకునేందుకు రైల్వే వారి అనుమతి

## నివారణా విధానం :

ప్ర): ఒక ప్లాంటుకు పర్యావరణ అనుమతిలోని ఏ అంశం గురించి అయినా పిర్యాదు చెయ్యాలంటే, ఎవరికి చెయ్యాలి?

జ): ఇ.ఐ.ఏ. విధానంలో ఏ సమయంలో నైనా, ఎటువంటి ఉల్లంఘున అయినా, మంత్రిత్వ శాఖకు రిపోర్టు చెయ్య వచ్చు. ఒక వేళ పర్యావరణ అనుమతి ఇవ్వడం జరిగితే, అప్పుడు దాన్ని గ్రీన్ ట్రిబ్యునల్ లో కేసు ఫైల్ చెయ్య వచ్చు.

ప్ర): ప్రస్తుతం నడుస్తున్న ప్లాంటులో ఉపాధి కల్పన, కార్పోరేట్ సామాజిక బాధ్యత లాంటి విషయాలలో పర్యావరణ అనుమతి ఇచ్చే టప్పుడు పెట్టిన నిబధనలు పాటించక పోతే ఎవరికి పిర్యాదు చెయ్యాలి?

జ): పర్యావరణ అనుమతిలో పెట్టిన షరతులు పాటించక పోతే వెంటనే మంత్రిత్వ శాఖకు గాని ఎస్.ఇ.ఐ.ఏ.ఏ.కు గాని పిర్యాదు చెయ్యాలి.

ప్ర): జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎం.జి.టి.) అంటే ఏమిటి?

ఎం.జి.టి., జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్ ఒక క్వాజి జుడిషియల్ సంస్థ. పర్యావరణ పరిరక్షణ,అటవీ సంరక్షణ లాంటి ప్రకృతి వనరుల సంరక్షణ సంబంధించిన కేసులను ఈ గ్రీన్ ట్రిబ్యునలు పరిష్కరిస్తుంది. ఈ ట్రిబ్యునలు ముఖ్య సమావేశ ప్రాంతం న్యూ ఢిల్లీ. సెంట్రల్ జోను భోపాల్ , వెస్టన్ జోను పూనే, ఈస్టన్ జోను కోల్ కత్తా, సౌత్ జోను చెన్నై కూడా ట్రిబ్యునల్ సమావేశమయ్యే ఇతర ప్రాంతాలు.

ప్ర): జాతీయ గ్రీను ట్రిబ్యునల్ లో కేసులు ఇంత సమయంలోగా ఫైల్ చెయ్యాలని వున్నదా?

జ): జాతీయ గ్రీను ట్రిబ్యునలుకు వేసే కేసులు నిర్ణీత సమయం లోపలే వెయ్యాలి. ఏదైనా ఒక విషయంపై కేసు ఫైల్ చెయ్యాలంటే, ఆ విషయం జరిగిన తేదీనుంచి 30 రోజులలోగా కేసు ఫైల్ చెయ్యాలి. సరైన కారణాలు చూపించ గలిగినప్పుడు, ఆ సమయం 90 రోజుల వరకు పొడిగిస్తారు. ఉదాహరణకు, ఏదైనా ఒక ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతి ఇవ్వడంపై ఒక వ్యక్తి కేసు ఫైల్ చెయ్యాలంటే, ఆ పర్యావరణ అనుమతి జారి చేసిన తేది నుంచి 30 రోజులలోగా కేసు ఫైల్ చెయ్యాలి. అరుదుగా, ఆ వ్యక్తి సరైన కారణాలు చూప గలిగి నప్పుడు సమయం 90 రోజుల వరకు ఇవ్వ వచ్చు.

## 2.5 జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్ వారి అధికారిక ఆదేశాలు

I. పర్యావరణ అనుమతి జారి చేసిన 7 రోజులలోగా ఆ మంత్రిత్వ శాఖ లేదా,ఎస్.ఇ.ఐ.ఏ. ఏ. వారి వెబ్ సైట్ లో ఉంచాలి.

II. పర్యావరణ మంత్రిత్వ శాఖ ఏ రోజైతే అనుమతి వెబ్ సైట్లో ఉంచుతుందో ఆ రోజునుంచే ఎన్ని రోజులలోగా గ్రీన్ ట్రిబ్యునల్ లో కేసు ఫైలు చెయ్యాలనేది లెక్క వేయాలి .

III . పర్యావరణ మంత్రిత్వ శాఖ ప్రాజెక్టుకు సంబంధించిన పూర్తి సమాచారం ప్రజలకు అందుబాటులో ఉంచాలి.

IV. సున్నిత పర్యావరణ ప్రాంతాలకు దగ్గరలో నెలకొల్పే ప్లాంట్ల విషయంలో, కాలుష్య ప్రభావం యొక్క సమగ్ర అంచనా వెయ్యాల్సి వుంటుంది.

V. మంత్రిత్వ శాఖ వారు, పర్యావరణ ప్రభావ అంచానాలు (ఇ.ఐ.ఏ.) విధి విధానాలకు (టర్మ్స్ ఆఫ్ రిఫెరెంస్) ప్రకారమే ఉండేటట్లు చూడాలి.

VI. పబ్లిక్ హియరింగ్ సమావేశం గురించి జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్ సలహాలు

VII. పబ్లిక్ హియరింగ్ ప్రాజెక్టు స్థలం దగ్గరలో వున్నా వారి కోసం మాత్రమే కాదు.

VIII. రాష్ట్ర పర్యావరణ కాలుష్య నియంత్రణ మండలి ప్రాజెక్టు సమాచారం అంతా తమ వెబ్ సైట్ లో పెట్టాలి.

IX. టర్మ్స్ ఆఫ్ రిఫెరెంస్ లో బొగ్గు యొక్క న్యూక్లియర్ రేడియో యాక్టివిటి గురించి తెలియజేయాలి.

X. పబ్లిక్ హియరింగ్ ప్రాజెక్టు ప్రాంతానికి ఒక కిలోమీటర్ దూరంలో ఏర్పాటు చేయడం ఉత్తమం.

XI. ప్రజల లేవనెత్తిన అంశాల గురించి,వాటికి తగిన సమాధానాలు ఫైనల్ ఇ.ఐ.ఏ.లో చేర్చింది లేనిది ఎక్స్పర్ట్స్ అప్రైజల్ కమిటీ పరిశీలన చెయ్యాలి.

XII. డ్రాఫ్టు ఇ.ఐ.ఏ.కు, ఫైనల్ ఇ.ఐ.ఏ.కు తీవ్రమైన మార్పులు ఉండరాదు.

XIII. సామాజిక ఆర్థిక సమాచారం గురించి ప్రాథమిక సమాచారం ఇ.ఐ.ఏ.లో తప్పనిసరిగా వుండాలి.

XIV. ఎక్స్పర్ట్ అప్రైజల్ కమిటీ వారి అప్రైజల్ విధానం పర్యావరణ మంత్రిత్వ శాఖ పునర్విచారణ చెయ్యాలి.

### 1. పర్యావరణ అనుమతి జారి చేసిన 7 రోజులలోగా ఆ మంత్రిత్వ శాఖ లేదా,ఎస్.ఇ.ఐ.ఏ. ఏ. వారి వెబ్ సైట్ లో ఉంచాలి.

1 . పర్యావరణ అనుమతి ఆ మంత్రిత్వ శాఖ లేదా,ఎస్.ఇ.ఐ.ఏ. ఏ. వారి వెబ్ సైట్ లో ఎంత తొందరగా వీలైతే అంత తొందరగా, జారి చేసిన 7 రోజులు మించకుండా ఉంచాలి.

2. పర్యావరణ మంత్రిత్వ శాఖ లేదా,ఎస్.ఇ.ఐ.ఏ. ఏ. వారి వెబ్ సైట్ సరిగా నడపాలి.

3. ఇచ్చిన పర్యావరణ అనుమతి ఆయా శాఖల వాళ్ళు అందరు బహిరంగ ప్రకటనలు ఇవ్వాలని పర్యావరణ మంత్రిత్వ శాఖ ఇ.ఐ.ఏ. ప్రకటన 2006 ప్రకారం ఒక షరతు పెట్టింది.

కేసు వివరాలు: 2013 వ సంవత్సరం అప్పీలు 1
మేధా పాట్కర్ ,మరి ఒకరు వర్సెస్ పర్యావరణ మంత్రిత్వ శాఖ మరియు ఇతరులు
జడ్జిమెంట్ లింకు :
http://www.indiaenvironment portal.org.in/files/file/pench%20thermal%20projec_11july,2013_final_order.1.pdf
జడ్జిమెంట్ డేట్ : జులై 11 వ తారీకు, 2013

## II పర్యావరణ మంత్రిత్వ శాఖ ఏ రోజైతే అనుమతి వెబ్ సైట్లో ఉంచుతుందో ఆ రోజునుంచే ఎన్ని రోజులలోగా గ్రీన్ ట్రిబ్యునల్ లో కేసు ఫైల్ చెయ్యాలన్నది లెక్క వేయాలి .

1 . సెక్షన్ 16,జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్ చట్టం ప్రకారం పర్యావరణ అనుమతి తెలియజేసిన రోజు నుంచి ఎన్ని రోజులలోగా కేసు వేయవచ్చో లెక్క మొదలవుతుంది.

అంటే ,

పర్యావరణ మంత్రిత్వ శాఖ తమ అనుమతి ఎవరైనా దాన్ని తేలికగా డౌన్లోడ్ చేసుకునేట్లు ఏ రోజు వెబ్ సైట్లో పెడతారో, మరియు మంత్రిత్వ శాఖ ఏ రోజు అయితే అనుమతి కాపీ తమ నోటిస్ బోర్డు లో పెడతారో ఆ రోజు.

లేదా, ప్రాజెక్టు అభ్యర్ధి పర్యావరణ అనుమతి ఎవరైనా డౌన్లోడ్ చేసుకునేటట్లు తన వెబ్ సైట్లో పెట్టి అన్ని వార్తా పత్రికలలో ప్రకటన వేయిస్తాడో ఆరోజు

కేసు వివరాలు: పైన చెప్పిన అప్పీల్ పై రివ్యూ దరఖాస్తు నం.9, 2013.
మేధాపాట్కర్, మరి ఒకరు వర్సెస్ పర్యావరణ మంత్రిత్వ శాఖ మరి కొంత మంది
జడ్జిమెంట్ లింకు:
http://www.greentribunal.gov.in/judgement/9 2013(RA) 28N ov2013 final order.pdf
జడ్జిమెంట్ తేది : నవంబర్ 28,2013

## III పర్యావరణ మంత్రిత్వ శాఖ ప్రాజెక్టుకు సంబంధించిన పూర్తి సమాచారం ప్రజలకు అందుబాటులో ఉంచాలి.

## IV సున్నిత పర్యావరణ ప్రాంతాలకు దగ్గరలో నెలకొల్పే ప్లాంట్ల విషయంలో, కాలుష్య ప్రభావం యొక్క సమగ్ర అంచనా వెయ్యాల్సి వుంటుంది.

1. పర్యావరణ మంత్రిత్వ శాఖ ప్రాజెక్టుకు సంబంధించిన సమాచారం, ఇ.ఐ.ఏ. రిపోర్టు మరియు అప్రై జల్ సమయంలో నిర్వహించిన పబ్లిక్ హియరింగ్ తప్ప, తమ వెబ్ సైట్లో ప్రజలకు అందుబాటులో ఉంచాలి. ప్రత్యేక అంశాలపై చేసిన పరిశోధన తాలూకు ఎగ్జిక్యూటివ్ సమ్మరి కుడా వెబ్ సైట్లో ఉంచాలి.

2. రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి తమ వెబ్ సైట్లో ఈ కింది సమాచారం ఉంచాలి. సూటిగా పబ్లిక్ హియరింగ్ ప్రోసిడింగ్ లకు సంబంధించిన సమాచారం అంతా, కన్సెంట్ టు ఎస్టాబ్లిష్, కన్సెంట్ టు ఆపరేట్,కంప్లయన్స్ రిపోర్టు –ఇవన్ని వెబ్ సైట్లో ఉంచాలి.

3. ప్రాజెక్టు అభ్యర్ధి తన వెబ్ సైట్లో ఈ కింది సమాచారం ఉంచాలి. అవి పర్యావరణ అనుమతి లో ఇచ్చిన షరతులు పాటిస్తున్నట్లు హామీ (కంప్లయన్స్ స్టేటస్ రిపోర్ట్), ప్రాజెక్టు గురించి ప్రత్యేక అంశాలలో జరిపిన పరిశోధన తాలూకు ఎగ్జిక్యూటివ్ సమ్మరి. ఇవి ఎప్పటికప్పడు ఆధునికరించాలి.

4. సున్నిత పర్యావరణ ప్రాంతమైన పిఛవరం మాంగ్రోవ్స్ పైనా, దగ్గరలో వున్న సముద్ర జల కాలుష్యం వల్ల మత్స్య సంపద పైనా, కాలుష్య ప్రభావం గురించి సమగ్ర పరిశోధన చెయ్యాలి. ముందు జాగ్రత్త సూత్రాన్ని అనుసరించి, అభివృద్ధి జీవనాధారం ఇచ్చేదిశ గా ఉండాలన్న ద్రుక్పధంతో, తగినంతగా నష్టాన్ని పూరించే చర్యలు, పర్యావరణ పరిరక్షణ కోసం అవసరమైన జాగ్రత్తలు సూచించాలి.

కేసు వివరాలు: అప్పీలు నెం.17 f 2011 (t),ఎన్.ఇ.ఏ.ఏ.ఏ. నెం. 20 ఆఫ్ 2010
టి.మురుగానందం & అనదర్ వర్సెస్ పర్యావరణ,అడవుల మంత్రిత్వ శాఖ & అదర్స్
జడ్జిమెంట్ లింక్:
http://www.ercindia.org/files/EIA-Review-TPP/judgements/NGT Muruganandam.pdf
జడ్జిమెంట్ తేది : 23 మే,2012

## V. మంత్రిత్వ శాఖ వారు, పర్యావరణ ప్రభావ అంచానాలు (ఇ.ఐ.ఏ.) విధి విధానాలకు (టర్మ్స్ ఆఫ్ రిఫెరెన్స్) ప్రకారమే ఉండేటట్లు చూడాలి.

## VI. పబ్లిక్ హియరింగ్ సమావేశం గురించి జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్ సలహాలు

1 .పబ్లిక్ హియరింగ్ కు ముందు వెబ్ సైట్ లో డ్రాఫ్టు ఇ.ఐ.ఏ. అప్ లోడ్ చేసే ముందే విధి విధానాలు (టర్మ్స్ ఆఫ్ రిఫెరెన్స్) పూర్తిగా పాటించే విధంగా పర్యావరణ మంత్రిత్వ శాఖ నిర్దిష్టమైన చర్యలు తీసుకోవాలి.

1. ఎక్స్పర్ట్ అప్రైజల్ కమిటీకి అప్రైజల్ కొరకు పంపే ముందు, జారి చేసిన టర్మ్స్ ఆఫ్ రిఫెరెన్స్, డ్రాఫ్టు ఇ.ఐ.ఏ. రిపోర్టు, పబ్లిక్ హియరింగ్ లో వచ్చిన సలహాలు వీటన్నిటి ఆధారంగా పర్యావరణ మంత్రిత్వ శాఖ, ఫైనల్ ఇ.ఐ.ఏ. అంచనా చూసుకోవాలి.

2. కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ ఒక ప్రాజెక్టుకు పర్యావరణ పరిరక్షణ చట్టం కింద అవసరమైన అన్ని రకాల అనుమతులు ఒకే సారి ఇవ్వడం మంచిది. అలా కాక, విడి విడిగా అనుమతులు ఇస్తుంటే, ప్రాజెక్టు విషయంలో పర్యావరణం పరంగా, జీవ జాలం పరంగా సరైన అంచనా రాలేకపోవడం అవుతుంది.

3. కేంద్ర మంత్రిత్వ శాఖ పబ్లిక్ హియరింగ్ విధానం మరింత అర్ధవంతం చేసి, దాని బలపరచాలి. దానికి ఈ కింది సలహాలు పాటించవచ్చు.

4. ప్రాజెక్టు అభ్యర్ది పబ్లిక్ హియరింగ్ సమావేశంలో హాజరయిన అందరి సమక్షంలో డ్రాఫ్ట్ ఇ.ఐ.ఏ. ఒక్కో అంశం చెప్పనా ప్రవేశ పెట్టాలి.

5. ఆ ప్రాంతాలకు చెందిన గ్రామ పంచాయితీ నాయకులు, సమితి నాయకులు, ఎం.ఎల్.ఏ.లు, ఎం.పి.లు అందర్నీ ఈ సమావేశంలో పాల్గోమని కోరాలి. వారు కూడా ప్రాజెక్టు అక్కడ నెలకొల్పడం ఉపయోగకరమో ,కాదో మాట్లాడ వచ్చు. రాత పూర్వకంగా తమ అభిప్రాయాల్ని తెలియజేయవచ్చు.

   a) డ్రాఫ్టు ఇ.ఐ.ఏ. రిపోర్టు,దానికి సంబంధించిన అంశాలపై మాత్రమే,పబ్లిక్ హియరింగ్ సమావేశం చర్చించాలి.

   b) పబ్లిక్ హియరింగ్ సమావేశంలో మాట్లాడే వ్యక్తులు నిర్ణీత దరఖాస్తు పూర్తి చేసి ఇవ్వాలి. దరఖాస్తు లో వాళ్ళ పేర్లు, తండ్రి లేక భర్త పేరు, వూరి పేరు, తాలుకా లేదా తహసిల్, తమ కున్న పొలం లేదా స్థలం ప్లాంటు కోసం ఎంత ఇచ్చేయాల్సి వస్తోంది, తాము మాట్లాడ దల్చుకున్న అంశం ఇవన్నీ దరఖాస్తులో రాయాలి.

c) పబ్లిక్ హియరింగ్ జరుగుతున్న హాలు లోకి పార్టీ జెండాలు పట్టుకుని ఎవరూ రాకూడదు. అలాగే, ఎవరూ పార్టీ స్లోగన్లు చెప్ప రాదు.

d) మాట్లాడడానికి ఇష్టం లేని వారు మాట్లాడే వారికి ముందు వరుసలో చోటిచ్చి, వెనక్కి వెళ్లి కూర్చోవడం లేదా నిలబడడం చెయ్యాలి.

e) మాట్లాడటానికి పేర్లు ఇచ్చిన వారిని ఒకరి తర్వాత ఒకరిని స్టేజి మీదకు పిలిచి, తాము దేనిపై మాట్లాడతామని చెప్పారో, ఆ విషయంపై మాట్లాడేందుకు ఒక్కొక్కరికి సుమారు 5 నిముషాలు సమయం ఇవ్వాలి.

f) పబ్లిక్ హియరింగ్ ఏర్పాటు చేసి, నడిపిస్తున్న అధికారి, ఉత్సాహంగా దీనిలో పాల్గొనాలి. పబ్లిక్ హియరింగ్ జరుగుతున్న ప్రతి నిముషం జరుగుతున్న గమనించాలి.

g) ప్రాజెక్టు స్థాపనకు, దానికి వ్యతిరేకంగాను వచ్చే అన్ని ఆలోచనలు, సలహాలు సమావేశం చివర అంశాల వారిగా, విషయాల పరంగా అభ్యర్థి క్రోడీకరించి, క్లుప్తంగా సమాధానాలు ఇవ్వాలి.

h) పబ్లిక్ హియరింగ్ సమావేశం నిర్వహిస్తున్న అధికారి ఇ.ఐ.ఏ. నోటిఫికేషన్ 2006 ప్రకారం సమావేశం మినిట్సు తాయారు చేసి, ప్రజలకు అందుబాటులో ఉంచాలి.

i) పబ్లిక్ హియరింగ్ ప్రోసిడింగ్స్ ఒక పట్టికలో తయారు చెయ్యాలి. సమావేశంలో లేవనెత్తిన ప్రతి సమస్య, దానికి ప్రాజెక్టు అభ్యర్థి ఇచ్చిన జవాబు వుండాలి.

j) ప్రాజెక్టు విషయ వివరణలో గానీ, ప్రదర్శనలో గానీ, శాస్త్రీయ పరమైన లేదా, సాంకేతిక పరమైన వివరణ అవసరమైనప్పుడు, ఒక పర్యావరణ నిపుణుడు,లేదా సైంటిస్ట్ ఆ సమావేశంలో పాల్గొని మాట్లాడడానికి ఆహ్వానించాలి. అతను తన అభిప్రాయాలను రాత పూర్వకంగా సమర్పించాలి.

6. పబ్లిక్ హియరింగ్ లో లేవనెత్తిన ప్రతి సమస్య, దానిని అంగీకరించినదీ ,లేనిదీ కారణాలతో సహా ఎక్స్పర్ట్ అప్రైజల్ కమిటీ మినిట్సు లో నమోదు చెయ్యాలి.

7. పబ్లిక్ హియరింగ్ విధానాలను మరింత మెరుగు పెట్టేందుకు పర్యావరణ మంత్రిత్వ శాఖ ఈ సలహాలను ఎక్స్పర్ట్ అప్రైజల్ కమిటీ ముందు పెడతే బాగుంటుంది.

కేసు వివరాలు: అప్పీలు నెం.12 ఆఫ్ 2011
ఒసీస్సి ఫెర్నాండెజ్ &అనదర్ వర్సెస్ పర్యావరణం, అడవుల మంత్రిత్వ శాఖ & అదర్స్
జడ్జిమెంట్ లింకు:
http://www.greentribunal.gov.in/judgement/12-2011(AP) 30May20 12 final order.pdf
జడ్జిమెంట్ తేది : మే 30,2012

## VII. పబ్లిక్ హియరింగ్ ప్రాజెక్టు స్థలం దగ్గరలో వున్న వారి కోసం మాత్రమే కాదు.
## VIII. రాష్ట్ర పర్యావరణ కాలుష్య నియంత్రణ మండలి ప్రాజెక్టు సమాచారం అంతా తమ వెబ్ సైట్ లో పెట్టాలి.

1. పర్యావరణ ప్రభావ అంచనా కమిటీ 2006 లో ఇచ్చిన నోటిఫికేషన్ ప్రకారం ,ప్రాజెక్టు స్థలానికి దగ్గరలో నివసించని వాళ్ళు పబ్లిక్ హియరింగ్ లో మాట్లాడడానికి నిషేధం విధించలేదు. వాళ్ళు కుడా సమావేశంలో పాల్గొని, ప్రాజెక్టు పెట్టడానికి సమర్థిస్తూ గాని,లేదా అభ్యంతరం పెట్టడం గాని చెయ్య వచ్చు.

2. ఆ ప్రాంతానికి చెందిన వారై వుండి, ప్రాజెక్టు పెట్టడం వల్ల నష్టపోయేవారైతే, ఒక వేళ పబ్లిక్ హియరింగులో పాల్గొన లేక పోయినా, తమ అభిప్రాయాలు రాత పూర్వకంగా అందజేయవచ్చు.

3. పర్యావరణ ప్రభావ అంచనా కమిటీ 2006 లో ఇచ్చిన నోటిఫికేషన్ ప్రకారం , ప్రాజెక్టు సమీపంలో నివసించని వ్యక్తి సభలో పాల్గొన కూడదని లేదు.

4. రాష్ట్ర పర్యావరణ కాలుష్య నియంత్రణ మండలి వెబ్ సైట్ లో ప్రాజెక్టు గురించి వివరాలు గాని, పబ్లిక్ హియరింగ్ దేని కోసం ఏర్పాటు చేస్తున్నారో ఆ వివరాలు గానీ, ఇవ్వకపోతే, అది సమావేశం గురించి ప్రజలకు సరైన నోటీసు ఇవ్వకపోవడం అవుతుంది. అప్పుడు అది పబ్లిక్ హియరింగ్ విధానాలు అతిక్రమించినట్లు అవుతుంది.

కేసు వివరాలు : రిట్ పిటిషన్ (సివిల్)నెం. 9317 ఆఫ్ 2009
సమర్థ ట్రస్ట్ & అనదర్ వర్సెస్ యునియన్ ఆఫ్ ఇండియా అండ్ అదర్స్
లింక్ : http://indiankanoon.org/doc/1050363/
జడ్జిమెంట్ తేది : మే 28,2010

## IX. టర్మ్స్ ఆఫ్ రిఫెరెంస్ లో బొగ్గు యొక్క న్యూక్లియర్ రేడియో యాక్టివిటి గురించి తెలియజేయాలి.
## X. పబ్లిక్ హియరింగ్ ప్రాజెక్టు ప్రాంతానికి ఒక కిలోమీటర్ దూరంలో ఏర్పాటు చేయడం ఉత్తమం.

1. రాబోయే ప్రాజెక్టుల విషయంలో ప్లాంటులో ఉపయోగించబోయే బొగ్గు వాడకం వలన రేడియో యాక్టివిటి కిరణాలు వెలువడే అవకాశం గురించి టర్మ్స్ ఆఫ్ రిఫరెంస్ లో ప్రాజెక్టు అభ్యర్థి వివరించాలని పర్యావరణం,అడవుల మంత్రిత్వ శాఖ విధించాలి.

2. ప్రాజెక్టు స్థలానికి దగ్గరగా, ఒక కిలోమీటర్ దూరం లోపల పబ్లిక్ హియరింగ్ సమావేశం ఏర్పాటు చెయ్యడం అభిలషణీయం.

3. ప్రజలను పబ్లిక్ హియరింగ్ లో పాల్గోమని కోరుతూ చేసే ప్రకటన స్పష్టంగా వుండాలి. అస్పష్టమైన మాటలను, ఉపయోగించరాని మాటలను అధికారులు వదిలేయాలి.

కేసు వివరాలు: అప్పీల్ నెం.7 ఆఫ్ 2011 (T)
కృషి విగ్యాన్ ఆరోగ్య సంస్థ & అనదర్ వర్సెస్ పర్యావరణం, అడవుల మంత్రిత్వ శాఖ & అదర్స్.
జడ్జిమెంట్ లింక్: http://www.ercindia.org/files/Koradi%201.pdf
జడ్జిమెంట్ తేది : సెప్టెంబర్ 20,2011

## XI. ప్రజల లేవనెత్తిన అంశాల గురించి,వాటికి తగిన సమాధానాలు ఫైనల్ ఇ.ఐ.ఏ.లో చేర్చింది లేనిది ఎక్స్పర్ట్స్ అప్రైజల్ కమిటీ పరిశీలన చెయ్యాలి.

ఎక్స్పర్ట్ అప్రైజల్ కమిటీ ఫైనల్ ఇ.ఐ.ఏ. పూర్తిగా పరిశీ లించి, ప్రజల అభ్యంతరాలకు ప్రాజెక్టు అభ్యర్థి ఎలా సమాధానం ఇచ్చినది చెప్పాలి.

కేసు వివరాలు: అప్పీల్ నెం. 10/2011 (T)
జీత్ సింగ్ కన్వర్ & అనదర్ వర్సెస్ పర్యావరణం, అడవుల మంత్రిత్వ శాఖ & అదర్స్
జడ్జిమెంట్ లింక్: http://www.indiankanoon.org/doc/16871829/
జడ్జిమెంట్ తేది : 16 ఏప్రిల్,2013

## XII. డ్రాఫ్టు ఇ.ఐ.ఏ.కు ఫైనల్ ఇ.ఐ.ఏ.కు ప్రముఖమైన మార్పులు ఉండరాదు.

పర్యావరణ మంత్రిత్వ శాఖకు ఈ కింది సలహాలు:

1. ప్రాజెక్టు అభ్యర్థి డ్రాఫ్టు ఇ.ఐ.ఏ.ను విధి విధానాల కనుగుణంగా (టి.ఒ.ఆర్.) తాయారు చేసింది లేనిది పరీక్షించే పద్ధతి పర్యావరణ మంత్రిత్వ శాఖ తయారు చెయ్యాలి.
2. డ్రాఫ్టు ఇ.ఐ.ఏ., విధి విధానాలకు (టర్మ్స్ ఆఫ్ రిఫెరెంస్) అనుగుణంగా వున్నదని నిర్ధారించుకున్న తర్వాత పర్యావరణ మంత్రిత్వ శాఖ పబ్లిక్ హియరింగ్ కు ముందు వెబ్ సైట్ లో అప్ లోడ్ చేయాలి.
3. డ్రాఫ్టు ఇ.ఐ.ఏ., జారి చేసిన విధి విధానాలకు (టర్మ్స్ ఆఫ్ రిఫెరెంస్) అనుగుణంగా లేకపోతే మంత్రిత్వ శాఖ దాన్ని నిరాకరించ వచ్చు. కొత్త ఇ.ఐ.ఏ. తయారు చేసి ఇమ్మన వచ్చు.
4. పబ్లిక్ హియరింగ్ సమావేశం నిర్వహించడం ఫైనల్ ఇ.ఐ.ఏ. సమర్పించాక, పర్యావరణ మంత్రిత్వ శాఖ టర్మ్స్ ఆఫ్ రిఫెరెంస్ తోనూ, పబ్లిక్ హియరింగ్ ప్రోసిడింగ్స్ తో పోల్చి పరీక్షించాలి.
5. మంత్రిత్వ శాఖ డ్రాఫ్టు ఇ.ఐ.ఏ.కు, ఫైనల్ ఇ.ఐ.ఏ.కు మధ్య తేడాలు పర్యావరణం, జీవన విధానాలు మెరుగు పరిచేవిగా గాని, సహజసిద్ధంగా సాంకేతికపరమైన, సైన్సు పరమైన విషయాలలో అయితే తప్ప మిగతా ఏ విషయాలలోనూ తీవ్రమైన తేడాలు ఉండరాదు.
6. మంత్రిత్వ శాఖ పర్యావరణ అనుమతి ఇచ్చే ముందు ఫైనల్ ఇ.ఐ.ఏ రిపోర్టు ప్రజల అందుబాటులో ఉంచాలి. అందువల్ల, ఎక్స్పర్ట్ అప్రైజల్ కమిటీకి ప్రజల నుంచి మరిన్ని నివేదనలు రావచ్చు.

మంత్రిత్వ శాఖకు డ్రాఫ్టు ఇ.ఐ.ఏ అందిన 45 రోజులలోగా పబ్లిక్ హియరింగ్ సమావేశం ఏర్పాటు కాలేదు కనుక, ఆ తర్వాత జరిగిన సమావేశం పనికి రాదనీ అనడానికి లేదు.

కేసువివరాలు : అప్పీల్ నెం.20/2011 (T)
రమేష్ అగర్వాల్ & అనదర్ వర్సెస్ ఎస్.ఇ,ఐ.ఏ.ఏ. & అదర్స్
జడ్జిమెంట్ లింకు: http:// www.indiankanoon.org/doc/59958653/
జడ్జిమెంట్ తేది: మే 31,2012

## XIII. సామాజిక ఆర్థిక సమాచారం గురించి ప్రాధమిక సమాచారం ఇ.ఐ.ఏ.లో తప్పనిసరిగా వుండాలి.

ఇ. ఐ.ఏ. రిపోర్టు తయారు చేసే సమయంలో పర్యావరణ నిపుణులు ప్రాజెక్టు ప్రాంతంలో సామాజిక ఆర్థిక సమాచారం కొంత సేకరించి ,ఆ ప్రాంతంలో ప్రజల ముఖ్యావసారాలు గుర్తించే విధంగా ప్రాధమిక పరిశీలన చెయ్యాలి. అప్పుడు సరైన పర్యావరణ విషయాల మేనేజ్మెంట్ ప్రణాళిక తాయారు చెయ్య గలరు.

కేసు వివరాలు: అప్పీల్ నెం.25 ఆఫ్ 2011
వినోద్ ఆర్ పాటిల్ వర్సెస్ గుజరాత్ స్టేట్ లెవెల్ ఎన్విరాన్మెంట్ ఇంపాక్ట్ అసెస్మెంట్ ఆథారిటి
లింక్ టు జడ్జిమెంట్ : http://www.indiakanoon.org/doc/161693875
జడ్జిమెంట్ తేది : డిసెంబర్ 18,2012

## XIV ఎక్స్పర్ట్ అప్రైజల్ కమిటీ వారి అప్రైజల్ విధానం పర్యావరణ మంత్రిత్వ శాఖ పునర్విచారణ చెయ్యాలి.

1. ఎక్స్పర్ట్ అప్రైజల్ కమిటీ వారి సభ్యుల మధ్య జరిగిన సాంకేతిక పరమైన చర్చ ప్రతి విషయం నమోదు చెయ్యాలి. సభ్యుల ప్రతి ఒక్కరి ఆలోచనలు,ఉద్దేశాలు, విమర్శలు, సలహాలు అన్ని కూడా ఇవ్వబడిన ఫార్మాట్ లో నమోదు చెయ్యాలి.
2. ఎక్స్పర్ట్ అప్రైజింగ్ కమిటిలో ఏదైనా విషయంలో ఏకగ్రీవంగా నిర్ణయించ లేకపోతే, ప్రత్యేకంగా తయారు చేసిన నోటులో అధిక సంఖ్యలో సభ్యులు అంగీకరించిన అంశాన్ని తీసుకోవడానికి గల కారణాలు వివరిస్తూ నమోదు చేసుకోవాలి.
3. పబ్లిక్ హియరింగ్ లో తీసిన వీడియో చూడడం గురించి ఎప్పుడు ఇ.ఏ.సి. సమావేశ మినిట్స్ లో చెప్పడం లేదు. ఇ. ఏ.సి. ఇక ముందైనా ఈ విషయాన్ని గుర్తించి తమ మినిట్స్ లో నమోదు చెయ్యాలి.
4. ఇ.ఏ.సి. మొదట చేసిన అప్రైజల్ లో పబ్లిక్ హియరింగ్ లో లేవనెత్తిన సమస్యలు గురించి మళ్ళీ సమీక్షించాలి. అవసరమైతే మరికొన్ని షరతులు విధించాలి. ముందు అప్రైజల్ లో ఏవైనా అంశాలు వదిలేసినవి వుంటే వాటిపై దృష్టి పెట్టాలి.
5. మంత్రిత్వ శాఖ పర్యావరణ అనుమతి లో సాధారణ షరతులు సాధ్యమైనంత వరకు తగ్గించి, ప్రత్యేక అంశాలపై ప్రతి విషయం పరిశీలించి, అవసరమైన షరతులు విధించాలి.
6. ఎక్స్పర్ట్ అప్రైజల్ కమిటీ వారి పరిశీలన విధానం పర్యావరణ మంత్రిత్వ శాఖ పునరాలోచించాలి. మరింత స్పష్టమైన డాక్యుమెంటేషన్ ఏర్పాటు చేసి,ఇక ముందైనా పాటించాలి. ఇ.ఏ.సి. ఛైర్మన్ ఇక ముందు చేయబోయే అప్రైజల్స్ విషయంలో తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించడమైంది
.

కేసువివరాలు: అప్పీల్ నెం.9 ఆఫ్ 2011

సమతా &అనదర్ వర్సెస్ ది యునియన్ ఆఫ్ ఇండియా & అదర్స్

జడ్జిమెంట్ లింక్ : http://www.greentribunalgov.in/judgement/92011(SZ)(Ap) 13Dec2013 final oder.pdf

జడ్జిమెంట్ తేది : 13 డిసెంబర్,2013

## 2.6 పర్యావరణం ,అడవుల మంత్రిత్వ శాఖ ముఖ్య సర్క్యులర్లు

2.6.1. సమాచారం సమర్పణ మరియు లభ్యత

2.6.2. బొగ్గు సరఫరాదారుతో ఒప్పందం

2.6.3. అతి పెద్ద పవర్ ప్రాజెక్టులు

2.6.4. పర్యావరణ, అటవీ, తీర ప్రాంతాల నిబంధనల జోన్ అనుమతి అతిక్రమించుట

2.6.5. పబ్లిక్ హియరింగ్

2.6.6. నడుస్తున్న ప్లాంట్ల పర్యవేక్షణ

2.6.7. ఒకే ప్రాంతంలో వున్న ప్రాజెక్టులు

2.6.8. కార్పోరేట్ సంస్థల కోసం పర్యావరణ విధానం

2.6.9. పర్యావరణ అనుమతి జారి అయ్యేలోగా చేయదగిన పనులు

2.6.10. ప్రాజెక్టు విస్తరణ

2.6.11. విధి విధానాలు (టర్మ్స్ అఫ్ రిఫెరెంస్) అమలు ఎంత కాలం వరకు

2.6.12. ఒకదానితో ఒకటి ముడి పడిన ప్రాజెక్టులు

### 2.6.1. సమాచార సమర్పణ మరియు లభ్యత :

వెబ్ సైట్లో సమాచారాన్ని పెట్టడం

విధి విధానాలు, ఫారం 1 మరియు ముందస్తు అనుకూల అవకాశాల రిపోర్టు – ఇవి పర్యావరణ మంత్రిత్వ శాఖ వెబ్ సైట్లో ప్రాజెక్టు అభ్యర్ధికి తెలియజేసే ముందు పెట్టాలి. ఆ రంగానికి చెందిన ఇ.ఏ.సి. (ఎక్స్పర్ట్ అప్రైజల్ కమిటీ) డైరెక్టర్, మెంబర్ సెక్రెటరీ వారి బాధ్యత. అంతే కాదు, పర్యావరణ ప్రభావ అంచనా (ఇ.ఐ.ఏ.), ఇ.ఎం.పి., పబ్లిక్ హియరింగ్ మినిట్స్, ఇ.ఏ.సి. మినిట్స్ పర్యావరణ అనుమతి తో పాటు మంత్రిత్వ శాఖ వెబ్ సైట్ లో పెట్టేటట్లు చూడాలి . ఇదంతా ప్రాజెక్టు అభ్యర్ధికి పర్యావరణ అనుమతి తెలియజేసే లోగా జరగాలి.

ఆదేశం ఇచ్చిన తేది : ఆగస్ట్ 29,2013.

లింకు: http://www.MoEF.nic.in/sites/default/files/OM-reg-sTorage -of-files-29.8.13.pdf

అదనపు సమాచారం సమర్పించుట:

ఇ.ఏ.సి. ఏదైనా అదనపు సమాచారం పంపమని ప్రాజెక్టు అభ్యర్ధిని అడిగినప్పుడు, ఇ.ఏ.సి. సమావేశం జరిగిన తేది నుంచి ఆరు నెలల లోగా ఆ సమాచారం పంపాలి. అలా పంపకపోతే, ఆ ప్రాజెక్టు దరఖాస్తు పెండింగ్ దరఖాస్తుల లిస్టు నుంచి తొలగిస్తారు. ఒక వేళ మూడు నెలలు దాటి, ఆరు నెలల లోపల అయినట్లయితే, ప్రాజెక్టు అభ్యర్ధికి ఒక నెలలోపల సమాచారం పంపమని జ్ఞాపకం చేయవచ్చు. అప్పటికీ అభ్యర్ధి పంపకపోతే, అనుమతి ఇవ్వాల్సిన ప్రాజెక్టుల లిస్టు నుంచి తొలగించ వచ్చు.

తేదీ: 30 అక్టోబర్,2012

లింకు: http://MoEF.nic.in/assets/ia-30102012.pdf

## ప్రాజెక్టుకు సంబంధించిన పత్రాలు సాఫ్టు కాపీలు సమర్పించడం:

ప్రాజెక్టు అభ్యర్ధి మౌంట్,హార్డు కాపీలతో బాటు, ఈ కింది సాఫ్టు కాపీలు కూడా పిడిఎఫ్ ఫైల్లో మంత్రిత్వ శాఖకు/ ఎస్.ఇ.ఐ.ఏ.ఏ.కు సమర్పించాలి.

1. ఫారం 1
2. ముదస్తు అనుకుల అవకాశాల రిపోర్టు
3. డ్రాఫ్టు విధివిధానాలు
4. ఇ.ఐ.ఏ.
5. ఇ.ఐ.ఏ ప్రాజెక్టుల కోసం పూర్తి చేసిన ప్రశ్న పత్రం
6. పబ్లిక్ హియరింగ్ కార్యాచరణ విధానం
7. ఇ.ఏ.సి. ఆదేశించిన ప్రకారం తయారు చేసిన అన్ని పరిశీలన రిపోర్టులు
8. ప్రాజెక్టు అభ్యర్ధి ఇ.ఏ.సి.కి ఏదైనా అదనంగా సమాచారం ఇచ్చివుంటే, అది

ఇవన్నీ సమర్పించినందువల్ల, మంత్రిత్వ శాఖకు/ ఎస్.ఇ.ఐ.ఏ.ఏ.కు అన్ని పత్రాలు వారి వెబ్ సైట్లో పెట్టేందుకు వీలవుతుంది. ఏ సమాచారం అయినా, సాఫ్టు,మరియు హార్డ్ కాపీలు లేకుండా సమర్పించితే, అది అసంపూర్తి సమాచారం కింద పరిగణించి, దరఖాస్తు తిరస్కరిస్తారు. ఇ.ఏ.సి., ఎస్.ఇ.ఐ.ఏ.ఏ. సభ్య సెక్రెటరి అయిన వ్యక్తి ఈ పత్రాలన్నీ ఇ.ఏ.సి,, ఎస్.ఇ.ఏ.సి. స్థల విజిట్ రిపోర్టులతో కలిపి వెబ్ సైట్లో పెట్టాలి.

తేది: మార్చి20, 2012

లింకు: http://envfor.nic.in/downloads/public-information/order-20032012-a.pdf

## అసలైన నిజమైన సమాచారం సమర్పించడం:

పర్యావరణ ప్రభావ అంచనా (ఇ.ఐ.ఏ.)లో పూర్తి సమాచారం, నిజమైన సమాచారం ఇవ్వాల్సిన బాధ్యత ప్రాజెక్టు అభ్యర్ధి మీద ఉంటుంది. లేకపోతే మంత్రిత్వ శాఖకు కాని, ఇ.ఏ.సి.కు గాని, ఒక ఇ.ఐ.ఏ. తో మరొకటి పోల్చి పూర్తి సమాచారం కాపీ చేసారో లేదో పరిశీలించేందుకు సమయం పడుతుంది. అందువల్ల, ప్రాజెక్టు అభ్యర్ధి ఇ.ఐ.ఏ. రిపోర్టులో దానిలోని సమాచారం తన స్వంతమే అని హామీ ఇవ్వాలి. ఎప్పుడైనా మంత్రిత్వ శాఖకు ఏదైనా సమాచారం మరొక ఇ.ఐ.ఏ. రిపోర్టు నుంచి ఎత్తి రాసినట్లు పిర్యాదు వస్తే ప్రాజెక్టు దరఖాస్తు పూర్తిగా నిరాకరిస్తారు. ప్రాజెక్టు అభ్యర్ధి మళ్ళీ కొత్తగా పర్యావరణ అనుమతికి దరఖాస్తు పెట్టుకోవాలి. ఒక వేళ, పర్యావరణ అనుమతి కాపీ చేసిన ఇ.ఐ.ఏ. రిపోర్టు ఆధారంగా ఇచ్చి నట్లయితే, ఆ అనుమతి రద్దు చేయబడుతుంది. అప్పుడు, అనుమతి కోసం మళ్ళీ కొత్తగా మొదటి నుంచి మొదలు పెట్టాలి.
అంతే కాదు, ఇ.ఐ.ఏ. కన్సల్టెంట్స్ పేరు గుర్తింపు పొందిన కన్సల్టెంట్స్ లిస్టు నుంచి తీసి వేయ బడుతుంది.

తేది: అక్టోబర్ 5,2011

లింకు: http://envfor.nic.in/downloads/public-information/OM IA ownershipEIA.pdf

## 2.6.2. బొగ్గు సరఫరాదారుతో ఒప్పందం

పర్యావరణ అనుమతి, అటవీ శాఖ వారి అనుమతి వున్న సింగరేణి బొగ్గు గనులపైన, లేదా కోల్ ఇండియా వారి గనుల పైన బొగ్గు సరఫరాకు ఆధారపడే థర్మల్ పవర్ ప్లాంట్స్, పర్యావరణ అనుమతి కోసం దరఖాస్తు చెయ్యాలంటే , బొగ్గు కేలరీ విలువ, బొగ్గులో ఎంత శాతం బూడిద, సల్ఫర్ ఉన్నది ఇ.ఐ.ఏ./ఇ.ఎం.పి. లో తెలియజేయాలి.

కొత్తగా ప్రారంభించే ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతి కావాలంటే, బొగ్గు సరఫరాకు గనులతో ఒప్పందం పెట్టుకోవడం తప్పని సరి. బొగ్గు మంత్రిత్వ శాఖ వారి స్టాండింగ్ లింకేజ్ కమిటీ ఆదేశించిన ప్రకారం, బొగ్గు సరఫరాకు ఒకే బొగ్గు గనితో కాని, లేదా, కొన్నిటితో గాని, కోల్ బ్లాక్ తో గాని ఒప్పందం చేసుకోవాలి. ఆ ఒప్పందంలో, బొగ్గు కేలరీ విలువే కాకుండా, అందులో వుండే బూడిద, సల్ఫర్ ఎంత శాతం వున్నది తెలియజేయాలి. ఇ.ఐ.ఏ. లో ఈ బొగ్గు లక్షణాలు కూడా తెలపాలి.

ఆ తర్వాత ఎప్పుడైనా, బొగ్గులోని ఈ ప్రమాణాలు మారినప్పుడు, పర్యావరణ మంత్రిత్వ శాఖకు తెలియజేయాలి. వారు పర్యావరణ అనుమతిలోని షరతులు మరొక సారి పరిశీలించి, అవి సరిపోతాయో,లేదో పరీక్షిస్తారు . మంత్రిత్వ శాఖ, ఫర్నేస్ నుంచి వెలువడే ఫ్లూ గ్యాస్ లో సల్ఫర్ పదార్థం తగ్గించే చర్యలు తీసుకోవడం లాంటి మరి కొన్ని కొత్త షరతులు విధించ వచ్చు.

తేది : 19 ఏప్రిల్,2012

**లింకు:** htto://envfor.nic.in/downloads/public-information/notif-200420 12.pdf

బొగ్గు ఒప్పందం ఇ.ఐ.ఏ. రిపోర్టు కోసం కాని, టర్మ్స్ ఆఫ్ రిఫెరెంస్ జారి చెయ్యడానికి కాదు.

తేది: 19 ఏప్రిల్,2011

**లింకు:** http://envfor.nic.in/downloads/public-information/Cir-19-01-2011.pdf

## 2.6.3. అతి పెద్ద పవర్ ప్రాజెక్టులు (అల్ట్రా మెగా పవర్ ప్రాజెక్ట్స్)

నిషేదిత ప్రాంతాలలో కొన్ని పరిశ్రమలు పెట్టేందుకు లేదు. ఒక అల్ట్రా మెగా ప్రాజెక్టుతో ఒప్పందం చేసుకున్న కోల్ బ్లాక్ అటువంటి నిషేదిత ప్రాంతంలో లేకపోతే, కోల్ బ్లాక్ నుంచి బొగ్గు సరఫరాకు అటవీ శాఖ అనుమతి, పర్యావరణ అనుమతి (మొదటి మెట్టు)తో సంబంధం లేకుండా ఆ ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతి కోసం దరఖాస్తు స్వీకరిస్తారు.

బొగ్గు దిగుమతి చేసుకునే అల్ట్రా మెగా ప్రాజెక్టులకు ఈ కింది ప్రమాణాలు తప్పని సరి:

| | | |
|---|---|---|
| గ్రాస్ కేలరీ విలువ (K cal/kg) | : | కనీసం 5000 |
| బూడిద పదార్థం | : | గరిష్టంగా 12 % |
| సల్ఫర్ పదార్థం | : | గరిష్టంగా 0.8% |

ఈ ప్రమాణాల పైనే ఆధారపడి పర్యావరణ అనుమతి ఇవ్వడం జరుగుతుంది.

ఈ ప్రాజెక్టులకు ఇ.ఐ.ఏ./ఇ.ఎం.పి. లలో ఈ కింది వివరాలు వెల్లడి చెయ్యాలి.

- బొగ్గు దిగుమతికి పోర్టు, జెట్టి, రైల్వే లైన్ ఎంత అవసరం
- పోర్టు ఎంత బొగ్గు దిగుమతి చేసుకునే సామర్ధ్యం కలిగి వున్నది
- పోర్టు నుంచి బొగ్గు ప్లాంటు దగ్గరకు ఎలా చేర వేస్తారు.

ఆర్డర్ నెం.1 తేది: 30 డిసెంబర్,2013

లింకు: http://MoEF.nic.in/sites/default/files/OM%2030.12.2013.pdf

ఆర్డర్ నెం.2. తేది: ఫెబ్రవరి 5,2013

Linku: http://MoEF.nic.in/assets/om-050513.pdf

## 2.6.4 పర్యావరణ, అటవీ,తీర ప్రాంత నిబంధనల అతిక్రమణ

ప్రాజెక్టు అభ్యర్ధి తన ప్రాజెక్టు స్థాపించే ప్రాంతం అటవీ ప్రాంతం కాకుండా చూడాలి. ఒక వేళ అది కుదరక పోతే, పర్యావరణ అనుమతికి ఫారం 1 సమర్పించే లోగా, అటవీ ప్రాంతంలో స్థాపించేందుకు అనుమతి కోర వలసి వుంది. అడవుల సంరక్షణ చట్టం, 1980 కింద అటవీ శాఖ వారి అనుమతి (మొదటి మెట్టు)లభించాక గాని, అసలు పర్యావరణ అనుమతి జారి చెయ్యడానికి వీల్లేదు.

- ప్రాజెక్టు అభ్యర్ధి అటవీ శాఖ వారి అనుమతి గాని, బొగ్గు సరఫరా విషయంలో అనుమతి గాని, తీర ప్రాంత నిబంధనల జోన్ వారి అనుమతి గాని లేకుండా, లేదా, వారి అనుమతి లో ఇచ్చిన షరతులు పాటించకుండా ప్లాంటు కట్టుబడి పని ప్రారంభించితే, పర్యా వరణ మంత్రిత్వ శాఖ ఆయా అనుమతులు లభించే దాకా లేదా మార్పులు చేసేదాకా ప్లాంటు కట్టుబడి పనులు నిలుపుదల చేయమని ఆదేశించాలి.
- అభ్యర్ధి పర్యావరణ అనుమతి లేదా, తీర ప్రాంత నిబంధనల జోన్ అనుమతి లో ఇచ్చిన ఉత్పత్తి సామర్ధ్యాన్ని మించి ఉత్పత్తి చేస్తుంటే, మంత్రిత్వ శాఖ, తిరిగి విస్తరణ సామర్ధ్యానికి అనుమతి లభించేదాకా, ఎక్కువ ఉత్పత్తి చేయ రాదనీ ఆదేశించాలి.
- ఒక ప్లాంటు పర్యావరణ అనుమతి గాని, తీర ప్రాంత నిబంధనల జోన్ అనుమతి గాని, లేకుండానే పనిచేస్తున్నట్లయితే, ఆయా అనుమతులు జారి అయ్యేదాకా , మంత్రిత్వ శాఖ ఉత్పత్తి మొత్తంగా నిలుపుదల చేయమని ఆదేశించాలి.
- ఒక ప్రాజెక్టును ఆధునీకరించడం గాని, ప్రోడక్టు మిక్స్ మార్చడం గాని చేపడితే, మంత్రిత్వ శాఖ ఈ మార్పులను నిలుపుదల చేస్తూ, అనుమతులు జారీ అయ్యేదాకా అభ్యర్ధి అంత క్రితం వున్న స్థితినే కొనసాగించాలని ఆదేశించాలి.

ప్రాజెక్టు అభ్యర్ధి నుంచి ఆయా షరతులు పాటిస్తున్నట్లు హామీ పత్రం స్వీకరించి, మంత్రిత్వ శాఖ పై ఆదేశాలను కూడా జారీ చేస్తుంది.

ఇచ్చిన ఆదేశాలు అతిక్రమించితే, ప్రాజెక్టు అభ్యర్ధి పై మంత్రిత్వ శాఖ 1986 పర్యావరణ పరిరక్షణ చట్టం క్రింద న్యాయ పరమైన చర్యలు తీసుకుంటుంది. జారీ అయిన అనుమతులు రద్దు చేస్తుంది.

ఆర్డర్ తేది: జూన్ 27, 2013

లింకు: http://www.MoEF.nic.in/sites/default/files/om-27 0613.pdf

అనుమతి లేకుండా ప్లాంటు పని చేస్తున్న ప్పుడు

పర్యావరణ, లేదా తీర ప్రాంత నిబంధనల జోన్ అనుమతులు లేకుండా, ఒక ప్లాంటు పని చేస్తున్నట్లు పిర్యాదులు వస్తే, ఆ పిర్యాదులను తీర ప్రాంత నిబంధనల జోన్ సంస్థ,లేదా, రాష్ట్ర ప్రభుత్వం, లేదా పర్యావరణ మంత్రిత్వ ప్రాంతీయ శాఖ ఆ ఆరోపణలపై విచారణ చేసి నిజ నిర్ధారణ చేస్తుంది. అభ్యర్ధి 60 రోజులలోగా తన కంపెనీ బోర్డు డైరెక్టర్లకు గాని, ట్రస్ట్ అయితే సి.ఇ.ఒ. కు గాని తెలియ చేసి, మరెప్పుడూ అలాంటి అతిక్రమణ చేయబోమని ఒక మామూలు రిజల్యుషన్ రాయించి తీసుకు రావాలి. ఈ లోగా మంత్రిత్వ శాఖ ప్రాజెక్టు పేరును లిస్టులో నుంచి తొలగిస్తుంది. ఆ ప్రాజెక్టు అభ్యర్ధి వివరాలు, రిజల్యుషన్ కాపీ ఎం.ఒ. ఇ .ఎఫ్. వెబ్ సైట్ లో పెడతారు.

అరవై రోజుల లోగా అభ్యర్ధి నుంచి ఏ రకమైన జవాబు లేకపోతే, అతనికి ప్రాజెక్టు పై ఏమి ఆసక్తి లేనట్లుగా భావించి, మంత్రిత్వ శాఖ ఆ ఫైలును మూసేస్తుంది. ప్రాజెక్టు విషయంలో అభ్యర్ధి ఇంకా ఆసక్తి వుంటే, మళ్ళీ మొదటి నుంచి ఆయా విధానాలు పాటించాలి.

నిబంధనల అతిక్రమణ చేసిన అభ్యర్ధి పై రాష్ట్ర ప్రభుత్వాలు తగిన న్యాయ పోరాటం చేసే దిశగా అడుగెయ్యాలి. కేంద్ర మంత్రిత్వ శాఖ (ఎం .ఒ.ఇ.ఎఫ్.)కు తీసుకున్న చర్యల గురించి ప్రూఫ్ తో సహా వివరించాలి.

అలా అతిక్రమణ చేసిన వ్యక్తి పై చర్యలు తీసుకున్నా, అనుమతి కోసం మాములుగా పాటించే పద్ధతులు పాటించి, అనుమతి పొందాల్సి వుంది. అయితే, ప్రాజెక్టు అభ్యర్ధికి టర్మ్స్ ఆఫ్ రిఫెరెన్స్ లేదా, పర్యావరణ అనుమతి పత్రం ఇవ్వడం లాంటివి అతని హక్కుగా అనుకోరాదు. అతిక్రమణ ప్రమాదకరమైంది అయి నప్పుడు, మంత్రిత్వ శాఖ ప్రాజెక్టును పూర్తిగా నిరాకరించ వచ్చు.

తేది: 12 డిసెంబర్,2012

లింకు: http://MoEF.nic.in/assets/om-12122012-b.pdf

## 2.6.5 పబ్లిక్ హియరింగ్ :

ప్రచారం :

వేర్వేరు ప్రాజెక్టులకు సంబంధించిన పబ్లిక్ హియరింగ్ ఒకే రోజున జరపడానికి వీలు లేదు. ఒక వేళ అలా చెయ్యాల్సి వస్తే, రెండిటి మధ్యా చాలినంత సమయం ఇవ్వాలి.

పబ్లిక్ హియరింగ్ కార్యాచరణ విధానం (ప్రోసిడింగ్స్), రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి పబ్లిక్ హియరింగ్ కోసం ఎంత ప్రచారం చేసిందో తెలపాలి. అంతే కాదు, తాము అనుసరించిన విధానం సరిపోయేదే అని సర్టిఫికేట్ ఇవ్వాలి.

తేది : ఏప్రిల్ 19, 2010

లింకు: http://envfor.nic.in/divisions/iass/Cir/pub hear EIA.pdf

పబ్లిక్ హియరింగ్ సెజ్ లలో :

ఒక సెజ్ లో మొత్తంగా పబ్లిక్ హియరింగ్ జరుగుతుంటే, సెజ్ లోని యూనిట్లు వేర్వేరుగా పబ్లిక్ హియరింగ్ ఏర్పాటు చెయ్యాల్సిన అవసరం లేదు. అయితే, సెజ్ లో భాగస్వామికాని వాటి విషయంలో, మునుపు నడిచిన పబ్లిక్ హియరింగ్ వదిలేసి, మళ్ళీ కొత్తగా పబ్లిక్ హియరింగ్ ఏర్పాటు చెయ్యాలి.

తేది: నవంబర్ 1,2012

Link: http://MoEF.nic.in/assets/ia-01112012.pdf

పబ్లిక్ హియరింగ్ ప్రోసిడింగ్స్ వెబ్ లో అప్ లోడ్ చెయ్యడం :

అన్ని రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండళ్ళు, యునియన్ టెర్రిటరీల కాలుష్య నియంత్రణ కమిటీలు ప్రముఖంగా తమ వెబ్ సైట్లలో పబ్లిక్ హియరింగ్ ప్రోసిడింగ్స్ పెట్టాలి.

తేది : మార్చి20,2012

లింకు: http://envfor.nic.in/downloads/public-information/order-20032012-b.pdf

## 2.6.6. నడుస్తున్న ప్లాంట్లను పర్యవేక్షించుట :

పర్యావరణ మంత్రిత్వ శాఖ ప్రాంతీయ ఆఫీసు వారు ప్రాజెక్టు స్థలాన్ని సందర్శించి, పర్యావరణ అనుమతి లో ఇచ్చిన షరతులు నెరవేరుస్తున్నది లేనిదీ పరీక్షించాలి. అంతే కాదు, అనుమతిలో ఇచ్చిన పారదర్శక నిబంధనలు కూడా పాటిస్తున్నది, లేనిది కూడా పర్యవేక్షించాలి. ఇవన్నీ వారి పర్యవేక్షణ రిపోర్టులో వుండాలి.

పర్యావరణ అనుమతిలో ప్రాజెక్టు అభ్యర్ధి షరతులు పాటిస్తున్నట్లు (కంప్లయన్స్ రిపోర్టు) , పర్యవేక్షణ వివరాలూ, తన వెబ్ సైట్లో పారదర్శకంగా పెట్టాలి. సరి కొత్త కంప్లయన్స్ రిపోర్టు మంత్రిత్వ శాఖ వెబ్ సైట్లో గాని, ఎస్.ఇ.ఐ.ఏ.ఏ. వెబ్ సైట్లో గాని పెట్టాలి. అన్ని కంప్లయన్స్ రిపోర్టులు ప్రజా సంబంధమైన పత్రాలు (పబ్లిక్ డాక్యుమెంట్స్).
తేది: ఆగస్ట్ 5, 2011

లింకు:http://envfor.nic.in/downloads/public-information/o.m.-dated-05.08.2011.pdf

500 MW పైగా సామర్ధ్యం తో ఇప్పటికే నడుస్తున్న ధర్మల్ పవర్ ప్లాంట్స్ తమ ప్లాంటు నుంచి వెలువడే కాలుష్యాల గురించి నిరంతరం పర్యవేక్షిస్తూ వుండాలి. అంతే కాదు, ప్రాజెక్టు చుట్టు పక్కల వుండే వాతావరణంలో గాలి స్వచ్చత ఎంత వరకు ఉన్నదో కూడా పర్యవేక్షించాలి. కాలుష్య వాయువులు, నిర్ణయించిన ప్రమాణాలు దాటకుండా సరైన జాగ్రత్తలు తీసుకోవాలి.

ఇలా కంప్లయన్స్ రిపోర్టు ఆరు నెలల కొకసారి రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలికి, పర్యావరణ మంత్రిత్వ శాఖ ప్రాంతీయ ఆఫీసుకు,సమర్పించాలి. ప్రాజెక్టు అభ్యర్ధి తన వెబ్ సైట్లో కుడా ఈ రిపోర్టు ఉంచాలి.

వాతావరణంలో గాలి స్వచ్చత తెలిపే వివరాలు, వెలువడే కాలుష్య వాయువుల వివరాలు కూడా ప్రజలకు అందుబాటులో ఉండేలా మెయిన్ గేటుకు దగ్గరలో ప్రదర్శించాలి. ఈ ప్రదర్శనలో ఎప్పటికప్పుడు నూతన వివరాలు నింపుతూ వుండాలి.

తేది: ఏప్రిల్ 6,2011

లింకు: http://envfor.nic.in/downloads/public-information/Addtnl-Con-mega-prjt.pdf

## 2.6.7. ఒకే ప్రాంతంలో ప్రాజెక్టులు

ఒకే ప్రాంతంలో రెండు ప్రాజెక్టులు పర్యావరణ అనుమతులకు దరఖాస్తు చేసినప్పుడు , రెండిటిని ఆపి, రాష్ట్ర ప్రభుత్వ సలహాకై పంపడం జరుగుతుంది. రాష్ట్ర ప్రభుత్వం ఏ ప్రాజెక్టు నిర్ణయిస్తుందో, దాన్ని అప్రైజల్ కొరకు తీసుకుని, ఇ.ఐ.ఏ. కార్యాచరణ పద్ధతులు అనుసరించడం జరుగుతుంది.
తేది: 8 జూన్,2011

లింకు : http://envfor.nic.in/downloads/public-information/App-rcvd-prcdr.pdf

## 2.6.8 కార్పోరేట్ పర్యావరణ విధానం :

500 MW గాని, అంతకు ఎక్కువ సామర్ధ్యం హాని కలిగిన అన్ని కేంద్ర పబ్లిక్ సెక్టార్ కంపెనీలు, ధర్మల్ పవర్ ప్లాంట్లు పర్యావరణ శాఖ అనుమతి,లేదా అటవీ శాఖ అనుమతి షరతులకు అనుగుణంగా ఒకే కార్పోరేట్ విధానాన్ని అనుసరించాలి. అటవీ శాఖ వారి అనుమతి షరతులు, లేదా పర్యావరణ శాఖ అనుమతిలో షరతులు గాని మంత్రిత్వ శాఖ లేదా మరొకరు పిర్యాదు చేసినప్పుడు కంపెనీ డైరెక్టర్ల బోర్డుకు తెలియజేయాలి. ప్రాజెక్టు అభ్యర్ధి వెబ్ సైట్లోను, సాంవత్సరిక రిపోర్టు లలో కూడా ఇవి చేర్చాలి. అన్ని కార్పోరేట్ ప్రాజెక్టు ప్రపోజల్స్ లో కార్పోరేట్ పర్యావరణ విధానం ఏ మాత్రం తేడా లేకుండా అనుసరిస్తున్న కంపెనీ విధానాలు వాటి సమగ్రత గురించి, ఇ.ఏ.సి. తన అంచనా రిపోర్టులో చర్చించాలి.

తేది: 26,ఏప్రిల్ 2011

http:// envfor.nic.in/downloads/public-information/corporate-env-res.pdf

## 2.6.9. పర్యావరణ అనుమతి ముందుగా చేయదగ్గ పనులు :

ప్రాజెక్టు స్థలం చుట్టూ కంచే ఏర్పాటు చేసి, ఇతరులెవరూ ఆక్రమించకుండా జాగ్రత్త పడ వచ్చు.
కాపలా వారి కోసం తాత్కాలికంగా షెడ్లు కట్ట వచ్చు.
ఇవి కాకుండా మరేపైనా చేస్తే, టర్మ్స్ ఆఫ్ రిఫెరెన్స్ నిలుపుదల చేయ వచ్చు,లేదా రద్దు చెయ్య వచ్చు. మరియు పర్యావరణ రక్షణ చట్టం 1986 కింద శిక్ష వేయ అవచ్చు.
తేది: 19 ఆగస్టు,2010

లింకు: http:// envfor.nic.in/downloads/public-information/Act-prior-Ec.pdf

## 2.6.10. ప్రాజెక్టు విస్తరణ:

ఒక ప్రాజెక్టు విస్తరణ కొరకు పర్యావరణ అనుమతికై దరఖాస్తు చేసినప్పుడు, అంత వరకు పూర్తి చెయ్యాల్సిన దశ పూర్తి చేసినప్పుడే, దరఖాస్తూను స్వీకరించడం జరుగుతుంది. అంతక్రితం దశ,లేదా స్థాయి వరకు పర్యావరణ అనుమతి లభించకపోతే, ప్రాజెక్టు అభ్యర్ధి మొత్తం అన్ని దశలకు కలిపి మళ్ళీ కొత్తగా అనుమతికై దరఖాస్తు చెయ్యాలి. దీనివల్ల, పర్యావరణ సమస్యలన్నీ ఒకే సారి పద్ధతిగా అంచనా వెయ్యడం జరుగుతుంది.
తేది: మార్చి22,2010

లింకు: http:// envfor.nic.in/divisions/iass/Cir/EXP EC.pdf

ప్రాజెక్టు విస్తరణ చేసేందుకు పర్యావరణ అనుమతి కోసం ప్రాజెక్టు అభ్యర్ధి దరఖాస్తు చేసేటప్పుడు, ముందు జారి చేసిన పర్యావరణ అనుమతిలో ఇచ్చిన షరతులు అభ్యర్ధి నెరవేరుస్తున్నట్లు మంత్రిత్వ శాఖ ప్రాంతీయ ఆఫీసు నుంచి సర్టిఫైడ్ రిపోర్టు సమర్పించాలి. ఈ రిపోర్టు లేకుండా, విస్తరణ కోసం అనుమతి దరఖాస్తు అంగీకరించ బడదు. విస్తరణకు అనుమతికోసం ఇ.ఏ.సి. సమావేశంలో ఈ కంప్లయన్స్ రిపోర్టు పై చర్చించాలి మరియు మినిట్స్ లో నమోదు చెయ్యాలి.
తేది: మే 30,2012

లింక్: http://MoEF.nic.in/downloads/public-information/eia-300512.pdf

## 2.6.11 విధి విధానాలు (టర్మ్స్ ఆఫ్ రిఫెరెన్స్)

ఇ.ఐ.ఏ./ఇ.ఎం.పి. రిపోర్టులు సమర్పించేందుకు 2 సంవత్సరాల చెల్లుబాటు సమయం ఇస్తూ విధివిధానాల పత్రం జారి చెయ్యాలి. ఇ.ఏ.సి./ఎస్.ఇ.ఏ.సి. వారి అనుమతితో సరైన కారణం వున్నప్పుడు, ఈ సమయం మూడు సంవత్సరాల వరకు పొడిగించ వచ్చు.

తేది: మార్చి 22,2010

లింక్: http://envfor.nic.in/divisions/iass/Cir/TOR EC.pdf

## 2.6.12 ఒక దానితో ఒకటి సంబంధ మున్న ప్రాజెక్టులు :

ఒక దానితో ఒకటి సంబంధమున్న, కలిసి వున్న ప్రాజెక్టులు అనేక శాఖ విభాగాలు కలిసి వాటన్నిటికి ఇ.ఏ.సి లేదా ఎస్.ఇ.ఏ.సి నుంచి టర్మ్స్ ఆఫ్ రిఫెరెంస్ జారి అయ్యాక ఒకే ఇ.ఐ.ఏ. రిపోర్టు తయారు చెయ్యాలి. అన్ని శాఖలకు అది సమగ్ర రిపోర్టు కావాలి. ఆయా విభాగాలలో ఇ.ఏ.సి./ఎస్.ఇ.ఏ.సి వాటన్నిటికి కలిపి సమగ్రంగా ఇ.ఐ.ఏ. రిపోర్టు ఇవ్వాలి. వీరి సిఫార్సులననుసరించి, అన్ని విభాగాల ఫైళ్ళు విడివిడిగా అన్ని ప్రభుత్వ శాఖల అనుమతుల కొరకు ప్రాసెస్ చెయ్యడం జరుగుతుంది.

తేది: డిసెంబర్ 24,2010

లింకు: http://envfor.nic.in/downloads/public-information/integrated-interlinked-prjt.pdf

## 2.7 పర్యావరణ అనుమతి మరియు పర్యావరణ ప్రభావ అంచనా కోసం సమాచార హక్కుని ఉపయోగించుకోవడం

2.7.1 . ఈ.సి/ ఇ.ఐ.ఏ. కోసం దరఖాస్తు చేయడం,

2.7.2. ఆర్. టి. ఐ. కోరేందుకు చిరునామాలు మరియు చెల్లింపు విధానాలు

2.7.3. ఆర్. టి.ఐ గురించి తరచూ అడిగే ప్రశ్నలు

2.7.4. ఆర్. టి. ఐ. ఫ్లో చార్టు

2.7.5. సెంట్రల్ గవర్నమెంట్ అప్పీల్ ఫార్మెట్

2.7.6. మినిస్ట్రి ఆఫ్ ఎన్విరాన్మెంటల్ మరియు ఫారెస్ట్ అప్లికేషన్ ఫార్మెట్

### 2.7.1. ఆర్. టి. ఐ. ద్వారా ఈ.సి./ ఈ.ఐ.ఎ కొరకు దరఖాస్తు

| మొదటి దశ | డాక్యుమెంట్ పబ్లిక్ కు అందుబాటులో మంచుట ( వారు కోరినట్లయితే ) | ఆర్.టి. ఎ దరఖాస్తు లను 500 మెగావాట్ల కంటే తక్కువ మంటే ఈ కీరింది వారికి పంపాలి | | | ప్రాజెక్టు సామర్థ్యం 500 మెగావాట్ళ కంటే ఎక్కువ మంటే ఈ కీరింది వారికి పంపాలి | | |
|---|---|---|---|---|---|---|---|
| | | పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ | అప్పలేట్ ఆధారిటీ | రెండవ అప్పీల్ | పిఐఓ | ఏఏ | రెండవ అప్పీల్ |
| టి. .ఓ.ఆర్ కి ముందు | 1.అభ్యర్థి ఇచ్చే టిఓఆర్ తో సహా<br>2.ముందస్తు అనుకూల అవకాశాల రిపోర్టు<br>3.ప్రాజెక్ట్ అభ్యర్థి నుంచి అదనపు సమాచారం<br>4.రాష్ట్ర / ఎక్స్పర్ట్స్ అప్రైజల్ కమిటీ వారి సమావేశ తేదీని గురించి రాష్ట్ర పర్యావరణ ప్రభావ అంచనా సంస్థ / పర్యావరణ అడమల మంత్రిత్వ శాఖ వారి లేఖ<br>5. రాష్ట్ర ఎక్స్పర్ట్స్ అప్రైజల్ కమిటీ/ఎక్స్పర్ట్స్ అప్రైజల్ కమిటీ జరిపిన మీటింగ్ మినిట్స్<br>6. రాష్ట్ర ఎక్స్పర్ట్స్ అప్రైజల్ సంస్థ/ ఎక్స్పర్ట్స్ అప్రైజల్ కమిటీ సైట్ రిపోర్టు | రాష్ట్ర పర్యావరణ ప్రభావ అంచనా కమిటీ (SEIAA) | రాష్ట్ర పర్యావరణ ప్రభావ అంచనా కమిటీ (SEIAA) | సి.ఐ.సి (Central information commission) | మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్మెంట్& ఫారెస్ట్ | మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్మెంట్& ఫారెస్ట్ | సి.ఐ సి |
| టిఓఆర్ జారీ చేశాక | 7. రాష్ట్ర పర్యావరణ ప్రభావ అంచనా సంస్థ / పర్యావరణ మంత్రిత్వ శాఖ జారీ చేసిన విధి విధానాలు | | | | | | |

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| ప్రాభిప్రయ సేకరణ తేది ప్రకటించాక | 8. అభ్యర్ధి సమర్పించిన డ్రాఫ్టు ఇ.ఐ.ఏ.<br>9.దాని ఎగ్జిక్యుటివ్ సమ్మరి | | | | | | |
| ప్రజాభిప్రాయ సేకరణ జరిగాక | 10.పరిశీలించిన రాతపూర్వక జవాబులు<br>11.పబ్లిక్ హియరింగ్ రిపోర్టు<br>12.దాని వీడియో టేపు | ఎస్.పి.సి.బి. | ఎస్.పి.సి.బి. | ఎస్.ఐ.సి. | ఎస్.పి.సి.బి. | ఎస్.పిసి.బి | ఎస్.ఐ.సి. |
| పర్యావరణ అనుమతి ఇవ్వక మునుపు/లేదా తిరస్కరించక మునుపు | 13. అభ్యర్ధి ఫైనల్ ఇ.ఐ.ఏ.<br>14. అది  టి.ఒ.ఆర్.కు అనుగుణంగా ఉన్నదీ,లేనిది .ఎం.ఒ.ఇ.ఎఫ్./ఎస్.ఇ.ఐ.ఏ.ఏ. అభిప్రాయం<br>15.ప్రాజెక్టు అభ్యర్ధి ఎస్.ఇ.ఏ.సి./ఇ.ఏ.సి.తో జరిపిన సమావేశం మినిట్స్<br>16.ఎస్.ఇ.ఏ.సి./ఇ.ఏ.సి. అనుమతి లేక,తిరస్కరించడానికి సిఫారసు | ఎస్.ఇ.ఐ.ఏ.ఏ. | ఎస్.ఇ.ఐ.ఏ.ఏ. | సి.ఐ.సి. | ఎం.ఒ.ఇ..ఎఫ్ | ఎం.ఒ.ఇ..ఎఫ్ | సి.ఐ.సి. |
| పర్యావరణ అనుమతి ఇచ్చాక | 17.పర్యావరణ అనుమతి<br>18.అభ్యర్ధి పంపే పర్యవేక్షణ రిపోర్టులు<br>19.ఎస్.పి.సి.బి. ఇన్స్పెక్షన్ రిపోర్టు | ఎస్.ఇ.ఐ.ఏ.ఏ.<br>ఎస్.పి.సి.బి. | ఎస్. .ఇ.ఐ ..ఏ.ఏ.<br>ఎస్.పి.సి.బి. | సి.ఐ.సి<br>ఎస్.ఐ.సి. | ఎం .ఒ.ఇ.ఎఫ్.<br>ఎస్.పి.సి.బి. | ఎం.ఒ.ఇ.ఎఫ్.<br>ఎస్.పి.సి.బి. | సి.ఐ.సి.<br>ఎస్.ఐ.సి |

## 2.7.2 ఆర్. టి. ఐ అప్లికేషన్ కొరకు సంప్రదించాల్సిన చిరునామాలు మరియు చెల్లింపులు

| ఆధారిటీ | చిరునామా | అంగీకరించిన చెల్లింపు | దరఖాస్తు రుసుము | అప్పీల్ ఫీజు |
|---|---|---|---|---|
| మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్మెంటల్ ఫారెస్ట్ అప్లికేషన్ ఫార్మెట్ | పర్యావరణ భవన్<br>సి.జి.ఓ కాప్లెక్స్<br>న్యూ డిల్లీ -110003<br>ఫోన్ ; 11-24362064 | క్యాష్, పోస్టల్ ఆర్డర్ , డి.డి మరియు చెక్కు పే అండ్ అక్కౌంట్స్ ఆఫీసరు,ఎం.ఒ.ఇ.ఎఫ్. పేరిట గాని పంపవచ్చు | రూ.10 | లేదు |
| SEIAA, ఆంధ్ర ప్రదేశ్ | పర్యావరణ్ భవన్, A-3<br>ఇండస్ట్రియల్ ఎస్టేట్ , సనత్ నగర్, హైదారాబాద్ -500 018<br>ఫోన్; 040 -23887594 | క్యాష్ | పబ్లిక్ ఆధారిటీ<br>విలేజ్:<br>ఫీజు లేదు<br>మండల్: రూ.5<br>మిగిలినవి రూ.10 | లేదు |
| SEIAA, ఆంధ్ర ప్రదేశ్ , కర్ణాటక | 7th ఫ్లోర్ , M.S బిల్డింగ్ , ఫోర్త్ ఫేజ్, బెంగుళూరు;560001<br>కర్ణాటక<br>పిహెచ్ఎన్; 080 22032497 | పోస్టలు ఆర్డర్ | రూ.10 | లేదు |
| SEIAA, కేరళ | పల్లిముక్కు, పెట్టా పోస్ట్ ,<br>త్రివేండ్రం ;95024<br>కేరళ<br>ఫోన్; 0471 2742264 | కోర్ట్ ఫీ స్టాంపు/బ్యాంకర్'స్ చెక్కు,<br>డిపార్ట్ మెట్ ఆఫ్ ఎన్విరాన్మెంట్ మరియు క్లై<br>మేట్ ఛేంజ్, స్టేట్ పబ్లిక్ ఇన్ఫర్మేషన్ అధికారి పేరిట | రూ.10 | లేదు |
| SEIAA, తమిళ నాడు | 3rd ఫ్లోర్, పానగల్ మలిగై ,<br>నం. 1 జీనిస్ రోడ్ , సైదాపేట,<br>చెన్నై ;600015,<br>తమిళ నాడు<br>పిహెచ్ఎన్; 044 24359974 | కోర్ట్ ఫీజు స్టాంపు, డిమాండ్ డ్రాఫ్ట్ | రూ.10 | లేదు |

దారిద్ర రేఖకు దిగువన వున్న అభ్యర్థులకు దరఖాస్తు ఫీజు లేదు. వారి ఆర్థిక స్థితిని తెలియజేసే కార్డ్ జతపరచాల్సి వుంటుంది.

## 2.7.3 సమాచార హక్కు ను గురించి తరచుగా అడిగే ప్రశ్నలు

1. సమాచార హక్కు చట్టం అంటే ఏమిటి?
2. దీనికి సంబంధించిన అధికారులు ఎవరు.?
3. అడిగిన ప్రశ్నలకు సమాచారం అందజేసే బాధ్యత ఎవరిది?
4. సమాచార కమిషన్ కు రాసే దరఖాస్తు, పబ్లిక్ అథారిటికి మీరు రాసే దాని కంటే ఏ విధంగా ప్రత్యేకమైనది ?
5. సమాచార హక్కు ను కోరుతున్న దరఖాస్తు ఇన్ని పదాల లోనే వుండాలని నిబంధన ఏమయినా వుందా.?

6. సమాచార హక్కు చట్టం ప్రకారం నేను సమాచారం పొందాలంటే ఏం చెయ్యాలి?
7. సమాచార హక్కు చట్టం ఎలా ఉపయోగించుకోవాలి..?
8. సమాచార హక్కు ద్వారా పొందడం సాధ్యం కాని విషయాలు ఏమయినా వున్నాయా ?
9. సమాచారం తీసుకోవడానికి ఏ భాషను ఉపయోగించాలి ?
10. నాకు కావలసిన సమాచారాన్ని నేను కాపీ చేయడం గాని, చూడడం కాని ఎలా చెయ్యాలి?
11. నాకు కావాల్సిన సమాచారం అధికారుల ఏ రూపంలో ఇవ్వగలరు ?
12. సమాచార హక్కు కింద సమాచారం కోరేందుకు నమూనా దరఖాస్తులు ఏవైనా ఉన్నాయా?
13. ఆన్ లైన్ ద్వారా సమాచారాన్ని ఫైల్ చేయవచ్చా..?
14. జవాబు పొందడానికి ఎంత సమయం పడుతుంది?
15. సమాచార హక్కు దరఖాస్తు సరైన అధికారికి పంపకపోతే వెనక్కి తిరిగి వచ్చేస్తుందా ?
16. సమాచారం తీసుకోవడానికి నేను ఏమయినా ఫీజు చెల్లించాలా.?
17. ఆర్.టి. ఐ. దరఖాస్తుకి, జవాబు లేకపోతే ఏం చెయ్యాలి ?
18. నాకు చేరిన సమాచారం తప్పగానో, అసంపూర్తిగానో వుంటే ఏం చెయ్యాలి ?
19. సమాచారాన్ని నాకు ఇవ్వడానికి తిరస్కరించవచ్చా ?
20. అప్పిలేట్ అథారిటీ ఇచ్చిన సమాచారం నాకు అసంతృగా వుందనిపిస్తే నేను ఏం చెయ్యాలి ?
21. నేను కోరిన సమాచారాన్ని సంబంధిత రాష్ట్ర సమాచార కమిషన్/కేంద్ర సమాచార కమిషన్ గాని నిర్ణిత సమయం లో ఇవ్వాలని వున్నదా?
22. కోరిన సమాచారం ఇవ్వని అధికారి పై ఎలాంటి చర్యలు తీసుకుంటారు?

1. సమాచార హక్కు చట్టం అంటే ఏమిటి?
సమాచార హక్కు చట్టం 2005 లో వచ్చింది. కేంద్ర , రాష్ట్ర పభుత్వాల పాలనకు ఒక పార దర్శకత, జవాబుదారీ తనం తీసుకురావడానికి ఇది ఉద్దేశించినది. రెండు ప్రభుత్వాల పని తీరుకి సబంధించిన సమాచారం దేశ ప్రజలందరికి అందుబాటులో వుంచడానికి ఇది కృషి చేస్తుంది.

2. పబ్లిక్ ఆధారిటీలు అంటే ఎవరు ?
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాసనాల ద్వారా గాని , రాజ్యాంగంలో చేసిన ఏర్పాటు వల్ల గాని, స్వంతంగా పాలనా నిర్వహణ ఏర్పాటు చేసుకునే సంస్థలు పబ్లిక్ అధారిటి అంటారు. ప్రభుత్వ ఆర్థిక సహాయంతో నడిచే సంస్థలు, ప్రభుత్వ అధికారం కింద పనిచేస్తున్న సంస్థలు, ప్రభుత్వ స్వంత సంస్థలు –ఇవి కూడా పబ్లిక్ అధారిటిల కిందే వస్తాయి. ప్రభుత్వం చేసే చాలినంత ఆర్థిక సహాయం వల్ల నడిచే నాన్ గవర్నమెంటల్ ఆర్గ నైజేషన్స్ కూడా ఈ కోవలోకే వస్తాయి.

3. కోరిన సమాచారాన్ని ఎవరు అందిస్తారు ?
సమాచార ఇవ్వడం కోసం ప్రత్యేకంగా ఒక పబ్లిక్ సమాచార అధికారి ప్రతి పబ్లిక్ సంస్థ లోను నియమించబడతారు. వారు తప్పనిసరిగా ప్రజలు కోరిన సమాచారం ఇవ్వాలి. ఆర్.టి. ఐ. దరఖాస్తులు కూడా వీరిని అడ్రస్ చేసి పంపాలి. సబ్ డివిజినల్ స్థాయిలో అసిస్టెంట్ పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసరు వుంటారు. వీరు తమకు చేరిన దరఖాస్తులను , అప్పీల్స్ ను పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసరుకు పంపుతారు.

4. సమాచార కమిషనుకు రాసే దరఖాస్తు, పబ్లిక్ అథారిటికి మీరు రాసే దాని కంటే ఏ విధంగా ప్రత్యేకమైనది ?
సమాచార హక్కు చట్టం ప్రకారం ఇతర దరఖాస్తుల మాదిరి కాకుండా ఇక్కడికి సమాచారాన్ని కోరుతూ వచ్చిన దరఖాస్తులకు, అప్పీళ్ళకు తప్పనిసరిగా స్పందించి, పరిమిత సమయంలో అందించాల్సి వుంటుంది.

అలా జరగని పక్షంలో ఆ అధికారిపై చట్ట ప్రకారం శిక్ష విధించ వచ్చు. అంతే కాదు, అతనిపై క్రమశిక్షణా చర్య తీసుకోవచ్చు.

ఆర్.టి.ఐ. నుపయోగించి, పొందగల సమాచారం పరిధి ఎంతో విశాలమైంది. ఈ చట్టం ప్రకారం, పార్లమెంటుకు కానీ, రాష్ట్ర శాసన సభకు కానీ సమర్పించే ఏ సమాచారమైనా ప్రజలు ఆర్.టి.ఐ. ద్వారా పొంద వచ్చు.

ప్రజలు తాము కోరుతున్న సమాచారానికి కారణం కానీ, తమ వ్యక్తిగత వివరాలు కానీ, ఒక్క కాంటాక్టు అడ్రసు తప్ప, అధికారికి చెప్పాల్సిన పనిలేదు.

5. సమాచార హక్కు ను కోరుతున్న దరఖాస్తు ఇన్ని పదాల లోనే వుండాలని నిబంధన ఏమయినా వుందా.?

ఔను. ఆర్.టి ఐ అప్లికేషన్, సెంట్రల్ పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసరు చిరునామాతో కలిపి, 500 పదాలకు మించి వుండరాదు. అయితే అప్లికేషనుకు అనుబంధం వుంటే అది లెక్కలోకి రాదు. అయినాకానీ , పదాల పరిమితి పెరిగిందనే కారణంతో ఎవరి దరఖాస్తును తిరస్కరించడానికి వీల్లేదు..

6. సమాచార హక్కు చట్టం ప్రకారం నేను సమాచారం పొందాలంటే ఏం చెయ్యాలి?

నిర్దేశించిన రుసుము చెల్లించి, సంబంధిత పబ్లిక్ అధారిటి యొక్క పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ పేరిట, దరఖాస్తు చేయాలి. ఆ అధికారికి మీరు అడుగుతున్న సమాచారం ఇవ్వాల్సిన బాధ్యత వుంది. పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ పేరు ఇక్కడ అవసరం లేదు. ఒకవేళ మీరు దరఖాస్తు రాయలేని నిరక్షరాస్యులు అయినట్టయితే , మీకు దరఖాస్తు రాసి పెట్టడానికి ఎవరినాయినా సూచించే బాధ్యత పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ తీసుకుంటారు.

7. సమాచార హక్కు చట్టం ఎలా ఉపయోగించుకోవాలి..?

సమాచార హక్కు చట్టం కింద ఈ క్రింది విషయాలు మీరు పొందవచ్చు.

- డాక్యుమెంట్స్, రికార్డ్స్, మెమోలు, ఈ మెయిల్స్, అభిప్రాయాలు. సలహాలు, పత్రికా ప్రకటనలు, ఆర్డర్స్, లాగ్ బుక్స్, కాంట్రాక్టులు, రిపోర్టులు, పేపర్స్, సర్క్యులర్స్, శాంపిల్స్, మోడల్స్
- ఎలెక్ట్రానిక్ ఫారంలో వున్న డేటా, డాక్యుమెంటు ఒరిజినల్ కాపీ,
- మైక్రోఫిల్మ్, ఇమేజ్ రూపంలో వున్న మైక్రో ఫిల్మ్

8. ఏ ఏ విషయాలు ఆర్.టి. ఐ ద్వారా పొందడానికి సాధ్యం కాదు ?

ఈ క్రింది విషయాలు ఆర్.టి. ఐ ద్వారా పొందడానికి సాధ్యం కాదు.

I. భారతదేశ సమగ్రత, సార్వభౌమత్వాలకు భంగం కలిగించే సమాచారం

II. దేశ భద్రత, వ్యూహాత్మక , వైజ్ఞానిక, ఆర్థిక ప్రయోజనాలపై , విదేశీ సంబంధాలపై ప్రతికూల ప్రభావాన్ని చూపించే సమాచారం, హింసను ప్రేరేపించే సమాచారం

III. ఫలానా సమాచారాన్ని ప్రకటించకూడదని ఏదయినా న్యాయస్థానం లేక ట్రిబ్యూనల్ ఆదేశించి వున్న పక్షంలో అలాంటి సమాచారం ,

IV సమాచార వెల్లడి కోర్టు ధిక్కరణ కిందికి వస్తుందనుకుంటే ఆ సమాచారం

V సమాచార వెల్లడి పార్లమెంట్ , రాష్ట్ర శాసన సభ హక్కులను ఉల్లంఘించేదయితే అలాంటి సమాచారం

VI వాణిజ్య పరమయిన గోప్యత, వ్యాపార రహస్యాలు, మేధో సంపత్తికి సంబంధించిన సమాచారం, సమాచార వెల్లడి వల్ల పోటీ రంగంలో తృతీయ పక్షానికి హాని కలిగేటట్లయితే అలాంటి సమాచారం . అయితే, అలా వెల్లడి చెయ్యడం వల్ల ప్రజలకు ఎక్కువ మేలు కలుగుతుందంటే ,ఆ సమాచారం ఇవ్వవచ్చు.

VII ఉద్యోగ సంబంధ రీత్యా ఒక వ్యక్తికి అందుబాటులో వున్న సమాచారం విశాల ప్రజాప్రయోజనాల రీత్యా వెల్లడి చేయాల్సిన అవసరం వుందని సంబంధిత అధికారి భావిస్తే దాన్ని ప్రకటించవచ్చు.

VIII ఏదయినా విదేశ ప్రభుత్వం నుంచి అంది,గోప్యంగా ఉంచాల్సిన సమాచారం

IX సమాచార వెల్లడి వల్ల ఒక వ్యక్తికి ప్రాణ హాని కానీ, ప్రమాదం కలుగుతుందనుకుంటే ఆ సమాచారం,

X చట్టాల అమలుకోసం, భద్రతా ప్రయోజనాల కోసం గోప్యంగా సమాచారం అందించిన,లేక సహాయపడిన వారి గుర్తింపుకు దారితీసే సమాచారం

XI దర్యాప్తు ప్రక్రియనూ, నేరస్తులను పట్టుకునేందుకు గానీ,వారిని శిక్షించేందుకు అవరోధాలు కలిగించే సమాచారం

XII ఏదైనా అంశాలపై మంత్రి మండలి నిర్ణాయక పత్రాలు, అవి బహిర్గతం చేసే దాకా ఆ నిర్ణయాలకు ప్రాతిపదిక అయిన సమాచారాన్ని వెల్లడి చేయరాదు.

XIII సమాచారం ప్రజా ప్రయోజనాలకు కాని, ప్రజా కార్యక్రమాలకు సంబంధంలేని, వ్యక్తిగత సమాచారం గోప్యతను వెల్లడి చేసే వివరాలు

9. సమాచారం తీసుకోవడానికి ఏ భాషను ఉపయోగించాలి ?

మీకు కావలసిన సమాచారాన్ని ఇంగ్లీషు, హిందీ లేక ఈ దరఖాస్తు పంపుతున్న మీ ప్రాంతంలోని అధికార భాష గ గుర్తించిన ప్రాంతీయ భాషలో గాని వుండవచ్చు.

10. నాకు కావలసిన సమాచారాన్ని నేను కాపీ చేయడం గాని, చూడడం కాని ఎలా చెయ్యాలి?

డాక్యుమెంట్స్ , మాన్యుస్క్రిప్టులు, మరియు రికార్డులు తనిఖీ చేయవచ్చు.

నోట్స్ తీసుకోవచ్చు., సర్టిఫైడ్ డాక్యుమెంట్స్ కాపీలు లేక వాటి అనుబంధ కాపీలు,

పదార్థాల సర్టిఫైడ్ శాంపుల్స్ ,

సీడీ ల రూపంలో వున్న సమాచారం, ఫ్లాపీలు, టేపులు, వీడియో కాసెట్స్, ప్రింట్ అవుట్స్

(కంప్యూటరులో వున్న సమాచారం), లేక ఇతర ఎలక్ట్రానిక్ రూపంలో వున్న సమాచారం

11. నాకు కావలసినా సమాచారం అధికారులు ఏ రూపంలో ఇవ్వగలరు ?

పబ్లిక్ సంస్థ వనరులలో వ్యత్యాసాలతో కూడిన మార్పులు జరగకపోతే, కోరిన రూపంలో సమాచారం ఇవ్వవచ్చు. ఆ డాక్యుమెంటుకు హాని లేని పక్షంలో , లబ్ధిదారులు కోరిన విధంగా, కోరిన రూపంలో సమాచారం ఇవ్వవచ్చు .

12. ఆర్. టి. ఐ. అప్లికేషన్ నింపడానికి ఏదయినా ఖచ్చితమైన ఫార్మెట్ వుందా ?

లేదు. సమాచారాన్ని కోరుతూ దాఖలు చేస్కునే దరఖాస్తు ఫారానికి ప్రత్యేకమయిన ఫార్మెట్ ఏమీ లేదు. కానీ దరఖాస్తు దారుడు ఈ క్రింది వివరాలు రాయాల్సి వుంటుంది.

- దరఖాస్తు తేదీ.
- సంబంధిత పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసరు చిరునామా
- దరఖాస్తుదారుని చిరునామా
- కోరదల్చుకున్న సమాచారం( స్పష్టత కోసం నంబర్లవారీగా కానీ, టేబుల్ రూపంలో గానీ వుంటే మంచిది. దానికి ప్రతిస్పందనలు కూడా అదే రూపంలో వుంటాయి.)
- కోరిన సమాచారం ఎలాంటి రూపంలో - ప్రింట్ అవుట్స్, సిడి , ఈ మెయిల్స్
- చెల్లించాల్సిన రుసుము స్టాంపు రూపంలో అయితే అంటించండి
- చెల్లింపు విధానం తెలపండి.

సంతకం

అనేక కేంద్ర, రాష్ట ప్రభుత్వ సంస్థలు శాంపిల్ ఫార్మేట్స్ ను రూపొందించాయి.పర్యావరణ , అడవుల మంత్రిత్వ శాఖల కు సంబంధించిన దరఖాస్తు ఫారాలను http;//envfor.nic.in/sites/default/files/app_pro.pdf వెబ్ సైట్ లో చూడగలరు.

సెంట్రల్ ఇన్ఫర్మేషన్ కమిషన్ వారు కూడా ఒక దరఖాస్తు ఫార్మెట్ తయారు చేశారు. ఇది దరఖాస్తు సౌలభ్యం కోసం మాత్రమే తప్ప తప్పనిసరిగా పాటించితీరాలని నిబంధన ఏమీలేదు. ఈ ఫార్మెట్ లేదనే కారణం గా దరఖాస్తుని తిరస్కరించడానికి వీల్లేదు.

13. ఆన్ లైన్ ద్వారా సమాచారాన్ని ఫైల్ చేయవచ్చా..?

సమాచారం ఎవరయినా వ్యక్తి ప్రాణానికి, వ్యక్తిగత స్వేచ్చకు

అవసరమయినది అయితే అభ్యర్థన అందిన 48 గంటలలోపు సమాచారం అందించాలి.

అది పబ్లిక్ అధారిటి మిద ఆధార పడి వుంటుంది.కేంద్ర ప్రభుత్వం ఇటీవలనే సమా చార హక్కు http;//rtionline.gov.in/ పేరిట ఒక పోర్టల్ నూ రూపకల్పన చేసింది. ఇందులో కొన్ని కేంద్ర ప్రభుత్వ శాఖలపై మాత్రమే వినియోగదారుడు తమ దరఖాస్తులను నమోదు చేసుకోవచ్చు. కొన్ని రాష్ట ప్రభుత్వాలు కూడా సమాచార హక్కు గురించి వెబ్ సైట్స్ మొదలు పెట్టబోతున్నట్లు సమాచారం.

14. జవాబు పొందడానికి ఎంత సమయం పడుతుంది?

దరఖాస్తు చేరిన 30 రోజులలోగా పబ్లిక్ ఇన్ఫర్మేషన్ అధికారి సమాచారం అందించాలి. అప్లికేషన్ అసిస్టెంట్ పబ్లిక్ ఇన్ఫర్మేషన్ అధికారికి పంపినట్లయితే అతను సంబంధిత అధికారిని దాన్ని చేర్చి సమాచారం సేకరించే నిమిత్తం మరొక 5రోజులు అవసరమవుతుంది. ఒకవేళ ఆ సమాచారం ఎవరయినా వ్యక్తి ప్రాణానికి, వ్యక్తిగత స్వేచ్చకు అవసరమయినది అయితే అభ్యర్థన అందిన 48 గంటలలోపు సమాచారం అందించాలి.

సమాచార హక్కు కింద సమాచారం కోరుతూ పంపే అప్లికేషను ఒక కాపీ మీ దగ్గర అట్టిపెట్టు కొండి. అప్లికేషను రిజిస్టర్ పోస్టు అక్నాలేడ్జిమేంట్ లో పంపండి

15. సమాచార హక్కు దరఖాస్తు సరైన అధికారికి పంపకపోతే వెనక్కి తిరిగి వచ్చేస్తుందా?

మీ దరఖాస్తు సంబంధిత అధికారికి చేరకుండా మరొకరికి చేరినా కానీ, దాన్ని తిప్పి పంపంచడానికి

వీల్లేదు. ఈ చట్టం పకారం దాన్ని అందుకున్న వ్యక్తి, లేక సంస్థ 5 రోజుల్లోగా నిర్దేశిత అధికారికి తిరిగి చేర్చితీరాలి.

16. సమాచారం తీసుకోవడానికి నేను ఏమయినా ఫీజు చెల్లించాలా.?

రాష్ట్ర ప్రభుత్వం పబ్లిక్ అధారిటి సమర్పించబోయే సమాచారానికి ఒక నియమిత ఫీజును నిర్ణయించింది. కేంద్ర ప్రభుత్వ ఆ మొత్తాన్ని రూ. 10 గా ప్రకటించింది. (ఈ పైన ఇచ్చిన పట్టికలో ఏ రాష్ట్ర ప్రభుత్వం ఈ ఫీజు ఎంతెంత నిర్ణ యిన్చిందో, ఎలా ఫీజు కట్టలో ఇవ్వడం జరిగింది.) ఒకవేళ దరఖాస్తు దారుడు దారిద్ర్యరేఖ దిగువున వున్నా వాడితే,( ఫీజు చెల్లించలేని పరిస్థితిలో) వుంటే దానికి సంబంధించిన గుర్తింపు కార్డును సమర్పించాల్సి వుంటుంది.

అప్లికేషను ఫీజు కాకుండా, కోరిన సమాచారాన్ని బట్టి వాటి ప్రింటవుట్స్ కి పేజీకి రూ.2 చొప్పన చెల్లించాలి. అదనపు చార్జీలు ఎవైన వుంటే, ఆఫీసరు తన జవాబులో తెలియజేస్తారు.

ఒకవేళ పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసరు సమాచారం ఇవ్వడంలో 30 రోజులకంటే ఎక్కువ జాప్యం చేస్తే, అప్పుడు ఎటువంటి ఫీజు వసూలు చెయ్యకుండా ఉచితంగా సమాచారం ఇవ్వాల్సి వుంటుంది.

17. ఆర్.టి.ఐ దరఖాస్తుకి స్పందన లేకపోతే ఏం చెయ్యాలి ?

సమాచారం కోసం సమర్పించిన దరఖాస్తుకి సంబంధిత అధికారి నుంచి స్పందన లేకపోతే అప్పిలేట్ ఆధారిటీ కి అప్పీల్ చేసుకోవచ్చు. అన్ని పబ్లిక్ అధారిటిల తాలూకు అప్పీళ్ళను చూసేది అప్పలేట్ అధారిటి. మీ మొదటి అప్లికేషనుకు జవాబు రావాల్సిన తేది నుంచి 30 నుంచి 60 రోజుల వ్యవధిలోపల అప్పీలు చేసుకోవాలి.

18. నాకు చేరిన సమాచారం తప్పుగానో, అసంపూర్తిగానో వుంటే ఏం చెయ్యాలి ?

ఇచ్చిన సమాచారం అవాస్తవంగానో , అసంపూర్తిగానో వుంటే అప్పిలేట్ ఆధారిటికి అప్పీల్ చేసుకోవాలి. సమాధానం చేరిన 30 రోజులలోపు అప్పీలు చేయాలి. సరైన కారణాలు వున్నప్పుడు అంతకంటే ఎక్కువ జాప్యం జరిగిన కూడా అప్పీలు అంగీకరిస్తారు.

19. సమాచారాన్ని నాకు ఇవ్వడానికి తిరస్కరించవచ్చా?

తిరస్కరించవచ్చు. కొన్ని సమాచార విషయాలు ఆర్.టి.ఐ. సహాయంతో అందరితో పంచుకునే వీలులేదు. అలాంటప్పుడు సంబంధిత అధికారులు మీ అప్లికేషన్ తిరస్కరించవచ్చు. అయితే, ఆర్.టి.ఐ చట్టం కింద సదరు సమాచారం ఇవ్వ యోగ్యమైనదే అనిపిస్తే, మీరు అప్పీలు చెయ్యవచ్చు.

మీరు ఈ అప్పీలును మీకు జవాబు వచ్చిన 30 రోజుల లోగా చేసుకోవాలి.మీ అప్లికేషన్ తిరస్కరించినప్పుడు, దానికి కారణాలు, మీరు దానిపై ఎలా అప్పీలు చేసుకోవచ్చో, మీరు పంపాల్సిన అప్పలేట్ అధారిటి ,ఇవన్ని కూడా తిరస్కరిస్తున్న పబ్లిక్ అధారిటి ఇవ్వాల్సి వుంది.

20. అప్పిలేట్ అధారిటీ ఇచ్చిన సమాచారం నాకు అసంతృగా వుందనిపిస్తే నేను ఏం చెయ్యాలి ?
అలాంటప్పుడు, మీరు కేంద్ర సమాచార కమిషన్ కు లేదా, రాష్ట్ర సమాచార కమిషన్ కు రెండో సారి అప్పీలు చేయవచ్చు. మీరు మొదట పంపిన అప్పీలుకు జవాబు ఇవ్వాల్సిన సమయం అయిన తరవాత 90 రోజులలోగా రెండో అప్పీలు పంపుకోవాలి. లేదా, మొదటి అప్పీలుకు జావాబు వచ్చిన తరవాత 90 రోజులలోగా రెండో అప్పీలు పంపాలి. సరైన కారణం వున్నప్పుడు, ఈ సమయం దాటి పోయినా కూడా అప్పీలు అనుమతించబడుతుంది.

21. నేను కోరిన సమాచారాన్ని సంబంధిత రాష్ట్ర సమాచార కమిషన్/కేంద్ర సమాచార కమిషన్ గాని నిర్ణిత సమయం లో ఇవ్వాలని వున్నదా?


అటువంటి సమయ నిబంధన ఏది లేదు.

22. కోరిన సమాచారం ఇవ్వని అధికారి పై ఎం చర్యలు తీసుకుంటారు

పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసరు ఈ క్రింద వివరించిన నిర్ణయాలు తీసుకున్నప్పుడు, అతను దరఖాస్తూ స్వీకరించే వరకు,లేదా, సమాచారం ఇచ్చే వరకు కేంద్ర సమాచార కమిషన్ లేదా రాష్ట్ర సమాచార కమిషన్ రోజుకు రు .250 లు చొప్పున పెనాల్టీ విధించ వచ్చు. గరిష్టంగా రు.25,000లు వరకు పెనాల్టి వేయవచ్చు.

- సరైన కారణం లేకుండానే ఆర్.టి.ఐ. దరఖాస్తు తీసుకోవడానికి నిరాకరించడం
- నిర్ణయించబడిన సమయంలో సమాచారం ఇవ్వడానికి నిరాకరించడం
- సమాచారం కావాలని ఆలస్యంగా ఇవ్వడం
- తెలిసి కూడా తప్పుడు సమాచారం/అసంపూర్తి సమాచారం/తప్పు దోవ పట్టించే
- సమాచారం ఇవ్వడం
- అడిగిన సమాచారాన్ని అసలు లేకుండా చెయ్యడం,
- సమాచారం ఇవ్వడానికి ఏదో విధంగా అడ్డుపడడం

## 2.7.4 ఆర్.టి.ఐ ఫ్లో చార్ట్



## 2.7.5 కేంద్ర ప్రభుత్వ అప్పీల్ ఫార్మెట్

1. దరఖాస్తుదారుని పేరు చిరునామా
2. దరఖాస్తును పంపదల్చుకున్న కేంద్ర ప్రభుత్వ ప్రజా సమాచార అధికారి పేరు, చిరునామా
3. దరఖాస్తుకి జవాబు ఇచ్చిన కేంద్ర ప్రభుత్వ ప్రజా సమాచార అధికారి పేరు,చిరునామా
4. మొదటి అప్పీలేట్ అధారిటీ యొక్క పేరు , చిరునామా
5. మొదటి అప్పీల్ ను ఎవరు నిర్ణయించారు ?
6. దరఖాస్తు వివరాలు
7. ఇంత క్రితం చేసిన అప్పీల్ ఆర్డరు నంబరుతో సహా , దేనికి వ్యతిరేకంగా అప్పీల్ చెయ్యడల్చుకున్నారో ఆ వివరాలు
8. అప్పీల్ కు దారితీసిన విషయ సమగ్ర వివరాలు
9. అభ్యర్థన లేక కోరుతున్న పరిహారం
10. అభ్యర్థన లేక కోరుతున్న పరిహారానికి నేపథ్యం
11. అప్పీల్ కు సంబంధించిన ఇతర వివరాలు
12. అప్పీల్ దారుడి తనిఖీ, ధృవీకరణ

నోట్; ఇది ఇలాగే వుండాలని నిర్దేశించబడలేదు. దరఖాస్తు ఇలా వుండని కారణంగా తిరస్కరించడానికి వీలులేదు.

లింక్; అప్పీల్ ఫార్మేట్ కూడా సమాచార హక్కులో ఒక భాగం . (2012) దీనిని మీరు ఈ క్రింది లింక్ ద్వారా చూడగలరు.

http;//ccis.nic.in/WriteReadData/CircularPortal/D2/D02rti/1 35 2009-IR-1, pdf

## 3. నిరంతరం లభ్యమయ్యే ఇంధనాలకు మళ్లింపు

నిరంతర శక్తి అనేది సూర్యుడు, గాలి, మొక్కలు మరియు నీరు లాంటి సహజ వనరుల నుంచి వస్తుంది. ఇది ఎప్పటికీ తరిగిపోని సురక్షిత శక్తిని విడుదల చేస్తుంది.ఇందులో మన్న పర్యావరణ, ఆర్థిక ప్రయోజనాలు ఈ కింది విధంగా మన్నాయి.

- ∑ పర్యావరణ కాలుష్యం పెంచకుండా, గాలిలోకి కలుషితమైన వాయువులు వదలకుండా ఎనర్జీని మత్పత్తి చేయడం.
- ∑ దిగుమతి ఇంధనాల మీద ఎక్కువగా ఆధారపడకుండా, ఎనర్జీని వివిధ రంగాలకి మళ్ళించడం.
- ∑ ఆర్థిక అభివృద్ధి, మత్పత్తి, స్థాపన మొదలయిన రంగాలలో మద్యోగ అవకాశాలు.

### 3.1 నిరంతర శక్తి

**సౌర శక్తి** సూర్య కిరణాలనించి మత్పాదన అయ్యే గృహాలకి విద్యుత్తు, వేడి నీళ్ళు,వేడిమి చల్లదనం అందించి, ఇతర వాణిజ్య వ్యాపార రంగాల ముపయోగాలకి పనికి వస్తుంది.

**పవన శక్తి** వాయువులో గల శక్తినించి విద్యుత్తు మత్పాదన అయ్యే బ్యాటరి ఛార్జింగుకి, నీరు తోడడానికి , ధాన్యం దంచడానికి ముపయోగపడుతుంది. ఎక్కువ టర్బైన్లు దగ్గర దగ్గరగా ఏర్పాటు చెయ్యడం ద్వారా గాలి కేంద్రంగా రూపొంది పవన శక్తి ద్వారా ఎక్కువ స్థాయిలో విద్యుత్తు ఉత్పత్తి అమతుంది.

**జీవ రాశి మొత్తం శక్తి** (Biomass energy): చెట్లు, అడమల మరియు వ్యవసాయ వ్యర్థాలు, మునిసిపల్ మరియు వాణిజ్య ఆర్గానిక్ వ్యర్థాలను ముపయోగించి శక్తిని మత్పత్తి చేస్తుంది. ఉదాహరణకి మన పూర్వీకులు వేలాది సంవత్సరలనించి చెక్కని ముపయోగించి వేడిమి పుట్టించేవారు.

**జలశక్తి**: పారే నీటి నించి విదుత్తు మత్పత్తి అమతుంది. పెద్ద, చిన్న తరహా జల విద్యుత్తు ఉత్పత్తి సాంకేతిక పరిజ్ఞానం ముంది .

**భూ ముష్ణ శక్త** (geo- thermal energy): భూమి నించి వచ్చే ముష్ణముతో శక్తి మత్పత్తి అమతుంది. భూమి ఉపరితలము నుంచి , భూమి ఉపరితలానికి కొన్ని మైళ్ళ లోతున ఉ న్న వేడి శిలలు, వేడి నీటి వరకు భూముష్ణ శక్తి మత్పత్తికి వనరులుగా మన్నాయి.

సముద్ర శక్తి: రెండు రకాలైన శక్తి మత్పత్తి చేస్తుంది – సూర్యుని తాపము నించి ఉష్ణ శక్తి, తరంగాలు, అలల శక్తి నించి యాంత్రిక శక్తి. భూమి గోళం సుమారు 70% వరకూ సముద్రముతో నిండి ముంది. కామన సూర్యుని ముష్ణ శక్తిని సేకరించడానికి చాలా అనుమగా ముంటాయి. సూర్యుని వేడి సముద్రం మీదున్న ఉపరి తల జలాల్నివెచ్చబరుస్తుంది. దీనివల్ల లోపలి నీటికి, పై నీటికి వ్యత్యాసం ముంటుంది. ఈ ఉపరితల ఉష్ణ జలాల వల్లనే థర్మల్ శక్తి పుడుతుంది.

## 3.2 నిరంతర శక్తి విద్యుత్ ప్రాజెక్టులు

### 3.2.1 తక్కువ స్థాయి లో

ఈ నిరంతర శక్తి విద్యుత్ ప్రాజెక్టులు లేక తత్సంబంధ వాహకాలు భవనాల మీద అమర్చుతారు. ఇటువంటి చిన్న తరహా సాంకేతిక విద్యుత్తు ప్రాజెక్టులు స్థానికంగా వికేంద్రీకరించబడి వుంటాయి. ( ఉదాహరణకు అపార్టుమెంట్లలో , ఇండస్ట్రియల్ ప్లాంట్స్ లో , రిక్రియేషన్ సెంటర్స్ మరియు లోకల్ కమ్యూనిటీ ప్రాంతాల్లో విద్యుత్తు వినియోగానికి, గదులు చల్లబరచడానికి, నీటిని వేడి చెయ్యడానికి, ఇంకా ఇతర అవసరాలకు ఉపయోగ పడుతుంది.

ఈ చిన్న తరహా నిరంతర శక్తి నుపయోగించే పరిశ్రమలు మూడు రకాలుగా వున్నాయి. 1). ఒకదానితో కాని, ఎక్కువ వాటితో గాని కలిసి వున్నది, 2).జిల్లా అంతటికి ఉష్ణ శక్తి,లేదా చల్లదనాన్ని ఏర్పరిచేవి,3). గ్రిడ్ సిస్టంకు ప్రత్యామ్నాయంగా అవసరమైనప్పుడు ఉపయోగించేవి.

**కొన్ని చిన్న తరహా సాంకేతిక పరమైనవి:**



భవనాల పైన ఉపయోగించ
సోలార్ సిస్టమ్స్ (రూఫ్ టాప్ సోలార్):
సోలార్ విద్యుత్తు సిస్టమ్స్ లో ఫోటో
వోల్టాయిక్ పానెల్స్ భవనాల
పై అంతస్తు నెలకొల్పుతారు. ఇవి సూర్య
కాంతిని విద్యుత్తుగా మారుస్తాయి.

**చిన్న తరహా గాలి మరలు:**



చిన్న పరిశ్రమలకు, నివాస ప్రాంతాల
అవసరాలకు సరిపడ విద్యుత్తు
ఉత్పత్తి చేసే చిన్న గాలి మరలు.
ఇవి 100 kw కన్నా తక్కువ సామర్ధ్యం కలవి.
సాధారణంగా 1-10 kw మధ్యలో వుంటాయి.

**గృహ అవసరాలకు సోలార్ వాటర్ హీటర్లు:**



సోలార్ వాటర్ హీటర్స్ ఇళ్ళలో వేడి నీళ్ళ
సరఫరాకు వాడుతున్నారు. వీటిలో
సూర్య రశ్మిని పీల్చుకునే పానెల్స్ ఇళ్ళ
పై కప్పు పై బిగిస్తారు.ఇవి నీళ్ళను వేడి చేస్తాయి.
ఒక టాంకర్లోకి పంపుతాయి. వాతావరణం
మబ్బులుగా వున్నప్పుడు, నీటిని వేడి
చేసేందుకు ఎలెక్ట్రానిక్ బూస్టర్ లేదా గ్యాస్ తో
కలిపి ఉండవచ్చు.

**హీట్ పంపులు:**



మీకు అక్కరలేని వేడిని ఇంట్లోంచి
,లేదా మరొక చోటు నుంచి తీసేసి
నీటిలోకి పంపుతాయి. ఇంటిలోని
వేడి,లేదా వాతావరణం సూర్య రశ్మి
వల్ల వేడెక్కుతుంది కనుక ,నీటిని
ఇలా వేడి చెయ్యడం ఒక రకంగా
సోలార్ హట్ వాటర్ అవుతుంది.

### వ్యాపార పరంగా పారిశ్రామిక అవసరాలకు సోలార్ వాటర్ హీటర్లు

సోలార్ ధర్మల్ సిస్టమ్స్ పట్ల ఇప్పుడు పెరుగుతున్న ఉపయోగాలలో, వ్యాపార పరంగా, పారిశ్రామికంగా చిన్న సంస్థలలో వాడుక పెరిగింది. ఉదా: ఆస్పత్రులు,లాండ్రీలు, స్కూళ్ళు, అనేక కుటుంబాలు నివసించే ఇళ్ళలో

### సోలార్ కూలింగ్ సిస్టమ్స్



సోలార్ కూలింగ్ సిస్టమ్స్ అంటే ఎయిర్ కండిషనింగ్ కోసం సోలార్ పవర్ ఉపయోగించడం. పాసివ్ సోలార్ (ఇళ్ళలోఅద్దాల నుంచి సూర్య రశ్మి ని పీల్చుకుని అవసరమైన సమయాలో వెచ్చదనాన్ని,వేసవిలో వేడిమి పరిమితి మించకుండా నియంత్రించడం లాంటివి), సోలార్ ధర్మల్ ఎనర్జీ( సూర్య రశ్మి ని పీల్చుకుని, దాని వేడితో ఇళ్ళలో, పరిశ్రమల్లో నీటిని, గాలిని వేడి చెయ్యడం ), ఫోటో వోల్టైక్ కన్వర్షన్ (సూర్య రశ్మిని సరాసరి విద్యుత్తుగా మార్చడం)-ఇలాంటి వాటి ద్వారా సోలార్ కూలింగ్ చేయ వచ్చు.

### 3.2.2. నిరంతరం లభ్యమయ్యే శక్తి నుపయోగించే భారీ విద్యుత్ ప్రాజెక్టులు

ఇలాంటి నిరంతరం లభ్యమయ్యే శక్తి నుపయోగించే భారీ విద్యుత్ ప్రాజెక్టులు నెలకొల్పి విద్యుత్తు గ్రిడ్ కు అనుసంధానం చేయ వచ్చు. నిరంతరం లభ్యమయ్యే శక్తి నుపయోగించే ప్రాజెక్టులు గాలి మరల నుపయోగించి, జీవ రాసి నుంచి, సూర్య రశ్మి నుపయోగించి (ఒక MW పైగా), చిన్న తరహా జలవిద్యుత్తు (25 MW కన్నా తక్కువ)-ఇవన్నీకుడా ప్రైవేటు వ్యక్తుల పెట్టుబడితో స్థాపించేవే. యూనిట్ ధర రాష్ట్ర విద్యుత్ రెగ్యులేటరి కమిషన్ వారిచే నిర్ణయించ బడుతుంది.

### 3.2.3. సాముదాయక ప్రజోపయోగాల కోసం- విద్యుత్ పంపిణి వికేంద్రీకరణ (డి.డి.జి):




Solar Power Plant



Wind Power Plant



Biomass Plant



Small Scale Hydro Power Plant

డి-సెంట్ర లైజుడు డిస్ట్రిబ్యూటెడ్ జెనరేషన్(డి.డి.జి.) లో, వికేంద్రీకరణ విధానంలో, చిన్న,విడిగా ఉండే గ్రిడ్ తో అనుసంధానం లేని రెన్యువబుల్ ఎనర్జి సిస్టమ్స్ కలిసి డి.డి.జి.అమతాయి. ఇవన్నీ విద్యుత్ శక్తిని ఉపయోగించే చోటే ఉంటాయి. దూరం వల్ల గాని, లేక అసలు ఎలెక్ట్రిసిటితో అనుసంధానం లేని పల్లెలకు ఇవి చాల ఉపయోగిస్తాయి. ప్రాంతీయ ఉపాధి అవకాశాలకు, ఆయా ప్రాంతాలలో వ్యర్థాలను తిరిగి ఉపయోగించడానికి, ఆప్రాంత నివాసుల పర్యవేక్షణ లో ప్రాథమిక సౌకర్యాలు, వినియోగించే శక్తి (ఎనర్జి) ఉంటాయి గనుక ఉపయోగకరం.

ఈ డి.డి.జి. విధానం ఒకే శక్తి వనరు నుపయోగించేది కావచ్చు. లేదా,రెండు అంత కన్నా ఎక్కువ వనరుల నుపయోగించేది కావచ్చు (ఉదాహరణకు గాలి మరలు, సూర్య శక్తి) సాంప్రదాయ విద్యుత్తుకు ఒక ప్రత్యామ్నాయంగా,లేదా, దానికి పొడిగింపుగా ఈ డి.డి.జి. ఉపయోగ పడుతోంది. ఈ విద్యుత్తు యూనిట్లు, వినియోగదారుల వైపు నుంచి నెట్వర్కు కు అనుసంధానమై ఉంటాయి. ఈ విధానంలో విద్యుత్తు వాహకాలలో, పంపిణిలో నష్టాలు తక్కువ.



Distributed Solar Plant



Distributed Biogas Plant



Distributed Wind Plant

## 3.3. నిరంతరం లభ్యమయ్యే శక్తి ఇంధనాలుగా(ఆర్. ఇ. ) పనిచేసే ప్రాజెక్టులకు ప్రోత్సాహకాలు, విధానాలు

- **నిరంతర శక్తి ఇంధన శాఖ ప్రామాణికాలు (ఆర్.పి.ఎస్.):**
  మన దేశంలో రాష్ట్ర ప్రభుత్వాలు నిరంతరం లభ్యమయ్యే ఇంధనాల వినియోగాన్ని ప్రోత్సాహించే దిశగా కొన్ని ప్రామాణికాలు ఏర్పరిచాయి. అవి ఏ ) విద్యుత్తు సరఫరా కంపెనీలు తమ ఉత్పత్తి లో కొంత శాతం నిరంతర శక్తి వినియోగించి ఉత్పత్తి చెయ్యాలి. బి) విద్యుత్తు డిస్ట్రిబ్యూషన్ కంపెనీలు నిరంతర శక్తి ఇంధన ప్రాజెక్టుల నుంచి కొనుగోలు చెయ్యాలి. రాష్ట్ర ప్రభుత్వాలు దీని కోసం నిరంతర శక్తి ఇంధన ప్రాజెక్టుల దగ్గర నుంచి మార్కెట్‌లో ఉన్న ఖరీదు కన్నా, నిర్ణయించిన ఎక్కువ రేటు వినియోగదార్లు చెల్లించే విధంగా నిర్ణయిస్తున్నాయి. ఉపయోగించే నిరంతర శక్తి ఇంధనం మీద ఆధారపడి రేట్లను నిర్ణయిస్తున్నప్పటికి, ఈ ప్రాజెక్టులకు ఆదాయం క్రమ పద్ధతిలో వస్తుంది.

- **రెన్యుబుల్ ఎనర్జీ సర్టిఫికెట్స్ (RECs):**
  విద్యుత్తు ఉత్పత్తిని రెన్యుబుల్ ఎనర్జీ దిశగా మళ్ళించడానికి ప్రోత్సాహకాలుగా రెన్యుబుల్ ఎనర్జి సర్టిఫికెట్స్ విడుదల చెయ్యడం జరుగుతోంది. ఇవి నిరంతర శక్తి ఇంధనాలు(ఆర్.ఇ )వాడే ప్రాజెక్టుల సాంకేతిక నైపుణ్యం, పర్యావరణ కాలుష్య కారక లక్షణాలు (ఎన్విరాన్‌మెంటల్ ఎట్రిబ్యుట్స్--ఉత్పత్తిలో వెలువడే పదార్థ వ్యర్థాలు , థర్మల్ డిశ్చార్జ్, వేస్ట్ డిశ్చార్జి) లపై జారి చేస్తారు. విద్యుత్తు ఉత్పత్తికి దీనికి సంబంధం లేదు. ఆర్.ఇ.సి. సాంకేతిక నైపుణ్యం, పర్యావరణ ఎట్రిబ్యుట్స్ పైన జారి చేస్తారు. అంటే, దీనిలో రెండు విషయాలు వ్యాపారానికి ,లేదా అమ్మకానికి ఉన్నట్లు. ఒకటి ఆర్.ఇ.సి. సర్టిఫికేటు, రెండోది ఉత్పత్తి అయ్యే విద్యుత్తు. ఒక ఆర్.ఇ.సి., రెన్యువబుల్ ఎనర్జి నుంచి ఉత్పత్తి అయిన 1 MWh శక్తికి సమానం. వ్యాపారంలో, పెట్టుబడి పెట్టడంలో ఆసక్తి మన్నవాళ్ళు ఆర్.ఇ.సర్టిఫికెట్లు తీసుకోవడానికి ఆర్.ఇ. పవర్ ఉపయోగించాలని లేదు.

- **నెట్ మీటరింగ్:**
  నెట్ మీటరింగ్ విధానంలో ఇళ్ళ ,భవనాలపై ఫోటో వోల్టాయిక్ పానెల్స్ ,లేక గాలి మరలు ఉపయోగించి ,వినియోగదారులే విద్యుత్తు ఉత్పత్తి చేసి, గ్రిడ్ కు సరఫరా చేస్తారు. అలా సరఫరా చేసిన విద్యుత్తుకి వినియోగదారుడికి పరిహారం అందజేస్తారు . వినియోగదారుడి మీటరు, అతను వాడిన విద్యుత్తు, గ్రిడ్ కు పంపిన విద్యుత్తు రెండు కూడా లెక్క కట్టేలా మంటుంది. వినియోగదారుడి అవసరాలకు తగినంత విద్యుత్తు ఉత్పత్తి కానప్పుడు,గ్రిడ్ నుంచి తీసుకోవచ్చు.

- **ఓపెన్ యాక్సెస్ :**
  ఒక మెగా వాట్ (Mw) ఆ పైన లోడ్ కనెక్షన్ నుండి , ఎక్కువ విద్యుత్తు వాడే విద్యుత్ వినియోగదార్లు ఓపెన్ మార్కెట్లో,లేదా ఆర్.ఇ. వనరుల నుంచి తక్కువ రేటులో కొనేందుకు ఓపెన్ యాక్సెస్ వీలు కల్పిస్తుంది. ఎలెక్ట్రిసిటి యాక్టు 2003 ప్రకారం, సర్చార్జి మొదలైనవి కట్టి, ఓపెన్ యాక్సెస్ వినియోగదార్లు లైసెన్స్ మన్న ట్రాన్స్మిషన్ డిస్ట్రిబ్యూషన్ నెట్ వర్క్స్ లైన్లు ఉపయోగించుకునే అవకాశం కల్పిస్తున్నది. ప్రస్తుతం మన్న విద్యుత్తు విధానంలో మోనోపలీ తగ్గించి , పోటి పడుతున్న అనేక కంపెనీలలో తమ ఇష్ట ప్రకారం విద్యుత్తు కొనే వీలు వినియోగదారులకు కలుగుతోంది. దెబ్బ తిన్న టెక్స్ టైల్ పరిశ్రమ,సిమెంటు పరిశ్రమ, స్టీల్ పరిశ్రమ యూనిట్లు లాంటి పెద్ద పరిశ్రమలకు క్రమ పద్ధతిలో, సరైన రేటుకు విద్యుత్తు అందజేయడంలో ఇది ఉపయోగపడుతోంది. అంటే కాదు, విద్యుత్తు ఉత్పత్తి సంస్థల బిజినెస్ కూడా పెరుగుతుంది.

- **సబ్సిడీలు:**
  గ్రాంట్లు, లోన్లు, తగ్గింపు ధరలు, టాక్సు రాయితీ లాంటి డబ్బు రూపేణా ప్రోత్సాహకాలు నిరంతర శక్తి ఇంధన ప్లాంట్ల కు ఇవ్వడంజరుగుతోంది. ఇవన్నీ రాష్ట్ర ప్రభుత్వాలు, ఇండియన్ రెన్యువబుల్ ఎనర్జీ డెవలప్మెంట్ ఏజెన్సీ ద్వారా న్యు అండ్ రెన్యువల్ ఎనర్జి మంత్రిత్వ శాఖ ఈ సబ్సిడీలు అందిస్తున్నది.

- **ఉత్పత్తి ప్రామాణికంగా ఇచ్చే రాయితీలు (జెనరేషన్ బేస్డు ఇన్సెంటివ్స GBI):**
  మరింత ఎక్కువ విద్యుత్తు ఉత్పాదనను ప్రోత్సాహించేందుకు భారత ప్రభుత్వం గ్రిడ్ కు పవర్ సరఫరా చేసే ప్రాజెక్టుల( గాలి మరలనుపయోగించి, సూర్య రశ్మి నుపయోగించి విద్యుత్తు ఉత్పత్తి చేసేవి) కు మరో రాయితీ ప్రవేశపెట్టింది. గ్రిడ్ కు సరఫరా చేసే విద్యుత్తుకు నిర్ణయించిన ఖరీదు ఇవ్వడమే కాక, గాలి మరల నుపయోగించి, సూర్య రశ్మి నుపయోగించి విద్యుత్తు ఉత్పత్తి చేసే ప్రాజెక్టులకు ప్రభుత్వం అదనంగా రాయితీ ఇస్తుంది. దీని ప్రకారం, గాలిమరల నుపయోగించి ఉత్పత్తి చేసే విద్యుత్తును గ్రిడ్కు సరఫరా చేసినప్పుడు యూనిటుకు రూ.0.50 ల చొప్పున చెల్లిస్తుంది. కాల పరిమితి కనీసం నాలుగు సంవత్సరాల నుంచి పది సంవత్సరాల వరకు. అల్లాగే చెల్లింపు పరిమితి కుడా ఒక MW విద్యుత్తుకు రూ.100 లక్షలు గా నిర్ణయించారు.

- **యాక్సెల్రేటెడ్ డిప్రిషిఎషన్:**
  ఒక కంపెనీలో ఆర్థిక లెక్కల (ఫైనాన్షియల్ అక్కౌంటింగ్) కోసం గాని ,టాక్సు విధానాలకోసం గాని ఆస్తుల విలువ త్వరగా తగ్గించేందుకు (డిప్రిషిఎషన్), అక్కౌంటింగ్ పద్ధతి నుపయోగిస్తారు. అలా ప్రతి సంవత్సరం ఆ ఆస్తుల విలువ తగ్గింపు జరిగిపోయిన సంవత్సరంకన్నా ఎక్కువ ఉంటుంది. దీనివల్ల ఫైనాన్షియల్ అక్కౌంటింగ్ లో ఉపయోగం ఏమిటంటే, ప్రతి సంవత్సరం ఆ ఆస్థి ఎంత బాగా ఉపయోగపడుతోందో తెలుస్తుంది. ఇక టాక్సు విషయానికొస్తే, ప్రతి సంవత్సరం ఈ డిప్రిషిఎషన్ పెరగడం వల్ల, టాక్సు తగ్గుతుం ది. పెరుగుతున్న బిజినెస్ వల్ల వచ్చే లాభాలకు టాక్సు ఎక్కువ కట్టకుండా ఈ డిప్రిషిఎషన్ ఉపయోగపడుతుంది. అందువల్ల, బిజినెస్ కు ఒక ప్రోత్సాహకంగా ,మరిన్ని ఆసతులు కొనే వీలు కల్పిస్తున్నది.

  సూర్య రశ్మి నుపయోగించి విద్యుత్తు ఉత్పత్తి చేసే ప్రాజెక్టుల విషయంలో, అవి మార్కెట్లో నిలదొక్కుకునేందుకు, ప్రాజెక్టు పనిచెయ్యడం మొదలుపెట్టిన మొదటి సంవత్సరమే 80% డిప్రిషిఎషన్ లెక్కల్లో చూపించడానికి భారత ప్రభుత్వం అనుమతి ఇచ్చింది.

**ఎలెక్ట్రిసిటి యాక్ట్ 2003,జాతీయ ఎలెక్ట్రిసిటి విధానం 2005, జాతీయ టారిఫ్ విధానం లలో నిరంతరం శక్తి ఇంధనాల గురించ**

| | |
|---|---|
| **ఎలెక్ట్రిసిటి యాక్ట్ 2003** | ఉపోద్ఘాతం (పేజ -1 )<br>విద్యుత్ ఉత్పత్తి, సరఫరా,పంపిణి ,వ్యాపారం, వినియోగం వీటికి సంబంధించిన చట్టాలు, పర్యావరణ కాలుష్య కారకం కాకుండా, విద్యుత్ పరిశ్రమ అభివృద్ది దృష్టిలో ఉంచుకుని----, ఉద్దేశించిన ఫలితాలు ఇచ్చే విధంగా, పర్యావరణ కనుగుణంగా -- |
| **రెన్యువబుల్ ఎనెర్జి ప్రోత్సాహిస్తూ శాసనాలు** | ఆయా కమీషన్లు విధించిన నిబంధనల ప్రకారం విద్యుత్తు ఉత్పత్తి దారుడు,లేదా లైసెన్స్ పొందిన వారు, లేదా వినియోగదారుడు, విద్యుత్తు సరఫరా (ట్రాన్స్మిషన్) లైన్లను ,లేక పంపిణి విధానాన్ని, లేదా ఈ లైన్ల విధానంతో సంబందించిన సౌకర్యాలు కాని ఎటువంటి తేడా, పక్షపాతమూ లేకుండా అందుబాటులో ఉండాలి.<br>ఎలెక్ట్రిసిటి చట్టం 2003 సెక్షన్ 86 (1) (e) రాష్ట్ర కమీషన్ గ్రిడ్ తో సంబంధం ఏర్పరచడమే కాక, ఎవరికైనా విద్యుత్తు అమ్మేలా అవకాశం కల్పించాలి. నిరంతర శక్తి ఇంధన ప్రాజెక్టులు విద్యుత్తు స్వంతంగా గాని, వేరొక వ్యక్తి/సంస్థతో గాని విద్యుత్తు ఉత్పత్తి చేసేందుకు ప్రోత్సాహించాలని నిర్దేశిస్తోంది. అంతే కాక, విద్యుత్తు పంపిణి లైసెన్స్ ఉన్న పంపిణిదారుడు, ఆ ప్రాంతంలో వాడబడే మొత్తం విద్యుత్తులో కొంత శాతం ఆర్.ఇ. విద్యుత్తు కొనాలని నిర్దేశిస్తోంది.<br>సెక్షన్ 61 (h ) ఆయా సందర్భాల్లో కమీషన్లు నిర్దేశించిన షరతులు ప్రకారం విద్యుత్తు టారిఫ్ నిర్ణయించడం జరుగుతుంది.---అలా నిర్ణయించడంలో ఈ కింది విధానాలు అనుసరించాలి........<br>(h) నిరంతర శక్తి ఇంధన ప్రాజెక్టులు తమంత తాముగా, లేదా మరొకరితో కలిసి విద్యుత్తు ఉత్పత్తి చేయడం ప్రోత్సాహించాలి<br>i) జాతీయ ఎలెక్ట్రిసిటి విధానం మరియు టారిఫ్ విధానం |
| **జాతీయ ఎలెక్ట్రిసిటి విధానం** | "5.2.20 సాంప్రదాయేతర శక్తి వనరుల ముఖ్యంగా చిన్న తరహా జల విద్యుత్తు, గాలి మరలు, బయోమాస్ ప్రాజెక్టుల సామర్థ్యం మేరకు పూర్తిగా విద్యుత్తు ఉత్పత్తి చెయ్యాలి. ఆవిధంగా అదనంగా ఉత్పత్తి సాధించాలి. మొత్తం విద్యుత్తు ఉత్పత్తిలో సాంప్రదాయేతర శక్తి వనరుల నుంచి విద్యుత్తు ఉత్పత్తి శాతం ఎక్కువ చెయ్యాలని, ప్రైవేటు సెక్టార్ లో ప్రోత్సాహకాలు ఇవ్వడం చెయ్యబోతున్నారు." |
| **జాతీయ ధరల విధానం** | 6 .4 "ధరల విషయంలో సంప్రాదాయ పద్ధతులలో ఉత్పత్తి అయ్యే విద్యుత్తు ధర తో, నిరంతర శక్తి ఇంధనంగా విద్యుత్తు ఉత్పత్తి చేసే కంపెనీలు పోటీ పడేందుకు కొంత కాలం పడుతుంది. అందువల్ల, ఆర్.ఇ. విద్యుత్తును ఆయా సందర్భాలలో కమీషన్లు నిర్ణయించిన ప్రత్యేక ధరల ప్రకారం పంపిణి సంస్థలు కొనాల్సి ఉంది.<br>2.లైసెన్సు ఉన్న పంపిణి సంస్థలు వారి మున్ముందు అవసరాల కోసం విద్యుత్తు కొనుగోలు చెయ్యడం పోటి దారులతో వేలంలో కొనుగోలు చెయ్యాలి. ఒకే రకమైన సాంప్రదాయేతర ఇంధన ప్రాజెక్టుల నుంచి ఈ వేలంలో ఉత్పత్తి దార్లు పాల్గొంటారు." |

## నిరంతర శక్తి ఇంధన ప్రాజెక్టులను ప్రోత్సాహిస్తున్న సంస్థలు

| సంస్థ | విషయం | వివరాలు | అడ్రసు |
|---|---|---|---|
| న్యు అండ్ రెన్యువబుల్ ఎనర్జీ మంత్రిత్వ శాఖ (MNRE) | కొత్తది, మరియు నిరంతర శక్తి ఇంధన విషయాలలో ప్రధానమైన మంత్రిత్వ శాఖ | పరిశోధన, డిజైన్,అభివృద్ది, కొత్త, నిరంతర శక్తి ఇంధనాల వినియోగంతో, పద్ధతులతో యాంత్రిక ఉత్పత్తి మరియు వినియోగం, సరఫరా, తీసుకు వెళ్ళే వీలైనవి, స్థిరంగా ఒకే చోట ఉంచేవి, పల్లెలలో, పట్టణాలలో, పరిశ్రమలలో, వ్యాపార రంగాలలో ఉపయోగించేవి మొదలైన వాటికి అవకాశాలు అందజేస్తుంది. | బ్లాక్ నెం.14,CGO కాంప్లెక్స్ ,లోధి రోడ్,న్యూ ఢిల్లీ -110003 ,ఇండియా<br>ఫోన్ :+91-11 – 24362772<br>ఈ మెయిల్<br>secy-mnre@nic.in |
| భారతీయ నిరంతర శక్తి ఇంధన అభివృద్ది శాఖ (IREDA) | నిరంతర శక్తి ఇంధన ప్రాజెక్టులకు, శక్తి (విద్యుత్తు) నాణ్యత/ పొదుపు చేసే ప్రాజెక్టుల స్థాపనకు, అబివృద్దికి కృషి చెయ్యడం ఆర్థిక సహాయం కూడా అందిస్తుంది. | ప్రత్యక మైన సందర్భాలలో విద్యుత్తు ఉత్పత్తి ప్రాజెక్టులకు,లేదా కొత్తవి, నిరంతర శక్తి ఇంధన ప్రాజెక్టులకు, మరియునాణ్యమైన శక్తి ఉత్పత్తి చెయ్యడంద్వార శక్తి పొదుపు సొకములకు ఆర్థిక సహాయం అందిస్తుంది. | మూడవ ఫ్లోర్, ఆగస్టు క్రాంతి భవన్, భికైజి కామా పాలస్ న్యూ ఢిల్లీ -110066<br>ఫోన్:+91 -11 -26717400 -413<br>ఫాక్స్ : +91 11 26717416<br>ఈ మెయిల్ :<br>cmd@ireda.gov.in |

| సంస్థ | విషయం | వివరాలు | అడ్రసు |
|---|---|---|---|
| నిరంతర శక్తి ఇంధన అభివృద్ధి ఏజెన్సి | రాష్ట్ర స్థాయిలో రెన్యువబుల్ ఎనర్జి ప్రోత్సాహించే ప్రధాన సంస్థ.<br>ఎనర్జి మంత్రిత్వ శాఖ గొడుగు కిందే ఉంటుంది. ఆ సంస్థ విధానాలు, రాష్ట్ర ప్ర భుత్వ విధానాలు కలిసి ఈ సంస్థ కు మార్గ దర్శకాలు | కొత్త మరియు ,నిరంతర శక్తి ఇంధన వాడకాన్ని ప్రోత్సాహిస్తూ, అలాంటి ప్రాజెక్టుల స్థాపనకు కృషి చేస్తూ<br>శక్తి/ విద్యుత్తు ఆదా చేయుటను ప్రోత్సాహించుట, నిరంతర శక్తి ఇంధనాలపై, వాటి అభివృద్ధిపై పరిశోధన లకు ప్రోత్సాహించుట | తమిళనాడు ఎనర్జీ డెవలప్మెంట్ ఏజెన్సీ<br>ఇ.వి.కె.సంపత్ మాలిగై ,5 వ ఫ్లోర్ ,నెం.68,కాలేజి రోడ్,చెన్నై-600006<br>ఫోన్: (044) 28224830& 28236592<br>ఫాక్సు:28222971<br>ఈ మెయిల్ : info@teda.in<br>కర్ణాటక రెన్యువబుల్ ఎనర్జి డెవలప్మెంట్ ఏజెన్సి<br>నెం.39,శాంతిగ్రుహ ,భారత్ స్కౌట్స్ &గైడ్స్ బిల్డింగ్ పాలస్ రోడ్<br>ఫోన్:(080)22207851/222081 09/9480691041<br>ఫాక్సు: 080-2225739<br>ఈ మెయిల్ : kredlnce@yahoo.co.in<br><br>కేరళ ఏజెంసి ఫర్ నాన్ కన్వెంషనల్ ఎనర్జీ & రూరల్ టెక్నాలజీ<br>పోలీస్ పెరేడ్ గ్రౌండ్,థైకాడ్ , తిరువనంతపురం -695014<br>ఫోన్: (047)2329854, 2338077,2334122, 2333124& 2333124<br>Fax: (047)2329853<br>ఈ మెయిల్ : director@anert.in<br>ఆంధ్ర ప్రదేశ్ : నాన్ కన్వెంషనల్ ఎనర్జీ డెవలప్మెంట్ కార్పోరేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ లిమిటెడ్ (ఎన్ఇ డి సి ఏ పి –NEDCAP)<br>5-8-207/2పిస్గా కాంప్లెక్స్ నాంపల్లి,హైదరాబాద్ 500001<br>ఫోన్: (040)23202391<br>ఫాక్స్: (040)23201666<br>ఈ మెయిల్ info@nedcap.gov.in nedcap@ap.nic.in |

| సంస్థ | విషయం | వివరాలు | అడ్రసు |
|---|---|---|---|
| రాష్ట్ర విద్యుత్ రెగ్యులేటరి కమిషన్ | విద్యుత్తు టారిఫ్ ను హేతు బద్ధంగా చేయడం, సబ్సిడీల విషయంలో స్పష్టమైన విధానాలు, సమర్థ వంతము, పర్యావరణానికి హాని చెయ్యని విధానాలు, వాటికి సంబంధించిన మరే ఇతర విషయాలు | సెక్షన్ 84 (1)(ఇ) ఎలెక్ట్రిసిటి రెగ్యులేటరి కమీ షన్ రెన్యువబుల్ ఎనర్జీని ప్రోత్సాహించాలని నిర్దేశిస్తోంది. | తమిళనాడు:<br>నెం.19ఏ,రుక్మిణి లక్ష్మీపతి సలాయ్, ఎగ్మోర్, చెన్న -600 008<br>ఫోన్: (044)28411376,28411378,28411379<br>ఫాక్స్: (044)28411377<br>ఈ మెయిల్: tnerc@nic.in<br>కర్నాటక :<br>6,7 వ అంతస్తులు,మహాలక్ష్మీ చాంబర్స్,<br>#9/2,ఎం.జి.రోడ్,బెంగుళూరు-560 001<br>ఫోన్: (080)25320213/214, 25320339, 25323765<br>ఫాక్స్: 080- 25320338<br>ఈ మెయిల్: kerc35@bsnl.in<br>ఆంధ్రప్రదేశ్ :<br>4 ,5వ అంతస్తులు,11-4-660, సింగరేణి భవన్,రెడ్ హిల్స్, హైదరాబాద్-500 004<br>ఫోన్: (040)23397381<br>ఫాక్స్: 040-23397378, 23397489<br>ఈ మెయిల్ : chmn@aperc.gov.in<br>కేరళ:<br>కె.పి.ఎఫ్.సి. భవన్,సి.వి.రామన్ పిళ్లే రోడ్, వేళాయంబలం, తిరువనతపురం,కేరళ-695010<br>ఫోన్: (0471)2735544<br>ఫాక్స్: 0471-2735599<br>ఈ మెయిల్ : kserc@erckerala.org |

## అనుబంధం A;  ఫారం 1 నమూనా

1. ప్రాధమిక సమాచారం

- ప్రాజెక్ట్ పేరు
- స్వభావం
- ప్లాంట్ సామర్ధ్యం
- ప్లాంటుకు సమీప పట్టణం, నగరం, రైల్వే స్టేషన్, ఎయిర్ పోర్ట్, ఎంత దూరంలో వున్నాయో ఆ వివరం
- గ్రామ పంచాయితీ, జిల్లా పరిషత్, మునిసిపల్ కార్పొరేషన్, లోకల్ బాడీ తాలూకు పోస్టల్ చిరునామా మరియు కాంటాక్ట్ నంబర్లు
- కింది చట్టాల ప్రకారం ప్రాజెక్ట్ కు అనుమతి అవసరం అయితే సంబంధించిన వివరాలు,
  - a. అటవీ సంరక్షణ చట్టం ;  1980
  - b. వన్య మృగ సంరక్షణ చట్టం ; 1972
  - c. సి. ఆర్. జెడ్ ( కోస్టల్ రెగ్యులేటరీ జోన్ ) నోటిఫికేషన్ ; 1991
- ప్రత్యామ్నాయ ప్రాంతాలు ఏవైనా వుంటే వాటి భౌగోళిక వివరాలు
- అనుబంధ ప్రాజెక్టులు, సమర్పించిన దరఖాస్తు ఫారం వివరాలు
- అభ్యర్ధి పేరు, చిరునామా, మరియు హెూదా వివరాలు
- ప్రాజెక్టు సైట్ కి సంబంధించిన ప్రభుత్వ ఆర్డర్, పాలసీ వివరాలు
  - a. అటవీ భూమి
  - a. ప్రాజెక్ట్ లేదా ప్రాంతానికి సంబంధించి ఏవైనా  వివాదాలు వుంటే వాటి వివరాలు

2. యాక్టివిటీ వివరాలు

- నిర్మాణం
- ప్రాజెక్టు నిర్వహణ లేక నిలుపుదల సంబంధించించిన వివరాలు -ఆ ప్రాంత వర్ణన, ఆ భూమి వాడుకలో వున్నదా, నీటి బిల్లు కడుతున్నారా లాంటివి
- భూమి వాడకంలో తాత్కాలిక, శాశ్వత మార్పులు
- ప్రాజెక్టు ప్రాంతాన్ని ఉపాధి అవసరాలకు, పెరిగిన  ఉపయోగించే వారి సంఖ్య -ఆ వివరాలతో భూమి  మ్యాప్
- ప్రస్తుతం  ఉన్న భూమి తాలూకు క్లియరెన్స్
- చెట్లూ చేమలూ మరియూ నిర్మాణాలు
- భూముల  కొత్త వినియోగాలు కనిపెట్టడం
- నిర్మాణానికి ముందు చేపట్టిన కార్యక్రమాలు అనగా బోర్ వెల్, భూమి పరీక్షలు
- కట్టడం పనులు
- కూల్చివేత పనులు

- నిర్మాణానికి ముందు భవన కూలీలకు, నిర్మాణ పనిముట్లకు, తవ్వకం పనులకు ఉపయోగించిన తాత్కాలిక జాగా మరియు ఇళ్ళు
- కాలవలు లాంటివి తవ్వి, గట్టులు నిర్మించడం, మరియు తవ్వకాలు
- గనులు, సొరంగాలు లాంటి భూమి గర్భ పనులు
- భూమి బాగు చేసి ఉపయోగంలోకి తెచ్చే పనులు
- కాలువల నుండి బురదను తీసే పనులు
- సముద్ర తీర నిర్మాణాలు
- ఉత్పత్తి ,మరియు యాంత్రిక ఉత్పత్తి
- సామగ్రిని భద్రపరచే సౌకర్యం
- ఘన , ద్రవ వ్యర్థాల తరలింపు నిర్వహణకు సౌకర్యం
- దీర్ఘ కాలంగా పని చేస్తున్న నిర్మాణ కార్మికుల సౌకర్య కల్పన
- కొత్త రోడ్లు
- నిర్మాణ సమయంలో,లేదా ప్లాంటు నడుస్తున్న సమయంలో రైలు, సముద్ర రవాణా రద్దీ
- కొత్త, లేక ప్రత్యామ్నాయ రైలు, విమాన, సముద్రం లాంటి ఇతర రవాణా మార్గాలు
- మూసేసిన ప్రస్తుత రవాణా మార్గాలు, మళ్లింపు రహదారులు, దానికి అవసరమైన చేపట్టిన పనులు
- కొత్త లేక మళ్ళింపు విద్యుత్ మరియు నీటి పైపులు
- ఆనకట్టలు, డ్యాములు, కల్వర్టులు కట్టి నీటిని నిల్వ చేయడం,
- నీటి వనరుల్ని క్రమ బద్ధీకరించడం, భూమిలోని నీటి పొరల్ని మార్పులు, నిలవ చేయడం
- నదీ నదాల ప్రవాహాల్ని మళ్ళించడం ,
- భూమి లోపల, ఉపరితల నీటిని దారి మళ్ళింపు, తరలింపు
- డ్రైనేజీ నీటి కలయిక వల్ల వాడుక నీటిలో,భూమిలో ఏర్పడిన కాలుష్యం
- ప్లాంటు నిర్మాణానికి మనుషులు , నిర్మాణ సామగ్రి రవాణా :లేదా నిర్వహణ కోసం, లేదా( ఎక్కువ కాలం పట్టే) నిర్మాణాల కూల్చివేత
- నిరుపయోగమైన ప్లాంటు నిలుపుదల సమయంలో జరిగే పన్ల వల్ల ఏర్పడే కాలుష్యం
- ప్రాజెక్ట్ పని నిమిత్తం తాత్కాలికంగానో,శాశ్వతంగానో వలస వచ్చి పెరిగిన జనాభా
- కొత్త జాతులను ప్రవేశ పెట్టుట
- ఆయా ప్రాంతాల లభ్యమయ్యే జాతులు నశించిపోవుట, ఆనువంశిక
- పై విధ్యం
- ఇతర కార్యక్రమాలు

3. సహజ వనరుల వినియోగం-వాటి లభ్యత  వివరాలు

- భూములు:వ్యవసాయ భూములు  లేక బంజరు భూములు -హెక్టార్లలో ,
- నీరు: నీటి లభ్యతా వివరాలు,  వినియోగదారుల పోటి- రోజుకు అవసరమయినకిలో లిటర్ల యూనిట్లలో,
- మినరల్స్ మెట్రిక్ టన్నులతో ,
- నిర్మాణ సామగ్రి,- మొత్తంగా కావాల్సిన  రాయి,  ఇసుక,  మన్ను  , ఎక్కడ లభ్యమౌతాయి, మెట్రిక్ టన్నుల్లో ,
- అడవులు, కలప లభ్యత - మెట్రిక్ టన్నులలో
- శక్తీ-  విద్యుత్తు, ఇంధనాలు వాటి లభ్యత, వాడకందార్ల పోటీ, మెట్రిక్ టన్నులలో ఇంధనం, మెగా వాట్లలో విద్యుత్తు
- ఇతర సహజ వనరులు ( సరైన కొలమానం ఉపయోగించండి)

4.  ఆరోగ్యానికి, పర్యావరణానికి  హాని కలిగించే నిల్వల, రవాణా, ఉత్పత్తి, తాలూకు కాలుష్యం

- వ్యాధులు రావడంలో కలిగే మార్పులు .
- వ్యాధి కారకాలు ( ఉదాహరణకు క్రిములు, నీటి సంబంధిత కాలుష్యం)వదిలే దోమలు లాంటి వాటి ప్రభావం .
- ప్రజారోగ్యానికి హాని కలిగించేవి ( జీవన పరిస్థితుల్లో వచ్చిన మార్పులవల్ల)
- ఈ ప్రాజెక్టు వలన ఎక్కువ  హాని పొందే   ప్రజలు ( ఆస్పత్రి లో వున్న రోగులు, పిల్లలు, వృద్ధులు)
- ఇతర కారణాలు

5. నిర్మాణ సమయంలో,పని చేస్తున్నప్పుడు,కూల్చి వేసేటప్పుడు ఏర్పడుతున్న ఘన వ్యర్థాలు

- చెడిపోయినవి
- చట్టు రాతి పై పేరుకున్న మట్టి, గనిలో వ్యర్థం
- మునిసిపాలిటి వారి వ్యర్థం (గృహ, వ్యాపార సంబంధిత వృధా)
- హానికరమయిన వ్యర్థాలు  (హజార్డస్ వేస్ట్ మేనేజ్మెంట్  నిబంధనల ప్రకారం )
- పరిశ్రమల తాలూకు ఇతర వ్యర్థాలు

- అధిక ఉత్పత్తి
- మానవ విసర్జితాలు,లేదా అధిక సరఫరా వల్ల విసర్జిన్పబడడం,
- నిర్మాణ, కూల్చివేతలకు సంబంధించిన వ్యర్థాలు
- అధిక మెషినరీ లేక సామగ్రి
- కాలుష్య మయమైన నేల లేక ఇతర మూలకాలు
- వ్యవసాయ వ్యర్థాలు ,
- ఇతర ఘన వ్యర్థాలు

6. విడుదలయ్యే కాలుష్యకారకాలు , హాని కరమైన, మత్తు కలిగించే ,ఎక్కువ ప్రమాదకరమైన గాలిలోకి విడుదలయ్యే పదార్థాలు

- జీవ జాతుల అవశేషాల దహనం వల్ల విడుదలై , ఒకే చోట కాని, లేదా వ్యాపించే వ్యర్థాలు, వాయువులు
- ఉత్పత్తి విధానంలో విడుదల అయ్యే వ్యర్థాలు,వాయువులు
- సామగ్రి స్టోర్సు లో నిలవ చేసేటప్పుడు, వాడుకలోను విడుదలయిన వ్యర్థాలు
- నిర్మాణ కార్యక్రమాల వల్ల (ప్లాంటు, పనిముట్లతో సహా) విడుదలయిన వ్యర్థాలు
- నిర్మాణ సామగ్రి వాడుక వల్ల, పదార్థాల ద్వారా, మానవ విసర్జితాల వల్ల ,వ్యర్థాల వల్ల విడుదలయిన దుమ్మూ, ధూళి,
- వ్యర్థాల్ని కాల్చడం ద్వారా విడుదలయిన కాలుష్యం (ఎక్కువ కోతపని వ్యర్థాలు, కట్టుబడి పనిలో వ్యర్థాలు)
- వ్యర్థాల్ని కొలిమిలో కాల్చడం ద్వారా ఏర్పడిన కాలుష్యం
- ఇతర విడుదల పదార్థాలు

7. ధ్వని , ప్రకంపనాలు, కాంతి ద్వారా విడుయదలయ్యే వేడి

- యాంత్రిక సామగ్రి ని వాడటం ద్వారా విడుయదలయ్యే ధ్వని ( ఉదాహరణకు ఇంజన్లు, ప్లాంట్ వెంటిలేషన్, క్రషర్స్)
- పరిశ్రమల ద్వారా, ఇతర విధానాల ద్వారా
- నిర్మాణ , కూల్చివేతల ద్వారా
- పేల్చివేతల ద్వారా, కుప్పగా చేర్చడం ద్వారా
- నిర్మాణం ద్వారా లేక రవాణా ద్వారా
- వెలుతురు మరియు చల్లబరచు పద్దతుల ద్వారా
- ఇతర పద్ధతులద్వారా

## 8.భూమి లేక నీటి కాలుష్యం వల్ల వచ్చే విపత్తు

- నూతులు, ఉపరితల జలాలు, భూ జలాలు కోస్టల్ వాటర్స్ మరియు సముద్ర జలాల లోకి వదులుతున్న కాలుష్యం
- ప్రమాద కారి అయిన సామగ్రిని, పదార్థాల్ని నిల్వ మరియు వాడుక వల్ల విసరివేయడం వల్ల వచ్చిన కాలుష్యం
- భూమిపై, నీటిలో మానవ , జంతు విసర్జితాలు
- గాలిలోకి, నేలమీదికి, నీటిలోకి వదిలిన కాలుష్యాలు
- పై కారణాల వల్ల దీర్ఘ కాలికంగా పెదజల్లుతున్న కాలుష్యం దానివల్ల పాడవుతున్న పర్యావరణం
- ఇతర కారణాలు

## 9.నిర్మాణ సమయంలో గురవుతున్న ప్రమాదాలు, ఆరోగ్య సమస్యలు మరియు పర్యావరణ కాలుష్యం

- పేలుళ్ళు, విధ్వంసాలు, పడటం వల్ల గాయాలు
- స్టోర్ చేసిన సామాన్ల వాడకం, హానికర పదార్థాల ఉత్పత్తిలో
- మరే విధమైన కారణాల వల్ల భూకంపాలు , వరదలు లాంటి ప్రకృతి వైపరీత్యాలతో సహా , సంభవించే పర్యావరణ కాలుష్యం

## 10. పర్యావరణం దెబ్బతినడానికి దారితీసిన కారణాలు

- సహాయ కారకాలైన ఇతర ప్రాజెక్టుల అబివృద్ధికి,ప్రాజెక్టు వలన అభివృద్ధికి సహాయపడేవి, పర్యావరణం పై ప్రభావం చూపేవి అయిన ఇతర అంశాలు (ఉదాహరణకు దోహదపడే హంగులు, రోడ్లు, విద్యుత్తు, వ్యర్థ జలాల నిర్వహణ
- ఇళ్ల నిర్మాణం
- ఒక ముడి పదార్థం నుంచి మరొక ఘన/వాయు/ద్రవ పదార్థాన్ని తీసే పరిశ్రమలు
- సరఫరా చేయు పరిశ్రమలు
- ఇతరములు
- ప్రాజెక్ట్ సైట్ వాడుక తర్వాత పర్యావరణాన్ని దెబ్బతీసే వాహకాలు
- భవిష్యత్తులో కాలుష్య పెరుగుదలకు కారకాలుగా నిలిచిపోయేవి
- మున్ముందు రాగల ప్రాజెక్టులు, లేదా ఇప్పటికే వున్న ప్రాజెక్టులకు దగ్గరగా వుండడం వల్ల రాబోయే మొత్తం మార్పులు

## 11. పర్యావరణ మార్పులకు స్పందన

- అంతర్జాతీయంగా సమ్మతించిన రక్షిత ప్రాంతాలు, జాతీయ లేక స్థానిక చట్టాల వల్ల రక్షిత ప్రాంతాలుగా గుర్తింపబడిన అందమైన ప్రకృతి ప్రాంతాలు,లేదా ఒక నాగరికతకు సంబంధించిన రక్షిత ప్రాంతాలు
- తడి భూములు, నదుల పరీవాహక ప్రాంతాలు, చెరువులు, సెలయేళ్ళు , తీర ప్రాంతాలు, పర్వతాలు, అడవులు లాంటి తప్పనిసరిగా పర్యావరణ సమతుల్యం పాటించాల్సిన ప్రాంతాలు
- వృక్షాలు, సున్నితమైన రక్షిత వన్య ప్రాణులు, పక్షులు , లాంటి వాటి పెరుగుదలకు, ఆహార సంపాదనకు, చలి ప్రాంతాల నుంచి నివాసం కొరకు, వలసలు
- దేశీయ, తీర ప్రాంత , సముద్ర ఒడ్డున లేక, భూగర్భ జలాలు
- రాష్ట్ర, జాతీయ సరిహద్దులు
- విహార స్థలాలు, పర్యాటక ప్రాంతాలు లాంటి ప్రజా వికాస సౌకర్యాలు , రహదారులు
- రక్షణ శాఖకు అవసరమయిన కట్టడాలు
- అధిక జనాభా నివసించు ప్రాంతాలు లేక నిర్మాణాలున్న ప్రాంతాలు
- ఆస్పత్రులు, స్కూళ్ళు, దేవాలయాలు లాంటి కమ్యూనిటీ అవసరాలకు ఉపయోగించిన ప్రాంతాలు
- భూజలాలు, భూ ఉపరితల వనరులు, అటవీ ప్రాంతాలు, వ్యవసాయ భూములు, చేపల చెరువులు, పర్యాటక ప్రాంతాలు, మినరల్స్ లాంటి విలువయిన భూములు
- చట్ట బద్ధమయిన నిబంధనలను అతిక్రమించి కాలుష్యానికి , పర్యావరణ సమతుల్యత పోయిన భూములు
- సహజ ప్రకృతి వైపరీత్యాలకు అవకాశమున్న సున్నితమైన ప్రాంతాలు (భూకంపాలు,భూమి కుంగి పోవడాలు, భూమి కోసుకుపోవడాలు, కొండ చరియలు విరిగి పడటాలు, వరదలు, ప్రతికూల వాతావరణ కారణాలు )

## 12. ఉద్దేశించిన విధి విధానాలు

అఫిడవిట్ ఈ విధం గా వుంటుంది.

ఈ దరఖాస్తు (అప్లికేషన్) లో, జత పరిచిన పత్రాలలో ఇచ్చిన వివరాలు అన్నీ నాకు తెలిసినంత వరకు నిజమైనవని హామీ ఇస్తున్నాను. ఒక వేళ ఇచ్చిన వివరాలలో ఏ కొన్ని అసత్యమైన విషయాలు ఉన్నా, ఏ స్థితి లో నైనా తప్పుదోవ పట్టించేవిగా వున్నా, నా స్వంత పూచి మీద, నా ఖర్చుతో ప్రాజెక్టు దరఖాస్తు తిరస్కరించబడుతుందనీ, అనుమతి ఇచ్చినట్లయితే, అది రద్దు చేయబడుతుందని నాకు పూర్తిగా తెలుసునని తెలియజేయడ మైనది.

తేది: అభ్యర్ధి సంతకం

స్థలం: పేరు, అడ్రసు వివరాలతో పంపాలి.

నోట్:

తీర ప్రాంత నిబంధనల జోన్ (సి.ఆర్.జెడ్)నోటిఫికేషన్ 1991 ప్రకారం, అనుమతి పొందాల్సిన ప్రాజెక్టులకు,దరఖాస్తుతో పాటి ఈ కింది పత్రాలు కూడా జత చెయ్యాల్సి వుంది.

1. టర్మ్స్ ఆఫ్ రిఫెరెంస్ ఇచ్చే సమయంలో, ప్రాజెక్టు పనులు తీర ప్రాంత నిబంధనలకు అనుగుణంగా వున్నది, లేనిది చూపుతూ గుర్తింపబడిన ఏజెన్సి తయారు చేసిన సి.ఆర్.జెడ్ మ్యాపు
2. పర్యావరణ అనుమతికి ముందు రాష్ట్ర తీర ప్రాంత నిబంధనల మేనేజ్మెంట్ అథారిటి వారి సిఫారసులు

జాతీయ పార్కులు, వన్య మృగ రక్షిత ప్రాంతాలు, వన్య మృగాలు, పక్షులు నివసించు రక్షిత ప్రాంతాలు వన్య మృగాలు తిరుగాడు ప్రాంతాలకు పది కిలో మీటర్ల దూరంలో వున్న ప్రాజెక్టులకు, ఈ కిందివి కూడా దరఖాస్తుతో జత చేసి పంపాలి.

1. పై విషయాలు వివరిస్తూ ప్రాజెక్టు ఎక్కడ పెట్టేది గుర్తింపు చేసి, చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్ ధృవపరిచిన మ్యాపు
2. చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్ గారి వాఖ్యలు

## అనుబంధం B విధి విధానాలు

1. ప్రాజెక్టు సైటు తాలూకు దీర్ఘ కాలిక లక్ష్యం తెలియజేసే డాక్యుమెంట్ వుంటే దాన్ని సమర్పించాలి
2. తీర ప్రాంత నిబంధనల జోన్ అనుమతి, పర్యావరణ అనుమతులలో విధించిన షరతులు జరిగి పోయిన స్థాయి వరకు పాటిస్తున్నట్లు హామీ పత్రం సమర్పించాలి.
3. అప్రూవ్ అయిన పాజెక్ట్ సైట్ తాలూకు పూర్తి వివరాలను తెలిపే ఎగ్జిక్యూటివ్ సమ్మరీ, దానితో పాటు అనుమతించబడిన సైట్ తాలుకు ఇటీవలీ ఫోటోగ్రాఫ్ లను సమర్పించాలి.
4. పబ్లిక్ హియరింగ్ లో, రాత పూర్వక జవాబుల్లోనూ, లేవనెత్తిన సమస్యలు, వాటికి సంబంధించిన సమాధానాలు ,బడ్జెట్ కేటాయింపుతో పాటు, ఆ సమస్య సరిచేసేందుకు సమయ పాలన – ఇవన్నీ కుడా ఒక పట్టిక రూపంలో ఇవ్వాలి.
5. ప్లాంటు స్థలంలో, బిల్డింగ్ పైన, ఇంకా లభ్యమైన ప్రాంతాలలో సూర్య రశ్మి నుంచి విద్యుత్తు ఉత్పత్తి చేయడాన్ని పొందికగా రూపొందించడమే కాకుండా, ఆచరణలో ఎలా జరుగుతోందో పర్యావరణ మంత్రిత్వ శాఖకు తెలియజేయాలి.
6. ప్లాంటు స్థాపనకు అనుమతించిన స్థలాన్ని యాష్ పాండ్ ఉన్న ప్రాంతంతో పాటు 1:50,000 నిష్పత్తిలో భౌగోళిక వర్ణన సమర్పించాలి.అంతే కాక, ప్లాంటు సరిహద్దులు జి.పి.ఎస్. (గ్లోబల్ పొజిషన్ సిస్టం) తో తీసిన వివరాలు, నేషనల్ రిమోట్ సెన్సింగ్ ఏజెన్సి ద్వారా ఆ ప్రాంత శాటిలైట్ మ్యాప్ సమర్పించాలి. కాలవలు, నదులు,సెలయేళ్ళు మొదలైన వాటికి దగ్గరలో ప్లాంటు కడుతుంటే, భూమి ఉపరితలానికి ఎంత ఎత్తులో ప్లాంటు,యాష్ పాండ్ ఉండబోతున్నాయో తెలియజేయాలి. కాలవల నుంచి, నదుల నుంచి, సెలయేళ్ల నుంచి,పంపుల నుంచి వరద రాగలిగిన ఎత్తుకు (హై ఫ్లడ్ లెవెల్ ) మించి ,ప్లాంటు ఎత్తు ఎంత పెంచుతున్నారో తెలియజేయాలి.
7. ప్లాంటు స్థలం లే అవుట్ ప్లాను సమర్పించాలి. ఈ ప్లానులో ప్లాంటు ఏరియా,యాష్ పాండ్, హరిత ప్రాంతం,ప్లాంటుకు అవసరమైన మూలకాలు, రోడ్లు మొదలైనవి –అన్నీ సమర్పించాలి.
8. ప్లాంటు నిర్మాణానికి స్థలాన్ని అవసరమైనంత మాత్రమే ఏదైనా, ఆయా సమయాల్లో సి.ఇ.ఏ. నిర్దేశించినంత వరకే కొనాలి. విడివిడిగా ఆయా విభాగాలకు ఎంతెంత స్థల కావాలో (ఇ.ఏ.సి. మార్చిన) మళ్ళీ సరిచేసిన లే అవుట్ తెలియజేయాలి.

9. రెవెన్యు రికార్డుల ప్రకారం (ఎటువంటి తనఖాలు లేని స్థలం -దీనికి సంబంధించిన రికార్డులు తీసుకోవాలి ) ప్రాజెక్టు స్థాపించే స్థలం ప్రస్తుతం ఎలా ఉపయోగపడుతున్నది తెలియజేయాలి. ఎందుకంటే, బొగ్గు రవాణాకు, పైపులైన్లు (ఆర్.ఒ.డబ్ల్యు తో సహా) వేయడానికి ఈ సమాచారం చాలా అవసరం.

10. భూమి కొనుగోలు, స్వాధీనం చేసుకోవడంలో సమస్యలు, రెవెన్యు రికవరీ యాక్టు లాంటి వాటి అవసరం, దీనికి ఎంత సమయం పడుతుంది అనేది కూడా ముఖ్యం.ఈ వివరాలు ఇ.ఐ.ఏ. రిపోర్టులో పేర్కొనాలి.

11. శాటిలైట్ ఫోటోలు గాని, లేదా సెర్టిఫై చేసిన భౌగోళిక మ్యాపు గాని పంపాలి.ఇందులో మురుగు నీరు, వ్యవసాయ భూములు,మాగాణి భూములు, నది పరివాహకప్రాంతాలు, సెలయేళ్ళు, చెరువులు లాంటివి, చుట్టుపక్కల పల్లెలు, చిన్న కాలవలు, సముద్ర, నది తీరాలలో పెరిగే చెట్ల తోపులు,నదులు, రిజర్వాయర్లు లాంటివి, ప్రాజెక్టు ప్రాంతంలో ఏమేమి వున్నాయో అవన్నీ గుర్తించాలి.

12. నేషనల్ పార్కులు, వన్య ప్రాణుల సంరక్షణ కేంద్రాలు, ఏనుగుల/పులుల రిజర్వ్ ఫారెస్టు(ఇప్పటికే వున్నవి,లేదా పెట్టబోయేవి),పక్షులు వలస వచ్చే తోవలు వగైరాలు ప్రాజెక్టు ప్రాంతానికి 10 కిలోమీటర్ల దూరంలో ఉన్నట్లయితే మ్యాపులో గుర్తించి, చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్ గారి చేత సెర్టిఫై చేయించాలి.

13. పరిశీలనార్ధం ఎంచుకున్న ప్రాజెక్టు స్థలం, దాని చుట్టుపక్కల ప్రాంతాలు సర్వే ఆఫ్ ఇండియా వారి మ్యాపు 1 :50,000 స్కేలుపై చిత్రించినది, దానితో పాటు మరొక మ్యాపు 1:25,000 స్కేలుపై చిత్రించినది సమర్పించాలి. ఇందులో ప్రాజెక్టు ప్రాంతంలో పూడ్చాల్సిన గోతులులాంటివి, కందకాలు లాంటివి వుంటే, దాని వివరాలు, అది పూడ్చడానికి కావాల్సిన మట్టి లాంటివి ఎంత కావాలి, వాటిని ఎక్కడ నుంచి ఎలా రవాణా చేసి తీసుకొస్తారు లాంటి వివరాలు మ్యాపుతో పాటు పంపాలి.

14. ప్రాజెక్టు ప్రాంతాలలో భూమి ఏ విధంగా ఉపయోగిస్తున్నారు అనేది సవివరంగా తెలియజేయాలి. అందులో అందరికి ఉపయోగపడే ప్రాంతాలు ( పశువుల దాణా కొరకు గడ్డి పెంచుతున్న భూములు, సామాజిక ప్రయోజనాల కోసం ఉపయోగిస్తున్న భూములు, నీటి వనరులు లాంటివి),వాటి రక్షణకు సరైన ప్రణాళిక ఏర్పరుచుకోవాలి. ఒక వేళ గడ్డి భూములను ప్లాంటు కోసం కొనుగోలు చెయ్యడం జరిగితే, అంతే భూమిని పశువుల మేత కోసం కొనుగోలు చేసి పశువుల మేత పెంచే ప్రణాళిక కూడా ఇవ్వాలి.

15. ప్రాజెక్టు ప్రాంతానికి చెందిన ఖనిజ లోహ మ్యాపు ( మట్టి లక్షణాలతో సహా) తయారు చేసి, ఆ ప్రాంతం ఖనిజాలు కోసం గనులు తవ్వడం లాభదాయకం కాని ప్రాంతమని తెలియజేయాలి.

16. భారత ప్రభుత్వ ప్లె యాష్ వినియోగ సరికొత్త ప్రకటన ప్రకారం, నూటికి నూరు శాతం ప్లె యాష్ వినియోగ ప్రణాళికను, కాంట్రాక్టు పార్టీల ఒడంబడిక వివరాలను సమర్పించాలి. ఆ ప్రణాళికలో బాటం యాష్ ఎలా పరిష్కరిస్తారో కూడా తెలపాలి.

17. ప్రాజెక్టు నీటి అవసరాలు సెంట్రల్ ఎలక్ట్రిసిటి అథారిటి వారి లెక్కప్రకారం ఆయా సమయాల్లో ఎంత కావాలో , నీటి వనరులు ఎంత వున్నాయో చూపిస్తూ బొమ్మ గీసి తెలియజేయాలి. నీటి నిల్వలు ఎంతెంత వున్నాయో లెక్క వేసేనప్పుడు, నీటిని రిసైకిల్ చేస్తున్న విషయాన్ని గుర్తుంచుకోవాలి.

18. ప్రాజెక్టు ప్రాంతన్లోంచి పారే నీటి వనరులు (నల్ల, చిన్న కాలువలు, ఏరులు) దిశను మార్చ రాదు.

ఒక వేళ మార్చాల్సి వస్తే, మార్చిన దిశ వల్ల మురుగు నీరు (డ్రైనేజి) సిస్టం పాడవకుండా చూడాలి. అలా మార్చాల్సిన దిశ వివరాలు ఆయా డిపార్ట్మెంట్ వాళ్ళు నిర్ధారణ చేసి పంపుతారు.

19. నదులు, సెలయేళ్ళు లాంటి వాటికి దగ్గరున్న ప్లాంటు హద్దులు వరద ముంపు ప్రాంతానికి కనీసం 500 మీటర్ల దూరం వుండాలి.

20. భూగర్భ జలాలు , భూ గర్భ అంశాలకు సంబంధించి ఒక పేరుపొందిన సంస్థ లేదా ఏజెన్సీతో ప్రాజెక్టు ప్రాంతంలో, ప్రాజెక్టు వలన భూమి ఉపరితలం , భూ గర్భం జలాలలో ఏర్పడే ప్రభావం పూర్తిగా పరిశోధన చేయించాలి. కాలుష్య సమస్యను ఎదుర్కొనే ప్రణాళిక తెలియజేయాలి.

21. ప్లాంటు కోసం కాలువలు,నది,లేక సముద్రం, లేదా ఏటి నుంచి నీరు తీసుకుని,మళ్ళీ నీటి వ్యర్థాలు ఆ కాలువల్లో, నదిలో, సముద్రంలో, ఏటిలోకి వదలడం జరుగవచ్చు. దీనివల్ల, జీవ జంతువుల పై, నదుల్లో, కాలువల్లో, సముద్రంలోని మత్స్య సంపదపై ప్రభావం ఎలా వుండబోతోందో పరిశోధించి, ఆ రిపోర్టు ఇ.ఐ.ఏ. తో జత చేసి పంపాలి. మెరైన్ ఇంపాక్ట్ అసెస్మెంట్ గురించి పరిశోధన చెయ్యాల్సి వస్తే, ఎక్కడినుంచి ,ఎంత నీటిని తీసుకోవడం జరుతుందో, అలాగే ఎంత నీటి వ్యర్థాలు వదలడం జరుగుతుందో కూడా తెలియజేయాలి.

22. నీటి వనరుల వివరాలు , ఉత్పత్తి లేని లేదా, తక్కువ వున్న సమయంలో కూడా ప్లాంటుకు నీటి సరఫరా చేసే అవకాశాలు, నీటిని ప్లాంట్ కోసం తీసుకున్నందువల్ల, జీవ జాతుల పర్యావరణం లో మార్పు, ఒక వేళ ఇతర రాష్ట్రాలతో నీటి పంపకాలు ఉన్నట్లయితే పై అంశాలన్నీ ఈ సందర్భంలో కూడా పరిశీలన అవసరమవుతుంది. అంతే కాదు, ప్లాంటు కోసం తీసుకునే నీటికి మరో ప్రాజెక్టుతో పోటీ ఉందేమో చూడాలి. నీటిని సరఫరా చెయ్యగలమని సంబంధిత నీటి వనరుల అధికారులు ఇచ్చే హామీ పత్రం కూడా జత చెయ్యాలి.

23. వర్షపు నీరు ఆదా చేయడం పైన, దాన్ని ప్లాంటులో ఉపయోగించడం పైన సవివరమైన ప్రణాళిక సమర్పించాలి.

24. జీరో కాలుష్య విడుదల అనే భావన (కాన్సెప్ట్)గురించి, దాని సాధించే అవకాశాల గురించి బాగా పరిశీలించి , ఆ వివరాలు సమర్పించాలి.

25. పవర్ ప్లాంటులో నీరు సైకిల్ చక్రం లాగ మళ్ళీ మళ్ళీ ఉపయోగించడం అవుతుంది. అలా ఉపయోగించే నీటిని పూర్తిగా ఉపయోగించే పద్ధతి(సైకిల్స్ ఆఫ్ కాన్సంట్రే షన్ , COC), మిగతా నీటి పొదుపు విధానాలతో సహా వివరించాలి.

26. యాష్ పాండ్ నీటిని తిరిగి ఉపయోగించే ప్రణాళిక, అది అమలు చేసే విధానం చెప్పాలి.

27. నీటి నాణ్యత ఒకేలా ఉండేలా పర్యవేక్షించే ప్లాను, అది ఎప్పటికప్పుడు రికార్డులలో నమోదు చెయ్యడం విధించాలి. ఈ పర్యవేక్షణ వివరాలు, ఏ ఏ చోట్ల పర్యవేక్షణ (ప్లాంటు నుండి డ్రైనేజ్ పోయే మార్గం -భూమి ఉపరితలంపైన,భూగర్భంలోని నీటి వనరుల వరకు) చేయడం అన్నది వివరంగా సమర్పించాలి.

28. ప్లాంటుకు 10 కిలో మీటర్ల వరకు వున్న ప్రాంతంలో సామాజిక ఆర్థిక అంశాలపై పేరుపొందిన సంస్థ చేత పరిశోధన చేయించాలి. ఆ ప్రాంతాల ప్రజల జీవనాధారంపై ప్లాంటు ప్రభావం వివరం ఇవ్వాలి.

29. ఆ ప్రాంతంలో నివసించే పని చేయగల యువకులను గుర్తించి వాళ్లకు ప్లాంటులో పనిచేసేందుకు అవసరమైన ట్రెనింగ్ ఇచ్చే ప్రణాళిక తయారు చెయ్యాలి. ప్లాంటు నిర్మాణ సమయంలో, నడుస్తున్న సమయంలో ఎంతమందికి ఉపాధి కల్పించగలరో వివరించాలి.

30. ప్రాజెక్టు ప్రాంతంలో గిరిజనులు నివసిస్తున్నట్లయితే, వాళ్ళ హక్కులకు భంగం కలగకుండా చూడాలి. ఆ యా ప్రాంతాల గిరిజన చట్టాల ప్రకారం, గిరిజనుల సమస్యలు, ప్రాజెక్టు అభ్యర్ధి గుర్తించాలి.

31. కార్పోరేట్ సంస్థలు తీసుకోవాల్సిన సామాజిక బాధ్యత (C S R-కార్పోరేట్ సస్టెయిన్బిలిటి అండ్ రెస్పాన్సిబిలిటి) గురించి ఒక పూర్తి ప్రణాళిక, దానిలో ప్రతి అంశానికి కేటాయించిన మొత్తంతో సహా తయారు చెయ్యాలి. ప్రతి అంశం కూడా అవసరాన్ని బట్టి గుర్తించాలి. సాంప్రదాయ పరమైన నిపుణులతో సమానంగా అభివృద్ధి చెందే పద్ధతిలో బీద వారికి జీవనాధార ఉపాధి కల్పించే అవకాశాలు గుర్తించాల్సి వుంది.సామాజిక అభివృద్ధి కార్యక్రమాలకు వేరే బడ్జెట్, మరియు ఆదాయం ఉత్పత్తి చేసే కార్యక్రమాలు తెలియజేయాలి.

32. సి.ఎస్.ఆర్. స్కీములు తయారు చేసేటప్పుడు, ఏ ఏ స్కీములలో, పర్యవేక్షణ కూడా నిబిడీకృతమై వుందో వాటినే చేర్చాలి. దగ్గరలోని పేరున్న ప్రభుత్వ సంస్థ చేత సోషల్ ఆడిట్ చేయించాలి. ప్రాజెక్టు అభ్యర్ధి ఈ స్కీం లు ఆయా సమయాల్లో అమలు చెయ్యడానికి ఒక ప్రణాళిక ఏర్పరుచుకుని, ఏదైనా ప్రభుత్వ స్కీం తో కలిపి అమలు చేయచెయ్యాలి.

33. ప్రాజెక్టు నిర్మాణం వలన హక్కులు ,జీవనాధారం కోల్పోయిన ప్రజలకు

పునరావాసం, పరిహారం (ఆర్.ఆర్)ఏర్పాటు చెయ్యడం గురించి దృష్టి పెట్టాలి. ప్లాంటు స్థలం లో ఉపాధి పనులు చేస్తూ బతుకుతున్న వారు, ఆ ప్రాంతం స్వంతదార్లు , , సామాజిక ఆర్థిక అవసరాల సమగ్ర సర్వే జనాభా ప్రాతిపదికన నిర్వహించి అప్పుడు ఆర్.ఆర్ ప్లాను తయారు చెయ్యాలి.

34. ఆ ప్రాంతంలో ఆ ప్లాంటులో పనిచేసే వారికి, పర్యావరణం మూలంగా రాగల వ్యాధుల గురించి తెలుసుకుని , వాటి నివారణకు ఒక ప్రణాళిక తయారు చెయ్యాలి.

35. ప్లాంటులో పనిచేసేటప్పుడు నిర్వహణలో వచ్చే ఆరోగ్య సమస్యలు గుర్తించి, ముందు జాగ్రత్తలు, నివారణ చర్యలు సూత్రీకరించుకోవాలి. కంపెనీ పని నిర్వహణలో వచ్చే ఆరోగ్య సమస్యలపై అవగాహన వున్న, పూర్తి సమయం కేటాయించే , పట్టా పొందిన డాక్టర్ను నియమించాలి. క్రమం తప్పకుండా, నిర్ణీత సమయాల్లో పనివారి ఆరోగ్య పరీక్షలు చేయించాలి. వారి ఆరోగ్య రికార్డులు నిర్వహించాలి. ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశాల గురించి, ముందు జాగ్రత్త చర్యలు వారికి సూచించాలి.అవసరమైన సామాగ్రి వారికి అందజేయాలి. అలా తీసుకున్న ఆరోగ్య జాగ్రత్త చర్యల ఫలితాలను ,రెండేళ్ళకొక సారి సమీ క్షించి, అవసరమైతే మరింత చక్కని పర్యవేక్షణ అమలు చేయ వచ్చు.

36. పర్యావరణం, అడవుల మంత్రిత్వ శాఖ 16.11.09 వ తేదిన చేసిన ఆదేశాల ప్రకారం (వర్షా కాలం వదిలేసి)ఒక పూర్తి సీజన్ కు సంబంధించిన భూ వాతావరణం, జీవజాతులు పీల్చుకునే గాలి స్వచ్ఛత డేటా అంతా తేదిలతో సహా, పర్యవేక్షించి రికార్డు చెయ్యాలి. A.A.Q. (యాం బి ఎంట్ ఎయిర్ క్వాలిటి ) జీవ జాతులు పీల్చుకునే గాలి స్వచ్ఛత డేటాలో సస్పెండేడ్ పార్టిక్యులేట్ మేటర్, రెస్పిరబుల్ సస్పెండేడ్ పార్టిక్యులేట్ మేటర్(పి.ఎం 10 ,పి.ఎం.2.5),ఎస్.ఒ.2 (SO2),NOX ,Hg,మరియు O3 (భూమి ఉపరితలంపై ) అన్ని కూడా వుండాలి. ఈ పర్యవేక్షణ కేంద్రాలు ఎక్కువ గాలి వాలు వున్న ప్రాంతాలు, జనాభా వున్న ప్రాంతాలు, చుట్టు పక్కల వున్న పల్లెలు, అడవులు లాంటి వాయువులు గ్రహించే సున్నితమైన ప్రాంతాలు –ఇవన్ని దృష్టిలో వుంచుకోవాలి. కనీసం ఒక పర్యవేక్షణ కేంద్రం ఎగువ వైపు వీచే గాలి దిశలో, మరొకటి దిగువ వైపు బలంగా వీచే గాలి దిశలోను ఆయా ప్రాంతాలలో నేల మీద ఎక్కడ ఎక్కువ దట్టంగా చేరే అవకాశం వుందో అక్కడ ఇవి నెలకొల్పాలి.

37. ప్రాజెక్టు స్థాపించబోయే ప్రాంతంలో అప్పటికే వున్న,పెట్టబోయే పరిశ్రమల లిస్టు తాయారు చేసి సమర్పించాలి.

38. రవాణా సమయం తో కలుపుకుని , మొత్తంగా ఈ వెలువడే హానికరమైన వాయువులు, పదార్థాలు , జీవ జాతి పిల్చే గాలి స్వచ్ఛతను ఎంత మేర కాలుష్య పరుస్తున్నాయో జాగ్రత్తగా అంచనా వెయ్యాలి. ఏ మోడల్ వాడడం జరిగిందో, నింపిన సమాచారం గురించి వివరాలు తెలపాలి. ఆ ప్రాంత గాలి స్వచ్ఛత చూపించే మ్యాపులో, ప్రాజెక్టు ప్రాంతం, జనావాస ప్రాంతాలు, కాలుష్య గాలి వలన హాని కలిగే అడవులు లాంటివి గుర్తించాలి. గాలి దిశ, వేగం చూపించాలి.

39. ప్లాంటులో ఉపయోగించే బొగ్గు వలన ఉత్పన్నమయ్యే రేడియో యాక్టి విటి , హెవీ మెటల్స్ వున్న విషయాన్ని పరీక్షించి, మిగిలిన లాబొరేటరి పరీక్షలతో పంపాలి.

40. ఇంధనం గురించిన విశ్లేషణ వివరాలు ఇవ్వాలి. అనుబంధ ఇంధనం ఏదైనా ఉన్నట్లయితే, దాని నాణ్యత, ఎంత కావాలి, దాన్ని ఎక్కడ నిలవ చేస్తారు –ఇవన్ని వివరించాలి.

41. ఇంధనం ఎంత కావాలో,అది లభించే చోటు, దాని లక్షణాలు , క్రమ పద్ధతిలో ఇంధన సరఫరాకు చేసుకున్న ఒప్పందం సమర్పించాలి.

42. ఇంధన సరఫరా పోర్టు నుంచి మొదలుపెట్టి ప్లాంటు వరకు తీసుకురావడంలో గాలి స్వచ్ఛతలో ఎలాంటి మార్పులు రావచ్చో అంచనా వేసి సమర్పించాలి. ప్లాంటుకు ఇంధన సరఫరా ఎక్కువ దూరం నుంచి తేవాల్సి వస్తే, రైల్వే రవాణా ద్వారా సరఫరా జరిగేటట్లు చూడాలి. ఇంధనం రైల్వే వాగాన్లోకి నింపేటప్పుడు,కన్వేయర్ బెల్ట్ ద్వారా గాని, సిలో నుపయోగించి గాని చెయ్యాలి.

43. బొగ్గు దిగుమతి చేసుకునే ప్రాజెక్టులలో , ప్రాంతీయ రవాణా, పోర్టులో బొగ్గు ఎక్కించడం, దింపడం , రోలింగ్ స్టాక్స్, రైల్వే రవాణా లాంటి చిక్కు సమస్యలను జాగ్రత్తగా పరీక్షించి వివరాలు సమర్పించాలి.

44. పరిసరాల శుభ్రత, ఇంధనం, విశ్రాంతి గృహాలు,వైద్య సదుపాయాలూ, ప్లాంటు స్థాపించే సమయంలో తగు జాగ్రత్తలు మొదలగు ప్రాధమిక అవసరాలు, ప్లాంటు కట్టుబడి సమయంలో కూలీలకు, ప్లాంటు నడుస్తున్న సమయంలో తాత్కాలిక పని వారికి, ట్రక్కు డ్రైవర్లకు అవసరమైనంత మేర అందించాలి. ఆవివరాలు తెలిజేయాలి.

45. ప్లాంటు వల్ల హాని కరమైన ప్రభావం తగ్గించే అవసరమైన చర్యలు, దానికి అయ్యే ఖర్చు నిర్ణీత సమయానికి కార్యాచరణ ఉండేలా ఎన్విరాన్మెంట్ మేనేజ్మెంట్ ప్లాన్ ఏర్పరుచుకోవాలి.

46. విపత్తులు సంభవించినప్పుడు ఆచరించాల్సిన మేనేజ్మెంట్ ప్లాను(డి సాస్టర్ మేనేజ్మెంట్ ప్లాన్- DMP), అగ్ని ప్రమాదాలు, ఇంధనం నిలవ చేయడం ,వాడకం వలన పేలుళ్లు లాంటి వాటితో సహా విపత్తులు సంభవించే అవకాశాలను పరిశీలించాలి. ఏ సమయంలో నైనా ప్లాంటులో అధికంగా ఇన్వెంటరి (సరుకు, ఫర్నిచర్ లాంటివి) ఎంతవరకు ఉంచవచ్చో గుర్తించాలి. ప్లాంట్ లే అవుట్ మ్యాపులో ప్రమాద హేతువులు కాదగిన చోట గుర్తులు పెట్టడం వల్ల, ప్రమాదం జరిగినప్పుడు ఏ ఏ పనులు ఆటంకం ఏర్పడ వచ్చో తెలుస్తుంది.దాన్ని బట్టి, ముందస్తు రక్షణ చర్యలు తీసుకోవాలి. అగ్ని ప్రమాదాలనుంచి కూడా జాగ్రత్తలు తీసుకోవాలి.

47. అలా తాయారు చేసిన డి. ఎం.పి. ప్లానులో సునామీలకు, సైక్లోన్లకు, తుఫానులకు, భూ కంపాలకు వర్తించే అవసర చర్యలు కూడా ఏర్పాటు చేసుకోవాలి. ఈ డి.ఎం.పి.ప్లాను ప్రాజెక్టు ప్రాంతంలోపల, బయట కూడా అవకాశాల్ని పరిగణలోకి తీసుకోవాలి. జరగే అవకాశమున్న ప్రమాదాలను ఎలా అరికట్టాలో, ఆ కార్యాచరణ ఎవరికి అప్పగించబడిందో వివరించాలి. ప్లాను సంక్షిప్తంగా ఇంగ్లీషులో, ప్రాంతీయ భాషలో తాయారు చెయ్యాలి.

48. ప్లాంటు సరిహద్దులో(అవకాశం లేని ప్రాంతాలలో తప్ప),50 నుండి 100 మీటర్ల వెడల్పున ,మూడు వరసలలో ఆప్రాంతంలో పెరిగే మొక్కలను పెంచాలి. ఇవి ఒక హెక్టారుకు 2000 నుంచి 2500 వరకు దట్టంగా పెరిగే మొక్కలు , నూటికి 80% పెరిగేవిగా వుండాలి. ఇలా చెట్లను పెంచుతున్నట్లు (గ్రీన్ బెల్ట్ )ధ్రువ పరుస్తూ ఫోటోలు, నేషనల్ రిమోట్ సెన్సింగ్ ఏజెన్సి రేపోర్తులతో సహా సమర్పించాలి.

49. గ్రీన్ బెల్ట్ పైన కార్బన్ వాయువులను పీల్చుకునేందుకు అడవి కొట్టివేసిన ప్రాంతమలో అదనపు చెట్ల తోపు పెంచాలి. ఇది జిల్లా అటవీ శాఖ వారి సహకారంతో జరగాలి. దీనికి సంబంధించిన ప్లాను వివరాలు, సమయ పాలనా, బడ్జెట్ తాయారు చేసుకోవాలి. మంత్రిత్వ శాఖకు ఆరు నెలలకొక సారి కార్యాచరణ వివరాలు రిపోర్టు చెయ్యాలి.

50. కార్పోరేట్ పర్యావరణ విధానం

ఏ) కంపెనీకి పద్ధతిగా తయారు చేసిన పర్యావరణ విధానం ,డైరెక్టర్ల అనుమతి పొంది వున్నదా? వుంటే, అది ఇ.ఐ.ఏ. రిపోర్టులో వివరించాలి.

బి) పర్యావరణ అనుమతి, అటవీ శాఖ వారి నిబంధనలు, షరతులు వదిలి వేయ్యడం కాని, మార్పు చేసుకోవడం కాని, అతిక్రమించడం కాని, బయట పెట్టేందుకు ఈ పర్యావరణ విధానంలో నిర్దేశించిన పద్ధతులు ఏవైనా ఉన్నాయా? వుంటే అవి ఇ.ఐ .ఏ. లో వివరించాలి.

సి) పర్యావరణ సమస్యల గురించి, లేక పర్యావరణ అనుమతిలో ఇచ్చిన షరతులను పాటించే విషయంలోగాని, కంపెనీలో పై అధికారుల విధానంలేక, ఆదేశం ఏమిటి? వివరాలు ఇవ్వాలి.

డి) పర్యావరణ నిబంధనలు పాటించకపోయినా, అతిక్రమించినా, డైరెక్టర్లకు, షేర్ హొల్డర్లకు/పెట్టుబడి దార్లకు రిపోర్టు చేసే పద్ధతి వున్నదా? ఆ రిపోర్టింగ్ విధానం ఇ.ఐ.ఏ. రిపోర్టులో వివరించండి.

51) పైన సూచించిన వివరాలు అన్నీ సమగ్రంగా ఇ.ఐ.ఏ. రిపోర్టులో చూపించాలి. అలాగే కమిటిలో చెప్పాలి.

52. ప్రాజెక్టుకు సంబంధించి ఏ కోర్టులో నైనా,లేదా ట్రిబ్యునల్ లో అయినా కేసు నడుస్తున్నట్లయితే, ఆ వివరాలు తప్పనిసరిగా తెలియజేయాలి.

## తీరప్రాంతంలో నెలకొల్పే ప్రాజెక్టులకు అదనపు విధివిధానాలు

1. పైన ఇచ్చిన షరతులతో పాటు, తీర ప్రాంతంలో నెలకొల్పే ప్రాజెక్టుల విషయంలో ఈ కింది వాటిని కూడా పాటించాల్సి వుంది :

2. రాంసర్ ప్రతినిధుల సమావేశంలో నిర్ణయించిన లక్షణాలు పల్లపు ప్రాంతాలలో కనబడితే మాగాణి నేలలుగా గుర్తించి, ప్రాజెక్టు ప్రాంతానికి, ఆ భూములకు స్పష్టమైన సరిహద్దులు ఏర్పరచుకోవాలి.

3. ప్రాజెక్టు ప్రాంతం బురద నేలలో వున్నా దగ్గరలో వున్నా, బాక్ వాటర్స్ ప్రాంతం దగ్గరలో వున్నా, ప్రాజెక్టు స్థలం నుంచి అవి మినహాయించాలి. తీర ప్రాంత నిబంధనల ననుసరించి, ప్రాజెక్టు సరిహద్దు ఇలాంటి వాటికి దూరంగా వుండాలి. సి.ఆర్.జెడ్ వారి సర్టిపై చేసిన మ్యాపు కుడా జత చెయ్యాలి.

4. నేల చదును చెయ్యడం గాని, ఎత్తు పల్లాలు లేకుండా సమాంతరంగా చెయ్యడంలో కాని, అప్పటికే సహజంగా వున్న డ్రైనేజి సిస్టం కు ఎటువంటి సమస్యా రాకుండా చూడాలి. ఒక వేళ,

చిన్న కాలువల త్రోవ మార్చాల్సి వస్తే,ప్లాంటు ప్రాంతంలోను, చుట్టుపక్కలా చేరే వరద నీటిని, బురద నేలలలోకి గాని, లేదా పెద్ద కాలవలోకి గాని ప్రవహించేటట్లు, అక్కడినుంచి ఈ వరద నీరు సముద్రంలోకి చేరే విధంగా ఏర్పాటు చెయ్యాలి.

5. ప్లాంటు స్థలాని ఎత్తు పెంచడానికి గాని, మరొక దాని కోసంగాని, అదనంగా మట్టి కావాల్సి వస్తే, ఆ మట్టిని ప్లాంటు ప్రాంతాల నుంచి, ఉన్న డ్రైనేజ్ సిస్టం దెబ్బతినకుండా తీసుకోవాలి.

6. బురద నేలలలో ఎక్కువ వరద నీరు వచ్చి చేరుతుంది కనుక వాటిని ప్లాంటు కోసం ఏ రకంగాను ఉపయోగించరాదు.

7. ఏ రకమైన వ్యర్థాలు కూడా, కాలుష్య నియంత్రణ చేయకుండా కాలువలలోకి గాని, బురద నేలలలోకి గాని, నదు ల్లోకి గాని, సముద్రంలోకి గాని వదిలివేయరాదు.

8. ప్రాజెక్టు ప్రాంతాలలో మాంగ్రోవ్ తోపు లు వుంటే, వాటి రక్షణకు, మళ్ళీ పెరుగుదలకు నిర్ణీత కాలంలో అమలు చేసే విధంగా ఒక యాక్షన్ ప్లాను తయారుచెయ్యాలి.

9. ప్రాజెక్టు అభ్యర్థి పర్యావరణ మేనేజ్మెంట్ ప్రణాళిక బడ్జెట్ లో భాగంగా, గ్రీన్ ఎండోవ్ మెంట్ ఫండ్ ఏర్పాటు చేసుకోవాలి. ఆ ఫండ్ లో వచ్చే వడ్డీతో ప్లాంటు ప్రాంతం అంతా చెట్లు నాటి , పచ్చదనాన్ని పెంచాలి.

10. సామాజిక ఆర్థిక రంగాలలో మత్స్య సంపద, మత్స్యకారులపై ప్లాంటు యొక్క ప్రభావం అంచనా వెయ్యాలి.

11. కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద గ్రాంట్ చేసిన మొత్తంలోంచి, మత్స్యకారుల సంక్షేమ నిధి ఏర్పాటు చేసుకోవాలి. అది మత్స్యకారులకు అవసరమైన ఫిష్ లాండింగ్ ప్లాట్ఫారాలు, ఫిష్ హార్బర్లు, కోల్డు స్టోరేజిలు ఏర్పాటు చేసి వారి జీవన స్థాయిని పెంచేందుకు కృషి చెయ్యాలి. అల్లకల్లోలంగా వున్న సముద్రంపై ప్రయాణిస్తున్న వారు, ఉష్ణ మండల తుఫాన్లలో చిక్కుకున్న వారు, వగైరా అత్యవసర సమయాల్లో, వాళ్ళకు సహాయం చెయ్యాలి.

12. ప్లాంటు కట్టుబడి పని మొదలుపెట్టే ముందే, సునామీ లాంటి ప్రమాద పరిస్థితుల్లో సహాయ కార్యక్రమాలు చేసే ప్రణాళిక సిద్ధంచేసి సమర్పించాలి.

13. ప్రాజెక్టు ప్రాంతాలలో వున్న కాలువలు,చిన్న నీటి కయ్యలు, చెరువులలో నీరు, నేల ఇవేవి సముద్రంలోకి పంపే వ్యర్థా జలాల వల్ల కలుషిత కాకూడదు. పైపులైన్ల నుంచి లీకేజీ లేకుండా జాగ్రత్త పడాలి. అలాగే వ్యర్థ జాలాలు సముద్రంలోకి చేరే ముందు గార్డు పాండ్స్ లోకి వస్తాయి. వీటి లైనింగ్ తో లీకేజీ అరికట్టవచ్చు. అలాగే నీరు లోపలి తెచ్చేవి, వ్యర్థాలు వదిలేసే నీటి పైపుల అనుసరించి వుండే ఆర్.సి.సి. కట్టుబడులకు కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ఎందుకంటే, ప్లాంటు సరిహద్దుల అవతల అంతా పంట పొలాలు.

## అనుబంధం C ;

## పర్యావరణ ప్రభావ అంచనా పత్రం (E.I.A.) మరియు ఎగ్జిక్యూటివ్ సంగ్రహ సమాచారం

| పర్యావరణ ప్రభావ అంచనా నిర్మాణం | వివరాలు |
|---|---|
| ఉపోద్ఘాతం | 1.ప్రాజెక్ట్ ఉద్దేశ్యం<br>2.ప్రాజెక్ట్ గుర్తింపు, ప్రాజెక్ట్ నిర్వహించువాని వివరాలు<br>3.ప్రాజెక్ట్ గురించిన వివరణ - స్వభావం, పరిధి, ప్రాంతం, దేశానికి , ప్రాంతానికి దాని ప్రాముఖ్యం<br>4.ఈ ప్రాజెక్ట్ గురించి ఏ మేర పరిశీలన అవకాశం( టి.ఒ.ఆర్ ప్రకారం) |
| ప్రాజెక్ట్ వివరణ | 1.ఈ ప్రాజెక్ట్ పర్యావరణంలో మార్పులు కలగజేసే అవకాశం వున్న అంశాలపై వివరణ .<br>2.స్పష్టమైన వివరాలతో కూడిన నిర్ధారణ<br>• ప్రాజెక్ట్ టైప్<br>• అవసరం<br>• ప్రాంతం (మ్యాపులో ప్రాజెక్ట్ నెలకొల్పే ప్రాంతం సరిహద్దులు, సైట్ లే అవుట్ )<br>• నిర్వహణ పరిధి అంగీకారం, అమలుకి సమర్పించిన షెడ్యూల్ సాంకేతికత , జరిగే తీరు<br>3. ప్రాజెక్ట్ వర్ణన ( బొమ్మలతో , లే అవుట్లతో కూడిన వివరాలు)<br>4. స్కీము ప్రకారం సమర్పించిన ప్రాజెక్టు వివరాలు (పర్యావరణ ప్రభావ అంచనా కు అవసరమైన వివరాలను ఇవ్వగల డ్రాయింగులు )<br>5. పరిహార చర్యలు (పర్యావరణ శాఖ నిబంధనల ప్రకారం ఉండాలు,మరియు ఇ.ఐ.ఏ.కు అవసరమైనవి)<br>6. కొత్త టెక్నాలజీ గురించి అంచనా ( తదనంతరం సమస్య లేకుండా ) |
| పర్యావరణ అంచనా వివరాలు | 1. స్టడీ ఏరియా<br>2. సమయం<br>3. అంశాలు, విధానం<br>4. బేస్ లైన్ స్థిరపరచుట ( గుర్తించిన ముఖ్య పర్యావరణ అంశాలు )<br>5. పర్యావరణ అంశాలతో కూడిన బేస్ మ్యాప్స్ |

| పర్యావరణ ప్రభావ అంచనా నిర్మాణం | వివరాలు |
|---|---|
| ఊహించిన పర్యావరణ ఫలితాలు మరియు పరిహార చర్యలు | పరిశోధనల ఫలితంగా తెలుసుకున్న పర్యావరణ వివరాలు :<br>▯ ప్రాంతం<br>▯ డిజైన్<br>▯ నిర్మాణం<br>▯ క్రమబద్ధమైన నిర్వహణ<br>▯ ఫైనల్ గా కూలగోట్టుట,పునరావాసం ( పూర్తి ప్రాజెక్ట్ పరిధిలో )<br>▯ గుర్తించిన దుష్ఫలితాల్ని తగ్గించడానికి చేసే ప్రయత్నాలు<br>▯ పర్యావరణ భద్రత విషయంలో రాజీలేని నిబద్ధత<br>▯ ఫలితాల ప్రాముఖ్యత గురించిన అంచనా<br>▯ నష్టాలు పూరించే పరిహార చర్యలు |
| ప్రత్యామ్నాయ విధానాల విశ్లేషణ (సాంకేతికమైనవి,ప్లాంటు స్థలానికి సంబంధించినవి ) | అన్నిటి ప్రత్యామ్నాయ వివరాలు ( ప్రత్యామ్నాయ విధానాల అవసరం వుంటే )<br>1 . వివరణ<br>2 . దుష్ఫలితాల వివరణ<br>3. తలపెట్టిన పరిహార చర్యలు<br>4. ప్రత్యామ్నాయాల ఎంపిక |

| పర్యావరణ ప్రభావ అంచనా నిర్మాణం | వివరాలు |
|---|---|
| పర్యావరణ మానిటరింగ్ ప్రోగ్రామ్ | చేపట్టిన పరిహార చర్యల ఉపయోగాల్ని సాంకేతికంగా పర్యవేక్షించడం లో<br>విధానాలు కొలిచి చూడడం<br>ఫ్రీక్వెన్సీ<br>ప్రాంతం<br>డేటా విశ్లేషణ<br>షెడ్యూల్ రిపోర్టు చెయ్యడం<br>అత్యవసర పద్ధతులు<br>వివరణాత్మకమయిన బడ్జెట్<br>సేకరించిన షెడ్యూల్స్ |
| అదనపు స్టడీ | పబ్లిక్ కన్సల్టేషన్<br>రిస్క్ అంచనా<br>సామాజిక ఫలితాల అంచనా |
| ప్రాజెక్ట్ ప్రయోజనాలు | మౌలిక , సామాజిక అభివృద్ధిలో మెరుగుదల<br>ఉపాధి అవకాశాల పెరుగుదల(స్కిల్డ్,సెమి స్కిల్డ్,అ న్ స్కిల్డ్)<br>ఇతర స్పష్టమైన ప్రయోజనాలు |
| పర్యావరణ కాస్ట్ బెనిఫిట్ విశ్లేషణ | విస్తృత పరిధిలో సిఫారసు చేసినప్పుడు |
| పర్యావరణ మేనేజ్మెంట్ ప్లాను | ఇ.ఐ.ఏ. అనుమతి లభించాక, పరిహార చర్యలకార్యాచరణ, పర్యవేక్షణ గురించి కార్యనిర్వహణ అంశాల వివరాలు . |
| సారాంశం మరియు ముగింపు (ఇది పర్యావరణ ప్రభావ అంచనా రిపోర్టు సంగ్రహమై వుండాలి .) | ప్రాజెక్ట్ అమలుచెయ్యడంలో పూర్తి నిబద్ధత<br>దుష్ఫలితాలు / నష్టాలను పూరించే చర్యల వివరణ |
| ఈ ప్రాజెక్ట్ లో వున్న కన్సల్టేంట్స్ వివరణ | కన్సల్టెంట్స్ వివరాలు;<br>పేరు<br>బయోడేటా<br>కన్సల్టెన్సీ స్వభావం |

## పర్యావరణ ప్రభావ అంచనా కు సంబంధించిన ఎగ్జిక్యూటివ్ సమ్మరి వివరాలు

ఇ.ఐ. ఏ. ఎగ్జిక్యుటివ్ సమ్మరి రిపోర్టు ఇ.ఐ .ఏ. పూర్తిఈ సారాంశం తో కూడిన రిపోర్టు అయి వుండాలి. 10 □ 4 సైజు పేజీల దాటకుండా కుదించవచ్చు. ఇ.ఐ .ఏ. పూర్తి రిపోర్ట్ లోని ఈ క్రింది చాప్టర్ల గురించి క్లుప్తంగా వర్ణించి వుండాలి.

1. ప్రాజెక్ట్ వివరణ
2. పర్యావరణం తాలూకు విశ్లేషణ
3. భవిష్యత్తులో రాగల పర్యావరణ మార్పులు మరియు అవసరమయిన పరిహార చర్యలు
4, పర్యావరణ పరిరక్షణ ప్రోగ్రాం
5. అదనపు పరిశోధనలు
6. ప్రాజెక్ట్ ప్రయోజనాలు
7 పర్యావరణ నిర్వహణ తాలూకు ప్లాన్

*Translator:* **K. NIRMALA,** Hyderabad